# బాబావారి అద్భుత లీలాతరంగిణి

తెలుగు రచయిత

డా॥ ఓరుగంటి ప్రసాద్

ఆంగ్ల మూలము

విన్ని చిట్లూరి

| | | |
|---|---|---|
| మొదటి ప్రచురణ | : | ఆగస్టు 2022 సంవత్సరము |
| కాపీలు | : | 500 |
| వెల రూ. | : | 150/- |
| ప్రచురణ మరియు ప్రతులకు | : | శ్రీ శిరిడి సాయి బాబా మందిరము<br>రోడ్ నెం.4, లక్ష్మీనగర్ కాలనీ<br>సైదాబాద్, హైదరాబాద్ |
| వెబ్‌సైట్ | : | www.sairammandir.com |
| ఫోన్ | : | 8019262315 |
| ప్రింటింగ్ | : | |
| డి.టి.పి. | : | |

# బాబావారి అద్భుత లీలాతరంగిణి




తెలుగు రచయిత

డా॥ ఓరుగంటి ప్రసాద్

ఆంగ్ల మూలము

విన్ని చిట్లూరి

## రచయిత పరిచయము

విన్నీ చిట్లూరి (నీలగిరి) అరవంకాడు (తమిళనాడు)లో జన్మించి, జబల్‌పూర్ (యం.పి)లో విద్యాభ్యాసము చేసిరి. వారు "చిన్న పిల్లల వైద్యము"లో ఉన్నత విద్యను ఢిల్లి కళావతీ సరెన్ వైద్యాలయములో అభ్యసించిరి. ఆవిడ యు.ఎస్. వెళ్ళి అక్కడ బోర్డు పరీక్షలలో ఉత్తీర్ణత పొందిరి "అమెరికా పెడెయాట్రిక్" అకాడమి వారిచే "డిప్లమో" పొందిరి.

యు.ఎస్‌లో ఉండగా ఆమె తన కుటుంబముతో కర్మబంధము ఏర్పరచుకున్నది. ఆమె తండ్రి బాబా భక్తుడు తాను కూడా గత 60 సంవత్సరములుగా అట్లే యున్నది. బాబాతో రచయిత సంబంధము ఒక గొప్ప సన్నిహిత స్నేహము, నిరుపాధిక ప్రేమ. ఆమె తన వైద్య వృత్తిని 50వ సంవత్సరములో విరమణ చేసి, 1994 నుండి షిర్డీలో స్థిరపడిరి. ఆమె, "బాబాను గురించి తెలిసి కొనిన కొలది ఇంకను తెలియనిది ఎంతో యున్నదని తలంచిరి మరెన్ని జన్మలెత్తిన బాబా వంటి భగవంతుని తెలుసుకొన జాలరని. అందుచే అట్టి తృష్ణ ఎప్పటికి తీరనిదిగా, మిగిలియుండునని భావించిరి

# కృతజ్ఞతలు


- తెలుగులోకి అనువదించడానికి అనుమతినిచ్చిన శ్రీ విన్ని చిట్లూరి గారికి
- శ్రీమతి అనంత లక్ష్మీ సత్యవతికి
- శ్రీసాయి జ్ఞాన యజ్ఞము వారికి
- శ్రీ శ్రీధర్ గారికి, వారి సిబ్బందికి
- రచనకు సహకారము నందించిన ప్రొఫెసర్ డా|| వి. కామరాజుగారికి

**సాయి పాద రేణువు**
**డా|| ఓరుగంటి ప్రసాద్**

# విషయ సూచిక

పీఠిక

**కృతజ్ఞతలు** **పేజి నెం.**


1. మహాదేవ్ వామన్ సపట్నేకర్ - వారి సందేహనివారణ 10-13
2. పార్వతీబాయి సంతానము : మహాదేవ్ గారి నమ్మకము. 14-15
3. గంగూబాయి గారి పట్టుదల 16-20
4. బహు రాజారాం అంబిక యొక్క బదిలీ 21-22
5. వారు ధనమెందుకు కోరిరి?:(గోవింద వాసుదేవ్ కనిట్కర్) 23-25
6. కాశీబాయి కనిట్కర్ అనుభవములు 26-27
7. భికాజీని బాబా అనుగ్రహించుట 28-29
8. బహు సాహెబ్ ఆర్నాల్కర్ సమస్యను
బాబా తీర్చిన విధానము 30-31
9. దాజీ సాహెబ్ పట్వర్ధన్ గారి సందేహములు తీర్చిన రీతి 32-33
10. బాబా శ్రీమతి "ప్రధాన్"ను దీవించుట 34-35
11. మునులు అందరిని గౌరవించిన తీరు 36
12. బాబా తమ్మాజీకి సరియై దారిని చూపుట 37
13. సాధువులకు కుల, మత, జాతులు లేవు 38
14. బాబా గజానన్ ప్రధాన్ గారి రాచపుండును మాన్పుట 39-40
15. డా॥ ఇనాందార్కు ఆధ్యాత్మిక జ్ఞానోదయము 41-42
16. కూలి పరిశ్రమ యొక్క విలువ 43-44
17. కాశీబాయి కనిట్కర్ షిర్డీ యాత్ర 45-47
18. గజానన గోవింద్ దభోల్కర్ 48-50
19. బాబా దివ్యత్వముపై కరండికర్ అనుభవము. 51
20. బాబాను కలిసిన అదృష్టవంతులైన
ద్వారకానాథ్ మరియు కేసరిబాయి 52-53
21. టాంగాను సురక్షితమైన చోటుకు బాబా లాగుట 54
22. సాయినాథ్, వెంకట్నాథ్లు ఒక్కరే 55-58
23. నూనె లేకుండా దీపములు వెలిగించుట 59-60
24. విష్కాంత్ను బాబావారు తన ఒడిలోకి లాగుట 61-62

25. విష్కాంత్‌కు బాబావారు జీవితము ప్రసాదించుట 63–65
26. బాబావారు "ఆచార్యులవారికి" మరల పునర్జీవము ఇచ్చుట 66
27. తన స్వీయచరిత్ర వ్రాయుటలో పూజారికి బాబా
సహాయము చేసిన విధానము 67–68
28. డా॥ పాటిల్‌ను బాబా వారు తమవద్దకు రప్పించుట 69–70
29. వైద్యములో ఒక అద్భుతము 71–72
30. డా॥ పాటిల్ నమ్మకము ధృడమగుట 73–74
31. ధనంజయ్ జునేకర్‌కు దర్శన ప్రాప్తి 75–76
32. బాబా అంబాకర్‌ను రక్షించుట 77–78
33. బాబా దుష్ట శక్తులను పోగొట్టుట 79–80
34. బాబా తన భక్తులను రక్షించుట 81–82
35. కల ద్వారా జ్యోతి బాబర్‌ని నయము చేయుట 83–84
36. దినేష్ కొట్టును బాబావారు దర్శించుట 85–86
37. కృష్ణారావు కుటుంబమును బాబా కాపాడుట 87–89
38. ఊది యొక్క శక్తి 90
39. బాబా కుల్కర్ణిని దీవించుట 91–92
40. దేవయాని సమస్యను బాబా తీర్చుట 93–94
41. నీల అంతర్ దృష్టి 95–96
42. ఊది:సర్వరోగనివారిణి 97
43. ప్రార్ధనల యొక్క శక్తి 98–101
44. అసవారి శ్రద్ధా భక్తులు 102–103
45. జనార్ధన్ గారి అతిథి 104–106
46. మినాల్ యొక్క కల 107–109
47. కౌముధి తాత–ఋణానుబంధ భావము 110–113
48. బాబావారు శాంతారాంకు శారీరకముగాను, 114–116
ఆధ్యాత్మికము గాను సహాయము చేసిన విధానము
49. మడ్కైలో బాబావారి గుడి కట్టిన విధము 117–118
50. రాంబహుకు బాబావారిచ్చిన ఋజువు 119–120
51. చారుశీలను బాబా సందర్శించుట 121–122
52. బొంబోరికర్‌ను బాబా ఆశీర్వదించుట 123–125
53. బాబా బాలచంద్ర గోండ్కర్‌కు

ఒక ప్రత్యేకమైన కార్యక్రమము ఇచ్చుట 126–128
54. గోండ్కర్ జీవితకాలము, బాబా పొడిగించుట 129–130
55. మనోహర్ యాత్రానుభవములు–1 131–132
56. మనోహర్ యాత్రానుభవములు–2 133–134
57. బాబా తేల్కర్‌ను రక్షించుట 135–137
58. బనీ యొక్క అంత్యక్రియలు
బాబా స్వయముగా నిర్వహించుట 138–139
59. శైలేష్ యొక్క ఆనందకరమైన అనుభవము 140–141
60. బాబా తన భక్తులను రక్షించును 142–143
61. విజయకుమార్ ఊది శక్తిని అనుభవించుట 144–145
62. బాబాగారి దయచే విజయకుమార్ ఆశీర్వదింపబడుట 146–148
63. బాబా వివేక్ కుటుంబమును పోషించుట 149–150
64. కదం గృహమును బాబా అనుగ్రహించిన విధానము 151–152
65. సత్యవాన్ మధ్యాహ్న భోజన అతిథి 153–155
66. బాబా దినేష్‌ను రక్షించిన విధము 156–158
67. బాబా పలుచని గాలిలో వ్యక్తమగుట 159–161
68.రామచంద్రుని సందేహములు బాబా నివృత్తి చేయుట 162–164
69. కృష్ణారావుకి అద్భుతముగా స్వస్థత చేకురుట 165–166
70. బాబా నీతూ కుటుంబమును షిర్డీకి పిలుచుట–1 167–168
71. బాబా నీతూ కుటుంబమును షిర్డీకి రప్పించుట–2 169–170
72. బాబా "ఊది" కులకర్ణి ఎగ్జిమా నయము చేయుట 171–173
73. బాబా రావెంకర్ జీవితమును రక్షించిన విధము 174–176
74. బాబా పాదములే పవిత్ర స్థలము 177–178
75. నరహరి బాబాను కలియుట 179–180
76. షిర్డీలో నరహరి వసతి– మొదటి 8 రోజులు 181–184
77. షిర్డీలో నరహరి వసతి– 9–18 రోజులలో 185–186
78. షిర్డీలో నరహరి బస: బాబావారి జోస్యము 187–190
79. బాబా వారి జోస్యము నిజమగుట 191–194
80. డా॥ జావేరి– బాబావారి మహిమాన్వితమైన పాదుకలు 195–198
81. ఉమా మహేశ్వరరావు అచంచల విశ్వాసము 199–201
82. అశ్వని బిడ్డలకు బాబావారు స్వస్థత చేకూర్చిన విధము 202–203
83. బాబా వజీర్ భాయి జీవితమును మార్చుట 204–206

84. బాబా వజీర్‌భాయిని పరామర్శించుట 207-208
85. సంతోష్ ఘోడ్‌కే బాబావారి దయ:
అనుభవించిన విధము 209-212
86. అజిత్ మైరల్‌గ్వలికి బాబావారి సాక్షాత్కారం 213-215
87. షిండేలను యనుగ్రహించుటకు బాబా సాక్షాత్కరించుట2016-218
88. పచ్చ మామిడి పండ్లతో బాబా లీలలు: 219-221
89. వసంతరావ్‌కు బాబా శివరూపంలో
దర్శనము ఇచ్చుట 222-224
90. వసంతరావ్ యొక్క గురువులు 225-227
91. మాలతి భయములను బాబా తొలగించుట 228-230
92. బాబా వైజయంతిమాలను దర్శించుట 231-233
93. శ్రీమతి పండిట్ సంశయము విడిపోయినది 234-235
94. ఆరతి యొక్క భక్తి శ్రద్ధలకు బాబా
ఇచ్చిన ప్రతిఫలము 236-237
95. బింద్రేలను బాబా నయము చేయుట 238-239
96. బాబా తన భక్తులను మరణము నుండి దారి మళ్ళించుట240-242
97. దుష్ట ఆత్మల నుండి బాబా శృతిని కాపాడుట 243-245
98. మహేంద్రబాయి మొక్క అద్భుత యనుభవము 246-247
99. సర్వరోగ నివారిణి ఊది 248-249
100. సుష్మ మనుమడు 250-251
101. దఫ్తదారును బాబా కాపాడిన విధము 252-254
102. బాబాయే దత్త ప్రభువు 255
103. దాస్‌కిసన్ బాబాకు శ్రీసాయిబాబా దీవెనలు 256-257
104. మాధవికి "రక్షాబంధన" కానుక 258
105. విశ్వాసము నమ్మకము దాని ప్రాముఖ్యత: 259
106. తప్పతాగిన మనిషిపై బాబా లీల 260-261
107. మురంజన్‌కు బాబాపై విశ్వాసము
గురి యేర్పడిన విధము 262-263
108. బాబావారి "ఊది-తీర్థము"లకు గల
మహత్యమైన నివారణ శక్తి 264-265
ఉపసంహారము: ముగింపు 266
ఈ పుస్తకము ముగింపుపై మరి రెండు మాటలు 267

# పీఠిక

అనేక సంవత్సరముల ముందు బాబా వారు చెప్పారు. "నేను శాశ్వతము, మరణము లేని వాడిని. ఈ నిజం తెలుసుకో. నా శాశ్వత తత్త్వము యొక్క అనుభవమును ఎప్పటికి పొందుము." బాబా తన వాగ్దానము నిలబెట్టుకుని, మరల, మరల, తన భక్తులకు భౌతిక రూపుములో అవసర మైనప్పుడు దర్శనమిస్తారు, . ఈ రోజుకి తన భక్తుల ముందు ప్రత్యక్షమగుట, వారికి స్వస్తత చేకూర్చుటకు, మార్గము చూపి వారిని ముందుకు తీసుకు వెళుటకు కలదు, ఈ పుస్తకములో బాబావారి ఆశీర్వాదములు పొందినవారి తమ సద్భాగ్యము వలన బాబా గారి దివ్య దర్శనమును, భౌతిక రూపములో పొందినవారి కలలో దర్శించిన లేక వారి దివ్యవాణి విన్న భక్తుల అనుభవములను సంకలనము చేసి... పొందుపరచుట జరిగినది.

108 సంఖ్య మంగళకరమైనది, మహత్వ పూరితమైనది కనుక బాబావారి 108 లీలలిందు పొందు పరచబడినవి. 108లో అంకెల మొత్తము 9. 9 అంకెకు జ్యోతిష్య పురాణములలో ఒక విశిష్ఠ స్థానమున్నది. జ్యోతిష్యశాస్త్రము ప్రకారము గ్రహములు 9, రత్నములు 9, మానవ జీవితమును ప్రభావితము చేయునవి 9, ధ్యానములు 9, శరీరములో (నవ) 9 ద్వారములున్నవి. మనము పండగ చేసుకొనే నవరాత్రులు 9 రోజులు, దుర్గలు9, అట్లే నవ (9) నాధులు, సాంప్రదాయాలు 9, విష్ణు మూర్తిని నవ (9) నారాయణునిగాను చెపుతారు.

మనకు అతిముఖ్యమైనది బాబా భక్తులు. బాబా 'నవవిధభక్తి" అనగా 9 రకములుగా సేవించుట చెప్పిరి. సాయి చరిత్ర 21 భాగములో, బాబా 9 గుఱ్ఱపులద్దెల గుట్టల గుండా అనంతరావు పటన్‌కర్ వెళ్ళుటను కథగా చెపుతారు. ఆ 9 గుఱ్ఱపులద్దెలే 'నవవిధభక్తి'కి మార్గములు.

శ్రీపాద శ్రీవల్లభ చరిత్ర 12వ భాగములో '9' అంకె యొక్క అర్థము చక్కగా వివరించబడినది. "పరమాత్మ ఈ జగత్తుకు సుదూరముగా ఉన్నాడు. 9 అంకెను ఏ అంకెచే గుణించిన, ఆ సంఖ్యలో అంకెల మొత్తము '9' వచ్చును. అంటే అచంచలుడు. అదే "సాయినాధ" ప్రభువు దివ్యత్వము .

శ్రీ సాయి సచ్చరిత్ర 3 భాగము 3 ఓవిలో బాబా వారు "నా లీలలు మహిమలను పొందు పరచినచో, అజ్ఞానముతో చేసిన అన్ని పాపములు

నశించును. వాటిని భక్తి శ్రద్ధలతో వినినచో, ప్రాపంచిక కష్టములు తీరి, ఇహలోక జీవితమును మరచిపోవుదురు". అని చెప్పారు.

ఇక్కడ నేను బాబావారి దివ్య లీలలు కొన్నిటిని చెప్పాను. వాటిని చదువరులు విశ్లేషించి, వాటికి జవాబులు వెతికి తమ జీవితమును మలుచుకొందురని తలుస్తాను.

వాటిని మరల, మరల చదువుటవలన, అందులో గల ఆధ్యాత్మిక మణిరత్నాలను గుర్తించి తమ జీవిత మహా సముద్రమును, కష్ట సాగరమును దాటుటకు చక్కని దారిని చూపు వెలుగుగా దానిని గుర్తించుదురుగాక

**-విన్నీ చిట్లూరి.**

# కృతజ్ఞతా విన్నపములు

ఏమాత్రము సందేహించకుండా బాబా వారి భక్తుల ఛాయాచిత్రములను (అరుదైనవి) ఇచ్చిన పవార్ కాకా వారికి నా కృతజ్ఞతలు. ఈ పుస్తకము మొదటి పేజీని తయారు చేసిన సంస్కృతి గ్రాఫిక్సు యొక్క సచిన్ కదమ్‌గారికి కృతజ్ఞతాభివందనములు. నా స్నేహితురాలు మంజులగారికి, వారు చేసిన సహాయమునకు నా అభినందనలు.

ఈ పుస్తకము కూర్పునకు శ్రమకోర్చి సహకరించిన (ప్రతి చిన్న విషయమును ఓర్పుతో సంకలము చేసినందుకు) నా స్నేహితురాలు "నేహాకు" సర్వదా కృతజ్ఞతలు.

ఈ పుస్తకమును అందముగా ముద్రించి. చదువరులకు అందించిన ప్రచురణకర్తలకు, నా ప్రత్యేక కృతజ్ఞతలు.

ఆధ్యాత్మిక చింతనయే ప్రధాన లక్ష్యంగా శ్రీ సాయిబాబా కథలలోని మాధుర్యాన్ని బాబా అమృతతుల్యమైన పలుకులను

ప్రతి దావా భక్తుని ఇంట ప్రసరింపచేయాలనే లక్ష్యంతో ఏర్పడినద...

# "శ్రీసాయి జ్ఞాన యజ్ఞం"

**విన్నపం**

రోజుకి ఒక్క అధ్యాయం అయినా పారాయణచేద్దాం.
నిజమైన సాయి తత్వాన్ని ఆచరిద్దాం.. తద్వారా సాయికృపకు పాత్రులవుదాం.



- వీటిలోని ప్రతి అధ్యాయంలో మానవజీవిత పరమార్థమేమిటో బోధపడుతుంది.
- ప్రతి పదంలోనూ ఆధ్యాత్మిక ప్రభోదం కన్పిస్తుంది.
- సంపూర్ణ భక్తి భావంతో సాయికి సర్వస్వశరణాగతి చేస్తే వారి యొక్క దివ్యాశిస్సులు మనపై వర్షించగలవు.
- బాబా యొక్క ప్రేమ అనంతం!! అసామాన్యం!!

**సంకల్పం**

సచ్చరిత్ర లేని ప్రతి బాబా భక్తుని ఇంటికి "సాయి సచ్చరిత్ర" మరియు
"స్తవనమంజరి" గ్రంధాలను ఉచిత వితరణ చేయడం


శ్రీసాయి జ్ఞాన యజ్ఞం

**శ్రీ సాయినాథుని కృపతో... ఫోన్: 8555097978, 789300 288**

# 1

# మహాదేవ్ వామన్ సపట్నేకర్ -

# వారి సందేహనివారణ



మాధవ్ వామన్ సపట్నేకర్



పార్వతీ బాయి సపట్నేకర్

అక్కల్‌కోట వాస్తవ్యులు, అటార్నీ అయిన మాధవ్ వామన్ సపట్నేకర్ తండ్రి గారి ప్రేరణ చేత, 1913లో మొదటిసారి షిర్డీ దర్శించారు. అంతవరకు శ్రీ సపట్నేకర్ గారు తన జీవితములో కల్గిన సంఘటనల వలన చాలా బాధలకు ఆవేదనకు లోనైరి. ఆయన 33 సం॥ గా వైధవ్యమునకు లోనైనారు. తన భార్య, కుమారులను డిప్తీరియా వలన పోగుట్టుకొనినారు. తన కష్టములకు భగవంతుని నిందించారు. తదుపరి 13 సం॥ వయస్సు గల చిన్న బాలికయైన పార్వతీ బాయిని పెళ్ళి చేసుకొనిరి. వివాహమైన 4 సం॥ గడిచినను భార్యకు పిల్లలు కలుగలేదు. భార్య తన కడుపులోని తీవ్ర బాధతోని వేదన పడుచుండెది.

మాధవ్‌ను తండ్రి వామన్ సపట్నేకర్ గారు షిర్డీ వెళ్ళి బాబా ఆశీర్వాదములు పొందమని నొక్కి వక్కాణించారు. మాధవ్ స్నేహితులు మరియు సహపాఠియైన షేవ్‌దే ద్వారా బాబావారి మహత్పూర్వక దివ్యత్వమును గూర్చి వినియుండెను. శ్రీసాయి సచ్చరిత్ర 48వ భాగములో షెవ్‌దే గాథ సుందరముగా వర్ణింపబడినది.

అమిత, గాఢ భక్తుడైన షేవ్‌దే, (రాబోవు తన పరీక్షలకు చాలా వరకు సిద్ధముగాలేదు, కానీ) బాబా తనకు పరీక్షలలో విజయము తథ్యమని భరోసా యిచ్చినందున నమ్మకముగా ఉండెను.

పాత రోజులలో తండ్రి యాజ్ఞలను తప్పక నిర్వర్తించుటే గాని, కుమారుడు తండ్రిని ప్రశ్నించుట జరుగని విషయము. అందు చేత మహాదేవ్‌కి బాబాపై నమ్మకము లేనప్పటికి, తండ్రి సలహా మేరకు తన తమ్ముడు పండిత్ రావుతో

కలసి షిర్డీ వెళ్ళుటకు సిద్ధమైనాడు. షిర్డీచేరగానే వాళ్ళు ద్వారకామయిలో బాబాను దర్శించుటకు వెళ్ళరి. పాద నమస్కారమునకు మహాదేవ్ వంగగానే బాబా (చల్ హట్) ఇక్కడ నుండి పో అని అరిచారు. ఆయన గెంటిన బలమునకు తలపై గల పాగా విసురుగ లోపల పవిత్ర ప్రదేశములో పడినది. మాధవ్ షిర్డీలో 3 రోజులుండి, ఎప్పుడు బాబాను కలియుటకు పోయినను, ఆయనకు "చల్ హట్" తిరస్కారమే లభించినది. మాధవ్ చాలా అవమానమునకు గరియైనట్లు భావించి, బాధపడిన మనస్సుతో ఇంటికి చేరెను.

పార్వతీ బాయి వెనుక రోజులు నెమరువేసుకొనెను**:** తన భర్త షిర్డీ వెళ్ళినప్పుడు తను కూడ వారితో వెళ్ళ వలెననుకొనెను. కాని ఆ రోజులలో భార్య ఒక విధేయురాలు మాత్రమే. భర్తతో ప్రత్యక్షముగా మాట్లాడుటకు లేదు. అందుచే అత్తవారి యింటిలో ఉండిపోవలసి వచ్చెను. ఒక రాత్రి తన ఆడపడుచుతో నిద్రించునప్పుడు ఒక కాంతివంతమైన వెలుగును కలలో చూచెను ఆక్షణములో ఇంటిలో ఒక చుక్క నీరు కూడ లేనట్లు గుర్తు వచ్చెను. వెంటనే పాత్ర తీసుకొని నూతి వద్దకు వెళ్ళెను. ఆ నూతిని "లక్కడ్‌షా" నుయ్యిగా పిలుస్తారు. హడావిడిలో ఉన్నది. ఇంటిబయటకు కోడలు ఒక్కర్తి పోరాదు. తను వెంటనే నీరు తీసుకొని, మామ గారు కోర్టు నుండి వచ్చు లోపల తిరిగి పోవలెననుకొన్నది. కాని అక్కడ ఒక ఫకీరును చూచెను. ఆయన నూతి ప్రక్కన నిలబడి, దగ్గరకు వచ్చి "అమ్మాయి నీవు ఏల శ్రమ పడెదవు. నేను నీ పాత్రలో మంచి నీటిని నింపెదను". అనెను. ఆమె చాల భయపడెను. ఫకీరుకు ఏదో చెడ్డ ఆలోచనలున్నట్లు అనుమానపడెను. అతను తన "కఫ్నీ" పైకెత్తి మూత్ర విసర్జనకు కూర్చుండగానే ఆమె అనుమానము ధృడబడెను. వెంటనే భయముతో ఇంటివైపు పరుగెత్తగా, ఫకీరు వెంటబడి "ఆగాగు. నేను నీకు ఒక వస్తువు ఇవ్వడానికి వచ్చాను". అని పలికాడు. ఆమె చమటలు కార్చుచు భయముతో అరచుటకు ప్రయత్నించగా, కల చెదరిపోయెను. తాను కల కన్నట్లు తెలుసుకున్నది. వెంటనే తన ఆడపడుచును లేపి గంట ఎంతైనదని అడిగెను. ఆడపడుచు నవ్వి హాస్యముగా నీకు నిద్ర పట్టడం లేదా! నీ భర్త షిర్డీ వెళ్ళాడు. నీవాయనను గూర్చి కల కంటున్నావా?" అని అన్నది.

తరువాతి ఉదయం కలను గురించి మా అత్తగారితో చెప్పాను. దానిని విన్న మామగారు మరిన్ని వివరాలు అడిగారు. వెంటనే కొడుకుతో నన్ను కూడ షిర్డీ తీసుకుని వెళ్ళమని నొక్కి వక్కాణించారు. కారణం దానిలో ఏదో దైవ రహస్యముంది అని అన్నారు. కాని భర్త తిరిగి షిర్డి పోయి అవమానము పొందుటకు నిరాకరించారు. కాని తండ్రి షిరిడి వెళ్ళవలసిందని ధృఢముగా చెప్పగా తనను (భార్యను), పిల్లలు లేని తన వదినను తీసుకొని షిరిడి చేరారు.

బాబా "లెండిబాగ్" నుండి  అప్పుడె వస్తున్నారు. పార్వతీబాయి కలలో చూచిన అప్పటి ఫకీరే నని గుర్తించి నిర్ఘాంత పోయింది.పార్వతీబాయిని చూడగానే ఆవులించి "ఓ అమ్మా నాకడుపు క్రిందభాగము చాల నొప్పిపెడుతుంది" అని అన్నారు.

నేను చాల ఉద్రేకము చెంది భయపడి వారికి ఏమైనదని తెలుసుకోగోరెను. అక్కడి భక్తులు బాబా తరచు అటులనే నటించుచు, తన భక్తుల బాధలు, కష్టములు నివారిస్తారని చెప్పారు. కాని నేను ఆయన నటన, తనకు వచ్చిన నొప్పి తీరును చూపించుటలోని తీరును చూచి, నవ్వకుండా ఉండలేకపోయాను. 2 నెలల తరువాత నాకు వచ్చిన పోట్లు వంటి బాధ సమసి పోయింది, బాబాపై కృతజ్ఞతా భావముతో మనస్సు నిండిపోయింది.

మఱునాడు ద్వారకామయిలో బాబా దర్శనమునకు వెళ్ళాము. నా భర్త వారికి ఫలపుష్పములు సమర్పించుటకు ముందుకు వెళ్ళారు. మరల బాబా **"చల్ హట్"** అన్నారు. నా వంతు వచ్చినప్పుడు నా తలను బాబా కాళ్ళపై ఉంచగా, నన్ను దగ్గర కూర్చోమన్నారు. తరువాత బాబా తన చెయ్యి "ఊది" భరిణి లో ఉంచి, తలపై నిమిరి అనుగ్రహించారు. తరువాత "తీసుకో ఒకటా రెండా, మూడా..... ఇంకా ఎన్ని కావాలి" అన్నారు. ఇది నా పిల్లలు లేని స్థితిపై. తరువాత నాకు 8 మంది కుమారులు ఒక కుమార్తె కలిగారు. బాబా తన వాగ్దానము నిలబెట్టుకున్నారు.

భర్తకు తన అపనమ్మకముపై అనుతాపము, పశ్చాత్తాపము కలిగాయి. (షెవ్‌దే బాబా దయను గూర్చి వివరించినప్పుడు) ఆయన బాబా తనను మన్నించి అనుగ్రహించు వరకు షిర్డీలోనే ఉండుటకు నిశ్చయించారు. ఒక సారి ద్వారకామయిలో బాబా వంటరిగా ఉన్నప్పుడు ఆయన పాదములు పట్టుకుని తనను మన్నించి అనుగ్రహింపమని వేడుకొన్నారు. బాబా వారి తలపై చేతులుంచి తన దగ్గర కూర్చుండమన్నారు. ఇంతలో గొఱ్ఱెల కాపరి వనిత వచ్చి బాబావారి కాళ్ళు పట్టసాగినది. సపట్నేకర్ వంకచూచి "ఈ పెద్ద మనిషి తన కుమారునిచంపినానుకొనుచున్నాడు. నేను బిడ్డలను చంపుతానా? నేను ఆయన భార్య కడుపున ఒక కుమారుని ఇస్తాను" అన్నారు. వెంటనే  బాబా కాళ్లపైపడి ఉబుకుచున్న కన్నీటితో, పాదాభివందనం చేశారు. తరువాత తాము ఉన్న దగ్గరకు పరుగనవచ్చి జరిగినది వివరముగా చెప్పారు. బాబాగారి కొరకు "పురాన్ పోలిస్" (బొబ్బట్లు) చెయ్యమన్నారు. కాని నేను అదివరకే "షిరా" అంటే ఎఱ్ఱ గోధుమరవ్వతో చేసే హల్వా బాపూ సాహెబ్ జోగ్ గారి సలహా మేరకు చేయడం జరిగింది. ఇద్దరు "ఆరతికి వెళ్ళి "హల్వా"ను బాపూ గారికి ఇవ్వగా, వారు భక్తులు ప్రసాదం తెచ్చిన పళ్ళెములో వెనుక ఉంచి ఇవ్వగా, మిగిలిన ప్రసాదములను త్రోసిపుచ్చి, బాబా మా ప్రసాద పళ్ళెమును తన వద్దకు తీసుకొనిరి. వారు అతి సంతోషముగా, ఒక చేతి నిండా హల్వా తీసుకొని ఆరగించారు. తరువాత  రోజు గురువారము

కాగా " చావడీ ఊరేగింపు"ను చూడటము జరిగింది.

పార్వతీబాయి "చావడీ ఊరేగింపు" పై కొన్ని చిత్రమైన విషయాలు చెప్పారు. బాబా వారు ఎప్పుడు పల్లకీలో కూర్చుండ లేదు. ఎవరైనా బలవంతముగా కూర్చుండ బెట్టినచో ఆయన అదృశ్చమై పల్లకీ వెనుక కాలినడకన వచ్చేవారు. వారు గొప్పగా చెంగు చెంగున నాట్యము చేసేవారు. వారు ఒక అడుగు ముందుకు వేసి వేరొక పాదము తరువాత కదిపి, పొట్టతో నాట్యమాడిరి. వారు చేతితో వేయు తాళమునకు సరిపోవునట్లు గా కదలేవారు. వారి చిరుదేహము తాళానుగుణముగా కదిలేది. ఆ దృశ్యము "ఇంద్రుడే" అసూయ పడునట్లు ఉండేది. "పాండరంగని" మాదిరిగా బాబావారి ముఖారవిందము గొప్ప కాంతితో వెలిగేది.

సపట్నేకర్ కుటుంబము తరవాత రోజు షిర్డీ నుండి బయలు దేరాలి. ప్రయాణమునకు ముందు బాబా వారి అనుజ్ఞ తీసుకొనుటకు వెళ్ళిరి. మహదేవ్ భార్యతో అన్నారు "నేను దక్షిణగా ఒక రూక ఇస్తాను. ఆయన అడిగిచో మరొకరూక ఇస్తాను. అంతకు ఎక్కువ కోరినచో, నా బంగారు ఉంగరము, నాగాజులు అమ్మవలెను". బాబా వారు 2 రూకలు అడిగి తరువాత భార్యతో గదిలో అన్న మాటలు యధాతధముగా చెప్పారు. మహదేవ్‌ని ఆశ్చర్యములో ముంచి దానితో మనస్సునలో ఏదో మూల గల సందేహాలు పటాపంచలైనవి. అతనికి బాబావారి మహత్తు, సర్వవ్యాప్తి తత్వము పూర్తిగా తెలిసినది. ఈ లీల వలన మనకు తెలిసే పాఠము

1. ఎప్పుడు సాధువులను– సందేహించవద్దు.
2. 'చల్ హట్' అనుబాబా వారి అరుపునకు అర్ధము వారు చెడ్డ "కర్మలను" పోగొట్టి సత్కర్మలను, స్వచ్ఛమైన జలము నింపినట్లు, తన అనుగ్రహము, దయ, ఆశీర్వాదములు ఇస్తారు.
3. మహాదేవ్ భార్య ఎదురుగ మూత్ర విసర్జనము, మహదేవ్ భార్యలోని మలినములను, పాపములను తొలగించుట.
4. గులక రాళ్ళను విసురుట అనగా బాబా సంతానమిచ్చుట వారు "ఒకటి, రెండు, మూడు.... ఎన్ని కావాలి అనుట. ఎందురు సంతానము కావాలనుట. అందకే ఆమేకు 8 మగ పిల్లలు, ఒక బాలిక కలిగారు.
5. సపట్నేకర్ దత్త ప్రభువు తన కుమారుని రక్షింపలేదనుకొన్నారు బాబా, దత్త ప్రభువు ఒకరే కనుక వారు "నేను కుమారుని చంపాననుకొన్నాడు." అని అన్నారు.

సూచన: శ్రీసాయి లీల పత్రిక సంపుటి 65, సంచిక 4 జూలై 1986

# 2

# పార్వతీబాయి సంతానము : మహాదేవ్ గారి నమ్మకము.

సపట్నేకర్, వారి భార్య, కుమారుల చరిత్ర చాలా పొడవైనది. కనుక ఇక్కడ నేను 2 లీలలను మాత్రమే ఉదహరిస్తాను. బాబావారి ఆశీర్వాదాలు ఫలించి సపట్నేకర్‌లకు 8 మంది కుమారులు ఒక కుమార్తె ఎట్లు కలిగారో వివరిస్తాను.

1915లో మరపురాని షిర్డీ యాత్ర తరువాత, వెనువెంటనే మరుసటి సంవత్సరములో పార్వతీ బాయి గర్భము దాల్చి పండంటి ఆరోగ్యకరమైన బాలునకు జన్మనిచ్చినది. ఆ బాలునికి, 8 నెలలు రాగానే "మురళీధర్" అని పేరు పెట్టి షిర్డీ తీసుకొని వెళ్ళిరి. మురళీధర్‌ని బాబా పాదాల వద్ద ఉంచగా, బాబా తన ఒడిలో పెట్టుకుని లాలించి అతనితో మాట్లాడారు. తరువాతి కాలంలో మరో ఇద్దరు పుత్రులు, భాస్కర్, దినకర్‌లు అనే వారు జన్మించారు. వారికి కూడ బాబా దర్శనం లభించింది. దినకర్‌కి 3 నెలలప్పుడు పార్వతీ బాయి షిర్డీ తీసుకొని వెళ్ళి బాబా కాళ్ల వద్ద ఉంచినది. బాబా పిల్లవాణ్ణి తీసుకొని గాలిలో చాల శక్తితో ఎగురవేసెను. కాని బాలునకు ఏమి కాలేదు. అక్కడ కూర్చుని యున్న ఒక భక్తుడు పట్టుకొనెను. దినకర్ ఇలా చెప్పారు. "నన్ను అతి చిన్న తనములో బాబా ఎగురవేయడము వలన, నాలో ఒక పరివర్తన కలిగింది. అతి పిన్న వయస్సులోనే నేను ఆధ్యాత్మికత పొందాను.

పార్వతీ బాయి గుర్తుకు తెచ్చుకున్నారు. "మా పెద్దకుమారుడు మురళీధర్ జన్మించాక, నా భర్తకు బాబాపై నమ్మకము ధృడమైనది. ఏళ్ళు గడిచేకొద్దీ అది మరింత గట్టి పడి మా రెండవ బిడ్డ 10 సం॥లప్పుడు భాస్కర్, చనిపోయినప్పుడు నా భర్త బాబాను నిందించలేదు. పైగా , సంతానమందరిని పిలిచి, బాబా ఛాయా చిత్రము ఎదురుగ నిలుచుని "బాబా వారందరిని కూడా తీసుకొనిపో. వీరందరు నా వారే, నేనేమి చింతించను. అంతే కాదు నీపై భక్తి, నమ్మకము ఎప్పటికి విడువను." అని అన్నారు.

చాలా సంవత్సరాల తరువాత దినకర్ చెప్పాడు. "నా తండ్రి మొదట దత్త ప్రభువు భక్తుడు. గంగాపూర్ యాత్ర తరచు చేసేవారు. తన మొదటి పుత్రుడు చనిపోయిన సంవత్సర కాలమునకు మహదేవ్ గంగాపూర్ యాత్ర వెళ్ళారు. తీవ్రమైన శోకము, వ్యధతో, ఈ చండాలపు జీవితము సమాప్తికై నదిలోకి దూకారు. అంతే దత్త భగవానుడు, నది నుండి లాగి, రక్షించి అక్కల్‌కోట

వెళ్ళ మని ఆదేశించారు. కొన్ని సంవత్సరాల తరువాత సాయి బాబా, మా తండ్రిని తన భక్తకోటిలోనికీ తీసుకొని ఆయనని తన అత్యంత ధృడమైన భక్తునిగా చేశారు. ఈ ఉదంతమును బట్టి ఒక సాధువు దర్శనము, ఆశీర్వచనములు, వారి పూర్వ జన్మలోని మంచి కర్మలను బట్టి కాక, మరేవిధముగను కలుగవు. బహుశా మా తండ్రికి బాబావారు, తను, దత్త భగవానుడు ఒకటే అని తెలియజేయుటకే చేశారు. బాబావారు మా తండ్రి నైరాశ్యము తొలగించి, కుటుంబ దుఃఖములను పారద్రోలుటకు, మనశుద్ధి కలిగించుటకే బాబా యిట్లు చేశారు. బాబావారి "చల్‌హట్" నాటకము బహుశా బాబావారి రహస్యమైన పద్ధతి కాబోలు, నిరర్థిక భావములు శక్తులను తొలగించి, నా తండ్రిని ఋజుమార్గములో ఉంచుటకే. ఇదే బాబావారి ఏకైక మార్గము: మా తండ్రిని ఆకర్షించి, తిరిగి ఆధ్యాత్మిక మార్గములోకి తిరిగి ప్రవేశపెట్టుటకు.

సపట్నేకర్లు ప్రాథమికముగా సపట్నే గ్రామవాసులు. కనుకనే సపట్నేకరులుగా పిలువబడ్డారు. తరువాత వారు మాధేగాం వెళ్ళారు. న్యాయవాదము, వారి వృత్తి. ఈ రోజుకి ఆ కుటుంబము న్యాయవాద వృత్తిలోనే ఉన్నారు. మాధవ్ అక్కల్‌కోటలో ఒక ప్రముఖ న్యాయవాది. ఆయన చాలా ధనవంతుడు, పెద్ద భూస్వామి. 1961లో వారి కుటుంబములో కొందరు పూణేకి వెళ్ళారు.

పార్వతీబాయి, తన కుమారుడు దినకర్‌తో పూణెలో ఉండేవారు. కారణం అతనికి పక్షవాతం వచ్చింది. అప్పుడు ఆమెకు 88 సం॥లు. పార్వతిబాయి 30 అక్టోబరు 1983లో 4 గం॥ లకు పరమపదించారు, అప్పుడామే ఆరోగ్యము సరిగా లేదు. మన హైందవ పంచాగము ప్రకారము ఆ నెలలోనే బాబాగారు మహా సమాధిని ( ఆశ్వయుజ దశమి) పొందారు. బాబాగారి వలె ఆశ్వయుజ దశమి గడిచి ఏకాదశి మొదలైనప్పుడు, పార్వతీ బాయి మరణించారు. స్వర్గస్తులైన సమయములో పార్వతీబాయి స్పృహలో నుండి, చిరునవ్వుతో ప్రశాంతముగా ఉండిరి.

సూచన: శ్రీ సాయి లీల పత్రిక: సంపుటి 65, సంచిక 4 జూలై 1986

# 3

# గంగూబాయి గారి పట్టుదల



గంగూబాయి ఔరంగబాద్‌కర్



శఖరామ్ ఔరంగబాద్‌కర్

శ్రీ సాయి సత్చరిత్ర 6 భాగములో గంగూబాయి శేఖరమ్ ఔరంగాబాద్‌కర్‌ల, అద్భుత లీలలు ఇవ్వబడివి. గంగూబాయికి 27 సం॥ల క్రితము వివాహమైనను పిల్లలు కలుగలేదు. బాబా దివ్యమైన, అద్భుతమైన లీలలు విని ఆమె తన సవతి కొడుకు విశ్వనాథ్‌తో బాబా ఆశీస్సుల కొఱకు షిర్డి వచ్చెను. గంగూబాయి శ్యామా సహయముతో ఆయన ప్రోత్సాహముతో, బాబాకు కొబ్బరికాయ అర్పించినది బాబా అడిగారు "కొబ్బరి కాయలతో పిల్లలు పుడతారా? అటువంటి మూఢనమ్మకములు ఎలా వస్తాయి? కాని శ్యామా కఠినముగా దురుసుగా బాబా ఆమెకు పిల్లలు కలుగునని దీవించవలెననెను. బాబా చివరకు దీవించుచు "ఆమెకు 12 నెలల తరువాత బిడ్డ వచ్చు ననిరి . అటులనే జరిగినది.

ఇది శఖరమ్ తాత్యాజీ ఔరంగాబాద్‌కర్, మరియు ఆయన భార్యల గంగూబాయి గురించి వారి మనుమడు తత్త్రాత్రేయ వాసుదేవ్ ఔరంగాబాద్‌కర్ వర్ణించిన ఉదంతము.

ఔరంగాబాద్‌కర్‌ల పురాతన గృహము షోలాపూర్‌లో ఉన్నది. వారు వృత్తిరీత్యా "నగల తయారీ"వారు. శఖరమ్‌కు మంగళవార్‌పేటలో ఒక నగల దుకాణము కలదు. తయారు చేసి సిద్ధముగా ఉన్న నగలకు ప్రసిద్ధి ఆయన దుకాణము. ఆ రోజులో ఖాతాదారులు శ్రేష్ఠమైన నగలను కొనుటకు సమర్ధత లేని వారు. కావున వారు శఖరామ్ వద్దకు వచ్చి, తమకు కావలసిన

రీతిలో తయారు చేయమని చెప్పి, కావలసిన నగలు చేయించుకొనేవారు. శఖరం తనకు గల ప్రవీణ్యత, చతురత, నైపుణ్యములతో వారికి కావలసిన నగలు తయారు చేసేవాడు. అతని సమర్ధతకు, నిజాయితీకి తగిన గౌరవము పొందేవాడు. ఆరోజుల్లో అప్పులిచ్చే వ్యాపార బ్యాంకులు లేవు కావున శఖరాం వడ్డీ వ్యాపారము చేసేవాడు. అతని కుటుంబము చాల భాగ్యవంతమైనది. షోలాపూర్‌లో ఆయనను "సఖ్యహరి" అనగా "హరి" లేక భగవానుడు ఆయన నా "నేస్తము" అనేవారు.

దత్తాత్రేయుడు ఈ విధముగా జ్ఞప్తికి తేచ్చేవాడు. "మా తాతది చాల ఉత్తమమైన వ్యక్తిత్వము. ఆయన పొడగరి, చక్కని ధారుఢ్యమైన రూపు. ఆయన ఫేటా (తలపాగా) ధరించి తన ధోవతితో నడచునప్పుడు చక్కని ఠీవి కలిగి ఉండేవారు. శఖరాం చాల మృదుస్వభావి. పిన్న వయస్సులోనే 'విష్ణు సహస్ర నామమునప్పచెప్పేవారు. ఇంటికి వచ్చిన తరువాత ప్రతి సాయంత్రము ఊయెలపై కూర్చుండి చాలశ్రద్ధా భక్తులతో పారాయణ చేసేవారు.

అప్పుడు భార్యకు పిల్లలు కలుగకపోతే, పునర్వివాహం చేసుకొనేవారు, ఆ విధముగానే పునర్వివాహము చేసుకొనగా, ఒక కుమారుడు, "విశ్వనాథ్" జన్మించెను. గంగూభాయి చాలా భాగ్యవంతురాలు, చాలా నగలు ధరించేది, ఆడంబరముగా దుస్తులు వేసుకొనేది.

కాని ఆమె చాలా విచారగ్రస్తురాలు, కారణం ఆమెకు పిల్లలు కలుగలేదు, ఆమెను అందరు "వంధ్యురాలు" అనేవారు (పిల్లలు లేనివారిని అగౌరవముగా తక్కువ చేసి అనుట: వంధ్యురాలు) సంఘము వంధ్యుల పట్ల నిర్దయగా ఉండి తక్కువగ చూచేది, వారు సంఘములో శాపగ్రస్తులు. ఆకారణముగా ఆమె చాల నొచ్చుకొనేది. కలవరపాటుతో ఉండేది కనుక తన సంపదను, భాగ్యవంతస్థితిని అనుభవించలేక పోయేది.

అకారణముగా భగవంతుని సన్నిధిలో ఒక పనికి మాలిన దానిగా, తిరస్కరణలో ఉండేది. వారి యింటికి ఎదురుగా ఒక రామ మందిరము ఉండేది. గంగూబాయి ఆ గుడిలోనే ప్రార్ధనలతో సమయము గడిపేది. ఆమె అనేక వ్రతములు పూజలతో, శ్రావణమాసములో రుద్రాభిషేకముతోను గడిపేది. గంగూబాయి శివసహస్రనామములు చదువుతూ, శివలింగానికి బిల్వార్చన చేయుచు గడిపేది. ఆ మాసానంతరము పెద్ద విందు చేసి అందరు వచ్చి విందు ఆరగించునట్లుగ చేసేది. ప్రతి పౌర్ణమికి సత్యనారాయణ వ్రతము

ఇంట్లో చేసేది. ఔరంగాబాద్‌కర్ కుటుంబ దైవము రుక్మిణీ దేవి. అందుచే గంగూబాయి మహుర్‌ఘడ్‌పైకి అర్ధరాత్రి ఎక్కేది. ఆ రాత్రి సమయములో చీకటిలో తనకు తగిలిన మొదటి "రాయిని" ఏరి శ్రద్ధగా ఇంటికి తీసుకొని వచ్చేది. దానిపై ఒకరకమైన ఎఱ్ఱరంగు వేసి, చెవి, ముక్కు లేక కంటి రూపును, బంగారంతో ఆ రాతికి అమిర్చేది. ఆ రాతితో తరువాత నగలు వేసి, దేవిగా అర్చించేది. ఈ విధమైన లీలలు ఈ రోజుకి సాంప్రదాయ బద్ధముగా ఆ ఇంటిలో నిర్వర్తిస్తారు.

ఈ రకంగా, అన్ని పూజలు, ఉపవాసములు, వ్రతములు ప్రార్ధనలు చేసిన పిల్లలు కలుగలేదు. భగవంతుడు ఆమెను అనుగ్రహించని కారణముగా గంగూబాయి సాధవులను, సన్యాసులను శరణువేడినది. గంగూబాయి హుమ్నాబాద్ వెళ్ళి, అక్కడ "మాణిక్ ప్రభు సంస్థానము"లో సేవ చేయనారంభించినది. ఒక రోజు కసవు ఊడ్చునప్పుడు రెండు "మణులు" దొరికినవి. వెంటనే ఆమె సంస్థానమునకు తిరిగి ఇచ్చి వేసినది. కాని "మానిక్ ప్రభు" తిరిగి తీసుకొనక, ఆమెనే ఉంచు కొనమనిరి. గంగూబాయి అది ఒక శుభ సూచికగా తలచి షోలాపూర్ తిరిగి వచ్చినది. అక్కల్‌కోట షోలాపూర్‌కు దగ్గర కావున గంగూబాయి "స్వామి సమర్ధ" ను కొలువ సాగినది. అక్కడ ఆమె చాల "సేవలు" చేసినది, భక్తి శ్రద్ధలతో, కాని ఫలితము శూన్యము.

ఒక సారి "దాసుగణు" షోలాపూర్‌లో కీర్తనలు పాడిరి. దానికి గంగూబాయి కుటుంబము వెళ్ళారు. అది ఆమెపై తీవ్ర ప్రభావము చూపింది. "దాసుగణు" బాబా దివ్యత్వము గూర్చి సంభాషించెను, వారి లీలలు, అణగారిన వారిపై ఆయన ప్రభావము, తన భక్తులపై ప్రసరించిన అనేక ఆయన లీలలు, ఆమెకు బాబాపై భక్తి భావములు కుదిర్చినవి. దాసుగణు కీర్తనలు ముగించిన తరువాత వారిని గంగూబాయి కలిసి బాబాను గురించి అడిగి తెలుసుకున్నది. దాసుగణు ఆమెకు ధైర్యము చెప్పి "నీవు షిర్డి వెళ్ళి బాబా కాళ్ళకి మ్రొక్కుము, నీ కోరిక తప్పకతీరు" నని పలికిరి. గంగూబాయి క్షణమైనను వ్యర్ధపరచక తక్షణము భర్త అనుమతితో షిర్డీ వెళ్ళింది, ఆమె వెంట ఆమె సవతి కొడుకు తోడుగా వచ్చెను. షిర్డీలోను తన శక్తియుక్తులతో బాబాను కలియుటకు ప్రయత్నించి తన ఆవేదన తెలుపసాగెను. కాని ఎల్లప్పుడు బాబాతో ఎవరో ఒకరు ఉ ండుట చేత బాబా ఏకాంతము చాల దుర్లభమైనది. అందుచే శ్యామా సహాయముతో చివరకు ఆమె కోరిక తీరినది.

గంగూబాయి విశ్వనాధ్‌తో షిర్డీలో 2 నెలలు ఉన్నది. ఆమె నిరీక్షణ సఫలమైనది. బాబా అనుగ్రహము 1911లో ఫలించినది, శఖరామ్

గంగూబాయిలకు చక్కని బిడ్డ పుట్టెను ఆ శిశువు చాల ముద్దుగా, అందముగా, గులాబీరంగులో మెరిసిపోయెను అంతకన్న ముఖ్యము ఆ బిడ్డ చక్కని ఆరోగ్యవంతమైన శిశువు. గంగూబాయి అతి సంతోషములో మునిగి, తోటి వారందరూ ఆనందింపగా చక్కని బిడ్డను కనెను. శఖరామ్, ఆ శిశువుకు నామకరణము బాబా చేయవలయునని సంకల్పించెను. 5 నెలలు రాగానే, శిశువును బాబా వద్దకు తీసుకొనిపోయి బాబా వద్ద ఉంచగా, బాబావారిని దీవించి బిడ్డకు "రామ కృష్ణ" అను పేరుపెట్టెను. శఖరమ్ బాబాకు రూ. 500 దక్షిణ ఇచ్చెను. బాబా ఆ దక్షిణ స్వీకరించలేదు. తరువాత, బాబా గుఱ్ఱమునకు అశ్వశాల నిర్మాణమునకు ఆద్రవ్యమును ఉపయోగించిరి. (బాబా ప్రీతికరమైన గుఱ్ఱము పేరు "శ్యాం కరణ్") 1915లో గంగూబాయికి మరొక కుమారుడు, వాసుదేవ్ జన్మించెను. ఆ తరువాత ఆమె స్వర్గస్తురాలయ్యెను. అందుచే ఆ ఇద్దరు కుమారులకు తల్లి ప్రేమ కరువైనది. కాని వారిది ఒక పెద్ద ఉమ్మడి కుటుంబము కావున, విశ్వనాథ్ భార్య మారుతిబాయి సంరక్షణలో ఇద్దరు బిడ్డలు చక్కగా పెరిగారు.


సద్గురు కల్పవృక్షము కన్న మిన్న. కామధేనువు కన్న విస్తారముగా ఇచ్చువారు. కోరిన వారికి, తన అభీష్టములు నెరవేర్చుటలో చాలా అధికులు. బాబావద్దకు వచ్చిన తరువాతయే గంగూబాయికి పిల్లలు కలిగారు. అందుచే సద్గురువు కల్పవృక్ష, కామధేనువులకన్న అధికులు, మించినవారు.

శ్రీ సాయి సచ్చరిత్ర 36 భాగము, 149 "ఓవి"లో శ్యామా అంటారు "వారిని దయతో కొబ్బరికాయను ఆమె ఒడిలో వున్న చీరలో ఉంచండి. మీ చలవ వలన ఆమెకు అనేక మంది పుత్రులు పుత్రికలు జన్మిస్తారు".

150 "ఓవి"లో శ్యామా అంటారు. " మాకు మీ శక్తి, మీ మాటల మహత్యము తెలుసు. అవి (మాటలు) అమూల్యములు. ఒక పిల్లల ప్రవాహము, తనంత తానే వస్తుంది".

శ్యామా గారి అచంచల భక్తి గురివలననే, బాబా వారి మాటలు, దీవనలతో ఆమెకు పిల్లలు కలిగారు. అందువలననే బాబా మాటలు కల్పవృక్షము, కామ ధేనువు కన్న గొప్పది.

సూచన- శ్రీ సాయి లీల పత్రిక. దీపావళి ప్రచురణ 2010.



రామకృష్ణ ఔరంగబాద్‌కర్



విశ్వనాధ్ ఔరంగబాద్‌కర్

# 4

# బహు రాజారాం అంబిక యొక్క బదిలీ

బహు రాజారాం అంబిక సతారాజిల్లా వాడున్ నివాసి. అది ప్రాధమిక ఆరోగ్యము మరియు రోగ నిరోధక శాఖకు సంబంధించిన ప్రాధమిక ఆరోగ్య కేంద్రములో పని చేసేవారు. ఒక రోజు హటాత్తుగా వారిని నాసిస్ జిల్లాకు బదిలీచేసినట్లు తాఖీదు వచ్చింది. ఆ రోజులలో ప్రయాణ సౌకర్యములు అంతంత మాత్రముగా ఉండేవి కనుక బహూ చాలా అసౌకర్యముతో బాధ పడ్డాడు. ఆయన చాలా దూరము ప్రయాణం చేయాలి, అది గుఱ్ఱము మీద. తన పై అధికారులు బ్రిటిష్‌వారు, తన మాట లెక్క చేయరు అందుచే బదిలీ ఆపుట. లేక వేరే చోటికి మార్చుట నిష్ఫలమును, మరియు జరుగదు. బహు చాల కష్టములు పాలైరి. ఏమి చేయ్యలో తోచ లేదు. ఆ సమయములో బాబా వారి దివ్యత్వము, దయ, కనికరములు తెలియవచ్చెను. అందు వలన షిర్డీ యాత్రకు నిశ్చయించుకొన్నాడు. బహు బాబా వారికి తన బాధలు కష్టములు విన్నవించి, రెండు పైసలు దక్షిణ సమర్పించి బాబా తన కష్టములు తీర్చిన తరువాత తిరిగి వచ్చుటకు నిశ్చయించాడు. షిర్డీ చేరిన వెంటనే ద్వారకామయికి వెళ్ళి ఒక మూలను కూర్చుని యున్న బాబాను చూచాడు. ఆయన ముందర ఒక మట్టిపాత్ర (కొలంబ) ఉన్నది. అందులో ఎవరో కొన్ని భక్రాలు (సోర్గమ్ లేక కాయ ధాన్యములతో చేసిన రొట్టెలు) ఉంచారు. బాబా, మరి రెండు సంకర జాతి కుక్కలు, తమ భోజనమును తిను చుండిరి. బహు ఈ దృశ్యము చూచి ఇలా అనుకొన్నాడు. "జనులు బాబా ఒక దివ్య స్వరూపము అంటారు, కాని ఈయన ఈపాడు కుక్కలతో భోజనము చేయుట ఏమిటి? నేను ఇక్కడకు వచ్చాను కనుక సాష్టాంగ పడి వెళ్ళాలి". కాని బాబా తిరిగి, బహు ను చూచి, "నాకు వెంటనే రెండు పైసలు దక్షిణ ఇవ్వు." వెంటనే బహూ అనుకొన్నారు. "బాబా నిజంగా గొప్ప సాధువు. ఆయన సర్వాంతర్యామి నేను వడుజ్ విడవకముందు 2 పైసలు దక్షిణ ఇవ్వాలని నిశ్చయించుట తెలుసుకొన్నారు". బహూ ఆలోచనలను గ్రహించి గట్టిగా మాట్లాడినట్లుగా బాబా "నేను గొప్ప సన్యాసినా, లేక ఈ వీధి కుక్కలతో తుచ్ఛమైన తిండి తినచున్నా నీకు ఏవిధముగా సంబంధము? ఈ ఆలోచన పనికిరాదు. నా దర్శనమునకు వచ్చావు, చూచావు. ఇంత 'భక్రీ' తీసి, బహూపైకి, బాబా విసిరారు. వెంటనే బహూ "బాబా మరల మీ దర్శనమునకు ఎప్పుడు రావాలి? అని అడిగారు. బాబా బదులుగా" మళ్ళి ఎందుకు రావాలి? ఆ దర్శనమేదో ఇప్పుడే చేసుకో అన్నారు.

బహూకు వేరే ఆస్కారము లేదు, కనుక బయలుదేరాడు. దారిలో బాబా వారు తనని వెనక్కి రమ్మనమని ఎందుకు చెప్పలేదని ఆశ్చర్యపడెను. తరువాత తన ప్రదేశములో ఉద్యోగములో చేరునప్పటికి, తన బదిలీ ఉత్తర్వు, అనగా నాసిక్ వెళ్ళమని వచ్చిన తాఖీదు రద్దయినది.

అప్పుడు అర్థమైనది. బాబా "నువ్వు మరల ఎందుకు వస్తావు తిరిగి ఎందుకు వెడతావు" అనుట. బాబా ఎప్పుడో తన కోరిక నెరవేర్చారు. దురదృష్టవశమున బహు తను ఏ సంవత్సరములో షిర్డీ వెళ్ళారో తెలుపలేదు.

బాబా సర్వాంతర్యామి. బహు ఎందుకు వచ్చాడో బాబాకు తెలుసు. బాబా తను  సంకరజాతి కుక్కలతోను ఉన్నారు. తను సర్వశక్తిమంతుడుగా బహు బదిలీ పత్రమును రద్దు చేశారు.

ఆయనే ఒక "భయము". భయమునకు కారణము, భయమును మాపుటయు ఆయనయే, కనుకవారు "భుటకృత భయనాశన" కారి.

అన్ని "ఘటన"లకు ఆయనే కారణము. ఆ ఘటనలు జరుగుటకు వాటి ఫలితములకు వారే కర్తలు.

సూచన: ప్రసాద్, 33 సంపుటి, 9వ సంచిక ఆగష్టు 1979

చెప్పినవారు: శశికాంత్, పి.అంబిక

# 5

# వారు ధనమెందుకు కోరిరి? :
# (గోవింద వాసుదేవ్ కనిట్‌కర్)

1908 ప్రాంతమున శ్రీ గోవింద వాసుదేవ్ కనిట్‌కర్ యవలాలో మహారాష్ట్రలోను ఉన్నారు. ఒక న్యాయాధికారిగా. వారు అధికార హెూదా పర్యటనలో కోపర్‌గాం వెళ్ళేవారు. అక్కడ ఆయన తోటి ఉద్యోగులు బాబాగారి దైవత్వము, భక్తులపై జాలి, దయా గుణము, "లీలలు" వారికి చెప్పారు. అప్పుడు వారి కుటుంబము కూడ వారితో ఉన్నందువలన ఆయన కుటుంబ సమేతముగా షిర్డి వెళ్ళతలచిరి. తరువాతి రోజుననే గోదావరి నది దాటి షిర్డీకి  వెళ్ళిరి.

కాశిబాయి కనెట్కర్ బాబావారు భక్తుల నుండి ధనము సేకరించి ధునికి కట్టెలు కొందురని విన్నది. అందుచే దర్శనమునకు ముందు కుటుంబములో గల పిల్లలందరికి ఒక నాణెములనిచ్చారు. వారు చాల మంది ఉన్నారు. కనిట్కర్, భార్య, సోదరి, 6 గురు పిల్లలు. అందరు కలిసి ద్వారకామయి వెళ్ళి, బాబాకు మోకరిల్లి, దక్షిణలు బాబా పాదముల దగ్గర ఉంచిరి.

ఆ యాత్రలో వారు 4 రోజులు ఉన్నారు. వారికి పాత మరాఠీ శాలలో గదులు ఇచ్చారు. ద్వారకామయికి అది చాలా దూరము. ఒకరోజు వంతుల వారిగా బాబా చావిడిలో నిద్రించవలెను. ఆయన మహల్స పతిని కలసి సంభాషించుకొంటున్నారు. అప్పుడు బాబా చిలుము పీల్చదలచారు. మహాల్సపతి దానిలో పొగాకునింపి బాబాకు ఇచ్చారు. వారు చిలుము పంచుకొని, పొగ పీల్చసాగారు. కొంత సేపటికి తిరిగి చిలుము  నింపవలసి వచ్చినది. కాని చిలుము గొట్టములో గల రాయి పోయినది. వెంటనే బాబా మండిపడి, ఇష్టమొచ్చినట్లు తిట్ట సాగారు. పక్కనే ఉన్న గోవింద్ చాల న్యూన్యతా భావముతో, తన భార్యను పిల్లలతో కలసివారి శాలకు వెళ్ళిపోయారు. తరువాత కొద్ది సేపటికి గోవింద్ నిద్రకు పక్రమించారు.

కనిట్కర్ కుటుంబము తరువాత రోజున తిరిగి వెళ్ళాలి. రాత్రి తోటి భక్తులతో మాటల సందర్భమున గోవింద్ "సాయిబాబా గొప్ప సాధువే కావచ్చు. కాని వారు భక్తులను ద్రవ్య మేల అడిగెదరు? ఇది నాకు వింతగా  నున్నది. అంతేకాక బాబా సామాన్యముగా, అనాలోచితముగా ఎందుకు చెడ్డ మాటలతో, ఛీత్కారములతో ప్రక్కనెవరున్నారని చూడకుండా మాట్లాడుతారు. నేను దగ్గర

గల స్త్రీ లు అసభ్య భాషణలు భరించలేము" అన్నారు. జ్ఞానవంతులైన సాధు సన్యాసులు మంచి చెడులకతీతులు. వారికి ఆ బేధముపై విచక్షణ లేదు. వారు జీవితము నుండి వేరై సమతుల్యభావముతో నుంటారు. వారు, మీరు వారిని పొగుడుచు కీర్తించినా, చెడ్డ మాటలతో దూషించినా, అది వారిపై ప్రభావము చూపదు అని అన్నారు. కాని గోవింద్ తన ఆలోచనలకు బద్ధుడై "నేను అంగీకరించను. కాని ఆయన దక్షిణ రూపములో ఇచ్చిన సరియైన ద్రవ్యము తిరిగి ఇచ్చినచో ఆయనను అభినందిస్తా"ను అని అన్నారు,

కట్నేకర్ అనేక మంది సాధువులను దర్శించి వారి బోధనలు, సూచనలు, సలహాలు పొందిరి. ఆయన మత సంబంధమైన అనేక ఆధ్యాత్మిక తత్వ పరమైన గ్రంధములు చదివారు. వాటిని తన జీవితములో అనుసరించారు. బాబా దర్శనముతో ఆయనకు మనశ్శాంతి లభించింది. కాని బాబా నిశ్శబ్ధముగా ఉన్నారు. వారు ఏ విషయము మాట్లాడలేదు. ఆధ్యాత్మిక సందేశము ఇవ్వలేదు. ఇది కట్నేకర్‌కు అసంతృప్తి కలిగించినది. ఇట్టి పరిస్థితులలో బాబా భక్తుల నుండి ద్రవ్యము అడుగుట, వారికి కష్టము కలిగించింది. సాధువుకు ద్రవ్యమెందుకు? తరువాతి రోజు, కట్నేకర్ వెళ్ళుటకు ముందు ద్వారకామయికి పోగా, బాబావారు వారిచ్చిన దక్షిణలను యధాతథముగా, ఒక్కొక్కరికి ఇచ్చి వేసారు, యధాతధముగా కట్నేకర్ ముందురాత్రి అన్న మాటలు ఉచ్చరించిరి. ఆయన భార్య కాశీబాయి చాలా బాధపడి అన్నది "మీరా ధనము ఏల వాపసు ఇస్తున్నారు? ఇది ధునిమాయికి కట్టెలు కొనుటకు ఇచ్చినవి". దానికి బాబా సమాధానము చెప్పారు "ఆయన సాధువైతే డబ్బు ఎందుకు అడిగారు?" కట్నేకర్ పరిస్థితులు ఇంతగా మారినందుకు కలతచెంది దుఃఖించారు. కాని వారు ఏమి చేయగలరు? ధనముతో వారు తిరిగి ఇంటికి చేరారు. కాశీబాయి ఆ ధనము వారి ప్రార్ధనామందిరములో నుంచి దానిని కానుకగా తలచి ఆరాధించ సాగినది.

కాశీబాయి కట్నేకర్ షిర్డీ వెళ్ళి బాబాను దర్శించిన దినము నుండి బాబా భక్తురాలిగా తన జీవితాంతకాలము ఆయననే కొలిచింది. ఒకసారి ఆమె చిన్న కొడుకు జబ్బు పడి బ్రతుకుకోసం కొట్టుమిట్టాడాడు బాబాను అతని బ్రతికించమని ప్రార్థించి, బాబా యిచ్చిన కొంత "ఊది"ని అతనికిచ్చింది. వెంటనే ఆమె కుమారునికి నయమవసాగింది.

కాశీబాయి చిన్న కూతురు అనుబాయి ఒకసారి తమ మేడ వరండా నుండి, కాపలాలో ఉన్న చౌకిదారును అప్పుడే భిక్షాటనకు వచ్చిన ఒక ఫకీరును చూడసాగింది. అతని తలపై ఒక తెల్లని వస్త్రము. బాబా తలపై ఉండు "ఫ్రీవేష్" వలె ఉంది. కాపలా చౌకీదారు అతని "భజ్రీ" అయిపోయిందని, డబ్బా ఖాళీ అని

చెప్పాడు, ఫకీరు తన బిక్ష అడగగానే అది (డబ్బా) నిండిన తరువాత రావలెనన్నాడు. ఫకీరు నవ్వి వెళ్ళిపోయాడు. 20 ని॥ తరువాత తిరిగి వచ్చి తన బిక్ష అడిగాడు. మరల కాపలాదారు డబ్బా ఖాళీ అన్నాడు. అందుకు ఫకీరు కనీసం 4 లేక 5 గింజలు ఉండవచ్చు, వాటినే బిక్షగా ఇవ్వమని కోరాడు. చేసేది లేక కాపలాదారు, అతని పచ్చని రుమ్మాలులో ఆగింజలు వేసాడు. ఫకీరు రుమాలు మడిచి, తన చేతులు ఒక దానిపై ఒకటి ఉంచారు, కొంతసేపటికి తన ఆకుపచ్చ రుమాలు తెరువగా అది నిండి ఉంది. ఫకీరు నవ్వి, వెనుదిరిగి కొన్ని అంగల తరువాత మాయమైనాడు.

అనుబాయి పరుగున క్రిందకు వెళ్ళి, అందరికీ ఆ మహత్యము చెప్పసాగింది. కాశీబాయి వెంటనే తన కాపల దారును, ఆ ఫకీరును వెతకమనెను, కారణం కాశీబాయికి ఆ ఫకీరు బాబా అని తెలుసు. ఒక సంవత్సరము తరువాత కాశీబాయి షిర్డీ వెళ్ళి బాబాతో ఆయన తన ఇంటికి వచ్చినట్లు తెలిపారు. కాశీబాయి, కుటుంబము వీలు కలిగినప్పుడు షిర్డీ వెళ్ళేవారు. తన భర్త ఉద్యోగ విరమణ తరువాత వారు 1909లో పూణేలో స్థిరపడిరి. కనుక వారు షిర్డీ వెళ్ళలేక పోయిరి. కాని బాబావారి దీవెనలు, “ఊది” (బాబా యిచ్చినది) ఎప్పుడు వారి జీవితములోని ఒడుదుడుకులలో కాపాడు చూనే ఉన్నాయి. ఈ లీల వలన బాబా బోధించు విషయము:

1. సద్గురు బాబా చేతలను బట్టి వారిని గురించి నిర్ణయింప వద్దు.
2. బాబా/సద్గురువులు మనల నుండి ఏమీ ఆశించరు. ఇదంతా వారి సృష్టియే.
3. మనమేదైన ధనము కాని, ఇతరములుకాని ఇచ్చిన అది ఆయన ధనాగారము నుండియే. అందుచే “నేను” లేక ‘నా’ అనేది ఏమిలేదు.
4. బాబా మన నుండి కోరు దక్షిణ మన “అహంకారము” తగ్గించుటకే
5. ఆయన మనకిచ్చుట మన మంచికే, మంచి మనస్సుతో మనము తీసుకున్నది కొన్ని గింజలు ఇచ్చినా అది వెయ్యి రెట్లుతో వెనక్కి వచ్చును.

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక: దీపావళి సంచిక 2008

# 6

# కాశీబాయి కనిట్కర్ అనుభవములు



**కాశీబాయి కనిట్కర్**

యెవోలాలో గోవింద్ వి కనిట్కర్ పని చేసేటప్పుడు ఆయన కుటుంబమును షిర్డీ తీసుకొని వెళ్ళారు. వెళ్ళుటకు ముందు రాను పోను ఒక "టాంగా" కుదుర్చుకున్నారు. ఆ యాత్రలో, శ్యామా పిల్లలతో సహితముగా వారితో వెళ్ళారు. వారిని చూడగానే బాబా గోవింద్ వైపు తిరిగి "ఎక్కడకు వెడదామనుకొనుచున్నావు? నీవు ఒక్కడవే తెల్లవారు ఝాముున 2 గం॥లకు వెడతావు" అన్నారు. కాశీబాయి వెంటనే వారు ఆ రాత్రి ఉండ వలయుననుకొనిరి. అందుచే ప్రాచీన మరాఠీశాలలోనే ఉన్నారు. అర్ధరాత్రి సమయములో ఒక అధికారి యెవోలా నుండి వచ్చి ఒక "తంతి" అందజేశారు. ఆ తంతి వారి సోదరుని వద్ద నుండి, అందులో వారి సోదరులు చింటూ "తల్లికి చాలా సుస్తీగా ఉన్నదని ఉంది" వెంటనే రావలె"నన్నారు. గోవిందు వెళ్ళవలయును కనుక కాశీబాయి వారి సంచులు సద్దినది. వారు బాబా చెప్పినట్లు 2 గం॥ రాత్రి బయలు దేరారు.

తదుపరి దినము కాశీబాయి తన సంచులు సద్ది వెళ్ళుటకు సిద్ధమైనది. వారు బాబా వద్దకు పోయి, వెళ్ళుటకు అనుమతి అడుగగా, ఆయన వద్దని చెప్పారు. కనుక వారు ద్వారకామయిలో కూర్చున్నారు. బాబా అన్నారు "అనేక సార్లు గోవిందు తల్లిని చూచుటకు వెళ్ళుదునని వాగ్దానము చేసి వాయిదా వేయుచున్నారు. కనుకనే తంతి వచ్చినది. వేరెవరో అస్వస్థులు, కాని మరొకరికి వ్యాధి లక్షణములు వచ్చినవి." అందుచే బాబా "ఎవరికి రోగము? ఎవరికి రోగ లక్షణములు" అని అన్నారు.

ఎవరికి బాబా మాటలు అర్థము కాలేదు, వారు కాశీబాయితో అన్న వాక్కులు. కాశీబాయి తన గదికి చేరింది. బాబా కాశీబాయికి ఒక బుట్టెడు బర్ఫీలు పంపారు, ఏకాదశి ఉపవాసము ముగించుటకు.

కనిట్కర్‌లు ద్వారకామయికి తిరిగి చేరుసరికి బాబా "క్షీరము" తయారీకి సిద్ధముగా ఉన్నారు. వెంటనే బాబా "ఎవరైనా క్షీరాన్నము తింటారా" అని అడిగారు. వెంటనే కాశీబాయికి ఆలోచన వచ్చింది "ఒక మహమ్మదీయుడు చేసిన క్షీరాన్నము తినుటయా" అని వెంటనే బాబా తన రెండు చేతులు చెవులపై ఉంచుకొని" అరే! నేను ఎవరి మతనమ్మకాలను చెరుపుటకు, భ్రష్టుపరచుటకు చేయలేదు, ఇది మంచిది, ఎవరైనా తినుటకు ఇష్టపడినచో తినవచ్చు" అని అన్నారు తరువాత బాబా లేచి, పళ్ళెములు కడిగి, వాటిలో వేడివేడి క్షీరాన్నము వేశారు. తదనంతరము కాశీబాయి సోదరి, ఇతర కుటుంబీకులు పిల్లలతో సహితంగా తిన్నారు. కొంతసేపటికి బాబాను కాశీబాయి వెళ్ళుటకు అనుమతి కోరింది. కాని వారు నిశ్శబ్దముగా ఉండిరి. అప్పుడు దాదా కేల్కర్ వచ్చారు. బాబా వెంటనే ఆమె నా తల్లి. ఆవిడ చాలా దూరము నుండి వచ్చినది. ఆవిడ ఏకాదశి ఉపవాసము, కుటుంబముతో కలిసి చేసినది. మీరామెకు పిల్లలకు కొంత "భక్రీ" చేసి ఇవ్వరాదా! అప్పుడు మీ మనస్సు తృప్తి చెందుతుంది". అన్నారు. విన్న వెంటనే దాదా కేల్కర్ వారిని భోజనమునకు రమ్మని పిలిచారు.

ఆరోజు ఆమెకు తన తల్లి క్షేమమని కేల్కర్ నుండి ఉత్తరం వచ్చినది. కాని తన చెల్లెలు గంగుకు తీవ్రముగ పురిటి నొప్పులు వచ్చినవవి, ఆరాత్రి ఆమె ఒక ఆడపిల్లని కన్నది. వెంటనే కాశీబాయికి తెలియవచ్చినది బాబా ఎందుకు అన్నారో. "ఎవరో అస్వస్థులు, కాని లక్షణములు వేరొకరికి వచ్చాయని"

1906లో తిరిగి కనిట్కెకర్‌లు తిరిగి షిర్డీ వెళ్ళారు. ఆసందర్భంలో బాబా తన వేలుకి మురికిది, నూనెతో ఉన్న గుడ్డను చుట్టుకున్నారు. కాశీబాయి బాబా వేలుకు ఏమైనదని మనస్సులో ఆశ్చర్యపడింది. వెంటనే బాబా వేలు కాలినది, అందుకే గుడ్డతో కట్టుకున్నానన్నారు. తన కట్టు విప్పి ఆమెకు తెల్లబడిన వేలును చూపారు. నాసిక్‌కు చెందిన మాధవ్ రాజ్ మహరాజ్ వేలు కాలగా బాబా తాను ఆ కాల్పును తీసుకున్నారని తరువాత ఆమెకు తెల్సింది.

తరువాత యాత్రలో కొందరు పల్లెవారు ఒక పిచ్చికుక్క షిర్డీలో తిరుగుచున్నదని, వారు దానిని ఉక్కు ఊచల కట్టెలతో చంపుటకు ప్రయత్నించామన్నారు. వారు గ్రామమంతా తిరగగా ద్వారకామయిలో రక్షణ కోరినది, అది బాబా వెనుక కుర్చుంది. పల్లెవారు బాబాను "బాబా ఆ కుక్కను ముట్టవద్దు అది పిచ్చిది, కరువ వచ్చు"నని హెచ్చరించిరి. బాబా కోపముతో వారిని తరిమివేశారు. కుక్క బాబా వద్ద కూర్చుని తరువాత వెళ్ళిపోయింది. ఆ తరువాత పిచ్చి లక్షణములు పోగా అది స్వేచ్ఛగా తిరుగసాగింది ఎవ్వరిని కరువలేదు, ఎవ్వరిపైన కలియబడలేదు.

సూచన: శ్రీ సాయి సాగర్ సంపుటి 12, సంచిక 3 దీపావళి 2012

# 7

# భికాజీని బాబా అనుగ్రహించుట

భికాజీ హరి రిస్‌బూద్‌పై బాబావారి దయ, కరుణ వారి మాటల నుండి గ్రహిద్దాము. వారు భికాజీతో "అరె అన్నా నేను మీ యింటికి వచ్చి మీ గృహములోనే ఉంటాను" అని అన్నారు. ఈ ఆకర్షనీయమైన లీలను భికాజీ గారి మనుమడు అనిల్ నారాయణ్ రిస్‌బూద్ (గిర్‌గాం, ముంబయివాసి) ఇలా వివరించారు.

అతడు ఇలా అన్నారు: "మా తాత ఒక వైద్యుడు. రాయిగడ్ జిల్లా పీన్‌లో ఉంటారు. ఆయన ఆర్ధిక స్థితి బాగుండని కారణము, ముంబయి నెలకొకసారి వెళ్ళి అక్కడ రోగులకు వైద్యము చేస్తాడు. ముంబయి వెళ్ళినప్పుడు బాబా వారి మహత్యములను గూర్చి విని, 1916లో షిర్డి వెళ్ళ నిశ్చయించారు. షిర్డీ చేరగానే, ద్వారకామయిలో గల బాబాను కలియుటకు వెళ్ళగా, బాబా ఒక భయంకర కోపసన్నివేశములో ఉన్నారు. వెంటనే భికాజీ బాబా ముందు, ఆయన శాంతించిన వెంటనే, మోకరిల్లుదామని అనుకున్నాడు. వెంటనే ధర్మశాలకు వచ్చి, భోజనము ముగించి నిద్రించాడు. కొంత సేపటికి కలలో బాబా కనిపించి "నిద్ర పోవుటకు వచ్చావా? లేక నన్ను కలియుటకు వచ్చావా?" అన్నారు. భికాజీ వెంటనే "దేవా! మిమ్ములను కలియుటకు రాగా, మీరు భయంకర కోపముతో ఉన్నారు. నేను భీతిచెంది, అక్కడ నుండి వచ్చేసాను." దానికి బాబా "నీ పేరుతో పిలిచానా! ఏమైనా అన్నానా?"అని అన్నారు.

వెంటనే భికాజీ మేల్కొని, బాబా దర్శనమునకు వెళ్ళారు, వారి ముందు పెద్దగా మోకరిల్లారు. కొన్ని క్షణముల తరువాత బాబా అద్భుతముగా అన్నారు "అరె అన్నా! నేను మీ ఇంటికి వచ్చి ఉంటాను నీ కొడుకు వలె, గుర్తుంచుకో. నాకు "శ్రీపాద" అని పేరు పెట్టాలి. అప్పుడు భికాజీ భార్య 8 నెలల గర్భవతి. సంతృప్తి చెంది, తరువాత దినము ఇంటికి వెళ్ళాడు.

భీకాజి భార్య లక్ష్మీవారం ఉదయం 7 గం॥ ఒక మగబిడ్డను ప్రసవించినది. ప్రసవ సమయములో భికాజీ ఇంటి గుమ్మము దగ్గర నిల్చున్నాడు. అప్పుడు ఒక ఫకీరు ఆ మార్గములో వెళ్ళాడు. ఫకీరు చాలా జాగ్రత్తగా ఇంటివైపు చూడ సాగాడు, కాని భికాజీ గమనించలేదు. బాబా చెప్పినట్లే కొడుకు పుట్టాడు. వానికి శ్రీపాద అను పేరు పెట్టారు. ఆ బిడ్డకు మెడపై యొక ప్రత్యేకమైన పుట్టుమచ్చ ఏర్పడిది. అది 3 పలకల కంఠహారము వలె ఉన్నది. మధ్యలో వేళ్ళాడే ఒక తులసీ దళం మాదిరి చిహ్నము వుంది.

శ్రీపాద ఒక ముద్దు లొలికే బిడ్డగా ఎదగసాగాడు. అతనికి 5 సం॥ వయస్సు రాగానే ఉపనయనము చేయ నిశ్చయించారు. ఆ రాత్రి బాబా కలలో అగుపించి " నేను ఇక వెడతా. మీ నుండి ఏమి ఆశించను" అని అన్నారు. దానికి భికాజీ "నేను మా యింటికి రమ్మని ఆహ్వానించానా! అటువంటప్పుడు నీవు రావడం, వెళ్ళడం అనే ప్రశ్న ఎందుకు వస్తుంది. అన్నాడు. బహుశా బాబా దత్తాత్రేయుని అవతారం కనుక ఉపనయనము చేయుటకు అంగికరించకపోవచ్చును. తరువాత శ్రీపాదకు 8 సం॥ వయస్సప్పుడు ఉపనయనము గూర్చి ప్రస్తావన వచ్చింది. కాని అతని తండ్రి తరువాత చేయవచ్చునన్నాడు.

ఒక రోజు శ్రీపాద అడవిలోకి వెళ్ళగా, కాలిలో ఒక ముల్లు దిగి ధనుర్వాతము అయింది. అప్పుడు గురువారం రోజున ప్రత్యూష కాలంలో ఒక విచిత్రమైన కల భికాజీకి కలిగింది. అందులో బాబా "ఇంకా ఏ మాత్రము కూడా ఉండలేను, ఇప్పుడు వెళ్ళిపోతాను. ఆ "అల్లా" ఏ మిమ్ములను రక్షిస్తాడు" అన్నారు. భికాజీ ఒక ఉదుటును ఎగిరిపడి, ఇంటి ద్వారము వద్దకు వెళ్ళాడు. ఒక ఫకీరు మరల ఇంటి పైవుకు చూచుచు వెళ్ళాడు. వెంటనే భికాజీకి గుర్తువచ్చింది. శ్రీపాద పుట్టినప్పుడు కూడ అదే ఫకీరు ఇంటిని చూచుచు వెళ్ళాడు వెంటనే శ్రీపాద నిద్రించుచోటుకు వెళ్ళాడు, కాని అప్పటికీ శ్రీపాద మరణించాడు. ఒక గొప్ప దైన సందర్భము, సంఘటనతో శ్రీపాద ఈ లోకంలోని వచ్చాడు. అదే గురువారం ఉదయం 7గం॥ వెళ్ళి పోయాడు. అతను, పుట్టినప్పుడు, మరణించినప్పుడు అదే ఫకీరు తన ఇంటిని ఎక్కువ ఆసక్తితో చూచుచు నడిచారు. ఆ తరువాత ఆ ఫకీరు ఎవరికి, ఎక్కడా మరలా కనిపించలేదు.

అనిల్ నారాయణ రిస్‌బూద్ అన్నారు. "బాబా మాయింటికి శ్రీపాద రూపంలో వచ్చారు. మా యింటిని ఉద్ధరించారు. అప్పటి నుండి మాపై దయ, అనుగ్రహము వర్షిస్తూనే ఉన్నారు"

సూచన: శ్రీ సాయి లీల పత్రిక: సంపుటి 59, సంచిక 9, డిసెంబరు 1989

# 8

# బహు సాహెబ్ ఆర్నాల్‌కర్ సమస్యను బాబా తీర్చిన విధానము

బహు సాహెబ్ ఆర్నాల్‌కర్, బొంబాయి నివాసి, వృత్తిరిత్యా న్యాయవాది. ఆయన స్నేహితులు తరచు పండరీపూర్ వెళ్ళేవారు. కనుక 'బాబా'ను గూర్చి ఎవరికి తెలియదు. కాని ఆయన న్యాయవాది కావున ధబోల్‌కర్, దేవ్ మమలతాదార్‌లను కలియుట జరిగింది. చాల దగ్గర స్నేహము కుదిరినది. అప్పుడు ధబోల్‌కర్ సాయిలీల పత్రికలో సచ్చరిత్ర పై రచించుటకు కావలసిన విషయ సేకరణ చేయుచుండిరి. దేవ్‌తో కలసి షిర్డీ వెళ్ళేవారు. కనుక బాబా దివ్యలీలలు బహు సాహెబ్‌కు చెప్పేవారు. అందుచే బహు బాబా భక్తులై షిర్డీ వెళ్ళవలెనని ఆతృత పడేవారు.

ఆ సమయములో చాలామంది 'బాబా' మహమ్మదీయుడనుకొనేవారు. కాని ఆర్నాల్‌కర్ బాబా సర్వాంతర్యామి భగవంతుడే అనుకొనేవారు. భక్తులు తమ ఇష్టదేవత వద్ద హృదయము విప్పి చెప్పవచ్చునుకున్నారు. అప్పుడు బహుకు ఆర్థిక సమస్యలుండేవి, రోజు వారి ఖర్చుకు కూడ ధనముండేదికాదు. బహు షిర్డీ వెళ్ళి బాబా కాళ్ళ వద్ద శరణు పొందాలనుకున్నాడు. తను బాబా వద్ద ఏమి అడగాలో మనస్సులో పదే పదే అనుకొనేవాడు. "ఒక భక్తుడు తన బాధలు కష్టములు భగవంతునికి విన్నవించకపోతే, మరెవరికి చెప్పాలి?" అని అనుకొన్నాడు. ఈ నిశ్చయముతో షిర్డీ వెళ్ళుటకు సిద్ధమైనాడు.

షిర్డీ వెళ్ళగానే ద్వారకమయి దర్శించి, బాబాను అత్యంత భక్తిశ్రద్ధలతో శరణుజొచ్చిరి. ఆయాత్రలో బహు షిర్డీలో 3 రోజులు ఉన్నారు. తరుచు ద్వారకామయి దర్శించేవాడు. కాని ప్రతిసారి బాబా చుట్టూ అనేకమంది భక్తులు, ఉండేవారు. ఒక్క సారి కూడా బాబా ఏకాంతముగాలేరు. అందుచే బహు తన హృదయమును విప్పి చెప్పలేదు. బాబా ముందు తన బాధలు విన్నవించుట అందరి ముందు సిగు పడ్డారు. 4వ రోజు బాబా ఏ పిలిచీ తన ప్రక్క కూర్చుండ బెట్టి, ఆయనతో "ఇక నీవు వెళ్ళవచ్చు, నీకు బంధువులు, స్నేహితులు లేరా?" అని అన్నారు. వెంటనే బహు తన తల బాబా కాళ్ళవద్ద ఉంచి, ఉద్వేగముతో మాట్లాడలేక పోయాడు. బహు అనుకున్నాడు "షిర్డీలో ఆచారము. బాబా వెళ్ళమనగానే ఎవరు ఒక్క నిముషము కూడా షిర్డీలో ఉండరాదు. కాని నా బాధలు బాబాకు చెప్పనేలేదు. కాని నేను వెళ్ళడమే మంచిది". నిరాశ చెంది

మెల్లగా వెను తిరిగాడు. ద్వారము చేరులోపల బాబా తిరిగి పిలిచి "బహు నీ వద్ద ఎంత డబ్బు ఉన్నది?" బహు ఆలోచనలు మొలకెత్తాయి ఇలా అనుకొన్నారు "బాబాయే ధనమును గురించి ప్రస్తావన తెచ్చారు" అని. తన వద్ద 3 రూ౹౹ కొన్ని అణాలు ఉన్నాయని అవి తిరుగు ప్రయాణమునకు సరిపోవునని అన్నారు. వెంటనే బాబా "అరే! ఫకీరుకు కూడ డబ్బు కావాలి. నీ దగ్గర ఉన్న ఆ ధనము ఇవ్వు" అని ఆదేశించారు. వెంటనే "బాబా" టాంగా బయట నీ కోసం ఉంది. వెంటనే వెళ్ళు" అన్నారు.

బహు నిరాశతో వేచియున్న టాంగా వద్దకు వెళ్ళాడు. టాంగా వాలా తెలిసిన వ్యక్తియే, నిండుగా ఉన్న టాంగాలో చోటు చూపించాడు. అతను బహు నుండి పైసలు తీసుకోలేదు. వెంటనే స్టేషను చేరారు. "ముంబయి ఎలా వెళ్ళాలి. టికెట్ కొనక పోవడం నేరము". అని ఆలోచనతో ఫ్లాట్ ఫారంపైన నిరీక్షించ సాగాడు. రైలు వచ్చి ఆగగానే, ఎదురు పెట్టే నుండి ఒకరు "వకీల్ గారు ఈ పెట్టెలోకి రండి. అని పిలిచారు అది 2వ తరగతి పెట్టె. పిలిచినది ఒక రైల్వే ఉద్యోగి. సందేహిస్తూ ఒక రోబో వలె రైలులోకి వెళ్ళాడు. సందేహిస్తూ తన వద్ద టిక్కట్టు లేదన్నాడు. అందుకా స్నేహితుడు చెప్పాడు "నేను ముంబయి ప్రయాణం చేస్తున్నాను. ఎందుకు చింత? బాబా దయవలన ఇన్నాళ్ళకు కలిశాము". వారు కలిసే సౌకర్యముగా ప్రయాణించి ముంబయి చేరారు. దిగగానే స్నేహితుడు ఎటో వెళ్ళిపోయాడు. గేటువద్ద తణిఖీ అధికారి ఉన్నాడు. టిక్కెట్లు సరిచూసుకొంటున్నాడు అందుకే ముందుకు వెళ్ళలేదు. ఇద్దరు బలమైన పల్లె వాసులు వచ్చి తణిఖీ అధికారిని నెట్టివేసారు. వారు బహు వద్దకు వచ్చి 300 రూ౹౹ గల ఒక సంచి యిచ్చారు. ఒకడు అన్నాడు "వకీల్ సాహెబ్ నేను ఈ స్నేహితుని కలుసుకోవడానికి వచ్చాను. కాని బాబా దయ వలన మిమ్ములను కలిశాను. ఒక 3 రోజులలో ఒక వాజ్యము ప్రారంభము కానున్నది, కనుక ఈ డబ్బు తీసుకోండి. కాకపోతే 'వసైకి' వచ్చి ఈ సొమ్ము ఇవ్వాలి". బహు మూగగా నించున్నారు. బాబా తన కష్టములకు బాధలకు మౌనముగా, తగిన రీతిని పరిష్కరించినందుకు.

బహు సాహబ్ వలె మనముకూడా బాబాను దర్శించుటకు ఆధ్యాత్మిక పయనము చేస్తాము. కాని త్రోవలో వచ్చు అడ్డంకులను తొలగించి, బాబాయే త్రోవలోని మూల బాధలను తీసివేసి, నిర్ధనులుగా మార్చెదరు.

ఒకసారి మనలను పవిత్రులుగా చేశాక, మనవృద్ధికి కావాలసినవి చేకూరుస్తారు. మన బాధ్యత ఒక రోబో వలె ఆజ్ఞలను పాటించుటయే మనము ఆజ్ఞలను పాటించినచో, ఆయన త్రిగుణాత్మకముగా మనలను పెంపొందించి మన అభివృద్ధికి తోడ్పడును.

సూచన: శ్రీ సాయి లీల పత్రిక: సంపుటి 58, సంచిక 7, అక్టోబరు 1979

# 9

# దాజీ సాహెబ్  పట్వర్ధన్ గారి సందేహములు తీర్చిన రీతి

1914 ప్రాంతమునకు బాబా ఖ్యాతి వాడవాడల వ్యాపించి మహారాష్ట్రలోనే ఆయనకు అనేక భక్తులు సమకూడారు. మఱికొందరు సందేహించువారు కూడా ఇది దాజీ సాబెబ్ పట్వర్ధన్ కథ, ఎప్పుడూ సందేహస్పదుడైన అతడు, ఒక గొప్ప భక్తునిగా మారిన గాథ.

దాజీ పూర్వికులు సంగ్లీజిల్లా మీరజ్ వాస్తవ్యులు. వారికి సర్కారువారి బిరుదులున్నవి దీనికి కారణం, వారు రాజకీయముగా పరపతి ఉన్నవారు. వారికి చాల భూములున్నవి, మిక్కిలి ధనవంతులు. వారికి పెద్ద "వాడ" ఉండేది అందులోనే నివసించేవారు. దాజీ తాత, హర్బత్ బాబా పట్వర్ధన్, ఒక ఆధ్యాత్మిక వేత్త గణపతి భక్తుడు, వారి కుటుంబము ఒక ధార్మిక కుటుంబము. దాజీకూడా గణపతి భగవానునికి పెద్ద భక్తుడు. దాజీ ఒక పెద్ద పాఠకుడు. వారి కాలములోని ఆధ్యాత్మిక వేత్తల, సాధు సన్యాసుల చరిత్రలు పూర్తిగా చదివినవాడు. కాని అవి అన్నిటిని శ్రద్ధగా చదువలేదు. ఒక విశ్లేషణాత్మకతతో పఠించాడు. అందులోని లీలలు నిజముగా జరిగినవా అనే సందేహముతో ఉండేవాడు. ఆసమయములో అతని స్నేహితుడొకడు తనతో షిర్డికి రమ్మనెను. అక్కడ సాయిబాబా అనే గొప్ప సాధువు వున్నారని చెప్పాడు.

బాబా ఒక మహమ్మదీయుడని వినుటచే దాజీ వెళ్ళుటకు అనాసక్తుడిగా వున్నాడు. కాని బాబాకు అనేక మంది హిందూ భక్తులు ముఖ్యముగా బ్రాహ్మణులు గలరని వినియుండెను. బాబా వారిపై ఒక మంత్రము వేసి వారిని తనవైపునకు చేర్చుకొనెనని, అతని భావము. బాబా ఒక పాడు పడిన మసీదులో ఉండేవారని, భిక్ష అడిగేవాడని, ఆ మసీదులోనే ఒక "తులసి"వనం ఉండేదని వినియుండెను. అతనికి బాధ, ఆశ్చర్యము కలిగించినది బాబా నీళ్ళతో దీపములు వెలిగించుట అది దాజీ స్వయముగా చూడదలచెను. దాజీ, బాబా సన్యాసి వేషములో వున్న మాంత్రికుడు  అని నిరూపించ దలచెను. మే 1914లో షిర్డీ వెళ్ళ నిశ్చయించాడు. ఇప్పుడు మాదిరిగా ఆ రోజులలో షిర్డీ వెళ్ళుట అంత సులభముకాదు. ప్రయాణము బహుదూరము చాల కష్టతరము. దాజీ మీరజ్ నుండి పూణె రైలులో పయనించి, అక్కడ నుండి వేరే రైలులో మన్మాడ్ వెళ్ళి, అక్కడ నుండి కోపెర్‌గాంకు చేరాడు. కోపెర్‌గాంలో రైలు దిగి "టాంగా"లో షిర్డి వెళ్ళాడు. సుదీర్ఘ ప్రయాణములో అలిసిపోయి, బట్టలు మాసిపోయి వికారముగా అయ్యాడు. తను స్నానమాచరించి,

శుభ్రమైన బట్టలు వేసుకోవాలని అనుకొన్నాడు. ఆ ఆలోచనలతో రైలు స్టేషను నుండి బయటకు వచ్చాడు.

రైలు స్టేషను వద్ద ఒకపెద్ద బావి కలదు. కాని 60 అడుగులతో చాల లోతుగా ఉన్నది. దాజీ బావిలోకి చూచెను. అందులోని స్వచ్ఛమైన నీరు ఆకర్షింపజేసెను. ఆ సమయములో దాజీ 20 సం॥ యువకుడు, గజ ఈతగాడు. పెద్ద ఆలోచన లేకుండా నూతిలోకి దూకాడు. పల్లెవాసులు ఇది చూచి " ఈ బ్రాహ్మణుడు ప్రాణములు తీసుకొనుటకు నూతిలోనికి దూకెనా!" అని ఆశ్చర్యపడిరి. దానిలో తాను మునిగి పోతున్నట్లు తోచెను. నిస్పృహతో చేతులు ఆడింపసాగెను. తను ప్రయత్నించిన కొలది లోతుకు మునగ సాగాడు. నిరాశగా పైకి వచ్చుటకు ప్రయత్నించి గట్టిగా ఊపిరి తీసుకొనెను, కాని ఫలించలేదు.అప్పుడు తాను మునిగిపోయి, ప్రాణములు పోగొట్టుకొందుననుకొన్నాడు.

ఆక్షణములో బాబాను తలచుకొని నిశ్శబ్దముగా ప్రార్థించెను "బాబా చాలా దూరము నుండి నిన్ను పరీక్షించుటకు వచ్చితిని, నీవు నాకు సరిగానే బుద్ధి చెప్పావు. నిన్ను కలియకుండానే స్వర్గమునకు పంపుచున్నావు. నాకు కొలది కాలము క్రితమే వివాహమైనది. పిల్లలు కూడా లేరు. నా భార్య చిన్న వయస్సులోనే "విధవరాలు"గా మారును. అది గమనించి నన్ను రక్షింపుము. నన్ను కాపాడినచో జీవితాంతము నిన్ను సేవించి, నీ భక్తుని అవుతాను. "ఇలా అనుకొనిన క్షణములోనే దాజీ తాను ఒకరాయి అంచున నిలబడెను. అందువలన అతను మునిగిపోలేదు. వెంటనే బావి అంచులు పట్టుకొని మెల్లిగా పైకి వచ్చెను. పల్లెవారు గుమిగూడి ఆతనిని క్షేమముగా బయటకు లాగిరి. దాజీ చేతులు జోడించి, తనను రక్షించినందులకు బాబాకు కృతజ్ఞత తెల్పెను. తరువాత టాంగాలో షిర్డీ వెళ్ళి, ద్వారకామయిలో బాబాను కలిసెను. బాబా పలుకరించి "అరె! బ్రాహ్మణుడా ఇప్పటికైనా గురి కుదిరినదా" అని అడిగారు.

దాజీ ముందుకు వెళ్ళి, బాబా కాళ్ళపైపడి కాళ్ళను పట్టుకో సాగెను. అప్పటి నుండి దాజీ బాబాకు అత్యంత భక్తునిగా మారి, ప్రతి రోజు లేవగానే, బాబా దయవలననే అని గ్రహించప సాగెను.

మనలో ప్రతివారు భవసాగరములో కష్టములను ఈదుటలో గజ ఈతగాళ్ళే. కాని వాస్తవముగా ములిగిపోవుదము. కాని ప్రార్థించి, సద్గురువుకు దాసులమై వారి కృపా వీక్షణములతో క్షేమమైన చోటు చేరుదము.

ఒకసారి మనము రక్షింపబడినాక, మన గురించి, తెలుసుకొని, ఆత్మజ్ఞానము పొందుటకు ప్రయత్నించవలెను. అందు చేతనే బాబా దాజీని "బ్రాహ్మణుడా" అని సంబోధించెను.

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక: సంపుటి 3, సంచిక 4, జనవరి – మార్చి 2013

# 10

# బాబా శ్రీమతి "ప్రధాన్"ను దీవించుట

షిర్డీ దర్శించి బాబాను కలవాలనుకొనే, ధైర్యము, భక్తి, శ్రద్ధలు పట్టుదల గల ఒక వనిత గాధ థానే నివాసి మంగళప్రధాన్ అనే భక్తునిచే చెప్పబడిన కథ. దురదృష్టవశమున శ్రీమతి ప్రధాన్ అసలు పేరు చెప్పలేదు. ఆ ధైర్యవంతురాలగు స్త్రీ, మంగళ భర్త యొక్క అవ్వ, అందుచే ఆమెను శ్రీమతి ప్రధాన్ అని చెప్పడమైనది.

రాయగఢ్ జిల్లా "పెన్" సమీపమునగల 'సవర్‌సాయి' గ్రామ నివాసి శ్రీమతి ప్రధాన్. ఆమె బాబాను కలియుటకు ఎంతో ఆశతో భర్తను వెళ్ళుటక ప్రార్థించినది. కాని ఆమె భర్త అంగీకరించలేదు. "నేను నీకు పైసా కూడ యివ్వను. ఎలా వెడతావు?" అని అన్నాడు. కుటుంబమంతా కోరినను ఆయన అంగీకరించలేదు.

మంగళ మామ గారు గుర్తు తెచ్చుకొన్నారు. "మా తల్లిగారు కొంత సమయము ఊరుకున్నారు, కాని మనస్సులో ఒక ప్రణాళిక ఆలోచించారు. ఆమెకు షిర్డీ వెళ్ళుటకు ఎంత ధనమవసరమో తెలియదు. కాని చాల డబ్బే కావాలి. అందుచే పుట్టింటివారిచ్చిన నగలు, తన తల్లిదండ్రులు బహుమతిగా నిచ్చినవి, అన్ని కుదువ పెట్టారు. షిర్డీ ఎక్కడ ఉందో ఆమెకు తెలియదు. కాని ఆమె చాల పట్టుదలకలది. ఒకసారి అనుకున్న తరువాత ఎదీ ఆపలేదు. ఆమె కొన్ని వాకబులు చేసి, అహమ్మదునగర్ దగ్గర ఉన్నదని తెలుసుకున్నది. కాని ఒక భక్తుడు భగవంతుని వద్దకు పోవలెననిన, అంతా సవ్యముగానే జరుగును. అప్పుడు నాకు 13 సంవత్సరములు. నన్ను కూడా తీసుకొని, నడుము విరిగే, పెద్ద శ్రమతో కూడిన షిర్డి ప్రయాణము జరిగినది.

మొదటి తడవ ప్రయాణము ఎడ్లబండిలో, 100 మైళ్ళు సవర్‌సాయి నుండి ఖోపోలీ ఖర్జత్ వరకు. తరువాత ఖర్జత్ నుండి రైలులో ఒకే మారు షిర్డీ చేరాము. కాని ప్రయాణములో మా తల్లిగారు సందేహములో పడ్డారు. "షిర్డీకి తరచు కలరా మహమ్మారి వస్తుంది. "నా కుమారునికీ కలరా సోకితే నేనేమి చెయ్యాలి? అయినా మేము షిర్డీ చేరి బాబాను కలిశాము. మేము ద్వారకామయి చేరి మెట్లు ఎక్కగానే బాబా "మిమ్మల్ని ఇక్కడకు ఎవరు రమ్మన్నారు? అదీ నగలన్నీ తాకట్టు పెట్టి. నీ భర్త వెళ్ళవద్దనినా యెందులకు వచ్చారు. నేను మిమ్మల్ని రమ్మని కోరేనా" అని అరిచారు. అప్పుడు నా తల్లికి బాబా యొక్క "సర్వవ్యాప్తి" తెలిసిది. కారణము తన యింట్లో జరిగిన ప్రతి విషయము బాబావారు చెప్పుటయే. వెంటనే ఆమె బ్రహ్మానందముపొంది బాబాతో "మీకు ఏమి సేవ చేయగలనని పలికారు. దానికి బాబా "నీ కుమారునికి కలరా సోకినదా? అట్లే జరుగనీ. అరే! అమ్మా నీ గడప దగ్గర ఒక మంచి మారేడు చెట్టు ఉన్నది. ఆ బిల్వపత్రములు నాకు ఇవ్వు అన్నారు. తరువాత బాబా దీవించి మాకు గుప్పెడు "ఊది" ఇచ్చినారు.

ఆ యాత్ర తరువాత మా తల్లి గారి జీవితంలో మార్పు వచ్చింది. జీవితాంతము వరకు ఆ చెట్టు బిల్వపత్రాలు, బాబా పటమునకు అర్పించేవారు. తన జీవితము అవసరమున్న ఇతరుకు సేవ చేయుటలో గడిపారు. తెలివిగా, బహుజాగ్రత్తగా బాబా ఇచ్చిన "ఊది"ని అనారోగ్యవంతులకు, స్త్రీలకు కాన్పు సమయములోను ఇచ్చేవారు. ఆ గ్రామమంతటికి ప్రియమైన "అత్త"గా మారారు.

బాబా ఆమెకిచ్చిన మరొక వరము, జరిగినది చెప్పుట. పల్లెవారు వచ్చి, తప్పిపోయిన తమ "ఆవు" ఎక్కడ ఉన్నదని అడిగేవారు. "కాకు" వెంటనే బాబాను ప్రార్థించి, ఆ ఆవు ఎక్కడ ఉన్నదో సరిగా చెప్పేవారు. ఆమె వ్యవసాయదారులకు, గోష్ఠేల కాపరులకు ఇంకా బలహీనులకు సహాయము చేసేవారు. ఆమె మరణించేవరకు బాబా పటానికి పూజించేవారు, బాబా ఆ పటము స్వయంగా ఇచ్చారు కనుక ఈరోజు వరకు ఆ పటము మా వద్ద వుంది.

చివరగా మంగళ చెప్పారు " నేను ఈ మహత్తర" లీల విన్నాక ఆ మారేడు చెట్టు ఆకులు బాబాకు సమర్పించ మొదలు పెట్టాను. అతి గర్వముగా చెపుతాను, "ఇప్పుడు, ఈ రోజు వరకు, బాబా యిచ్చిన ఆ పటానికి పూజ చేస్తూనే వున్నాము"

సూచన: శ్రీ ప్రసాద్, దీపావళి సంచిక 1999

# 11

# మునులు అందరిని గౌరవించిన తీరు

బాప్‌కార్ మహారాజ్ అనే సన్యాసి బైరాగ్ నుంచి ఒకసారి ముంబయి దర్శించారు. ఆయన భక్తుడు నానాసాహెబ్ పిట్‌కర్ వారిని కలిసి ఆతిధ్యమిచ్చారు. తమ ఇంట కొన్ని రోజులు ఉండమన్నారు, కాని బాప్‌కార్ మహారాజ్ తమను బలవంతము చేయవద్దని, తాను షిర్డీ వెళ్ళవలెనని పలుమార్లు చెప్పారు. ఆయన తన కుమారునికి ఉత్తరమురాసి, మరుసటి రోజు షిర్డీ వెళ్ళమన్నారు. అందుచే బాప్‌కర్ మహారాజ్‌కి అక్కడకు వెళ్ళుట చాల ముఖ్యము. నానాసాహెబ్, మిగిలిన భక్తులు వారి దర్శనమునకు వచ్చుటచే, అనుకున్న సమయానికి వెళ్ళలేక పోయారు. అందరి సాధువుల వలె భక్తుల కోరికపై సమయపాలన జరుగలేదు.

బాప్‌కార్ కుమారుడు, అనుకున్నట్లుగా షిర్డీ చేరారు. వారికి ఎవరు తెలియకపోవుటచే ద్వారకామయి చేరి, ఆరతికి కొద్ది సమయము ముందు ఒక మూల కూర్చున్నాడు. బాబా మూల కూర్చుని ఉన్న యువకునిపై దృష్టి సారించారు. తన ఆంతర్యములో ఆ యువకుడెవరో తెలుసుకొని, అతనిని, శ్యామాని గుడిలోకి రమ్మన్నారు. "ఈ యువకుని తండ్రి ఆధ్యాత్మిక శిఖరములు అందుకొనిన ఒక గొప్ప సాధువు. ఆయన ఈ రోజు ఇక్కడకు రావలసి ఉంది. కాని ఆయన భక్తులు ముంబయులో ఉండమని కోరిరి, వారిని నిరుత్సాహపరచలేక అక్కడ మరొక రోజు ఉండి పోయారు. అందుచే వారి పుత్రుని మనము ఆదరించాలి కనుక ఈ రోజు ఈ యువకుడు నా ఆసనము మీద కూర్చుండును, శ్యామా ఆరతిని పూర్తి చేయండి" అని అన్నారు.

కనుక ఆరోజు బాబా భక్తులందరు, బాబాకి చేయవలసిన పూజలు ఆరతి ఆ యువకునికి చేశారు. బాబా ఎప్పుడు తనను దర్శించు సాధు, సన్యాసులకు చాలా భక్తి శ్రద్ధలతో గౌరవించేవారు. ఆ విధముగా, ఈ ఉదాహరణతో, బాబా భక్తులకు సాధు సన్యాసులను ఏవిధముగా సన్మానించాలో తెలియజేశారు.

సూచన: శ్రీ సాయి ప్రసాద్ పత్రిక, దీపావళి సంచిక 1993

# 12

# బాబా తమ్మాజీకి సరియై దారిని చూపుట

షిర్డీలో నివసించు తమ్మాజి, చిన్న వయస్కునిగా ఉన్నప్పుడు ఒక పేరొందిన మల్ల యోధుడు కావాలని కోరిక. కానీ తమ్మాజీ తల్లిదండ్రులు పేదవారు కావున తమ్మాజీకి కావలసిన పాలు ఇవ్వలేక పాయిరి. బలవర్ధక ఆహారము కూడలేదు. అవి మల్లులకు తీవ్రమైన కుస్తీ శిక్షణకు అవసరము. కాని తమ్మాజీ తన లక్ష్య సాధనకు పట్టుదల కలిగి ఉన్నాడు. అతను ఇలా అనుకున్నాడు. "బాబా అనేక మంది భక్తులకు కావలసిన ధనము ఇచ్చారు. నేను కూడ వెళ్ళి సహాయము డబ్బు, అడుగుతాను".

అతను బాబా దగ్గరకు పోయి తన కోరిక, ఒక పేరుగాంచిన మల్లయోధుడగుటగా చెప్పెను. బాబా ఓర్పుగా అంతా విని "సాధు, సన్యాసుల ధనంపై ఆధారపడుట మంచిది కాదు. నీకు కొంత వ్యవసాయ భూమి ఉన్నది. దానిని జాగ్రత్తగా దున్ను. నీ భూమిలో ఇత్తడి నాణెములు గల ఒకకుండ ఉన్నది అని అన్నారు. బాబా చెప్పిన మాటలు నిజముగా నమ్మి, మరుసటిరోజు జాగ్రత్తగా భూమి దున్నెను. బాబా దయతో తను నిశ్చయముగా కృతార్థుడగుదునని నమ్మి, మల్లయోధుడగుట అను ఆలోచన విరమించుకొనినాడు.

కాని అది చెప్పినంత సులభముకాదు. తమ్మాజీకి ఉన్న భూమి చాల తక్కువ, అప్పిచ్చిన జలగలు వారి భూమిని చాలా వరకు మ్రింగివేశారు. చాల మంది జనులు బ్రిటిష్ పాలన అందరికి సమానమని అనుకొనిరి, కాని ప్రొద్దుట నుండి సాయంత్రము వరకు కష్టించు వ్యవసాయ దారులను ఆ పాలన దయనీయ స్థితికి నెట్టి బీద స్థితికి తెచ్చుచున్నది. అప్పులు ఇచ్చే మొసళ్ళు చాల భూమిని కబళించిరి. వ్యవసాయదారులు, తక్కువ ఆదాయము కొరకు వారి దగ్గర రాత్రింబవళ్ళు పని చేసిరి. అయినా తమ్మాజీ రాత్రింబవళ్ళు కష్టించగా, తమ్మాజీ పొలము మంచి పంట ఇచ్చింది. తరువాత, అప్పులిచ్చిన వారి నుండి కొంత సొమ్ముతో మరికొంత పొలము కౌలు తీసుకొనెను. అది సమృద్ధిగా ఆదాయము సమకూర్చింధి. బాబా దయతో గోదావరి నీరు వ్యవసాయమునకు లభించింది. షిర్డీ దగ్గరకు కాలువలు వచ్చినవి అనతికాలములో తమ్మాజీ పొలము వృద్ధి చెందినది. అతను మరిన్ని పొలములు కొనెను. తరువాత అతడు 150 ఎకరాల పొలము సంపాదించాడు మరియు తన కుటుంబము చాల ధనవంతమైనది అయినది.

తమ్మాజీ అన్నారు. "ఇదంతా బాబా చలువ, నేను ఆయనకు సర్వదా కృతజ్ఞుడను, నాకు సరియైన మార్గము చూపినందుకు ఆయన మాటకు వినకపోతే, నేను, నా కుటుంబమునకు ఏమైఉండేదో తెలియదు.

సూచన: "షిర్డీ కె మహాన్, సంత్ శ్రీసాయిబాబా". రచయిత: పాండరంగ బాలాజీ కవ్‌డే

# 13

# సాధువులకు కుల, మత, జాతులు లేవు

శ్రీ క్రిష్ణాజీ విష్ణు గన్‌పూలె పిన్న వయసులోనే బాబాను కలియుట అదృష్టము. ఆయన 1887లో ఒక ఆచార వ్యవహారములతో కూడిన బ్రాహ్మణ కుటుంబములో పుట్టి "సంగమనేర్"లో నివసించిరి. అప్పుడు క్రిష్ణాజీ ఆంగ్లమాధ్యమములో 1వ తరగతి చదివేవారు. ఒకసారి వారి తరగతి వారు పిక్నిక్ వెళ్ళారు. వారి ఉపాధ్యాయులు షిర్డీ వెళ్ళి ఆనందముగా గడిపి, సాయిబాబాను దర్శించు కోవాలని అనుకొన్నారు. పిల్లలనందరిని తల్లిదండ్రుల నుండి అనుమతి తెమ్మని ఉ పాధ్యాయులు కోరిరి. ఆ సాయంత్రము క్రిష్ణాజీ, ఇంటికి వెళ్ళి తల్లిని "పిక్నిక్"కు అనుమతి కోరిరి. వెంటనే తల్లి తన  అంగికారము తెల్పినది, కాని క్రిష్ణాజీ "బాబా మహమ్మదీయుడు.  నేను వెళ్ళదలుచుకో లేదు" అనెను. అందుకు తల్లి, నీవు వెళ్ళాలి ఎందుకంటే  సాధువులకు ఎటువంటి కుల, మత, జాతులు ఉండవు అని చెప్పారు. కొన్ని రోజుల తరువాత అతని పేరు జాబితాలో ఉంది. అతను వెళ్ళదలచాడు అనుట కంటే బాబా అతనిని షిర్డీ రప్పించుకున్నారు అనటం సబబు.

ఆ తరగతి వారు షిర్డీ వచ్చిరి. తన తరగతి పిల్లలు అందరూ వారు బాబాకు మోకరిల్లిరి. క్రిష్ణాజీ ఆఖరి విద్యార్థి. బాబా అతనితో "నీవు ఉత్తమ బ్రాహ్మణుడవు. నేనా ఒక తక్కువ జాతి మహమ్మదీయుడను. నీవు నాకెందులకు మోకరిల్లెద"వనెను. ఆ సాయంత్రము తరగతి వారందరు ఇళ్ళకు చేరిరి. కాని క్రిష్ణాజీ వెళ్ళలేదు. బాబా అతనిని షిర్డీలో ఉంచివేసారు. క్రిష్ణాజీ బాబాతో 11 నెలలు ఉన్నాడు. అతనిని సంవత్సరాంత పరిక్షలముందు పంపెను. కాని అతడు అత్యుత్తమునిగా పరిక్షలలో విజవంతుడయ్యాడు. అతని తల్లి లక్ష్మీబాయి విష్ణుగన్ పులే, బాబాకు భిక్ష ఇచ్చి బాబా దీవనలు పొందిన, అదృష్టవంతురాలు. క్రిష్ణాజీ, లక్ష్మీబాయి ఇరువురు కూడా బాబాకు అత్యంత భక్తులు. బాబా వారిని ఎల్లప్పుడు కాపాడుతు, వారి అవసరములు తీర్చుచు, అతిసౌఖ్యవంతమైన జీవనమునకు తోడ్పడెను.

సూచన: సాయి ప్రసాద్ పత్రిక  దీపావళి సంచిక 1999

# 14

# బాబా గజానన్ ప్రధాన్ గారి రాచపుండును మాన్పుట

1910లో గజానన్ రామచంద్ర ప్రధాన్ తన చీలమండ పై గల వాపు బాధవలన షిర్డీ వచ్చాడు. ముంబయి వాసి, గజానన్ ఒక యువకుడు. అతనికి చీలమండ చుట్టూ వాపు, బాధ ఆసంవత్సరములో మొదలైనది. అతనిని ఒక ఆయుర్వేద వైద్యుడు పరిశీలించి వైద్యము చేసెను. తరువాత ఒక హకీం, కాని నివారణ కలుగలేదు. గజానన్ శ్రద్ధగా మందులు వాడాడు, ఆకు పసరు వైద్యము కూడ పొందాడు. రాత్రి పగలు వాపు చుట్టా పిండి కట్టువేసెను. పగులుటకు మారుగ, ఆ పుండు గుండ్రముగా గట్టి పడినది. ఆయుర్వేద వైద్యుడు, హకీం, వైద్యము మానిరి. గజానన్‌కు అతిబాధాకరమైన వాపు, పుండు మిగిలినవి. ముంబయి వాసి కావున తల్లిదండ్రులు ఒక ఆంగ్ల వైద్యునికి చూపిరి. వైద్యుడు కొన్ని గోళీలు ఇచ్చి, వారములో తగ్గనిచో తాను శస్త్ర చికిత్స ద్వారా, రాచపుండు తీసెదననెను. కాని వాపు క్రమేణ వృద్ధి చెందినది. ఆతని తల్లి చాలా వ్యథకు గురియై, తన కుమారుని పరిస్థితికి చాలా దిగులు చెందినది.

ఒక సాయంత్రము, వారి కుటుంబ స్నేహితుడు ఒకరు వచ్చి ఒక 15 రోజులపాటు షిర్డీ వెళ్ళి అక్కడ ఉండమని సలహా ఇచ్చినాడు. అక్కడ ఒక అద్భుతమైన సాధువు "సాయిబాబా" ఉన్నారు. ఆయన అనేక మందికి, వింత రోగములు నయము చేసిరి. మీరు ప్రయత్నించండి అని అన్నాడు. శ్రీమతి ప్రధాన్ (తల్లి) స్నేహితుని సలహాపాటించదలచెను. తరువాతి రోజే అతని తల్లి, తమ్ముడు నానాతో కలిసి షిర్డీ బయలు దేరారు. షిర్డి చేరగానే ధర్మశాలలో ఒకగది తీసుకొని, గజానన్ విశ్రాంతి తీసుకొనసాగెను. అతని తల్లి, తమ్ముడు ఊరులోకి వెళ్ళి, తిరిగి, సరుకులతో గది చేరి, వంట చేయసారిగి.

ఊరిలో అనేక దేవాలయములు ఉన్నవి. అక్కడ కూర్చుని ఆ ఊరివారిని బాబా ఎక్కడ ఉన్నారని వాకబు చేసిరి. ఆయన ఒక మసీదులో ఉంటారని తెలుసుకొన్నారు. వారు నడుస్తూ ఉన్నప్పుడు, దారిలో "ఆరతి" గంట వినిపించగానే "ద్వారకామయిలోకి వెళ్ళారు. అక్కడ బాబాకి అర్చన, హారతి ఇస్తున్నారు. "అల్లా మిమ్ములను కాపాడును అన్నారు." గదికి చేరగానే వారు గజానన్‌కు జరిగినదంతా విశదీకరించిరి. గజానన్ ఖిన్నవదనముతో "నేను బాబాను ఎప్పుడు దర్శించెదను? ఆరోజు నా జీవితములో చాలా ముఖ్యమైన రోజు" అని అనెను.

తరువాతరోజు ద్వారకామయి నుండి గంట వినగానే గజాననన్‌ను విడిచి అందరు మధ్యాహ్నము "ఆరతి"కి వెళ్ళారు. ఆరతి ముందు బాబా "ధర్మశాలలో ఉన్నభక్తుడు

ఆరతి కొరకు రాలేదు" అన్నారు అందుకు తల్లి "గజానన్ చీల మండల వాపు బాధతో ఆరతికి రాలేక పోయెను" అన్నది. బాబా అరిచి "వెళ్ళి వెంటనే ఆరతి"కి తోడ్కొనిరండి" అన్నారు. వెంటనే శ్రీమతి ప్రధాన్, నానా వారిగదికి వెళ్ళి గజానన్ కుంటి నడకకు సాయము చేసి తీసుకువచ్చిరి. వారు వచ్చినప్పటికి "ఆరతి" ముగిసినది. భక్తులు బాబాకు మోకరిల్లుచుండిరి. వెంటనే బాబా ఒక రాయి తీసుకొని గజానన్ కుడి చీలమండపై విసరినారు. గజానన్ బాధతో క్రిందపడినాడు. కాని పుండు పగిలినది, చీము, నెత్తురు దాని నుండి ప్రవహించివని. శ్రీమతి ప్రధాన్ అక్కడ ఉన్న పువ్వులు ఆకులతో తుడిచినది, "ఊది" గాయమునకు పూసినది. గజానన్ చీముకారు గాయము సద్దుకోగా, అన్ని "ఆరతులను" దర్శించాడు. బాబా దీవెనలు పొంది, వారు ఇల్లు చేరిరి.

కొద్ది రోజులు తరువాత గజానన్‌కు రైల్వేలో పని దొరికినది. అతను బాబాకు తన అమిత బాధకు నివారణ ఇచ్చినందుకు చాల కృతజ్ఞతలు తెలిపాడు. తరువాత అతను బాబా మహా సమాధి పొందు వరకు ప్రతి సంవత్సరము 2 లేక 3 సార్లు దర్శించేవాడు. అమిత భక్తితో బాబా పటమును ఆరాధించేవాడు. రోజుకి 8 గంటల పాటు నిత్యం పారాయణ చేసేవాడు తన మరణము వరకు.

షిర్డీ వెళ్ళడానికి అనేక కారణములుండవచ్చును. కాని బాబా భక్తునిపై దృష్టి సారించి, తన పాదాల వద్దకు రప్పించుకొనును.

సూచన: శ్రీ సాయి ప్రసాద్ పత్రిక: దీపావళి సంచిక 1999

# 15

# డా॥ ఇనాందార్‌కు ఆధ్యాత్మిక జ్ఞానోదయము

సాధువుల అనుగ్రహము పొందుట తేలిక కాదంటారు. బజారుకు పోయి కిరాణా కొట్టులోనో, బజారులోను సాధువు దయ దొరకదు. మనిషికి ఓర్పు, భక్తి కావాలి. సమయమాసన్నమైనప్పుడు, ఆసాధువే తన కృపను భక్తునిపై కురిపిస్తారు. డా॥ ఇనాందార్, అతి చిన్నవయస్సులోనే బాబాదయ పొందిన ఒక ధన్యాత్ముడు మరియు వైరాగ్యము పొందెను. ఆయన పూర్తి పేరు, నివాసము దురదృష్టవశమున తెలియదు. గిర్గాం వాసి, రజనీ బుర్కే ఆయన కథ ఇలా వివరించారు.

డా॥ ఇనాందార్ బాబాను గూర్చి చదివారు, విన్నారు. ఆయన ఇలా అనుకొన్నారు. "నేను అటు వంటి మహా దివ్యమైన సాధువుపాదల వద్ద శరణుపొంది, ఆయన నాపై కరుణ చూపినచో నా జీవితము ధన్యముగును. నేను వెంటటే షిర్డీ వెళ్ళి బాబాను కలిసెదను." ఆయన షిర్డీలో ఏదో ఒక రోజు నాపై ఆయన దయా దృష్టిచూపుతారు అనే ఆశతో వెళ్ళాడు. ఆయన షిర్డీలో ఒక వారము ఉన్నాడు. తరువాత మనస్సు చికాకులోను కాగా అనుకున్నాడు. "నేను ఇక్కడ ఎన్ని రోజులు ఉండాలి? బాబా నాకు మార్గము చూపుటలేదు. అనవసరముగా కాలము వృధా యుగు చున్నది. నేను వేరొక సాధువును చూడాలి వారు నా ఆందోళన పోగొట్టి సత్యపథము చూపుతారు" అని.

తరువాత రోజు వెళ్ళుటకు అనుమతి తీసుకొని ఈ డాక్టరు ధనోలి చేరారు. సాతం మహారాజ్‌ని చూచుటకు ఉత్సుకతతో అతి శ్రద్ధతో, సాతం మహారాజ్ తనకు శాంతి కలుగజేసి దయతో మార్గ నిర్దేశము చేయుదురనుకొన్నాడు. ధనోలిలో వారు ఎక్కడ ఉంటారు, ఎప్పుడు కలియవచ్చో అని వాకబు చేశాడు. డాక్టరు గారు ధనోలిలో రెండు రోజులు ఉన్నాడు. ఆందోళనతోను, చింతలతోను గడిపారు. ఆయన ఒక కొండ శిఖరమునకు వెళ్ళి "ఇంకా ఎన్ని రోజులు వృధాగా గడపాలి" అని అనుకొన్నాడు.

ఆ వెంటనే సాతం మహారాజ్ పాడుతూ తన ముందుకు వచ్చి "నీకు ఒక సాధువు పైన కూడ గురి లేదు. వారు నీ ఎడల ఎందుకు దయ చూపెదరు? నీ చికాకు మనస్సు అన్ని వైపులకు పరుగు తీస్తుంది. అటువంటప్పుడు ఎవరు నీకు శరణాగతి చూపుతారు? నీ భక్తి పూర్తి దాసోహము కోరుటలేదు. అందుచే నీ మనస్సును, బుద్ధిని ఒక సాధువుపై కేంద్రికరించుటకు పూనుకో. అప్పుడు నీ ఆధ్యాత్మిక లక్ష్యము నెరవేరుతుంది." అని దీవించారు. సాతం మహారాజ్ డాక్టరుని షిర్డీకి వెంటనే వెళ్ళమన్నారు.

డాక్టరు షిర్డీకి మరలిరాగానే బాబా చిరునవ్వుతో "భగవంతుడు పేరు కలిగిన, ప్రతి వస్తువులోను ఉన్నాడు. ఆయన సర్వాంతర్యామి." అన్నారు డా॥ ఇనాందార్ ఇద్దరు సాధువులకు ఒకేలా దృష్టి ఇద్దరు ఒకేలాగ చెప్పారు. అని ఆశ్చర్యపోయాడు. అదే డా॥ ఇమాందారుకు జీవితంలో మలుపు, ఆక్షణం నుండి బాబా భక్తులుగా మారారు. క్రమేణ వారి భక్తి స్థిరపడింది ఒకే దానిపై కేంద్రీకృతమైనది. ఆయన నమ్మకము పెరిగింది, వారికి పూర్తి "వైరాగ్యము" వచ్చింది. వారికి మనసంతా బాబాపై భక్తి శ్రద్ధలతో నిండినది. బాబావారిని అనుగ్రహించారు. తరువాత ఇనాందార్ సౌరాష్ట్రలో బాబా మహత్యములు పాడుచు తిరిగారు. పోర్బందరులో నివాసమేర్పరచుకొనినారు. సౌరాష్ట్రలో ప్రముఖ గోంగ్డీవాలా బాబా (గొఱ్ఱె కంబళి సాధువు) గా ప్రసిద్ధియైనారు.

సూచన: సాయి ప్రసాద్ సంచిక దీపావళి 1991

# 16

# కూలి పరిశ్రమ యొక్క విలువ

1946మే నెలలో వసంత్ ప్రధాన్, ఆయన స్నేహితుడు షిర్డీ దర్శించారు. ఆ సాయంత్రము చల్లటి చక్కటి సాయంత్రపు గాలులతో పగటి వేడితగ్గి చల్లబడినది కనుక స్నేహితులిద్దరు గ్రామములో కొంత దూరం నడిచారు, ఎవరైనా ఒక వయస్సు మళ్ళిన పల్లె వానిని కలిస్తే వారు బాబా లీలలు, ఉత్సాహపరిచే గాధలను తమకు చెప్పునని అనుకొన్నారు. వారు గ్రామపు ఇరుకు సందులలో వెడుచు ఒక మహమ్మదీయ ముసలివానిని కలిశారు. అతను ఒక రాయిపై కూర్చుని 'బీడీ' ని పీల్చ సాగాడు. వసంత్ "బాబా నీవు ఈ ఊరివాడివేనా" అని అడిగాడు. ఆత్రుతతో ఆ మనిషి తల ఊపాడు. వంసత్ అతనిని బాబాతో తన అనుభవము చెప్పమన్నాడు. ఆ మనిషిపేరు చెప్పబడలేదు.

అతను ఇలా అన్నాడు "నేను బాబా వద్ద కూర్చుని వారి "చిలుము" పీల్చే వాడిని. ప్రతి రోజు వారి దర్బారుకు పోయి శ్రద్ధగా వినేవాడిని. బాబా చాల వింతగా మాట్లాడుతారు. ఎప్పుడైనా ఒక భక్తునికి ఒక విషయము చెప్పదలచిన వారు వేరే వారిని చూచుచు, అతనికి ఆ సందేశము లేక సలహా ఇచ్చెదరు. కనుక వారు చూచుచున్నవ్యక్తి కలవరపడును కాని ఆ భక్తుడు ఆ సందేశము తన కోసమేనని, చాలా జాగ్రత్తగా, ఏకాగ్రతతో వినును. తరువాత బాబాకు మోకరిల్లి ఆయన సలహా వినును.

ప్రతి రోజు బాబా చాల ధనము పంచి పెట్టును. 5,10,50..... 100 రూ॥ కూడ భక్తులకు పంచును. కాని ఎప్పుడు నాకు ఇవ్వలేదు. నాకు చిన్న పొలం ఉన్నది దాని రాబడితో నా జీవితం వెడుతోంది. ఒక రోజు బాబాను పలకరించి "నేను చాల బీదవాణ్ణి కాని నాకు ఒక పైసా కూడ ఇవ్వటం లేదు అని అడిగాను. అందుకు బాబా "అరే! నీకు ధనమెందుకు. నీ పొలంలో ఒక కుండలో బంగార"మున్నది అన్నారు. మరుసటి రోజు జాగ్రత్తగా దున్ని, మంచి ఎరువులు వేసి గింజలు నాటాను. ప్రతిరోజు బాబా మాటలు ప్రతిధ్వనించగా చాలా జాగ్రత్తగా పనిచేశాను. కాలం గడిచింది. నాకు ఎన్నడు బంగారం గల కుండ దొరకలేదు. కాని శ్రమ ఫలితంగా పంట అమితంగా వచ్చేది. తక్కువ సమయంలోనే ప్రక్కనగల 3 పొలములను కొన్నాను. నేను చాల భాగ్యవంతునిగా మారాను. అప్పుడు తెలిసింది, బాబాను ఎప్పుడు స్మరించుచు, కష్టపడి పనిచేసినచో తప్పక విజయం సిద్ధిస్తుందని. చాల సంవత్సరముల తరువాత బాబాతో "ఇంకా బంగారంతో నిండిన కుండ దొరకలేదని అన్నాను. బాబా నవ్వుతు అన్నారు. "ఇంకా ప్రయత్నించు" ఆవిధంగా బాబా మాటలు నిజమయ్యాయి. నేను చాల భాగ్యవంతుణ్ణి, ఆనందంగా ఉన్నాను. బాబా నాకు ఉపదేశించినది. "నా శ్రమ:

వారి దయా వీక్షణాలే నాకు కలిగిన అమితమైన పంట.

వసంత్ కూడ ఈ కథ నుండి ఒక పాఠమునేర్చుకున్నాడు . 19 ప్రకరణ, శ్రీసాయి సచ్చరిత్రలో హేమద్ పంత్ ఇలా వ్రాశారు." నీవు నీకు గల శక్తితో పరిశ్రమ చెయ్యి. ఎప్పుడు నీ వెనుక ఒక పాత్రనిండా పాలతో ఉంటాను. నీవు కఠినమైన పనిచేయకపోతే నీ వెనుక పాల పాత్రతో నేను ఉండను."

బాబా చదువరులకు, చదువు రాని వారికి తన భక్తులకు ఆధ్యాత్మిక జ్ఞానము, అతి తేలికగా అందించారు. బాబా ఎప్పుడు, అన్ని చోట్ల, అన్నిట్లోను ఉందురు.

సూచన: శ్రీ ప్రసాద్ పత్రిక, దీపావళి సంచిక 1992

# 17

# కాశీబాయి కనిట్కర్ షిర్డీ యాత్ర

కాశీబాయి, ఒక సంపన్న బ్రాహ్మణకుటుంబములో సాంగ్లి జిల్లా అష్టే పట్టణములో 1861లో పుట్టిరి. 9 సం॥ వయస్సులో గోవింద్ వాసుదేవ్ కనిట్కర్‌తో వివాహమైనది. అతను కాశీబాయి కన్న 7 సం॥ పెద్ద. ఆవిడకు సాధారణ చదువు లేదు. కాని భర్త ప్రోత్సాహముతో చదువుట, వ్రాయుట నేర్చుకొనెను. అతి తక్కువ కాలములో మరాఠీ, సంస్కృతము, ఆంగ్ల భాష నేర్చుకొనెను. కాశీబాయి ఒక విస్తృత రచయిత. ఆమెకు తన కల్పిత నవలలకు, ఇతరములైన వాటికి అనేక బహుమతులు వచ్చినవి. ఆవిడ ఆనందినీబాయి జోషి ఆత్మకథ వ్రాశారు. ఆనందినీబాయి జోషి, ప్రధమ భారతీయ వైద్యురాలు. యు.ఎస్.లో విద్యాభ్యాసము చేశారు. ఈ రోజుకి కూడ, వైద్యులగుటకు కోరువారు ఆ పుస్తకం చదువుతారు. కాశీబాయికి భగవంతుడిచ్చిన వరము, రచనా పటిమ. ఆమెకుటుంబములో మరెవ్వరికి రచనా వ్యాసంగము రాలేదు.

కాశీబాయి షిర్డీకి వెళ్ళుట పలుమార్లు జరిగింది. బాబా ఆమెను అమితంగా ప్రేమించేవారు, గౌరవించేవారు. తన ఆత్మకథలో ఆమె తరచు షిర్డీ వెళ్ళేదానినని వ్రాశారు. 1899లో ఆమె కుమార్తె కృష్ణాబాయి అస్వస్తురాలైనది. కారణం ఒక దురదృష్ట సంఘటన. ఆమె ప్రయాణించుచున్న ఎడ్ల బండి తిరుగబడగా తలకు గాయమైనది. ఆమె నడి నెత్తిన గల గాయము మానలేదు, అద్భుతమైన వైద్య తరువాత కూడ. దానిమూలముగ ఆమెకు తలనొప్పి, బైర్లు కమ్ముట మొదలగు అనేక అస్వస్థతలు వచ్చినవి. 1901లో ఆమె అహ్మద్‌నగర్‌కు మరలివచ్చి, అత్తవారింట ఉంటూ, వైద్యము తీసుకొన్నది. ఆ చికిత్స తరువాత కూడ ఆమెకు వ్యాధి లక్షణములు మరల మరల రాసాగినవి. తరువాత ముంబయి, పూనా, ఆలిబాగ్‌లో చికిత్స పొందినను నివారణ కాలేదు. అందుచే కాశీబాయి కుటుంబము ఆమెను చూచుటకు అహమ్మద్ నగర్ వెళ్ళారు.

ఒకరోజు నానా సాహెబ్ చందుర్కర్ వారిని చూచుటకు వచ్చి ఇలా అన్నారు. "మీరు అన్ని రకముల వైద్యము, అందరు వైద్యులను ప్రయత్నించారు. ప్రసిద్ధ వైద్యశాలకు వెళ్ళారు కాని వైద్యము చికిత్స ఫలించలేదు. కృష్ణబాయికి లేశ మాత్రము నయము కాకపోగా దినదినము క్షీణించుచున్నది. నేను చెప్పేది వినండి. కొపర్‌గాం వద్ద షిర్డీ అనే పల్లె ఉన్నది. అక్కడ ఒక అద్భుతమైన సాధువు, శ్రీసాయిబాబా ఉన్నారు. నేను ఆయన ఇచ్చే "ఊది" ఇస్తాను అది అన్నిటికి సర్వరోగ నివారిణి. అది నుదుటికి పట్టించి కొంత లోపలికి తీసుకోవాలి. ఆమెకు తప్పక నయమగును. తరువాత మీరు వెళ్ళి బాబాకు కృతజ్ఞతలు తెలుపండి." అని అన్నారు. కాని కృష్ణబాయి అత్తవారు, కాశీబాయి

కుటుంబము నమ్మలేదు. వారు "ఊది" ఉపయోగించలేదు. షిర్డీ వెళ్ళలేదు.

కొంత కాలము తరువాత కాశీబాయి భర్త గోవింద్ ధూలేకు బదిలీకాగా, వారు అక్కడ 1 సం॥ ఉన్నారు. ఆ సమయములో వారు బాబాను మరచిపోయారు. తరువాత కనిట్కర్‌లు మాలెగాం, యెవాలాలకు వెళ్ళారు. ఎవోలాలో, తన భర్తను చూడవచ్చిన న్యాయవాదుల ద్వారా (అడ్వకేట్లు) కాశీబాయి బాబాను గూర్చి విన్నది. వారు బాబాకు గల దయజాలి వారి దివ్యత్వము కూర్చి చెప్పి గోవింద్‌ను షిర్డీ వెళ్ళి బాబాను దర్శించమనిరి. కొద్ది రోజుల తర్వాత బాబా పటము బల్లపై ఉన్నది. వారికి ఎవరు చిత్రపటము ఇవ్వలేదు, తపాలలో గూడ పటము పంపలేదు. కాని షిర్డీ వెళ్ళవలయునను ఆలోచన రాలేదు.

గోవింద్ కనిట్కర్ తన ఉద్యోగ రీత్య ప్రయాణములో కొపర్‌గాం వెళ్ళారు. అప్పుడు అందరు షిర్డీ వెళ్ళారు. తన పని ముగిసిన తక్షణము గోవింద్ రహతీ ప్రక్క గ్రామముకావాటం చేత తరచు షిర్డీ వెళ్ళేవారు. అప్పుడు కాశీబాయి అన్నది "ఇప్పుడు పల్లకి ఉత్సవం (దక్షిణముగా పోవుపల్లకి) జరుగుచున్న, ఆ 'చావడి' ఒక వంటగదిగా మారినది. మేము అక్కడ వంట చేసుకొన్నాము. మరాఠీ పాఠశాల (ఇప్పుడది సాయి కాంప్లెక్సు) లో నిద్రించాము.

కాశీ బాయి అన్నారు. "ఆరోజులలో బాబా 2 పైసలు కన్న ఎక్కువ దక్షిణ స్వీకరించేవారు కాదు. దానితో ఆయన ఊదికి కావలసిన కట్టెలు కొంటారు. దానికి విక్రేతకు 6 పైసలు ఇస్తారు. దానికి విక్రయదారు 5 కట్టెపుల్లలు కాని, ఒక చెట్టు పెద్దమ్రానుగాని ఇచ్చును. ఎన్ని మార్లు బండిలో కట్టె వచ్చిన, బాబా కాదనక వాటిని కొంటారు. ఆ కట్టెలు సభామంటపము వెనుక గోడ దగ్గరగా నిలువ చేస్తారు.

తన ఆత్మకథలో బాబా తన భర్తకు దక్షిణ తిరిగి ఇచ్చివేయుట తెలిపిరి. నేను షిర్డీ పోకముందు బాబా దక్షిణ రూపమున ఇచ్చిన డబ్బుతో "ఊదికి" కట్టెలు కొంటారు. ఆ ఆలోచన నాకు నచ్చింది. ప్రతిభక్తునికి గుప్పెడు "ఊది" తన "ధుని" నుండి ఇస్తారు. అందుచే నేను చాలా ఎక్కువ నాణెములు తీసుకొన్నాను. ప్రతిరోజు ఒకే విలువగల నాణెములు తీసుకువెడతాను. అవి ప్రతిరోజు భక్తులకు బాబాకు ఇవ్వమని ఇస్తాను. ఆఖరిరోజు నా వద్ద చిల్లరలేనందున, వేరే నాణెములు ఇచ్చాను నా కూతురు భానుతాయి వచ్చి డబ్బులు తీసుకొని "అమ్మా! ఈ రోజు అందరికి వేరు వేరు నాణెములు ఇచ్చుచున్నావు. అందరికి ఒకే విలువగలవి ఇవ్వు." అన్నది. దానికి బదులు చెప్పా "నా వద్ద ఒకేరకం నాణెములు నిండుకున్నవి. ఇప్పుడు అవితేవడానికి సమయం చాలదు. నా వద్ద గల చిల్లరలో బండి ఎక్కు. గత 4 రోజులుగా బాబాకు ఒకే ధనము ఇచ్చాము చాలదా? అదియే చాలును అని అన్నాను. నా భర్త, తోటి వారు బాబాను కలియుటకు వెళ్ళారు. మొదట సిపాయి, కోర్టు బంటోతు, ఆ తరువాత అధికారులు వెళ్ళి తమ దక్షిణ ఇచ్చారు.

తరువాత నా పిల్లలు, బంధువులు వెళ్ళి దక్షిణ సమర్పించారు. తదుపరి నా భర్త బాబాకు నమస్కరించగా బాబా తను వద్ద యున్న సంచినుండి ధనము తీసి మేము ఇచ్చినది వాపసు ఇచ్చారు. ఆ విధంగా నా భర్త బాబావారిని "సర్వాతర్యామిగా గుర్తించారు. కాని ఖిన్నులై విచారము పొందారు. "బాబా మీరు ధనముతో ధునికి కర్రలు కొనరా" అన్నారు. కాని బాబా నేను నా కుమార్తెతో అన్న మాటలు తిరిగి చెప్పి, "గత 4 రోజులుగా మీరు నాకు దబ్బు ఇవ్వలేదా అది చాలు". అన్నారు. ఆ విధంగా బాబావారి "సర్వవ్యాప్తి" కాశీబాయికి అనుభవములోకి వచ్చింది.

కాశీబాయి మొదట షిర్డీ వెళ్లినప్పుడు ఇలా అనుకొన్నది 'నిజమైన సాదువును గుర్తించుట ఎలా? నేను ఈ విషయములో చాలా అజ్ఞానిని. నాకు దీనిని గూర్చి అసలు తెలియదు". అప్పుడామెకు చిన్న పిల్లగా ఉన్నప్పుడు తన తల్లిదండ్రులతో అక్కల్‌కోట వెళ్ళుట గుర్తు వచ్చింది. అక్కడ వారు స్వామి సమర్థ్ కలిసి వారిని సన్మానించిరి. (పూజించిరి) అందుచే బాబా స్వామి సమర్థ్ వలె ఉన్నచో తాను నమ్మవచ్చునుకొన్నది. కాశీబాయి, కుటుంబము ద్వారకామయి చేరి బాబా కాళ్ళకు ప్రణమిల్లిరి. కాని ఆమె పెద్ద కుమారుదు మాధవరావు, ఆమె అల్లుడు గంగాధర్ పంత్ దభోల్కర్ ఆలస్యముగా వచ్చిరి. వారు ద్వారకామయి వెళ్ళు సరికి బాబా తన బిక్ష ప్రదక్షిణలు ముగించి అప్పుడే చేరి, కటకటాలవద్ద కూర్చుండిరి. వారు మెట్లు ఎక్కి ద్వారకామయిలోకి అడుగిడుచు అక్కడ స్వామి సమర్ద కూర్చుండినట్లు గుర్తించిరి. మరి కొద్ది సేపటికి బాబా కూర్చుండుట చూచిరి. తరువాత ఈ అద్భుతము చెప్పారు. ఆవిధంగా కాశీబాయి సందేహానికి జవాబు వచ్చినది. కాని దురదృష్టవశాన ఈ "లీల"ను దర్శింపలేదు.

అక్కడ నుండి కాశీబాయి ఒక గొప్ప భక్తురాలిగా మారి తరచు షిర్డీ వెళ్ళి వచ్చుచు, అక్కడ అద్భుతమైన అనుభవాలు పొందినది.

సూచన: శ్రీ సాయి సాగర్, 2వ సంపుటి, 3 సంచిక, దీపావళి 2012

# 18

# గజానన గోవింద్ దబోల్కర్

1903 సెప్టెంబరు 23న బంద్రా, ముంబయిలో గజానన గోవింద్ దబోల్కర్ జన్మించారు. ఆయన తండ్రి అన్నా సాహెబ్ అనే గవిందరావు, తల్లి రుక్మిణీదబోల్కర్. గజానన్ తండ్రి తక్కువస్థాయి నుండి మెజిస్ట్రేట్ పదవికి ఎదిగారు. బాబా అనుమతో ప్రసిద్ధికెక్కిన శ్రీసాయి సచ్చరిత్రను వ్రాశారు. బాబా ఆయనను ప్రేమతో హేమద్ పంత్ అని పిలిచేవారు. హేమద్‌పంత్‌కి ఒక కుమారుడు, ఒక కుమార్తె.

గజానన్ తన మెట్రిక్యులేషన్ పరీక్ష గిర్గామ్ ఆర్యన్ విద్యాసంస్థ నుండి ఉత్తీర్ణులైనారు. 1918లో టోపివాలా వైద్య కళాశాలలో చేరి, 1921లో ఎల్.ఎమ్.పి.ని పూర్తి (లైసెన్స్‌డ్ మెడికల్ ప్రాక్టిషనర్) చేశారు. ఆ సంవత్సరం లక్ష్మీ బాయిని వివాహమాడారు. ఆయన పిల్లలు, ఇద్దరు పుత్రులు, ముగ్గురు కుమార్తెలు, అందరు హాయిగా వివాహము చెసుకొని స్థిరపడ్డారు. గజానన్‌కు 1971 వరకు తన వైద్యవృత్తిలో అభివృద్ధి చెందారు కాని తరువాత పక్షవాతమునకు గురి అయ్యారు. పక్షవాతమునుండి నయమైనారు కాని కండరముల బలహీనమువలన వృత్తి సాగించలేక తన వృత్తిని విరమించారు.

గజానన్ ఎంత అదృష్టవంతులో గజానన్, తండ్రి హేమద్‌పంత్ శ్రీసాయి సచ్చరిత్ర వ్రాయుచు కొన్ని గంటలు గడిపిన ఇంటిలో, జీవితాంతము నివసించారు. వారు సచ్చరిత్ర వ్రాయుటకు వాడిన బల్లను ఒక మూల ఉంచగా, అందు అనేక బాబావారి ఛాయాచిత్రములు, చాల అరుదైనవి, శ్రీసాయి సచ్చరిత్ర మొదటి ముద్రణలో అచ్చువేశారు. ఒక చిన్న మేజాబల్లలో అన్నా సాహెబ్ దబుల్కర్‌కి బాబావారిచ్చిన నాణెములు, ఇతరజ్ఞాపికలు భద్రపరచారు.

సాయి సచ్చరిత్ర గ్రంథము, 40,41 భాగములలో హెూళీ విందు అద్భుతముగా వర్ణించబడినది. అందు బాబా, హేమాదీపంలోకి ఎలా దర్శనమిచ్చెనో తరువాత,తాను వాగ్దానము చేసిన ప్రకారము బాబా హెూళీ విందుకు ఒక "బాస్ రిలీఫ్" మాదిరిగా వచ్చెను. (బాస్ రిలీఫ్ అనగా ఒక శిల్పములో ముందుకు వచ్చిన ఆకారము గల శిల్పము). చిత్రమేమిటనగా ఆ శిల్పము ఇప్పటికి పూజామందిరములో వ్రేలాడుచున్నది. ఆ గృహము ఒక యాత్రాస్థలము అక్కడ నిరాకారమైన ఒక శక్తి దానిలో నిండి ఉండును.

గజానన్ గుర్త చేసుకొన్నారు. "నాకు 14 సం॥ వయస్సప్పుడు నాతండ్రి షిర్డీకి బయలు దేరుటకు సిద్ధమగుచున్నారు. నేను ఏడ్చుచు నన్ను కూడ షిర్డీ తనతో తీసుకు పొమ్మని చాలా గట్టిగా వక్కాణించాను. ఆఖరికి నా తండ్రి అంగీకరింఛగా 1914లో మొట్టమొదటిసారిగా షిర్డీ వెళ్ళాను. ఆ పిన్న వయస్సులో మేము షిర్డీకి ఎందుకు వెళ్ళుచున్నామో గుర్తులేదు. నాకు బాబావారి దివ్యత్వముగూర్చి

తెలియదు కాని మేము చాలా దూరమురైలు ప్రయాణము చేయవలయునని చాల ఉత్సాహపడినాను. మేము వేరొక గ్రామమును చూచుటకు వెళ్ళుట, నాకు చాల ఆనందదాయకమైనది. మేము షిర్డీలో "సాటేవాడ" చేరాము. కారణం షిర్డీలో యాత్రికులు ఉండుటకు అది ఒకే ఒక్కచోటు. అక్కడి గుడిసెలతో పోల్చినచో, అదే ఒక పెద్దవాడ. స్నానములు చేసి ద్వారకామయి చేరాము. అది ఒక శిథిలమైన మసీదుచోటు, అక్కడ ఒక ముసలి ఫకీరు, కటకటాలవద్దకూర్చుని ఉండెను. ఆయన ఒక చిరుగుల తలగుడ్డ చుట్టుకున్నారు, అది తన చెవివద్ద ముడివేయబడినది. నేను ఆయనే సాయిబాబా అని అనుకొనినాను. నాతండ్రితోపాటు నేను కూడ ఆయన కాళ్ల వద్ద కూర్చుంటిమి. అక్కడ 15-20 మంది, హిందూ, మహమ్మదీయులు, పల్లెవారు ఉన్నారు. కొందరు వారి పాదములొత్తుతు, వారి 'చిలుము' ముట్టించుచు, సేవ చేయుచున్నారు.

అక్కడ ఒక పాడుపడిన చావిడిలో కొందరు బాలురు "బాబా, బాబా సాయి బాబా" అని అరుస్తూ గెంతసాగారు. బాబా కొంత పాలకోవాబిళ్ళలు తీసి వారిపై విసురగా, వాటిని తీసుకొనుటకు ఒకరిపైఒకరు పడసాగారు. మిగిలిన ప్రసాదం అక్కడ గల అందరికి పంచారు.

కొంత సమయము తరువాత బాబా నా చేయి పట్టుకొని, దగ్గరగా కుర్చోండబెట్టారు. పెద్దపట్టున ప్రేమతో బాపూ అనిపిలచి హత్తుకున్నారు. నేను చాలా ఉద్రేకానికిలోనే కన్నీరు కార్చాను. నా జన్మలో ఇది మరపురానిది. మేఘా ద్వార 'ఆరతి' జరిగిన తరువాత, చక్కని మార్దవమైన ధ్వనితో బాబా అందరిని ఇంటికి వెళ్ళి భోజనము చేయమన్నారు. బాబా అన్నారు "కాకా, నానా మీరు ఇంటికి వెళ్ళండి. చాల ఆకలిగా ఉన్నదా? భోజనము చేసి విశ్రాంతి తీసుకోండి మీరు తిరిగి 2,3 గం।। తరువాత రండి. ఆ తరువాత అందరము కూర్చుని అల్లా (భగవంతుని) గూర్చి మాట్లాడుకుందాము. అక్కడ భక్తులు ఇంటికి మరలుటకు ఉత్సాహము చూపలేదు, చాలా ఆకలితో ఉండి కూడా, ఎవరు ఇంత దయార్ద్రుడైన ఫకీరును వదలి వెడతారు?

భక్తులు ఇళ్ళకు కదిలే ముందు బాబా తన "ధుని" ముందు నిల్చుని ప్రతివారికి ఒక గుప్పెడు వేడి" ఉదిని ధుని నుండి ఇచ్చారు. తరువాత తన 5 వేళ్ళు ధుని ఉదిలో ఉంచి వారి నుదుటిపై ఊదిని బలముగా అద్దారు. అప్పుడు నాకు "స్వర్గము"లో ఉన్నట్లు భావన కలిగింది. కంటినుండి ఆనంద భాష్పములు కారాయి. నాకు కలిగిన భావాలు చెప్పతరము కానివి. నేను ఇంతటి మహాద్భాగ్యం కలిగించిన మాతండ్రికి సర్వదా కృతజ్ఞుడను.

బాబా సంస్థాన చిట్నిస్ (సెకరెట్రీ) గా చాల ఏళ్ళు పని చేశాను. ఆవిధంగా బాబాకు, సద్గురువుకు సేవ చేశాను.

**ముఖ్య విషయములు**

1. "గజానన్ షిర్డీకి వెళ్ళమని, తండ్రిని ఏడుస్తూ, దృఢముగా కోరారు, అంటే మనము కూడ షిర్డి వెళ్ళుటకు ఆతృత పడవలెను. బాబాను దర్శించుటకు కోదించవలెను.
2. వారు పూరి గుడిశెలతో పోలిస్తే మంచి సిమెంటు కాంక్రీటుతో కట్టిన సాఠేవాడ దగ్గర దిగారు. సాఠేవాడ శరీరములో గల జీవునకు చిహ్నము. అది అన్ని సౌకర్యములు గల నివాసము.
3. మనము లౌకిక సౌకర్యములు గల ప్రపంచములో ఉండుటకు ఉత్సాహము చూపుతాము. కాని మన పంచేంద్రియాలు (అనగా 1+4=5), పంచ మహ భూతములు అనే 5 మూలాలను విడచినచో, బాబా మనను తన వద్దకు లాగుతారు, హత్తుకుంటారు, ప్రేమతో బాపూ అని పిలుస్తారు.

సూచన: శ్రీ సాయి లీల పత్రిక: 57న సంవత్సరము 2వ రోజు మే 1978.

# 19

# బాబా దివ్యత్వముపై కరండికర్ అనుభవము.

నారాయణ నీలకంఠ కరండికర్ అనే బాపూసాహబ్ 1893లో పూణేలో పుట్టారు 14వ సం॥ వరకు అతి మిక్కిలి ఆధ్యాత్మిక వాతావరణము గల ఇంట్లో ఉన్నారు. ఆయన గురువు గోపాలగురు. తల్లిని, అన్న వాసుదేవ్‌ను స్వామి సమర్థను తప్పక కొలువ మని ప్రోత్సాహించారు. గోపాల్ గురు ఆశ్రమంలో స్వామి సమర్థ సాయంత్రపు "ఆరతి"కి తప్పక వెళ్ళేవారు. 1907లో గోపాల్ గురు సమాధిలోకి వెళ్ళారు. అందుచే వారి పుత్రులు శ్రీ ఆబాసాహెబ్ చిటలె నుండి ఆధ్యాత్మిక సేవ కోరారు. ఆయన వారికి ఆధ్యాత్మిక బోధతో పాటు అనేక సాధువులను కలిసే ఏర్పాటు చేశారు. అలా కలిసిన వారిలో కేశవ మహారాజ్ గొండేవాల్కర్ మహారాజ్, నారాయణ మహారాజ్, బాబూరావు బేడె, గుల్వాని మహారాజ్‌తో పాటు షిర్డీ సాయిబాబా కూడ ఉన్నారు.

నారాయణ నీలకంఠ కరండికర్ ఇలా నొక్కి వక్కాణించెదరు "నేను నా ఆధ్యాత్మి క ఉన్నత శిఖరములు పొందినది బాబా వారి పాదాలకు మోకరిల్లినాకనే. నేను బాబావారి చరణములు తాకగానే, నిరాకార, నిరంజన మహానుభూతి మహొన్నతముగా కలిగినది. అది అనేక సంవత్సరములు తపస్సు చేసినా కలుగదు. ఆ ఉన్నతి సూర్యచంద్రుల కన్న ఉన్నతము. బాబావారి దివ్యత్వము త్రి రంధ్రములోను ప్రకాశించినది, అదివారి భౌతిక స్థితికి ఒక దృష్టాంతము.

నేను 1914-16 మధ్య అనేక మార్లు షిర్డీ వెళ్లాను. నేను శాస్త్రీయ సంగీతము నేర్చుకొన్నాను, నాకు సంగీతము బాగా తెలుసు. ద్వారకామయి దర్బారులో బాబా వారి ముందు పాడాలని కొరుకున్నాను. వారిని అనుమతి కోరగా "ఇప్పుడుకాదు నీవు కొద్ది రోజులు ఉండుటకురా. ఇక్కడ ఒక వారం పైగా బస చేసినప్పుడు పాడవచ్చు". అప్పుడు నా తల ఆయన పాదముల వద్ద ఉంచాను. ఆయన పవిత్ర పాదములు నా దేహము ఆవరించినవి. మృదువుగా ఆయన పాదములు నాకగా, అది ఒక పవిత్ర తీర్థము స్వీకరించినట్లైనది. వెంటనే అన్నారు. "అరే! ఇదేమిటి నా పాదములపై మోకరించుట."

సూచన: సాయి ప్రసాద్ పత్రిక: దీపావళి సంచిక 1999

# 20

# బాబాను కలిసిన అదృష్టవంతులైన ద్వారకానాథ్ మరియు కేసరిబాయి

1889 పర్వదినమైన శ్రీరామనవమి రోజున సరిగ 12.00 గం॥ ద్వారకానాధ్ జనార్ధన్ క్వాలి జన్మించారు. అహమ్మద్‌నగర్ విద్యావ్యవహారముల భాగములో పని చేశారు. ఆ సమయములో నానా సాహిబ్ చందోర్కర్ అక్కడ నియమించబడుటతో, ఇద్దరు, మంచి స్నేహితులయ్యారు. అది బ్రిటిష్ పరిపాలన రోజులు గావున, ప్రతి సంవత్సరము క్రిష్టమస్‌కు ఒకవారము సెలువులుండేవి. అప్పుడు చందోర్కర్ ఆ సమయములో షిర్డీయాత్ర చేస్తు ఆ సమయము ఫలవంతముగా ఉపయోగించేవాడు.

ఒకసారి ద్వారకానాధ్, చందోర్కర్‌తో కలసి షిర్డీ వెళ్ళారు. వారు అపరాహ్నములో షిర్డీ చేరి ద్వారకామయికి వెళ్ళారు. అప్పుడు భోజనము వడ్డించుటకు సిద్ధముగా ఉన్నది. వెంటనే రెండవరసలలో భక్తులందరు కూర్చునినారు. చందోల్కర్ శుద్ధమైన నెయ్యిలేదని గమనించారు. వెంటనే ఆయన ద్వారకానాధ్ వైపు తిరిగి "ద్వారకా, నీవు పోయి శుద్ధమైన నెయ్యి క్యాంపులో నా వారి వద్ద నుంచి తీసుకునిరా" అని అన్నారు. అది బాబా విని "నీ దగ్గర ఏదైన వస్తువు లేకపోతే, ఇతరుల వద్ద తీసుకోకు. నీవు వెళ్ళవద్దు" అని అన్నారు. అందులోని నిజము ద్వారకానాధ్‌పై చాలా పని చేసింది. తన జీవితములో తప్పక పాటించారు. తరువాత అందరికి, అన్నము, పప్పు వడ్డించారు. ద్వారకామయి అంతట స్వచ్ఛమైన నేతి వాసన గుబాళించింది. అది బాబా అదృశ్యముగా ఇచ్చిన శుద్ధమైన నేతి వాసన గుబాళింపు

సూచన: సాయి పత్రిక, దీపావళి సంచిక 1991

బాబావారికి 7 సం॥ వయస్సుగల కేసర్ బాయి జయ్‌కర్ అంటే చాల ఆపేక్ష. అది ఆమె మొదటిసారి షిర్డీ వచ్చినప్పుడు 7 సంవత్సరాల వయస్సు ఆమె ప్రసిద్ద శ్యామరావు జయ్‌కర్ కుమార్తె. అమె అన్నది "మేము శీతాకాలము షిర్డీ వెళ్ళినప్పుడు చాలా చలిగా ఉంది. నాకు జామపళ్ళంటే ఇష్టము. అనేక మంది పళ్ళవాళ్ళు ద్వారకామయి వద్దకు వచ్చి గంపల కొద్ది పళ్ళు తెస్తారు. కాని నాకు దగ్గు రొంప వలన మా తాత చాల దిగులు చెందారు. ఆయన దృఢముగా నన్ను జామ పళు ్ళ తినవద్దనినారు. "ఆరతి" తరువాత భక్తులందరు ఇళ్ళకు వెళ్ళాక బాబా పిలిచారు. నేను పరుగ వెళ్ళాను. నాకోటు జేబులో ఒక జామపండు ఉంచారు. చేతికి ఒకటి ఇచ్చారు. తరువాత అన్నారు "పళ్ళు తిను వెంటనే"

బాబా కూర్చున్న రాయి వెనుక ఒక దళసరి తెర ఉన్నది. దాని వెనుక ఏమున్నదో అని కుతూహల పడ్డాను. బాబాకు ఏదో విధంగా అంతా తెలుసు ఆయన మందసర్వముతో "వెళ్ళు, తెర వెనుక కూర్చుని జామ పళ్ళుతిను. అప్పుడు మీ తాత చూడరు". లేకపోతే ఆయన కోపగిస్తారు. ఆయన జామ పళ్ళు తింటే దగ్గు ఎక్కువగుతుంది అనుకుంటారు" అని అన్నారు. చాలా ఆనందముతో తెరవెనుకకు వెళ్ళి జామ పళ్ళు కొరికాను. ఆ సమయములో నాకు గదిలో తాత చెప్పిన విషయములు బాబాకు ఎలా తెలిసింది అని అచ్చెరువు చెందాను.

సూచన: సాయి ప్రసాద్ పత్రిక, దీపావళి సంచిక 1999

# 21

## టాంగాను సురక్షితమైన చోటుకు బాబా లాగుట

1910 నుండి సదూరావు నవల్కర్ తరచు షిర్డీ వెళ్ళేవారు. ఆయన కుమారుడు బావ్ నవల్కర్ ఇలా అన్నారు. "బాల్యములో నేను బాబా అంటే భయపడ్డాను. కాని కొద్ది కాలములోనే ముంబయి నుండి గుంపులకొద్ది మనుష్యులు షిర్డీ వచ్చేవారు. బాబా అందులో పిల్లలకు కావలిసినన్ని పళ్ళు, మిఠాయిలు ఇచ్చేవారు, నా తండ్రి గాఢమైన భక్తుడు. బాబా ఆయనకు అనేక విషయములు చెప్పేవారు. అప్పుడు నాకు బాబా చెప్పేవాటిని గురించి తల తోక తెలియదు. నాకు మొదటి షిర్డీ యాత్ర బాగా జ్ఞాపకము. మేము ముంబయి నుండి కోపర్‌గాం చేరి, టాంగాతో నది దాటవలయును. నేను, మా పిన్ని ప్రక్క కూర్చున్నాను మధ్యలో టాంగా నది దాటుచు దిగబడినది. మా పిన్ని చేతిలో సంచి, నదిలో పడి దానిలో తేలూతూ ముందుకు పోయినది. భయంతో మా పిన్నిని గట్టిగా పట్టుకున్నాను. ఏడుస్తూ మేము కూడ మునిగి పోతామనుకున్నాను. అప్పుడు ఒక పొడవాటి ఫకీరు ప్రత్యక్షమై "భయపడకండి, మీకేమికా"దన్నారు. చక్కగా టాంగాను లాగారు, గోదావరి అవతల ఒడ్డుకు చేర్చారు. మేము షిర్డీ చేరి ద్వారకామయి వెళ్ళు సరికి, ఆ ఫకీరు అక్కడ కూర్చుండుట ఆశ్చర్యము కలిగించినది అప్పటి నుండి తెలుసుకున్నాను బాబాయే నా రక్షకుడని.

సూచన: సాయి ప్రసాద్ పత్రిక, దీపావళి సంచిక 1999

# 22

# సాయినాథ్, వెంకట్‌నాథ్‌లు ఒక్కరే

శ్రీసాయిబాబా, శ్రీ మాధవనాధ్ మహారాజ్ నాథ్ పంత్ క్రమములోని వారు, (8–12 శాతాబ్ధములకు చెందిన శివుని అవతారము, మొదటి గురువు మచ్ఛేంద్రనాధ్) వీరు ఒకరికొక్కరు టెలీపతీ ద్వారా ఒకరి నొకరు తరచు తెలుసుకుంటారు. ఒకరినొకరు భావగర్భితముగ (లేకగూఢముగా) చూచుకొందురు, రెండవ వారు ఏమి చేయుచున్నవి తెలుసుకొందురు. శ్రీ యోగి రాజ్ వెంకట్‌నాథ్ మాధవనాధ్ తరువాత గురువుగా ఎంపికైనారు. ఒకసారి వెంకట్‌నాథ్‌తో ఉండగా మాధవ్‌నాధ్ శ్రీ సాయినాథ్‌ని తలచుకొన్నారు. వెంటనే అతిప్రేమతో “సాయి” అని “ఆనంద సమాధిలోకి వెళ్ళిపోయారు. తరువాత సామాన్య స్థితిలోకి రాగా, ఆయన వెంకట్‌నాథ్‌తో సాయినాథ్ వద్దకు వెళ్ళి కలిశానన్నారు. వెంకట్‌నాథ్ భయము చెంది “సాయి” అని ఉచ్ఛరించగానే మాధవనాథ్ ఆనంద సమాధికి ఎలా వెళ్ళారనుకొన్నారు. అప్పుడు వెంకట్‌నాథ్ 11 సం।। బాలుడు. మాధవనాధ్‌ని అడిగారు “నేనెందుకు సాయిబాబాను దర్శింపలే”దని మాధవనాథ్ “నువ్వు” కొంత సేపు మౌనములో వుండు అని అన్నారు తరువాత “సరే, నీవు కోరినచో “సాయినాధ్”ని కలువచ్చు, నేను షిర్డీకి పంపుతా”నన్నారు. ఒక గురువారం,షిర్డీ భక్తులలో ఒకరితో వెంకట్‌నాథ్‌ను షిర్డీ పంపారు.

షిర్డీ చేరగానే బాబా వేపచెట్టు వద్ద ఒకరాతిపై కూర్చుని ఉండుట చూచారు. బాబా వెంకటనాథ్‌ని చూచిన వెంటనే, లేచి నిల్చుని స్వాగతం పలికారు. అప్పుడు “సాయిబాబా” ముఖము ఆనంద సంతోషములతో వెలిగిపోయింది. ఆయన “ఇతను నా సోదరుని కుమారుడు”. అని ప్రక్కన కూర్చుండ బెట్టారు. “భక్రీ” తను తినుచున్నది అతనికి తినిపించారు సాయినాథ్ గురువులకు గురువు, ఆయన వెంకట్‌నాథ్‌ని చూచి చాలా ఆనందించారు. ఇది వెంకట్‌నాథ్‌పై చెరగని ముద్రగా బాల్యములోనే మనస్సులో నాటుకుంది.

వెంకట్‌నాథ్ గోపాల్ యమ్.కోల్‌థే వారి గురువు. ఆయన ఒక సందర్భములో తన షిర్డీయాత్రను గుర్చి, సాయిబాబాను కలియుట చెప్పారు. గోపాల్‌కు ఆ విషయము వినిగానే ఒక విధమైన భయము ఆవహించినది. ఆ అద్భుత అనుభవము, మనస్సులోతులనుండి పొంగి పొరలగా, సాయిబాబా వైపు ఆకర్షితులయ్యారు. ఒకసారి గోపాల్ తన స్నేహితులను కలిసినప్పుడు, ఒక బాబా వారి సుందరమైన పటము చూచారు. గోపాల్ ఆ పటముతో ఇంటికి వచ్చారు. తిరిగి వస్తూ అనుకొన్నారు. “ఆపై ఆకాశమునకు ఆయన తండ్రి. ఈ సారవంతమైన భూమియేయాయన తల్లి. ఆ సర్వోత్తమ దేముడు నాయింట ఉండుటకు వచ్చారు.” గోపాల్ భక్తి పూర్వకముగా ఆ పటమును ఒక పీఠముపై

తన పూజగదిలో ఉంచారు. శ్రీసాయిపై భక్తి హృదయములో హెచ్చైనది. భక్తి శ్రద్ధలతో బాబాను పూజించారు. ఆయన ప్రతి గుండె చప్పుడు "సాయి,సాయి" అని ఘోషించారు. గోపాల్ అంతయు ఆనందములో మునిగిపోయాడు. ఒక రోజు గోపాల్‌కు ఒక మహత్తరమైన కల వచ్చింది. గోపాల్ ఒక పెద్ద దేవాలయంలో ఉన్నాడు. ఆయన ఒక మహత్తరమైన పెద్ద విగ్రహముందర నిల్చున్నారు. ఆవిగ్రహము ఎత్తైన పీఠముపై ఉన్నది. ఆయన 3 మెట్లు ఎక్కి ఆ పిఠము పైన నిలుచున్నాడు. ఎదురుగా విగ్రహము దోసిలి నింద సువాసనతో నిండిన మల్లెలు. వాటిని బాబా కాళ్ళపై చల్లారు. తరువాత '5' వత్తుల 'పంచహారతి' తీసుకొన్నాడు. బాబా చుట్టు తిప్పారు. తన తల బాబావారి పాదములపై ఉంచాడు. బాబా అన్నట్టుగా విన్నాడు. "షిర్డీలో నావద్దకురా". ఆయన వెంటనే మేల్కొనినారు, కాని ఆకలలో ములిగి బయటపడలేదు. బాబా మధుర కంఠము, ధ్వని తన చెవులలో మారుమ్రోగుతోంది ఆయన బాబావారి పిలుపుకు తన్మయులయ్యారు. గోపాల్ షిర్డీ వెళ్ళాలనుకొన్నారు, కాని ఎలా వెళ్ళాలో తెలియదు. తరువాతిరోజు, ఆయన సోదరుడు అహమ్మద్ నగరు కాలేజీ ఆచార్యుడు, గోపాల్‌ని తన ఇంటికి విచ్చేయమన్నాడు అక్కడ గోపాల్ తాననుకొనే షిర్డీ అహమ్మద్‌నగర్ జిల్లాలోనే ఉందని తెలుసుకొన్నాడు. ఆ ఆచార్యుడు షిర్డీవెళ్ళ తలచి గోపాల్‌ని రమ్మనినాడు అని గోపాల్‌కి తెలిసింది. ఆసోదరుని ఇంటి నుండి షిర్డీ దూరము కాదని గోపాల్ ఆలస్యము చేయలేదు, తరువాతి రోజే తన సోదరుని కలియదలచాడు. కొద్ది రోజులలో షిర్డీకి బయలుదేరారు. గోపాల్ ప్రయాణములో ప్రతిదృశ్యము, ప్రతి క్షణము ఆస్వాదించసాగెను. ఆయన ఆహ్లాదముతో అనుకున్నాడు. "ఈ ఎగిరే పక్షులు బాబా నుండి నాకు సందేశము తెస్తున్నాయి. ఈ నీలి ఆకాశము, ప్రభవించు సూర్యుడు, దివ్యత్వమును, బాబా మహత్యమును చాటుచున్నవి. ఈ చల్లగాలులను షిర్డీ నుండే వీచుచు నాకు స్వాగతం పలుకుచున్నవి. అతను అన్నాడు. "మేము షిర్డీకి దగ్గరగుకొలది, నా ఆలోచనలు గుడి వైపుకు పరిగిడుచున్నవి బాబా గుడి ఎట్లుండును. నాకు ఉత్సాహము ఆగుటలేదు, నాకు షిర్డీ, కాశి శివునికి వలె, వైకుంఠము విష్ణువికి వలె ఉన్నది. ఈ ఆలోచనలతో షిర్డీ చేరాము".

దారి అంతయు దుకాణములతో, బాబా పటములతో అలరాలుచున్నది. బాబావారి యాభరణములతో, నగలతో, ఇతర వస్తువులతో కొట్లు కలకలలాడుచున్నవి. గోపాల్ గుడి ప్రవేశిస్తూ ఇలా అనుకొన్నాడు. "శ్రీ సచ్చితానంద సాయి మహారాజ్‌కీ జయ్. "దాని అనువదము." సత్ అంటే నిజము, అంటే శు ద్ధ స్వరూపము, చిత్ అంటే నిజమైన ఆత్మజ్ఞానము ఆనందమంటే నిజమైన, నికరమైన ఆనందము, ఆత్మస్వరూపము. సాయినాథ్ ఎప్పుడు నీవు వర్ధిల్లు"

గోపాల్ సాయినాథ్ యొక్క మహొజ్వల విగ్రహము చూడగానే అతనిని ఒక అపారమైన బ్రహ్మాండమైన శాంతి ఆవహించినది. ఇది అతనికి షిర్డికి మొదటియాత్ర

కాని తను అంతకుముందు ఇక్కడకు వచ్చినట్లుగా అనుకున్నాడు. ఈ విగ్రహము చూచిన అనుభూతి కలిగింది. అప్పుడతనికి తన కల గుర్తువచ్చింది. బాబా తనను షిర్డీ రమ్మనినట్లు. ఇప్పుడతనికల నిజమైనది. గుడికి వెడుతు అభిషేకమునకు "టిక్కట్టు" తీసికొనెను. వెంటనే వేచియున్న భక్తుల సమూహములో చేరెను. ఆకస్మాత్తుగా గోపాల్ సంఖ్య పిలువబడినది. భక్తి పూర్వకముగా మెట్లు ఎక్క సాగెను. గోపాల్ తలవంచి, బాబా పాదములకు సాష్టాంగ పడెను. అతను 21 వత్తులుగల 'ఆరతి' కొన్నాడు. అవి శుద్ధమైన వెన్నలో ముంచబడినది. పవిత్ర హృదయముతో బాబాకు హారతి త్రిప్పెను. బాబాకు "ఆరతి" పూజ చేయునప్పుడు, ఒక ప్రజ్వల కాంతి, మెరుపు వలె తన శరీరమును తాకెను. దానితో తన హృదయము, మనస్సు కాంతివంతమై, ఒక దివ్యశక్తి అణువణువు సోకినట్లుగా భావించెను.

గోపాల్ తన జీవితము సఫలమైనదిగా భావించెను. అతనికి కొద్ది సంవత్సరముల పూర్వము, వినికిడి తగ్గుట జరిగెను. బాబా విగ్రహమునకు హారతి ఇచ్చుటకు ముందు, తన చెముడును నయము చేయమని ప్రార్థించెను. గోపాల్ ఒక పాఠశాలకు అధిపతిగా ఉన్నాడు. ఆయన తన పాఠశాలలో విద్యార్థులతోను, మిగిలిన వారితోను సంభాషణలు, చర్చలు జరపాలి. వారి, సందేహములు, ప్రశ్నలు శ్రద్ధగా వినాలి, వాటికి బదులు చెప్పాలి. వెంటనే తనకు మామూలు వినికిడి వచ్చినది, చెముడు తగ్గినట్లుగా గుర్తించాడు.

తరువాత మరియొక ఆకస్మిక సంఘటన జరిగింది. 'నర్సు'గా పనిచేయుచున్న అతని కుమార్తె, ఒక గొప్ప శస్త్ర చికిత్సలో పేరు మోసిన వైద్యుడు, వారి ఆసుపత్రికి వచ్చుచున్నట్లు, వెంటనే అహమ్మదునగరు రమ్మని పిలిచింది. గోపాల్ అది వరముగా (బాబావారి) భావించెను. శస్త్ర చికిత్సతో రోగులకు నయము కాదని గోపాల్‌కు తెలుసు. కాని వింతలలో వింత, శస్త్ర చికిత్స తరువాత పూర్తిగా తనకు వినికిడి వచ్చింది. చెముడు తగ్గినది. ఇది అంతా బాబా దయయే అని గోపాల్‌కు తెలుసు.

గోపాల్ సాయినాథ్, వెంకట్‌నాథ్‌లు వేరని భావించెను. మాధవ్‌నాథ్ వెంకట్‌నాథ్ ప్రోత్సాహంతో సాయినాథ్‌ను దర్శించవలెనని, చిన్న తనములో వెళ్ళిన సంగతి వివరించారు. అందుచే సాయినాథ్ చాల పెద్దయని వెంకట్‌నాథ్ కొంచం తక్కువని భావన. ఒకసారి గోపాల్‌కు కలవచ్చిది. అందులో సాయినాథ్, వెంకట్‌నాథ్‌లు ప్రక్క ప్రక్క కూర్చుండిరి, మాట్లాడుతూ. కాని అందులో వెంకట్‌నాథ్ తలపాగా సాయినాథ్ తలపై. సాయినాథ్ తల రుమాలు వెంకట్‌నాథ్ తలపై ఉన్నవి. ఒక రోజు గోపాల్ బాబాకు పూజ చేయుచు మొకరిల్లినప్పుడు, కూర్చుండగా పార్థనలో గాఢ సమాధిలోకి వెళ్ళెను. అప్పుడతనికి పెద్ద సముద్రము కనిపించెను. అలలు తీవ్రముగా ఒడ్డును తాకుచున్నవి. కాని ఆ అలలు కాంతివంతమైన శక్తితో కూడినవి. వెంటవెంటనే అలలు ఒకదాని వెనుక ఒకటి వచ్చుచున్నవి. సాయినాథ్, వెంకట్‌నాథ్

రూపము ధరించి, అస్తమించు సూర్యుని వలె ప్రకాశించెను. గోపాల్ ఆ దృశ్యమును హృదయములోకి స్వీకరించి, మనస్సులో దాచుకొనెను. కొన్ని నెలల తరువాత అతను ఔరంగా బాదు జిల్లా దేవ్‌గాం వెళ్ళెను. అక్కడ మాధవ్‌నాథ్‌చే స్థాపించబడిన వెంకట్‌నాథ్ ఆలయము (వెంకటేశ్వరస్వామి గుడి) ఉంది. గోపాల్ తనకు వచ్చిన కలను వివరించి, తన గురువు దగ్గర తన సమాధిలో కనుపించిన దృశ్యము దాని వివరణ, సందేహము తీర్చుకొనగోరెను. వెంకట్‌నాథ్‌ను కలిసి, ఆయనకు మోకరిల్లి ప్రక్కన కూర్చుండెను. నిశ్శబ్దముగా, ముంబయి భక్తుడిచ్చిన కొన్ని ఛాయాచిత్రములను గోపాల్‌కు ఇచ్చెను. అందులో గోపాల్‌ను ఆకర్షించిన ఒక పటము కలదు. అందులో వెంకట్‌నాథ్ సాయినాథ్‌వలె ఉన్న ఒక చిత్రము కలదు. అది తను ప్రార్థన చేయుచు సమాధిలో ఉన్నప్పటి దృశ్యము గోచరించినది. వెంటనే ఇద్దరు సాధువులు ఒక్కరే అని తెలియవచ్చినది. గోపాల్ ఆ ఛాయాచిత్రమును కోరగా వెంకట్‌నాథ్ ఇట్లు వచించారు. "నాయనా! ఆ పటము నీకొరకే, నీవు వచ్చిన కారణము, నీవు ఇక్కడకురాగానే నాకు స్ఫురించినది. అందుకే ఆ ఛాయాచిత్రము నీచేతిలో ఉంచాను. బిడ్డా! నీవు సాయినాథ్ వద్దకు ఒక అడుగు ముందుకు వేసినచో ఆయన నీ దగ్గరకు 10 అడుగులు ముందుకు వస్తారు. నీవు ఆయన మహిమలు స్తుతించినచో ఆయన ఖచ్చితముగా నీ వద్ద నిల్చోని, నీ ప్రతిమాట ఆయన వింటారు.

బాబా మన చెముడును మాన్పుతారు. అది కూడా మన భౌతిక, మానసిక వినికిడిలోపములను, మనము అతృతతో వారి మహిమలు వినగోరినప్పుడు. ఇది సద్గురు సాయిబాబా దయవలన మాత్రమే.

సూచన: శ్రీ సాయి ప్రసాద్ పత్రిక సంపుటి 33, సంచిక 9, ఆగస్టు 1979

# 23

# నూనె లేకుండా దీపములు వెలిగించుట

పవిత్రమైన గురు పౌర్ణమి పండుగ 24 జూలై 2002 వచ్చినది. ఉదయముననే మేఘ శీర్ష కామత్ సాయిబాబా గుడి దర్శించి, పండ్లు, మిఠాయిలు బాబాకు సమర్పించారు. తరువాత విజయ హజారే యింటికి వెళ్ళి బాబావారి లీలలు గూర్చి మట్లాడుతు సత్కాలక్షేపము చేశారు.

ఆ రాత్రి యథావిధిగా బాబావారి నామ జపము చేయుచు, తొందరగా నిద్రించారు. కొద్ది సమయములో మేఘాకు ఒక చిత్రమైన, జీవితమును మార్చివైచు కలవచ్చింది. అందులో బాబావారు గర్భగుడిలో తన స్థానములో ఆసీనులైనారు. బాబావారు తనదైన శైలిలో పిట్టగోడపై తన ఎడమ ముంజేయి ఆనించి కూర్చొనినారు. మేఘా ద్వారకామయి మెట్లు వడివడిగా ఎక్కి, బాబా పాదములు పట్టుకొని, తన తల పాదములపై ఉంచారు. బాబా తన అందమైన హస్తములు ఆమె తలపై ఉంచి "అల్లా మాలిక్" అని బావించారు తరువాత నుదుట పై కొంత "ఉది"ని నిమిరారు. మేఘా బాబావారి ఎదుట కూర్చుని" బాబా నీవు ప్రమిదలలో నీటితో దీపాలు ఎందుకు వెలిగించావు? అని అడిగారు.

అందుకు బాబా కొంత నిదానించి "భక్తుల క్షేమము కొఱకు నేను నూనె లేకుండ దీపాలు వెలిగించాను. నా హృదయము ప్రతిభక్తుని కొఱకు ప్రేమ, కరుణ మాయతో ఉప్పొంగి ప్రవహించుచున్నది. కాని జనము కుచ్ఛిత ప్రవృత్తిలతో ఉండుట, విచారము కలుగుచున్నది దురదృష్టకరముగ, నలుదిక్కుల అదివ్యాపించుట నేను చూచుట అది బాధ కలిగించుచున్నది." అని అన్నారు. వెంటనే మేఘా ఇలా ప్రశ్నించాడు. "బాబా దుర్గార్గపు ప్రవృత్తులు ఏమిటి"?

తల ఆడించుచు బాబా ఇలా బదులు పలికారు. "అనేకులు నూనెపోసి దీపములు వెలిగింతురు ప్రతిరోజున. వారు పూజా మందిరములో భగవంతుని ఎదుట, తమ వీధి గడపపైన, తులసి కోట వద్ద వాటిని ఉంచెదరు. కొందరు రోజుకు 4 మార్లు, మరికొంధరు తమ పూజా మందిరములో ఎల్లప్పుడు దీపము ఉంచెదరు. కాని వారందరు ఇతరులపై కృత్రిమముగ, హానికరముగ ద్వేష పూరితముగా ఉందురు. వారి హృదయములో ఇతర మానవులపై సానుభూతి, మానవత్వము, ప్రేమ లేదు జాలీ దయ లేనిచో దీపములు పెట్టుట వ్యర్థము. అది నూనె లేకుండ దీపములు వెలిగించుటయే. అందుచే ప్రతిరోజు దీపము పెట్టుట ఎందుకు? ప్రతిరోజు దేవునికి దీపము పెట్టి, బయటకు వెళ్ళి మోసపూరితముగ ఇతరులతో కలిపి కుట్రలు చేస్తారు. వారు చాలా ఎక్కువ ధనము ఖర్చు చేసి, ధూప, దీప, నైవేద్యములు, ప్రసాదములు నాకు సమర్పిస్తారు. భక్తిని ప్రదర్శించెదరు. మీరు మగవారైనా, ఆడవారైనా, వారు సోదర

సోదరీమణులైనా, భార్యాభర్తలైనా, సోదరులైన సోదరీమణులైనా, మరి ఏ చుట్టరికమువారైనా, వారి సంబంధములు వంధ్యములు, ప్రేమ లేనివి. వారు రక్త సంబంధీకులు కనుక కర్మబంధములతో కుత్రిమముగా సాగును. దురదృష్టకరము, ఒక అత్త, తన కోడలిని కూతురు వలె చూడదు. అలాగే పెద్ద కోడలు, చిన్న కోడలును ఒక సోదరి లాగ వాత్సల్యముతో వ్యవహరించదు. నేను మీ మనస్సులో హృదయములో గల లోతైన చికటిని, ఖాళీని గ్రహించాను. మీలో కొందరు నిజాయితిగా, మానవత్వముతో, దయార్ద్ర హృదయముతో ఉన్నారు, కాని ఈ లోకములో బ్రతుకుట మీకు అతి కష్టము. నీ మనస్సులో ప్రేమ లేకపోతే దీపాలు పెట్టడం చేయవద్దు. ఎవరి హృదయము పవిత్రమో, ఇతరులపై చెడు ఆలోచనలు లేవో వారే దీపములు వెలిగించాలి. అప్పుడే అది చీకటి పోగొట్టి కాంతి వెదజల్లుతుంది. నిజమైన జ్యోతి వెలుగుతుంది. నా 'ఉది' , నాపై పార్ధనలు, మీకు ఫలించాలంటే మీకు మీ తోటివారిపై సద్భావన ఉండాలి. మీలో ప్రేమ, దయ, జాలి ఉన్నప్పుడే చీకటి తోలగిపోతుంది. చుట్టూగల గాఢమైన చీకటి చూచినప్పుడు నాకు చాలా విచారము కలుగుతుంది. ఓ నా పుత్రికా! నీవు నీటితో దీపములు పెట్టుట గూర్చి ప్రశ్నించావు. అందుకే ఇది చెపుతున్నాను. దీనిని గూర్చి నేను చెప్పినది ఇతరులకు వివరించిననప్పుడే నీకు ప్రయోజనం కలుగుతుంది. వారు నా లీలలు, చరిత్ర చదువక పోయిన, నాకు "ఆరతి" జరుపకపోయినకూడ, నా సందేశములు ఆచరించినచో, వారి ఇష్టా ప్రవర్తనలు మార్చుకున్నచో, తప్పక ప్రయోజనము పొంధుతారు. ఓనా బిడ్డా! ఈ సందేశము, ఈ పనులు నా గురించి చేస్తావా" అని అన్నారు. బాబావారు కన్నిటితో, ఈ మాటలు చెప్పి మేఘాను దీవించారు. అప్పుడే మెళుకువ తెచ్చుకొని, ఇది కల అని గ్రహించింది. ఆ క్షణము నుండి అది ఆమె కర్తవ్యముగా తన జీవితంలో చేయవలసిన విధిగా, ప్రతిభక్తునికి బాబావారి సందేశము చెప్పవలెననుకొన్నది.

బాబా వారు తనదైన శైలితో, మన కర్మల వలన వచ్చిన చీకట్లను తొలగిస్తారు. ఈ లీల ద్వారా సాధన వలన కాంతి, మన ఆత్మజ్యోతి, అంటే స్వీయ సాక్షాత్కారము లభిస్తుందని బాబా వారు మనకిచ్చే సందేశము.

సూచన: సాయి ప్రసాద్, దీపావళి విశేష సంచిక 2002

# 24

## విష్‌కాంత్‌ను బాబావారు తన ఒడిలోకి లాగుట

ప్రొ. విష్‌కాంత్ బాబావారిచే 7 సం॥ వయస్సులోనే దీవించబడుట వారి అదృష్టము ఆయన బెంగుళూరు నివాసి. వారన్నారు. “1944లో నేను 7 సం॥ వయస్సు బాలునిగా ఉన్నప్పుడు మా తండ్రి పరమపదించారు, చాలా విషాద పరిస్థితులలో, జూన్ 30వ తేదీన. 11 రోజుల కర్మ జరిపిన అనంతరము, 12వ రోజున బడికి వెళ్ళాను. తిరిగి ఇంటికి మధ్యాహ్నం 12-15కి వచ్చాను. మా తల్లిగారు వంటగదిలో భోజనము తయారు చేస్తునారు. మాకు భోజనము తయారు గానందున, మా ఇంటి వసరాలో ఆడుకొంటున్నాను. మా ఇల్లు ఒక పెద్ద స్థలంలో వెనుక భాగమున ఉన్నది. హటాత్తుగా, 9 సం॥గల ఒక బాలుని మా ఇంటి గేటు వద్ద చూచాను. అతను చామనచాయతో చక్కని తీరు గలిగియున్నాడు. అతను ఒక తెల్లటి “కఫ్నీ” ధరించి, తలకు గుడ్డతో ఉన్నాడు. అప్పుడు నాకు గాని, మా తల్లిగారికి గాని అతను సాయిబాబా అని తెలియదు. బహుశా బాబావారు ఒక వృద్ధుని వలె కనిపించిన భయపడుదునని, ఒక చిన్న బాలుని వలె దర్శనమిచ్చారు.

ఆ చిన్నారి బాలుడు నా వద్దకు వచ్చి, ఆహ్లాదకరమైన మృదుభాషణమున అన్నారు “నేను మీ తల్లిగారిని కలుసుకొనవచ్చానని”. ఈ మాటలు, ప్రాంతీయ భాష కన్నడములో అన్నారు. అప్పుడు మేము గాంధీ నగరులో ఉన్నాము. అప్పుడు భోజనము కావలసిన యువకులు, మధ్యాహ్న భోజన కాలములో వచ్చుటచే మా తల్లి వారికి చక్కని బలవర్ధక భోజనము తృప్తిగా పెట్టుట జరిగెను. దానిని వారు వార భోజనము యందురు ‘వార’ అన్న అనగా వారమునకు ఒకసారి వచ్చు వారికి పెట్టేతిండి అని అర్థము. నేను ఆ విధముగ భిక్షకు వచ్చు బాలుడని అనుకొన్నాను. అతనిని  చెయ్యి పట్టుకొని వంట గది వరకు తీసుకువెళ్ళి, అక్కడ గుమ్మము వద్ద ఉంచాను. నేను గట్టిగా అరచాను. “అమ్మా ఎవరో నిన్ను కలియుటకు వచ్చారు. ఆయువకుడు నా ఎడమవెపున ఉండి, తన కుడిచేయి నాఎడమ భుజముపై ఉంచాడు. అతని పాదము కుడికాలు మడమపై అడ్డముగా ఉంచి, ఎడమ కాలి కొన మీద ఆని, యుంచెను. (అది బాబా నుంచుని ఉన్న చిత్రములో “లెండీబాగ్” వెళ్ళుదారిలో ఉన్న చిత్రంవలె ఉన్నది) నా అరుపు విని నా  తల్లి వంటగది నుండి వచ్చినది. చిరాకుగా “నీవు తప్పు రోజున వచ్చావు. ఇప్పుడు ఇచ్చుటకు నా వద్ద ఏమిలేదు. కాని వంట పూర్తి అగువరకు వేచి యుండినచో, నీకు తప్పక తిండిపెడతాను” అని అన్నది. ఆమె నా తండ్రి గతించిన దగ్గర నుండి చాల వేదనతో నిరాశతో ఉండేది. కారణం మాతాత ఋణ దాతల నుండి  చాలా ధనము తీసుకొనిన కారణమున, వారు మా

వస్తువులన్నిటిని జప్తు చేశారు. మా వద్ద మేము ధరించిన బట్టలు మినహా ఏమి లేదు. ఆకుర్రవాడు (బాబా) చాల మృదుభాషణముతో "అమ్మా! ఈ కారణముగానే నేను వచ్చాను. నాకు తెలుసు మీరు చాల కష్టములలో ఉన్నారని" మా తల్లికి అభయహస్తముతో కూడిన బాబా పటము ఇచ్చారు. అప్పుడన్నాడు "ఇది షిర్డీ సాయి బాబా పటము. దీనిని పూజించిన మీఅన్ని కష్టాములు తీరును." తరువాత నా భుజము తట్టి వెళ్ళి పోయాడు.

తరువాత మేము చాల గాంధీనగరు పెద్ద ఇంటినుండి మల్లేశ్వరంలో ఒక చిన్న ఇంటికి మారినప్పుడాపటము దురదృష్టమశమునపోయినది. వాస్తవముగా, మాకు తెలియకుండానే బాబా మమ్ములను తన దగ్గరకు చేర్చారు, అంటే మేము బాబా గుడికి దగ్గరగా మల్లేశ్వరంలో క్రొత్త ఇంటికి వచ్చాము.

ఇది బాబావారి మాటలు. "నా మనిషిని, అతను సుదూరములో గల వేరే దేశములో ఉన్నను, వేల మైళ్ళ దూరం వున్నను నేను అతని కాళ్ళకు తాడు కట్టి నా వద్దకు లాగుతాను. (ఓవి 15, 28 భాగము శ్రీసాయి సచ్చరిత్ర). ఒక చిన్న బాలుడు పిచ్చుక కాలుకి దారము కట్టి లాగినట్లే, సాయి తన భక్తులను తనవైపుకు లాగును.

ఒక సారి ఒడిలోకి లాగబడినచో, నీ వాయనను నీ హృదయపూర్వకముగా పూజింపుము. అప్పుడు నీ కష్టములన్ని తీరును. నీకు బాధలు, కష్టములు నిరంతరము బాధించుచున్నచో బాబా వాటి నుండి తనదైన సాటిలేని రీతిలో నిన్ను బయటకు లాగును.

సూచన: ప్రో. ఆర్. విష్కాంత 2015లో వంచించిన రీతిలో

# 25

## విష్‌కాంత్‌కు బాబావారు జీవితము ప్రసాదించుట

జీవితము పూలపాన్పు కాదు. ప్రో.విష్‌కాంత్‌కు తండ్రి చనిపోయిన తరువాత జీవనము కడు దుర్భరమైనది. అతని తల్లి రోజు గడుపుటకు చాలా కష్టపడినది.

ప్రో. విష్‌కాంత్ జ్ఞాపకము చేసుకుంటూ. "తరువాత కాలము చాల కష్టములతో దుర్భరముగా గడిచింది. పేదరికము మమ్ములను చంపింది. అనేకమంది పేద బాలురకు భోజనము పెట్టిన మా తల్లి, మాకు రెండు పూటల సరియైన తిండి సమకూర్చలేకపోయినది. అనేక మార్లు ఆకలితో తిండి లేక నిద్రించాము. నాకు ఇద్దరు అన్నలు, ఒక అక్క, చెల్లి. ఒకసారి మా పెద్దక్క మమ్ములిని కూర్చుండ బెట్టి మా బాధలు చెప్పింది. "మనము తండ్రి మరణమువలన చాలా కష్టాల్లో ఉన్నాము. ఎన్ని బాధలు వచ్చి, ఎన్ని సార్లు ఆకలితో మల మల మాడిన సరే, మేము ఎవ్వరిని యాచించమని వాగ్దానం చెయ్యండి" అని. అప్పుడు నా వయస్సు 8 సం॥ నేను ఏదైనా పని చేయాలని నిర్ణయించుకున్నాను. ఒక ముద్రణాలయంలో (అది మా తండ్రి స్నేహితునిది) పనికి కుదిరాను. దాని యజమాని, మా పరిస్థితి గమనించి, తనకు ఇష్టము లేక పోయినా పని ఇచ్చాడు. (నేను ఉచిత యాచనలు స్వీకరించనని)

నాపని 10 వేల గీతలు (lines) గల కాగితములను ఒక వారములో ఎంచవలెను. గీతలు సరిగాలేని కాగితములను తొలగించాలి. జీతము వారమునకు ఒక రూపాయి. ఇంటికి రాగానే మా అమ్మకు రుపాయి ఇచ్చేవాడిని. వేల మందికి వండివార్చుతు, అనేక మంది సేవకుతో ఉండే మాతల్లి, వివిధ గృహములలో అవకాశము వచ్చినప్పుడు వంటను చేసేది. ఏదోవిధంగా పాఠశాల చదవు పూర్తి చేసి, కళాశాలలో చేరాను.

నేను 2 సం॥ కళాశాల చదువులో ఉండగా నా ఆరోగ్యము క్షీణించింది. సరియైన తిండిలేక, ఆకలిబాధతో, నా ఆరోగ్యము పాడయింది. అధిక ఆమ్లతత్వంతో, వ్రణములతో, నా ప్రేగులు చిక్కులు పడి కృంగిపోయాయి. అది 'ఎక్సు'రే పటములో ధృవపడింది. నేను ప్రభుత్వ విక్టరియా ఆసుపత్రిలో చికిత్స కొరకు చేర్చ పడ్డాను. ఆసుపత్రిలో అదృష్టవశమున రెండుపూటల భోజనము లభించింది. కాని నన్ను చూచు వైద్యుడు, పర్యవేక్షకునితో "ఈబాలుని" మన ఆసుపత్రి నరకములో చంపుట ఎందుకు. ఇంటికి పోయి ప్రశాంతము గా మరణించనీయండి" అని అన్నారు.

ఇది విన్న నా మనస్సులో భావనలు పూర్తిగా నాశనమైనవి. నన్ను ఇంటికి పంపివేశారు.

వైద్యుడు నాకు కొన్ని అమ్ల హరిణిలు (ఆంటాసిడ్), కొన్ని మత్తు మందులు

వ్రాసి, తరువాత ఇంటికి పంపారు. మా కుటుంబము వారు నాకు ఏవిధముగాను సహాయము చేయలేదు. వారికి నేను భారమేకాని ఉపయోగముకాదు. అంతటి అసహాయస్థితిలో, నా దుర్భర జీవితం అంత మొందిచుదామనుకొనినాను. ఒక వారములో దుకాణముల నుండి, వివిధ మత్తు మందులు సేకరించాను. తరువాత ఒక ఉత్తరం వ్రాశాను. "ఇది ఎవరికి చెందినా సరే! నేను నా జీవితం అంతమొందించుకుంటున్నాను. దానికి ఎవరు బాధ్యులు కారు." తరువాత ఒక రాత్రి ఆ అన్ని మందులు మింగి వేశాను. నాతల్లి, ఉదయము చాల ముందుగా నిద్రలేచును. ఆమె నా గదికి వచ్చి నన్ను లేపుటకు ప్రయత్నించినది. అప్పుడు నేను వ్రాసిన ఉత్తరము చూసింది. ఆమెకు అర్థమైనది నేను చేసినపని. నన్ను గట్టిగా కుదుపుచు ఏడవ సాగినది. ఇది అంతయు జరుగునప్పుడు నా ఆత్మ శరీరము నుండి బయటకు వచ్చినది. కాని నా తల్లిని గమనించుచుంటిని. నేను, అసహాయంగా, ఇప్పుడు చాల బాగున్నది, సౌఖ్యముగా ఉన్నదని చెప్పసాగితిని. కాని ఆమెనన్ను చూడలేదు, నా మాట వినలేదు. కాని ఒక ఆశ్చర్యకర విషయము: ఒక ముసలివాడు, సాయిబాబాను పోలిన వాడు, ఆ ప్రక్కన నిలుచుని ఉన్నాడు. నాకు స్పష్టముగా అర్థమైనది, ఆయన ఎంత మాత్రము సంతుష్టి పడలేదు, ఆనందముగా లేదు, నేను చేసిన పనికి. ఏమైనా రోగిని తీసుకు పోవు వాహనము (అంబులెన్సు) ను రప్పించి నా దేహమును అందు ఉంచి, ఆసుపత్రికి తరలించిరి. నా ఆత్మకు దేహమునకు గల బంధం విడనందున, నా దేహమును వాహనములోనికి తరలించునప్పటి బాధను నేను భరింపవలసి వచ్చినది. ఆసుపత్రి శస్త్ర చికిత్స గదిలో బల్లపై నా దేహము ఉంచిరి. నేను (ఆత్మను) అక్కడి ఒక ఇనుప అలమారుపై కూర్చుండి అంతయు చూచుచుంటిని. ఒక అతి ముఖ్యమైన విషయము, బాబా కూడ వచ్చి ఆ ఇనుప అలమారు ప్రక్కన నిల్చుండిరి, వైద్యులు, వారి సహచరులు మొదటనా కడుపును శుభ్రము చేసిరి. తరువాత తంతి ప్రకంపనములో (డిఫిబ్రిల్లేటర్)తో విద్యుత్ ఘాతమును నా ఛాతీపై ఇచ్చిరి. అప్పుడు బాబా నా ప్రక్కకు వచ్చినిల్చుని, వెనుక భాగములో చరిచి, వెంటనే దేహములోనికిపో" అన్నారు.

నేను నా శరీరములోనికి లాగబడి, మెల్లగా మేల్కొనినాను. నేను వైద్యాలయములో పరిశీలనకు ఉంచబడి, మధ్యాహ్నము, నన్ను ఇంటికి పోవుటకు అనుమతించారు.

ఈ ఘోర అనుభవములు తరువాత, పరిస్థితులు త్వరగా బాగుపడినవి. నేను, మా ఇతర పిల్లలు, మంచి విద్యను పొంది, చక్కగా కుదుటపడితిమి. అంతేకాదు, మేమందరు బాబా గారికి అత్యంత భక్తులుగా మారితిమి.

బాబాగారు తన భక్తులు ఆత్మహత్యకు పాల్పడడము సహించరు. (శ్రీ సాయి సచ్చరిత్ర 26 భాగములో అంబేద్కర్ గాథ వ్రాయబడినది.) ఆయన తన నీచమైన,

నిరుపేద నిర్భాగ్య జీవిత్వముపై విసుగు చెంది, తన జీవితము ముగించుటకు ప్రయత్నించగా (షిర్డీలో), ఆ సమయములో సగుణ్ మేరు నాయక్ ఆయన వద్దకు వచ్చి, స్వామి సమర్థ చరిత్ర పుస్తకమునిచ్చెను. అంబేద్కర్ అది చదివి తన ప్రయత్నము విరమించెను.

మనకు ఈ దేహము ఇవ్వబడినది. మనమే జరుగు మంచి చెడ్డలకు, జరుగు విషయములకు బాధ్యులము. ఈ జీవిత చక్రములో తిరుగుచు ఋణానుబంధములను ఈ జీతములోనే యనుభవించాలి, కాకపోయినచో తరువాతి జన్మకు అవి వస్తాయి. మనము మన "కర్మల"ను దాటలేము. ఆయన ఆజ్ఞలు శిరసావహించి, వారి దీవనలు పొందాలి.

సూచన: ప్రో. ఆర్.విష్కాంత్ గారి నిర్వచనములు: నవంబరు 2014

# 26

# బాబావారు "ఆచార్యులవారికి" మరల పునర్జీవము ఇచ్చుట

ప్రతిరాత్రి నిద్రించుటకు ముందు ప్రొ॥ ఆర్.విష్కాంత, 4, లేక 5 బాదం గింజలు ఒక చిన్న పాత్రలో నీళ్ళలో నానబెట్టి, ఉదయము వారు లేచునప్పటికి నాని పెద్దవై రుచికరముగా తయారవ్వును. వాటిని బాబాకు ప్రసాదముగా పెట్టి తరువాత స్వీకరించెదరు. అట్లే 26 మే 2014 రోజున, పూజాగది శుభ్రము చేసి, నోటిలో బాదంగింజలు వేసుకోగా, ఒకటి గొంతుకలో అడ్డం పడినది. ప్రొఫెసర్ ఇట్లా చెప్పారు. "నేను బాదం గింజలు తినుచుండగా ఒకటి నా గొంతుకలో పడి శ్వాసనాళమును మూసివైసినది. నాకు శ్వాస ఆడలేదు. గాలి ఊపిరి తిత్తులలోకి పోలేదు. నేను దగ్గలేక పోయాను. నాకన్నులు మూతపడసాగెను. నా ప్రాణము నా నుండి వెడలసాగెను. ఎలాగో ముందు ద్వారము వద్దకు పోయి దాని పూర్తిగా తెరిచాను. నా ఆలోచన "నేను మరణిస్తే, నా బహుళ అంతస్తుల భవనములోని వారు కనీసము కాపల మనిషి నేలపై ఉన్న నా శవాన్ని చూచెదరు, కారణం నేను ఇంట్లో ఒక్కడినే ఉన్నాను. నెమ్మదిగా పూజామందిరములోకి వెళ్ళి, తలవంచు కొని, మోకరిల్లి "బాబా! నీ పాదముల వద్దకు నన్ను తీసుకుపోదలచినచో, నేను సిద్ధము. నాకు చావో, బ్రతుకో నీవే నిర్ణయించు అన్నాను. వెంటనే ముందు ద్వారము నుండి ఒక సుగంధ పరిమళ వాయువు వీచినది. బాబా వచ్చారని నాకు తెలుసు. బాబా రాక ముందు ఒక సుగంధపుగాలి వచ్చి, అది బాబాగా మారుతుంది, ఏదో ఒక రూపంలో. ఎవరో నన్ను వెనుక గట్టిగా చరిచారు. దానితో ఆ బాదంగింజ నోటి నుండి ఎగురుతూ బయటకు వచ్చింది. మెల్లగా శ్వాస ఆడింది. వెంటనే వెనుదిరిగి చూచితిని ఎవరా నన్ను గట్టిగా చరిచిందని, కాని ఎవరు లేరు. నవ్వుతూ ఉన్న బాబా పటమే నా పూజా మందిరంలో అగుపించింది. ఆవిధంగా బాబా నాకు మరల తనను సేవించుటకు అవకాశం ఇచ్చారు. బాబాకు సర్వదా కృతజ్ఞతలు.

బాబా అన్నారు."నువ్వు ఎల్లవేళలా నా పేరు" సాయి,సాయి అని జపించు, నేను నిన్ను మరణపు కోరల నుండి లాగుతాను" (శ్రీసాయి సచ్చరిత్ర:3వ భాగం)

మనము సర్వస్వ శరణాగతులు అయ్యి, వారికి మనము సమర్పించుకోవాలి. బాబావారికే "బ్రతుకా, చావా" అన్న నిర్ణయం వదలాలి. ఆయననే మనకు మంచిమార్గమేదో నిర్ణయిస్తారు. దానినే ప్రసాదంగా స్వీకరించాలి, కారణం ఆయనకి మనకి ఏది ఉత్తమమో తెలుసును.

సూచన: ప్రో. ఆర్ విష్కాంత్ గారి నిర్వచనములు:నవంబరు 2014

# 27

# తన స్వీయచరిత్ర వ్రాయుటలో పూజారికి బాబా సహాయము చేసిన విధానము

ఆర్. శ్రీ పూజారి జీవిత చరిత్రలు రాసేవారు. కొన్ని సంవత్సరములలో 6 గురి సాధువుల ఆత్మ చరిత్రలు వ్రాశాడు. తరువాత ప్రశ్న ఎవరి ఆత్మ చరిత్రవ్రాయాలి? ఆయన ఆ విషయము ఆలోచించునప్పుడు ముగ్గురు స్నేహితులు బాబా వారి చరిత్ర వ్రాయమని సూచించిరి. పూజారి అందుకు సమ్మతించలేదు. కారణము, బాబా చరిత్ర చదువలేదు వారినెప్పుడు చూడలేదు. 16 సం॥ పూర్వము షిర్డీ దర్శించాడు. కాని తాను చూచినదానిని గూర్చి చాల నిరుత్సాహము చెందెను. కారణము షిర్డీ దర్శించు భక్తులందరు, ఐహిక ప్రయోజనములకే వెళ్ళెదరు. అందుచే బాబాను గూర్చి తన ఆలోచనలలో కొన్ని అడ్డంకులున్నవి. అప్పుడు ఒక స్నేహితుడు బాబా శ్రీసాయి సచ్చరిత్ర పుస్తకము యిచ్చి బాబా ఆత్మకథ వ్రాయమని సూచించెను.

బాబా గారి చరిత్ర చదువుటకు ప్రారంభించెను. కాని అది చాలా కష్టముగా నుండెను. ఆయన పునరోక్తి చేస్తారు. “నేను సాయి సచ్చరిత్ర ఒక ఆధ్యాత్మిక, వేదాంత విషయముల నిలయమని తెలుసుకొని దిగ్భ్రమ చెందాను. చాలా చరణములకు ద్వందార్థములున్నవి. అందులోని గాఢమైన ఆధాత్మిక అర్థములు వెలితీయుటకు చాలా శ్రమ పొందాను”. ఏమైన మొదటి 4 ఆధ్యాయములు చదివి, వ్రాయగలిగాను. కాని తరువాత తనకి అది అసంభవమైన పనిగా త్రోచి వ్రాయుట మానివేసారు.

ఈ విధమైన దురవస్థలోనుండగా ఒక రాత్రి పూజారికి ఒక ఉజ్జ్వలమైన కలవచ్చింది. ఆకలలో బాబాను చూచారు. బాబా తన చేతిలో ఒక గుప్పెడు కలకండ (పటికబెల్లము) పోసారు. ఆ పటిక బెల్లము తనకోసమే. తరువాత బాబా తనకు ఒక గుప్పెడు “చక్కెరపాళి” (గోధుమపిండి, పంచాదారతో చేసిన ఒక మిఠాయి) ప్రసాదముగా పంచుటకు ఇచ్చిరి. ఆ కలతో తన హృదయములోని కలవరము సద్దుమణిగినది. ఇప్పుడు పూజారికి సాయి సచ్చరిత్ర పూర్తిగా చదివి, అర్థము చేసుకొను ధైర్యము వచ్చినది. అందుచే పూర్తి శ్రద్ధతో చదివి, ఆత్మ చరిత్ర నిరంతరముగ వ్రాయుటకు ఉపక్రమించారు.

కొన్ని రోజుల తరవాత మరియొక కలవచ్చింది. పూజారి ఈ విధంగా చెప్పసాగెను “ఆ కలలో ఒక మహమ్మదీయుడు నా ప్రక్క నిల్చుండెను. ఆయన పూర్వ స్నేహితుని వలె ప్రవర్తించెను. నాభూజముపై చేయి వేసెను. కొంతసేపు వ్యాహాళిగా తిరిగిరి. తరువాత ఒక పెద్ద భవనమునకు వచ్చిరి. ఒక పెద్ద

నడవలోని ప్రవేశించిరి. అది షిర్డీలో భోజనాలయము వలె ఉన్నది. మేము ఆ హాలులో ఉండగా, ఒక పెద్ద మనిషి వచ్చి మహ్మదీయ మనిషిని నేను ఎవరు అని అడిగాడు. దానికి జవాబు చెప్పలేదు. కాని తన జేబు నుండి ఒక చిన్న దినచర్య పుస్తకము తీసి, ఒక పుట చూపెను. అందులో ఈ విధముగా వ్రాసి యున్నది. "ప్రిన్స్‌పాల్ అయిన ఈ పూజారి నా ప్రియస్నేహితులు"

ఆసంవత్సరము "ఆగష్టు" నెలలో పూజారి షిర్డీ వెళ్ళారు. తిరిగివచ్చిన తరువాత మరియొక స్వప్నము వచ్చింది. అందులో ఒక సన్యాసి కాలుపై కాలు వేసుకొని ఎత్తు పీఠముపై కూర్చుని యుండగా, తాను ఆ సన్యాసికి మోకరిల్లెను. సన్యాసి దీవించి "కోవా" ప్రసాదము ఇచ్చెను. తిరిగి పూజారి సాష్టాంగ పడగా, సాధువు అతనికి ఒక లేత అరటిపండు ఇచ్చారు.

పూజారి బాబా చరిత్రను మిక్కి ఆసక్తి, ఉత్సాహములతో వ్రాయసాగెను. త్వరలో అతను బాబా చరిత్రలో 58 అధ్యాయములు తనదైన శైలిలో వ్రాసెను. ఒక రోజు ఉదయము నిద్ర లేచు సరికి తన కలము వెనుక భాగము విరిగియున్నది. పాళితో రాయడం మొదలు పెట్టాడు. చుక్క చుక్కగా, కలములోని సిరా నేలపైకి పడుచున్నది. కాని తాను తృప్తిగా వ్రాయలేదు కనుక పుట చింపివేసాడు. ఎంత ప్రయిత్నించిన మాటలు సరిగా అమరుట లేదు. పూజారి మరల మరల అనుకొని వ్రాయు ప్రయత్నించెను. కాని ఫలితము లేదు. ఆరవ ప్రయత్నములో విరమించి తాను వ్రాసినది పునచ్ఛరణ చేయసాగెను. తన సంతోషము మేరకు 58 భాగములో బాబావారి మహా సమాది వ్రాయబడినది.

తరువాత తన పుస్తకమును మార్పులు చేర్పులు చేసి సాయి లీల పత్రిక వారికి ప్రచురణకు పంపారు. ప్రతి సంచికలోను 2 అధ్యాయములు చొప్పున అచ్చు కాసాగెను. అక్టోబరు సంచికలో 57,58 అధ్యాయములు ముద్రించపబడినవి. ఆశ్చర్యమైన విషయము, 1918 అక్టోబరు 15న సాయిబాబా మహా నిర్యాణము (సమాధి) పొందిరి, ఆ విషయమే అక్టోబరు సంచికలో (57,58 అధ్యాయములు) ప్రచురించబడినది.

బాబా వారు మనలను ప్రతి ఒక్క పనికి నియమిస్తారు అది అనేక పద్ధతులలో ధృవీకరిస్తారు, ఆయన కోరిన రీతిలో జరుపబడుతుంది. ప్రకృతిలో చిన్న, పెద్ద యని ఏపని లేదు. ప్రతిపని శ్రద్ధ, ఆసక్తితో నిరంతరము, మనకు ఉత్తమైన రీతిలో చేయాలి. మనము నిష్కలంకముగా, ధృడముగా మన ప్రయత్నములు చేయాలి. అందులో మన అహంకారము చూపకూడదు సమదృష్టి సారించాలి.

సూచన: శ్రీ సాగర్ పత్రిక: దీపావళి విశేష సంచిక 2003.

# 28

# డా॥ పాటిల్‌ను బాబా వారు తమవద్దకు రప్పించుట

తరువాత రెండు లీలలు డా॥షర్మిలా పాటిల్ గురించి.

చిన్నప్పటి నుండి డా॥షర్మిలా పాటిల్ ముంబయి మలాడ్ ముంబాయి నివాసి. ఆవిడ గణపతి భక్తురాలు. ఆమెతల్లి గణేశుని భక్తిగా ఆరాధించేది, ఆమె అడుగుజాడలలోనే షర్మిలా కూడ. 1984 నుండి 1996 వరకు ప్రతి గురువారం క్రమం తప్పకుండా సిద్ది వినాయక దేవాలయానికి వెళ్ళేది.

తన వైద్యకళాశాలలో రెండవ సం॥లో నుండగా ఆమె టెలివిజనులో "షిర్డీలోని సాయిబాబా" అనే ఒక చిత్రం చూచుట జరిగింది. ఆ రాత్రి కలలో సాయిబాబా కనపడి "నీ సోదరిని తీసుకుని వొర్లిలోని నాగుడికిరా" అని అన్నారు.

షర్మీలా ఇలా చెప్పారు "నేను కల వలన చాలా తన్మయత్వం చెందాను. బాబా నాతో మాట్లాడి నందుకు చాలా ఆనంద పడ్డాను. అప్పుడు నాకు ఆయన ఒక గొప్ప సాధువని, మహా సమాధి పొందారని తప్ప మరేమి తెలియదు. నాకు బాబా ఒక ప్రత్యేక పద్ధతిలో తన భక్తులను కూడ కట్టుకుంటారని తెలియదు. సాధు సన్యాసులు భగవంతునిపై అమిత నమ్మకముగల, సిద్ధి పొందిన ఆత్మలని అనుకొన్నాను. నేను అనుకొనే దానిని. వారి వలన భగవంతుడు చాలా సంతోషించునని బాబా సందేశము నా సోదరికా అని ఆశ్చర్యపోయాను. కాని నా సోదరిని కూడా బాబా గుడికి తీసుకొని పోవుటకు నిశ్చయంచాను. బాబా గుడి వొర్లిలో ఎక్కడ ఉన్నది? నేను మా సోదరి ఇంటికి వెళ్ళి గుడిని గూర్చి అడిగాను. నా స్నేహితురాలి తల్లి చెప్పగా మేము ఎట్టకేలకు దేవాలయానికి వెళ్ళాము. ఆ గుడిలో బాబా ఒక రాతిపై కూర్చున్న విగ్రహం ఉన్నది. నేను నా రెండు చేతులు జోడించి బాబాకు నమస్కరించినప్పుడు నా హృదయములో ఉద్వేగము పొందాను. మేము ఒక మాల ఒక కొబ్బరి కాయ సమర్పించి ఇంటికి వచ్చాము. ఐనా గణేశుని కొలుచుటను సాగిస్తూనే ఉన్నాను.

ఈ కల వచ్చిన కొన్ని సంవత్సరముల తరువాత షర్మిలకు ఆమె పిన్ని ఆంగ్లభాషలోని "సాయి సచ్చరిత్ర" పుస్తకము ఇచ్చి, చదవమని చెప్పింది. చదువవలెననే  సదుద్దేశముతో పుస్తకమును షర్మిల స్వీకరించినది. కాని ఆమె పని తొందరలో చదువలేకపోయినది.

1990లో వివాహము చేసుకొని అత్తవారింటికి వెళ్ళింది షర్మీలకు అత్తవారింట పూజాగది లేకపోవుట మరియు వారికి ఆరాధన చింత లేక పోవుట చాల దిగులు కలిగించినది. ఆమె భర్త నాస్తికుడు కాకపోయిన, ఏదో ఒక "గొప్ప శక్తి" ఉందని నమ్మినా, ఏ దేముని ఆరాధించేవాడు కాదు. అతనికి సాధు సన్యాసులపై నమ్మకములేదు. వివాహము తరువాత వారు అష్ట వినాయకుల యాత్ర వెళ్ళ వలసినది కాని ఏదో కారణమున వెళ్ళలేదు. 4 సం॥ తరువాత డిసెంబరు నెలలో ఒక యాత్రా సంస్థ ద్వారా తమ యాత్రను నిర్ణయించు కొన్నారు. అందు రెండు విభాగములున్నవి. ఒకటి "అష్టవినాయక" మరియు భీమా శంకర్ లేదా అష్ట వినాయక మరియు షిర్డీ. కాని వారికి ఆరెండు చూచుటకు సెలవు దొరకలేదు. చాలా నిరుత్సాహముతో దంపతులు షిర్డీ యాత్రకు వెళ్ళారు. యాత్ర రోజున బాబా పటము ముందు నిల్చుని షర్మీల భీమాశంకర్ వెళ్ళ లేనందుకు క్షమా బిక్ష అడిగింది. "బాబా ఎప్పుడు నా మనస్సులో నిన్నే ఉంచుకుంటా, నా జీవితమంతా నీ తోనే, నీ యందే నమ్మకముంచుకుంటాను. కాని నేను ఊగిసలాడినచో, నీవు తప్పక నాపై దయ చూపాలి" వారి షిర్డీ యాత్ర అత్యంత శాంతియుతంగా సాగినది. షిర్డీ నుండి తిరిగవచ్చిన తరువాత షర్మీలా "సాయి సచ్చరిత్ర" పుస్తకము శ్రద్ధగా చదువనారంభించింది. అది చదువగా ఆమెపై అద్భుతమైన ప్రభావము కలిగి, సాయిలీలలు ఆమెను దిగ్భ్రమలో ముంచాయి. అందులో గల ఆధ్యాత్మిక తత్వములు, ఆమెకు జీవితంలో నూతన లోతులను చూపగా ఆ పుస్తకమునకు ముగింపు ఉండరాదని ఆమె కోరింది.

బాబావారు ఒక నూతన పంథాలో తన భక్తులను చేర్చెదరు. బాబా సూచనలు ఒక్క షర్మీలకే గాదు, మనందరికును. "దేవతార్చనలు పూజలు, ఏవిధముగా చేసినా, అవి అన్ని బాబాను పూజించుటయే. మీ ఇష్టదైవము, మీ ఇచ్ఛపూర్వకముగా ఆరాధించండి అది భక్తి శ్రద్ధలలో, అవి అన్ని కూడ బాబాకు చేరును" **"సర్వదేవ నమస్కారం". కేశవం (బాబాయాం) ప్రతిగచ్ఛితం"**

సూచన: శ్రీ సాయి ప్రసాద్ పత్రిక. దీపావళి సంచిక 1998,

# 29

# వైద్యములో ఒక అద్భుతము

1995లో షర్మిల చాల వ్యాకులముగా, కలవరపాటుతో చీకాకుగా ఉంది. కారణము ఆమె గర్భవతి కాలేదు. ఆమె భర్తతో కలసి చాల సంతాన విహీనతలో ప్రముఖులైన వైద్యులను సంప్రదించారు. వారు చాల పరీక్షలు, అనేక వైద్యములు చేసిరి, కాని ఫలితము లేదు.

ఒక రోజు షర్మిల ఒక్కరు వారి గృహమున ఉండి చాల దుఃఖింపసాగిరి. చాల బరువైన మనస్సుతో చింతింపసాగారు. "నేను 4 సం॥గా పిల్లల కొఱకు తలచుచున్నాను. వైద్యులు చెప్పిన మందులు, సూచనలు తప్పక పాటిస్తున్నాను. నేను ఒక్కసారైనను వారిని కలియుట మానలేదు. కాని నాకు నిరాశయే మిగిలినది. ఇక భగవంతుడే సహాయపడాలి. సాయి బాబా చాల దయామయుదు నాపై కరుణజాలి చూపుతారా? ఆయన నన్ను తన ఒడిలోకి చేర్చుకుంటారా? ఈ సమస్య తీర్చి నాకు ఆనందమునిస్తారా?

ఈ ఆలోచనలతో నిద్రకు ఉపక్రమించింది. చాలా రాత్రి గడిచినప్పుడొక అద్భుత స్వపము వచ్చింది. ఆ కలలో షర్మిల గణపతి మందిరమునకు వెళ్ళినది. అక్కడ చూచినది నమ్మలేకపోయింది. గణపతి విగ్రహమునకు బదులు శ్రీసాయిబాబా నిల్చుని ఉండుట చూచింది. ఆయన తలకు ఒక తెల్లని "కఫ్నీ" కట్టుకొని చేతిలో 'సట్కా'తో ఉండిరి. అమిత దయ,జాలితో ఆమె వైపు చూచిరి. చాల కరుణతో 2 చేతులు చాపి రమ్మని పిలచిరి. అంతతో కల ముగిసినది.

మరుచటిరోజు ఉదయము బాబా పటమునకు ఎదురుగా నిలబడి, ఆయన తన ఒడిలోకి తనను చేర్చినందులకు చాల ధన్యవాదములు అర్పించినది. అప్పుడామెకు బాబా మాటలు గుర్తు వచ్చినవి. "నీవు నావైపుకు ఒక అడుగు ముందుకు వేసినచో నేను 10 అడుగులు నీ వైపునకు వేసి నీ దగ్గరకు వస్తాను". ఆ తరువాత "సాయి సచ్చరిత్ర" అతినిష్ఠగా, ఆత్రుతతో చదవసాగింది. ఆమె ఈ అద్భుత దేవుని గుర్చి మరింత తెలుసుకొంది. షర్మిల అన్ని "సాయిలీల" పత్రిక సంచికలు చదివింది. ఇంకా ఇతర సాహిత్యము (బాబా గురించి) వెతికింది.

మరింత బలముతో, సత్తువతో, ఆత్రుతతో తనవైద్యులను తన "ఋతుసమయమున" నియమిత సమయమున కలువసాగింది. తన ఇదువరకిటి నిరాశ నిస్పృహల కారణము, ఈ మారు ఫలించకపోయినచో మరి వెళ్ళకూడదని, ఇదే ఆఖరి ప్రయత్నమని నిర్ణయించుకొంది. తన

బాధ్యతలు, బరువును బాబాపైన ఉంచి ఆమె "సోనోగ్రామ్" చేయించుకొనిరి. చాల ఆశతో "సోనోగ్రామ్" ఫలితము కొరకు వెళ్ళిరి. వారి వైద్యులు తలపంకించి "షర్మీలా చాల విచారిస్తున్నాము ఈ నెల కూడా ఏమీ ఫలితములేదు. ఇది వ్యర్థమైనది వచ్చే నెల ప్రయత్నించండి" అని అన్నారు.

తీవ్ర మనస్తాపముతో షర్మీల ఇలా అనుకొంది. "బాబా గర్భవతిని కావడానికి ఒక్క గ్రుడ్డు చాలు. కాని నా అండాశయము ఫలించక, ఒక అండము రాలేదు. ఇంక నేను చింతించను. కారణము భవిష్యత్తు నీ చేతులలోనికే వదలివేశాను. ఇంక బిడ్డల కొఱకు నాప్రయత్నాలు ఆపివేస్తున్నాను" అని

కాని బాబావారితో అసాధ్యము కూడా సుసాధ్యమే. ఆమాసములోనే షర్మీల గర్భవతి అయినది. "ఇది వైద్యములో ఒక అద్భుతము. ఇప్పుడు శాస్త్రము బ్రహ్మాండముగా, మనోజ్ఞముగా అభివృద్ధి చెందినది. ఈ అభివృద్ధి చెందిన సాంకేతికతతో, వైద్యులు "రేడియాలజిస్టులు" మన శరీరములో జరుగు ప్రతి చిన్న మార్పు, సూక్ష్మ ప్రక్రియలు చూడగలగుచున్నారు. కాని బాబాగారి దీవనలు వారికి ఆగోచరములు. అందు చేతనే బాబావారికి హృదయపూర్వకము వందనములర్పించుచున్నాను.". షర్మీలా గురి ఇంకా ఎక్కువైనది. అది అన్ని ఎల్లలు దాటినది. ఆమె బాబావారి నామములు అనునిత్యము జపించుచు, వారి చరిత్రలో ఒక అధ్యాయము ప్రతిరోజు పారాయణ చేయుచున్నది.

బాబావారు ఏదైతే అసాధ్యమో దానిని జరిగేలా చేయుదురు.

సూచన: శ్రీ సాయి ప్రసాద్ పత్రిక దీపావళి 1998

# 30

# డా॥ పాటిల్ నమ్మకము ధృడమగుట

బాబా షర్మీల ప్రార్ధనలను అంగీకరించారు. ఆమె గర్భనిర్ధారణ పరీక్షలు సుముఖములైనవి. ఆశ్చర్యకరముగ ఆమెకు, ఉదయపు అస్వస్థత వెఱ్ఱి ఆకలి, కాళ్ళు వాచుట మొదలగు అస్వస్థతలు లేవు.

ఒకరోజు సాయంత్రము ప్రొద్దు గడచిన తరువాత విద్యుత్ సరఫరా లేదు. భర్త ఆసుపత్రి నుండి రానందున ఇంటివద్ద ఒంటరిగా ఉన్నది. ఆమె అస్వస్థత గమనించి కిటికీవద్దకు తన కూర్చిలాగి కూర్చున్నది. మామూలుగానే బాబా నామ జపము చేయుచు, కొద్ది సమయములో నిద్రలోకి జారింది. అప్పుడు ఆమెకు ఓదార్పు, భరోసాతో కూడిన కలవచ్చింది.

"నా బాబా మాయింటికి వచ్చారు ..నాకు ముఖము సరిగా కనపడలేదు, కాని వారు బాబాయే, కారణం ఒక పోడవాటి తలగుడ్డ (కఫ్నీ) ఉన్నది. ఒక్క క్షణము కూడ సంశయింపక వారి కాళ్ళకు మోకరించాను. చల్లగా ఉన్నట్లనిపించినది. కాని బాబా అన్నారు అంతా సవ్యముగా జరుగునని. అప్పుడు నాకు నా గర్భము సవ్యమగుననిపించినది. ప్రసవము సుఖతరమగును. తుదకు బాబాయే మాయింటికి విచ్చేసారు, నాకు అభయమిచ్చారు."

ఆవిధంగా గడిచినది. షర్మీలాకు మొదటి ప్రసవమైనను, నొప్పులు కొద్ది గంటలే వచ్చాయి. అంతే కాదు సుఖముగ బిడ్డ పుట్టాడు. బాబా ఆమెకు మగబిడ్డను ప్రసాదించారు. షర్మీల పుత్రనితో ఇంటికి వచ్చినాక, మళ్ళీ బాబాను గుర్చి కలకన్నది. అందు షర్మీల పిల్లవాణ్ణి వడిలో పెట్టుకుని నెలపై కూర్చున్నది. బాబా ఎదురుగా పిట్టగోడపై చేతులాన్చి నిల్చున్నారు. తన చేతిని పైకెత్తి "నీ బిడ్డకు ఏమి కాదు. అంతా సవ్యముగా ఉన్నది" అన్నారు. షర్మీల తన కుమారుని గూర్చి దిగులు పడటం మానివేసినది.

అప్పటి నుండి తన కొడుకుకు అస్వస్థత వచ్చినచో మొదట "ఉదిని" నీటిలో కలిపి పట్టుటయే, పిన్నవానికి స్వస్థత కలిగిందని వేరే చెప్పనవసరము లేదు. షర్మీల "ఊది"నే సంజీవిని మందుగా, అదే ఈ భువిలో జీవినమునకు అమృతముగా భావించినది. ఆమె మందులతో చికిత్స చేయు వైద్యురాలైనను, వైద్యులు అనేక ఇతర పద్ధతులతో వైద్యము చేయుచున్నను, షర్మీల "ఊది" వైద్యము నే నమ్మినది.

కృతజ్ఞతాభావముతో కన్నీటిధారలతో షర్మీల జ్ఞాపకము చేసికొనుచు "అనేక మారులు, నా కుమారుడు పెరిగి పెద్దవాడు అవుతున్నప్పుడుబాబా నాకు

సహాయపడేవారు. నేనేమి గొప్ప భక్తురాలిని కాను. నెను బాబావారి అత్యంత ప్రియమైన భక్తురాలిని కాను, కారణం ఆయన బోధనలు "నవవిధ భక్తి" వంటివి నాకు వంటబట్టలేదు. కాని నాకు సమయము దొరికినప్పుడు ఆయన చరిత్ర, సాయిలీల పత్రిక చదువుతాను. ఆయన నామజపము చేస్తాను. అనేకమార్లు ఆయన నియమ రహితమైన దయను పొందాను. ఆయన తన భక్తుల వద్దకు తప్పక పరిగెత్తుకొని వస్తారు. ఇప్పటికి నేను ఈ మహత్వపూర్వక దేముని అర్ధము చేసుకోలేదు. అందుచే నేను "అనంత తుల కే కాసెరే స్తవవే" అనే గితం పాడుతా నీవు శాశ్వతమైనవాడివి. నేను నిన్ను ఏ మని కీర్తించను? నీవు నిత్యమైన వాడివి. నీకు ఎట్లు వందనములర్పించవలెను? వేయి తలల గల ఆది శేషువు కూడ నిన్ను కీర్తించి అలసిపోవును. అందుకే నేను అష్టముఖ సాష్టాంగములతో నీకు నమస్కరించెను. జై శ్రీ సాయినాథా!

**"తుమ్ చా మీ భార్ వహిన సర్వధా**
**నవహ హై అనతియ వచన్ మఝే"**

భాషాంతరీకరణము లో భావము

"నేను నీ జీవన భారము ఎప్పుడూ, సర్వదా వహిస్తాను.
లేకపోతే నేను నీకిచ్చిన వాగ్దానము అబద్ధమగును"

సూచన: శ్రీ సాయి ప్రసాద్ పత్రిక: దీపావళి సంచిక 1998

# 31

# ధనంజయ్ జునేకర్‌కు దర్శన ప్రాప్తి

ధనంజయ్ జునేకర్‌కి బాబా తమకు వివిధ రూపాలలో దర్శనమిచ్చారని అతని బంధువులు, స్నేహితులు చెప్పారు. ధనంజయ్ అన్నారు. "నాకు బాబాను కలియుటకు ఇచ్ఛ ఉన్నది. కాని ఆయనను వేరేదైన రూపములో చూచిన గుర్తించగలనా? కనుక నేను ఒక ధృఢ నిశ్చయమునకు వచ్చాను. బాబా నాకు దర్శనమియ్యదలచిన, ఆయన తన ఫోటోలో గల రూపములోనే ఉండవలెను. అది నాకు తెలుసును కాబట్టి నాకు దివ్య దృష్టి లేనందున అప్పుడే గుర్తించెదను లేకున్న ఆయన నాకు దర్శనమియ్యవలదు నా కోరిక రెండు సంవత్సరముల తరువాత నెరవేరినది.

ఒక మంగళవారము సాయంత్రము నా స్నేహితుడు అనూ దీక్షిత్‌ను కలిశాను అతడు "ఓజార్"కు తనతో వచ్చెదవా అని అడిగాడు 'ఓజార్' అష్టవినాయక క్షేత్రములలో ఒకటి. అందలి దైవము భగవాన్ గణేష్. నేను ఆ సాయంత్రము ఏమి పని చేయుటకు అనుకోలేదు. నా జేబులో ఒక ఐదు రూపాయల నోటు ఉంది. నేను వేరే చెప్పేలోపల తన మోటరు సైకిల్ పై వెళ్ళ వచ్చునెను. అందుచే మరేమి డబ్బు ఖర్చు ఉండదు. మేము ఓజార్ బయలు దేరాము. ఓజారు ప్రవేశింపగానే పెద్ద వరుస (క్యూ) ఉన్నది. ఒక మూలనుంచుని గణేశుని ప్రార్థించాను. ప్రసాదము తీసుకొని గుడి బయటకు వచ్చాము.

అను కొంత దూరములో నిలిపిన తన మోటారు సైకిలు తెచ్చుటకు వెళ్ళెను. నేను అతనికొరకు ద్వారము వెలుపల నిరీక్షించాను. అక్కడ కొందరు బిక్షగాళు ్ళ వరుసలో కూర్చుండిరి అందు ఒకరు నా దృష్టిని ఆకర్షించారు. అతను నల్లటి గెడ్డముగల ఒక యువకుడు. నుదుట ఎఱ్ఱని కుంకుమ తిలకము ఉన్నది. అతను తలపై బాబా వలె ఒక "శర్వేష్" తలగుడ్డ ధరించాడు, ఒక పెద్ద 'కఫ్నీ' ఉన్నది. అతను నిశ్చలముగా బిక్షమడుగక కూర్చున్నాడు. అతని కళ్ళు ప్రకాశవంతముగా వెలుగసాగెను. ముఖములో దివ్య తేజస్సు ఉన్నది. నాకు స్పృహ తెలియుసరికి, నా జేబులోని ఐదు రూపాయల కాగితము తీసి, వానికి ఇచ్చాను. అతను నవ్వి ఒక మాట కూడ చెప్పకుండా ఆ డబ్బు తీసుకున్నాడు. నా శిరోజాలు నిక్కపొడుచుకున్నవి, నేను మైకములో ఉన్నట్లుగ తోచినది. అదే సమయములో "అను" తన మోటరు సైకిల్‌తో వచ్చాడు. ఒక అనిశ్చిత స్థితిలో మోటారు సైకిలు వెనుక కూర్చున్నాను. కొంచము దూరము

వెళ్లగానే అతనిని వెనుకకు మరలమన్నాను. మేము భిక్షకులు ఉన్న చోటుకు వచ్చాము. కాని బాబాలేదు. నేను జరిగినది వివరింపగా, అతను నన్ను నమ్మలేదు.

బాబా తన నిజరూపములో కనుపించుటతో నేను చాలా ఆనందించాను. కాని ఒకటే చింత ఆయనను గుర్తింపలేదు. అంతే కాదు ఆయనకు నా దగ్గర ఉన్నదంతా (5 రూపాయిలు) సమర్పించాను. బాబా నాజీవితములోని అన్ని అవసరాలు తీర్చునని నాకు నమ్మకము.

బాబా మన అన్ని ప్రార్ధనలు విని వాటికి ప్రత్యుత్తరమిస్తారు. కాని మన బాధ్యత "సాధన" అంటే ఆధ్యాత్మిక అభ్యాసములు కూర్చుకొని ఆయన మనకు దర్శినమిచ్చినప్పుడు మన మానసిక నేత్రముతో వారిని గుర్తించాలి.

సూచన: శ్రీ సాయి ప్రసాద్ పత్రిక: దీపావళి సంచిక 1998

# 32

# బాబా అంబాకర్‌ను రక్షించుట

దోంబివిల్లీ, ముంబయి వాసి ఎ.జి.అంబాకర్ బాబా భక్తుడు. ఆయనకు ఈ ప్రపంచము బాబా కృప లేకపోతే ఉండదని, జరుగదని గట్టి నమ్మకము. మనము ఊపిరి పీల్చుకొనుట కూడా బాబా వారి దయాధర్మమే. ప్రతిసారి ఊపిరి తీసుకొనుట వారి కృపవలననే. కాని మనకు ఒక తప్పుడు దురహంకారము ఉన్నది. మనమే మన గురించి పూర్తిగా తెలుసుకోనప్పుడు, బాబా గొప్ప తనము ఏవిధంగా గుర్తిస్తాము? మీ జీవితము బాబాకు అప్పగించండి, అప్పుడే బాబా మీకు ఏమి చేస్తారనే విషయము తెలియవస్తుంది.

దీపావళి తరువాత రెండవరోజున (భౌబీజ్), 1995లో, కొంతమంది తీవ్రవాదులు, ముంబయి రైలు పెట్టెలలో (భోగీలలో) బాంబులు ఉంచారు. అది ముంబయి– అంబర్‌నాథ్ రైలు, కల్యాణ్‌లో ప్రేలిపోయింది. ఆ రోజు అంబర్‌కర్ రాష్ట్రీయ వాహన సంస్థ ఎస్.టి డిపోలో రాత్రి విధి నిర్వహణలో ఉన్నాడు ఆ డిపో కల్యాణ్ స్టేషను దగ్గర ఉన్నది. రాత్రి 11 గం॥ సమయములో మిత్రులు బయటకు వెళ్ళి భోజనము చేద్దాము రమ్మనిరి. అలా వారు ఒక రెస్టారెంటుకు వెళ్ళి, చావు గాయముల నుండి బాబాచే రక్షింప బడిరి. వాళ్ళు భోజనము తినబోవు సమయమున ఒక పెద్ద భయంకర విస్ఫోటనమును వినిరి. తరువాత పోలీసు వారి కూత, వాహనములు, అగ్నిమాపకదళం వారి రాక చూచిరి. ఆ విస్ఫోటకము తాకిడి వారు పని చేయు భవనము కూలినది. కిటికిల గాజు పెంకులు చెల్లా చెదరై పెద్ద పెద్ద చెత్తకుప్పలు పోగైనవి. బాబా దయవలన ఆ భవనములో నెవ్వరు గాయపడలేదు. తనపని ముగించుకొని ఇంటికి వచ్చునప్పుడు ప్రమాదము వలన ఏర్పడిన వినాశనము కళ్ళారా చూసాడు. ఆరైలు పెట్టె యొకటి చిన్నాభిన్నమైన ఇనుప ఊసల ముద్దగా మారినది. తరువాతదినము సాయంత్రము అతను రైలులో ప్రమాణించుటకు భయపడసాగెను. అంబాకర్ మనస్సులో పెద్ద సంకోచము, కారణము రైలు విస్ఫోటకములో కలిగిన వినాశనము. అతను బాబా పటము ముందు అగరుబత్తి పుల్ల వెలిగించి, ఊది ధరించి, కల్యాణ్‌కి రైలులో వెళ్ళుటకు నిర్ణయించినాడు. అంబర్‌నాథ్ వెళ్ళు రైలును విడచి, అతను దోంబివిల్లీ స్టేషనుకు వెళ్ళెను. కల్యాణ్ పోవు రైలు రాగా భయపడుచు ఎక్కెను. అతను ఎట్టకేలకు రైలు లోకి వెళ్ళగా, పెట్టె ఖాళీగా ఉంది. అంబకర్ చుట్టూ చూడగా తనకు ఎదురుగా గల

రైలులో కొన్ని కట్టలు నూలు వస్త్రములతో కట్టబడి ఉన్నవి. అతనికి గుండెలయ తప్పినది. "ఈ కట్టలన్నిటిలోను ప్రేలుడు పదార్థములుండవచ్చును. నేను కల్యాణ్‌కు చేరక ముందే తుక్కు తుక్కుగా పేలిపోవచ్చు. వెంటనే అతడు వెనుక గల ఆఖరి పెట్టిలోకి వెళ్ళెను. అప్పుడే బాబా గొంతు స్పష్టముగా వినపడినది.

"అరే వేద్య మరణాల భీతోసె. వారె! కుత్తేభి గెలాస్ తరి వేయె. ఎనరాచ్! తితిచే ఉభారహ" దీని అనువాదము. "ఓరే మూర్ఖుడా! నువ్వు చావుకు భయపడుచున్నావా! నీవు ఎక్కడకు పోయిన చావు రాక మానదు. ఎక్కడ ఉన్నావో అక్కడే ఉండు."

బాబా మాటలు విని అంబాకర్ చకితుడైనాడు. అతనికి బాబా తనను గూర్చి ఎంత చింతించునో అను ఆలోచన కలిగినది. తన మనస్సు లోయముఖపోయినది. తనలో తాను అనుకొనెను. "మూర్ఖుడా! నీ వెనుక చావు వేచి యున్నది. నీవు ఎక్కడ ఉన్నా చావు రాక మానదు. కాని బాబా నీ ముందు ఉన్నాడు. ఆయన నామ జపం చెయ్యి. బాబా ఈ భౌతిక జీవనం అనే మహా సముద్రం దాటడానికి సహాయపడును. ఆయనే మోక్షమనే బాటలో నడచుటకు శక్తియిచ్చును.

27 అధ్యాయము ఒవి (సూక్తులు) 85 నుండి 91 ( శ్రీ సాయిసచ్చరిత్ర) లో బాబా తన నామ జపము యొక్క శక్తిని, దాని మహత్యమును గూర్చి వివరించారు. ఆయన "శ్యామాకు" చెప్పినవిధమిది.

"నామము పర్వతము వలె పేరు కొన్న పాపమును ఛేదించును. నామము భౌతిక దేహముల బంధనమును ఛేదిస్తుంది. నామమే కొన్ని లక్షల పాపపు కోరికలను, అభిరుచులను నాశనం చేస్తుంది.

నామ సంకీర్తనము చావు మెడలు విరుస్తుంది– అది పుట్టుక– చావు అను చక్రము నుండి బయటకు లాగి దీనిని నుండి విముక్తి ప్రసాదిస్తుంది.

నామ సంకీర్తన, చక్కని ధ్యాస ధ్యానముతో చేసిన చాల ఉత్తమము అలా అని సంకీర్తనము, ధ్యానము, ధ్యాసలేక పోయిను చెడ్డకాదు. అనుకోకుండ నోటి నుండి వచ్చినను దాని శక్తి, ఫలితము ఇచ్చును.

నామ సంకీర్తనము కన్న సులువు లేదు మనస్సును స్వచ్ఛము చేయుటకు. అది నాలుకే భూషణము. ఆధ్యాత్మిక జీవనమునకు అది పోషణ.

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక రాంనవమి సంచిక మార్చి–ఏప్రిల్ 2000

# 33

## బాబా దుష్ట శక్తులను పోగొట్టుట

1983 ఆగస్టు ప్రాంతములో సులోచన యమ్.జోషీకి ఋతు సంబంధిత బాధలు రాసాగెను. ఆమె నాగ్‌పూర్ వాసి. మొదటి ఋతుస్రావము సరిగలేదు. తరువాత తరచుగా, ఎక్కువ నొప్పి బాధతో రాసాగెను. సులోచన ఒక హోమియోవైద్యుని సంప్రదించి మాత్రలు మింగసాగెను. ఆమె బాబా భక్తురాలు. కావున ఊదిని నీళ్ళలో కలిపి హోమియో మాత్రలతో వేసుకొంది.

అప్పుడు రాఖీపౌర్ణమి పండుగ ఆగష్టు నెలలో కొద్ది రోజులు తరువాత వచ్చినది. కాని సులోచన బహు నీరసముతో పండుగలో పాల్గొనలేదు. తరువాత ఆమె ఆరోగ్యము క్షిణించింది. తరువాత మందులు క్రమము తప్పక వేసుకొనినను ఫలితములేదు. బాగుపడుటకు బదులు ఆమెకు రక్తస్రావము ఎక్కువరోజులు అపరిమితముగ కొనసాగెను సులోచన భర్త ఒక ఆంగ్ల వైద్యుని (వారి కుటుంబ వైద్యులు) సలహాకోరెను. ఆతను పరీక్షలు జరిపి, 'విటమిన్', "లోహ (ఇనుముతో కూడిన) మాత్రలు ఇచ్చెను. బలవర్ధక ఆహారము పూర్తి విశ్రాంతి సూచించారు. కాని ఆమె అవస్థలు దిగజారి పరిస్థితి విషమముగా మారింది. ఆమె తన జీవితము నిరర్ధకమనుస్థితికి వచ్చి నిల్చుండుట కష్టమైంది. ఆమె పాన్పుపై పరుండి ఇటు, అటు కదల లేని స్థితికి వచ్చెను. వారికి ఆడ దిక్కు లేనందున, భర్తయే ఇంటి చాకిరి చేయుస్థితి ఏర్పడింది. సులోచన భర్త చాలా ప్రోద్దుటనే లేచి ఆమె కాలకృత్యములను జరిపి, ఉదయపు పలహారములు చేయసాగాడు ఆయన వారి కుమారులను, బడికి సిద్ధము చేయుట కూడ జరిపెను. తరువాతనే తన విధులకు వెళ్ళాడు. ఈ దినచర్య కష్టమై తన భార్యాబిడ్డలను చూచు క్రమము అంతము లేని పనిగా మారింది. తరువాత 1984లో ఆమె భర్త ఒక గొప్ప హోమియో నిపుణుని అందున స్త్రీ సంబంధిత వ్యాధులకు ప్రత్యేక వైద్యుని సలహా కోరెను. ఆయన ప్రత్యేక శ్రద్ధాసక్తులతో వైద్యము చేసినను నిష్ఫలమైనది. సులోచన తన జవ సత్వములను ఎవరో లాగివేయుచున్నట్లు భావించుచు, దినదినము కృశింపసాగినది. దానికి తగినట్లు వైద్యుడామెను అధిక రక్తపోటు ఉందని తన వైద్యమును, ఆహార విధానము మార్చెను. వైద్యుడామెను వేరొక స్త్రీ గర్భకోశ సంబంధిత నిపుణుల సలహా కోరమని చెప్పాడు. అదే ఆఖరి మిగిలిన ఎంపికగా తలచి ఆమె భర్త ఒక ప్రసిద్ధ స్త్రీల వైద్యుని సంప్రదించగా, ఆమె అనేక రక్త పరీక్షలు, "ఎక్సురే"లు మొదలగునవి చేయించారు. ఆమెకు శరీర అంతర్గత పరిక్షలు నిర్వహించి, గర్భాశయమునకు "బాయాప్సి" చేయించారు. ఆతురతతో, నిస్పృహతో పరీక్షల ఫలితములకు నీరీక్షించెను. ఆమె వైద్యులు పరీక్షల ఫలితములన్ని

సామాన్యముగానే ఉన్నవని, ఆమెకు ఏమి విషమ స్థితి లేదని చెప్పారు. గర్భాశయములో కంతులు కూడ లేవు సులోచన నిట్టూర్పులు విడచింది. ఆమె జీవితము అస్థవ్యస్తమైనది. ఆమె భర్త చాల ఎక్కువ కాలము, ధనము ఖర్చు చేసారు. కాని ఫలితము లేదు. ఆయన ఏవి సఫలముకాని వృధా స్థితికి వచ్చాడు.

ఒక రోజు సులోచన నిరాశ నిస్పృహలతో బాబా పటము ముందు ఏడ్చింది. "బాబా నీవు దయా సముదృడవు. నన్ను ఎందుకు సంరక్షించుట లేదు? నేను ఆరోగ్యవంతముగా ఉండుటకు ఎందుకు సహాయము చేయవు? బాబా నేను ఊదిని తీసుకొనుట మానలేదు. నామ జపము మానలేదు. నన్ను ఎందుకు వదలినావు? నాకు రక్తస్రావమును ఆపు చేయి లేదా మరణము ప్రసాదించు. సులోచనకు తెలుసు తన భర్త, తనను సంరక్షించుటలో, వారి పిల్లలను చూచుటలో, తనవిధి సర్వహణలో కూలి నశించెదరని.

ఇప్పటికి సులోచన దుర్దశ ప్రారంభమై ఒక సంవత్సర కాలమైనది, ఆమె తన గర్భాశయమును తీసివేయవలయునా అని సందేహపడినది. కాని శస్త్ర చికిత్స అనగానే ఎక్కడ లేని భయము, మరణమేవచ్చునని భయము. ఆమె మంచముపై పడుకొని "బాబా! నేను ఏమిచేయవలె? నా భర్త నా వైద్యమునకు, ప్రత్యేక ఆహారమునకు, చాలా ఖర్చు చేసారు. నేను ఏ పాపము చేయుట వలన ఇట్లున్నాను. నీవు ఎందుకు ఖఠిన హృదయుడవైనావు? నీవు ఈ బాధను తొలగించనిచో, నాకు మరణము ప్రసాదించు అని అనుకొన్నది. అప్పుడు సచ్చరిత్ర పుస్తకము తీయగా "అల్లా భల్లా కరేగా (అల్లా మంచి చేయును) అను వాక్యము కనపడినది. వెంటనే సమాధానపడి, ఆరాత్రి సుఖముగా నిద్రించింది.

తరువాత రోజు ఒక స్త్రీ, తన కుటుంబముతో చూడ వచ్చింది. ఆమె ఇలా చెప్పింది. "నిన్న నాకు ఒక విచిత్రమైన కల సాయిబాబాను గూర్చి వచ్చింది. అందులో బాబా నన్ను మీ గృహమునకు వెళ్ళమని, నీకు త్వరలో స్వస్థత చేకూరునని చెప్పమనిరి. బాబా నొక్కి వక్కాణించారు. నీపై అలమారు అరలలో ఒక చీర ఉన్నది. దానిని నీవు వెంటనే తొలగించాలి" అని ఆయన అన్నారు "ఆమెను వెంటనే చీరను కాల్చివేయమను. తరువాత అంతా సవ్యమగును". సులోచన వెంటనే బాబా ఆజ్ఞ పాటించినది. ఆక్షణమునుండి ఆమెకు స్వస్థత సమకూరింది. ఆరోజు నుండి, తన జీవితములో అష్టకష్టములు గూర్చు "క్షుద్రశక్తి" నశించింది. తరువాత ఆమె ఆరోగ్యవంతురాలైనది.

అకుంఠిత నమ్మకము (బాబాపై) అన్నిరకముల క్షుద్రశక్తులను తొలగించును. తగిన రక్షణ ఇచ్చును. బాబా దయ వలన మనందరికి దుష్ట శక్తుల నుండి ఒక రక్షణ కవచము అందుతుంది. ఆయన నామము "చేతబడు" ల నుండి రక్షిస్తుంది.

సూచన: శ్రీ సాయి లీల పత్రిక: సంపుటి 6, సంచిక 6, సెప్టెంబరు 1984

# 34

# బాబా తన భక్తులను రక్షించుట

ఈ లీల "సాయి సోదరిగా పిలువబడు ఒక అజ్ఞాత భక్తురాలిచే చెప్పబడినది." ఈలీల ఆవె తమ్ముడు సాయిని గూర్చి. ఆవెను సోదరిగా పేర్కొనబడినది. వారు ముంబయి దోంబివిల్లిలో నివసిస్తారు మరియు వారు భగవాన్ దత్తాత్రేయులకు, షిర్డీ శ్రీసాయిబాబాకు అత్యంత భక్తులు.

సోదరి ఇలా తలస్తోంది. "మాది ఆనందమయమైన పెద్ద కుటుంబము. నాకు ఆరుగురు సోదరులు, ముగ్గురు సోదరీమణులు. ప్రతి గురువారము మా తల్లిదండ్రులు "ఆరతి" సాయంత్రము జరిపి, తీపి పదార్ధములు ప్రసాదముగా పంచెదరు. సాయి చిన్నప్పుడు అనారోగ్యముతో, హెచ్చు జ్వరముతో నుండెను. అప్పుడు మా తల్లి అతని తలపై ఒక ఉల్లిగడ్డ ఉంచి, తలచుట్టూ తెల్లని తువ్వాలు కట్టేది. మిగిలిన పిల్లలందరు అతనిని చూపి "చూడండి సాయి బాబా వచ్చారు." అనెవారు.

ఒకరోజు, మా సాయి 3 సం11 వయస్సప్పుడు, మా పని మనిషి అతనికి చిరుతిండిగా ఒక "భెల్" (బటానితో వేయించిన పప్పుల పిండి, బియ్యపురవ్వతో చేసినది) సాయి తన నోటితో గుప్పెడు భేలును కుక్కుకొని ఏడవ సాగెను. భేల్ గొంతులో అడ్డపడెను. ఒక చిన్న వేరుసెనగ గింజ ఊపిరితిత్తులలోనికి పోయి అడ్డు కొనెనని మా తల్లికి తెలియలేదు. తరువాత కొన్ని రోజులకు దగ్గుతో రొంప జ్వరముతో మా సాయి అస్వస్థులైనాడు. సాయికి వైద్యము చేయగా కొలది రోజులలో నయమైంది. కాని తరచుగా జ్వరముతో పాటు తెరలు తెరలుగా దగ్గు రాసాగింది. ఇది ఒక సంవత్సరము పాటు ఉండగా అనేక వైద్యుల నుండి వైద్యము పొందెను. ఒక సారి వైద్యుడు "వాంతులు" చేయుటకు మందిచ్చేను. ఆ వాంతిలో ఒక చిన్న వేరు సెనగ గింజ ఉండెను. వెంటనే "ఎక్సురే" తీయగా, కుడి ఊపిరితిత్తులలో ఒక వేరే పదార్ధము గోచరించెను. వెంటనే శస్త్ర చికిత్సద్వారా దానిని తీసివేయవలయునని మా తల్లికి చెప్పిరి.

అంత చిన్న పిల్లవానికి శస్త్ర చికిత్స అనగానే మాకు తి(వముగా భయము వచ్చినది. వెంటనే మేము తీవ్ర ఆందోళనకు లోనై "సాయి" దేవుని సాయి స్వస్థత కొరకు ప్రార్ధించాము. బాబా మా సహాయమునకు పరిగెత్తుకొని వచ్చారు.

మా పిన్ని, సెయింట్ జార్జి ఆసుపత్రిలో నర్సుగాపని చేయుచున్నది. ఆమె ఒక ప్రసిద్ధిచెందిన ఊపిరితిత్తుల వైద్య బృందము ఆ ఆసుపత్రికి తరువాతి వారములో వచ్చుచున్నదని తెలిపెను. ఆమె సాయిని గుర్చి వారికి తెలియజేసెదనని చెప్పింది. ఆ బృందము సాయి పరిస్థితిని బాగా పరిశీలించి, తరువాతిరోజు శస్త్రచికిత్స చేస్తామని చెప్పారు. ఆ రాత్రి సాయి కలలో బాబా వచ్చి, తలపై చేయి ఉంచి "చిరంజీవి భవ" అని దీవించిరి. తదుపరి దినము సాయి అమ్మకు కల వృత్తాంతము నివేదించాడు. తరువాత అమ్మను ప్రశ్నించెను "చిరంజీవి భవ" అంటే ఏమిటని. ఆ తల్లి, కన్నిటితో బాబా నిన్ను దీవించారు. నీకు ఆరోగ్యకరమైన జీవితము కలుగునని. ఇంక నాకు భయము వలదు. బాబా నీకు తోడుగా ఉంటారు. అంతా సవ్యముగా జరుగుతుంది" అని అంది.

వారి మాటల కనుగుణంగా శస్త్ర చికిత్స విజయవంతమైంది. సాయి స్పృహలోకి వచ్చి వైద్యుని చూచి చిరునవ్వు నవ్వాడు. సాయికి ఊపిరితిత్తిని తీసివేసినా, అతనికి ఎప్పుడు శ్వాసకోశ సమస్యలు రాలేదు.

సాయి భారతదేశములో వైద్య విద్య అభ్యసించి, అమెరికా వెళ్ళాడు. అక్కడ చిన్న పిల్లల వైద్యాలయమునకు అధిపతి అయ్యాడు. అతని భార్య కుమారు లిరువులు వైద్య వృత్తి నిపుణులే. మరొక ఆశ్చర్యకరమగు విషయము 52 సం॥ వయస్సులో ఆయన "టెన్నిస్" ఆట ప్రారంభించాడు. ఆయన టెన్నిసు ఆడుట చూచునప్పుడు, వారికి ఒకటే ఊపిరితిత్తి ఉన్నదని ఎవ్వరు అనుకోలేదు.

బాబా పలుకు ప్రతిమాట అక్షర సత్యము. ఆయన దీవెనలు వృధాకావు. దానికి కావలసిన నియమములేవు, నిస్సందేహమైన భక్తి గురి మాత్రమే.

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక శ్రీరామనవమి సంచిక మార్చి–ఏప్రిల్ 2000

# 35

# కల ద్వారా జ్యోతి బాబర్‌ని నయము చేయుట

ఒక తుఫాను వలె స్వైన్‌ఫ్లూ ఆగస్టు–సెప్టెంబరు 2009లో మహారాష్ట్ర అంతటను భీకరముగా వ్యాపించింది. ఆ ఉత్పాతము, పూనె, ముంబయి నగరములను, వణికించుచు పెద్ద మహమ్మారి వలె మారింది.

ఆ సమయములో జ్యోతి నరేన్ బాబోర్ (ముంబయివాసి) జ్వరముతో ఫ్లూ లక్షణములతో బాధపడసాగాడు. జ్యోతి "అంచిశాల" చెంబూరులో గల పాఠశాల అధ్యాపకురాలు. ఆమె చాలా అస్వస్థురాలైనను బడికి వెళ్ళుచునే ఉంది. ఆమెకు తన 17, 11 సం॥ల పిల్లలను, భర్తను సంరక్షించుట చాలా కష్టమైనది. తన భర్త నరేన్ "టైమ్స్ ఆఫ్ ఇండియా" పత్రికకు మేనేజరుగా పనిచేయుచుండెడివాడు. ఆమెకు సహాయము ఎవరు లేరు. ఆమెతల్లి మాయా సావంత్ రత్నగిరిలో సింధుదుర్గ వాసి కనుక జ్యోతితో కూడ ఉండలేకపోయినది.

జ్యోతి అస్వస్తురాలైన దగ్గర నుండి డా॥ షెడ్గె, డా॥అనిత పాటిల్ వద్ద నుండి చికిత్స పొందుతుంది. కాని ఏ మాత్రము స్వస్థత కనబడుటలేదు. ఆ తరువాత వెళ్ళినప్పుడు, ఆమె ఛాతీకి "ఎక్సురే" తీసారు. డా॥అనితా పాటిల్ వద్ద కూర్చున్నప్పుడు "నీకు ఊపరితిత్తులలో చిన్న చిక్కుముడి ఉన్నది. దానికి తగిన చికిత్స చేయాలి" అని అన్నారు. డాక్టరు చెప్పినది వినగానే ఆమెకు భూమి కృంగిపోయి తాను పెద్ద గోతిలో పడి నాననుకొంది.

ఆ సమయములో జ్యోతి పనిచేయుచున్న బడిలోని ఇద్దరు చిన్నారులు స్వైన్‌ఫ్లూతో ఆసుపత్రి పాలైరి. అప్పుడు జ్యోతి. తన భర్త, ఆతృతతో దిగులు చెందసాగారు. జ్యోతి తాను 'హిని' వైరస్ సోక లేదను ఆశతో వున్నాది. ఆమె, భర్త యిరువురు బాబా భక్తులేకావున తమభారము ఆయనపైన వేసి ఆయన దయకోరిరి. ఆ సాయంత్రం ఆమె, భర్త రెండవ అభిప్రాయమును తెలుసుకోగోరిరి. వారు వైద్య కళాశాల నుండి వైద్యములో "ఆనర్సు" పొందిన డా॥ శశాంక్ జోషిని సంప్రదించిరి. జోషి "ఎక్సురే"ను తిరిగి పరిశీలించి, ఊపిరితిత్తులకు "కాట్‌స్కాన్" పరీక్ష సూచించిరి, కారణం అక్కడ ఒక గుండ్రని గడ్డ కనపడింది.

సెప్టెంబరు 14న తేదీన జ్యోతికి "కాట్‌స్కాన్" జరిగినది. ఆరాత్రి జ్యోతికి కునుకు లేదు. ఆమె తన సమస్యపై ఆలోచించసాగెను. ఈ గడ్డ విషమమైనచో? నేను చనిపోయినచో కుటుంబమును ఎవరు చూచెదరు? నాకు శస్త్ర చికిత్స జరుగునా? ఆమె మెదడులో ఈ సమస్యలన్ని చింతరవందరగా తిరుగ సాగెను. తుదకు 3 గం॥ రాత్రి సమయములో కొంత నిద్ర వచ్చింది. అందులో ఆమెకు కలవచ్చినది.

జ్యోతి ఒక చిన్న గుహలో తన తల్లితో నిల్చుని ఉంది. ఆక్షణమున బాబా కాలు చరచుచు ప్రత్యక్షమయ్యేరు. ఆయన ముఖము ఎఱ్ఱనైచాల కోపముతో వుంది. ఆయన కళ్ళు గుండ్రమగా తిప్పసాగారు. బాబా ఒక నెమలి కన్నుల పింఛమును చేతిలో ఉంచుకొన్నారు. ఆ పింఛమును జ్యోతి శరీరముపై పైకి క్రిందకి నిమిరారు. తరువాత బిగ్గరగా "ఇప్పుడె వచ్చాను కనుక నీతో దీనిని తీసుకువెడతాన"ని చెప్పేరు. ఈ మాటలు చెప్పుచున్నప్పుడు ఒక గుండ్రని కాంతి జ్యోతి దేహమునుండి వెలువడగా ఆమె మేల్కొనెను.

తరువాత రోజు ఉదయమే ఆమె నరేన్‌కు తన కల గురించి చెప్పగా, ఆయన బాబా కంతిని తనతో తీసుకుపోయెనని చాలా సంతోషించారు. కాని మానవ మాతృలకు తెలియని దానిని గూర్చి భయమెక్కువ. ఆ సాయంత్రము "క్యాట్‌స్కాన్" ఫలితములు వచ్చినవి. నరేన్, బాబాను ఆరోజంతా ప్రార్థించుచునే యుండెను. వైద్యుడు కడు ఆశ్చర్యముతో "నా కళ్ళను నేనే నమ్మలేకున్నాను. ఆమె "స్కాన్" అంతయు సవ్యముగానున్నవి. నీ ఊపిరితిత్తులంతా స్వచ్ఛముగా యున్న వనెను. వైద్యుని ఆఫీసువదలుటకు ముందు జ్యోతి తల్లికి ఫోను చేసి "బాబా ఊపిరితిత్తుల కంతిని తీసుకుపోయేను. "ఎక్సురే"లో ఉన్న గుండ్రని కంతి "స్కాన్"లో కనపడలేదు. జ్యోతి ఊపిరితిత్తులు బాగుగానే ఉన్నవి. అరే! వైద్యుడే ఈ విషయము నమ్మలేకుండెను" అని చెప్పింది. ఇద్దరు కలసి బాబాకు ధన్యవాదములర్పించారు. హృదయ పూర్వకముగా బాబావారు తన సహాయము సకాలములో అందించి, కంతిని పోగొట్టి నందులకు.

శ్రీసాయి సచ్చరిత్ర 7వ అధ్యాయములో, బాబా లీల. బల్వంత్ కపర్దే వారికి వచ్చిన "బొబ్బల ప్లేగు" నివారించుట వ్రాయబడినది. బల్వంత్ కపర్దేకి వచ్చిన బొబ్బల ప్లేగును బాబా స్వీకరించారు. బల్వంత్ జ్వర తీవ్రతతో భాద పడుతున్నాడు. అప్పుడు ప్లేగు వ్యాధి తీవ్రముగా వుండుటచే అతని తల్లి ఆందోళన చెందింది. తాను అమరావతి వెళ్ళి పోదామని నిశ్చయించుకొని బాబాగారి అనుమతి కొరకు వచ్చింది. వెంటనే బాబా ఆకాశంలో మేఘాలు క్రమ్ము కొన్నాయి.(ఓ.వి.106), (ఓ.వి.107) వర్షం పడి పంట పండుతుంది. మేఘాలు తొలగి పోతాయి.ఎందుకు భయపడతావు? అని అంటూ తమ కఫినీని నడుం వరకు లేవనెత్తి నిగనిగ లాడుతున్న బొబ్బలను అందరికి చూపారు. కొడి గ్రుడ్లంత ప్రమాణంలో నలు వైపులా గడ్డలున్నాయి.చూడు మీ కష్టాలను నేనిలా అనుభవించాలి అని చెప్పారు.

భక్తుల మొరను రక్షించుటకొరకు, భక్తుల యొక్క కర్మలను తాను తీసుకొంటారు

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక దీపావళి అంకము 2010

# 36

# దినేష్ కొట్టును బాబావారు దర్శించుట

ప్రతి సంవత్సరము, గురుపౌర్ణమికి, దినేష్.బి.నికామ్, పూనావాసి, షిర్డీ యాత్రకి వెళ్ళేవాడు. కాని 2009 సం॥లో తన తల్లికి పెద్ద శస్త్ర చికిత్స జరిగిన కారణమున పోలేకపోయాడు. ఆ సంవత్సరము ఇంటి నుండి ఆమెకు సంరక్షణ చేయదలచెను. కాని షిర్డీ యాత్ర చేయలేకపోయినందుకు చాల భాధపడ్డాడు.

గురు పౌర్ణమి తరువాత, తాను దర్జీకావున, తన కొట్టుకు వెళ్ళి, ఇదివరకు బకాయి పడిన పనిని పూర్తి చేయసాగాడు. ఆ మధ్యాహ్నము తన మేజాపై కూర్చుని తన వద్దనున్న బట్టలను కత్తిరించుట/కుట్టుటలో నిమగ్నమయ్యాడు. అప్పుడు ఒక ఫకీరు తన కొట్టుకు వచ్చి అతని బల్ల వద్ద నిల్చున్నాడు. దినేష్ అతనిని చూడకుండ తన పనిలో మునిగెను. అంతేకాదు తన అనుజ్ఞ లేకుండ తన కొట్టులోకి ప్రవేశించినందులకు కోపగించుకొన్నాడు. అతని నిర్లక్ష్య ప్రవర్తన చూచి ఫకీరు నన్నెందులకు చూచుట లేదని" అడిగాడు. దానికి ఫకీరును చూడకయే దినేష్ "నీకు ఒక రూపాయి లేక రెండు కావలసినచో తీసుకొని "వెళ్ళ"మనెను. ఫకీరు సంభాషణ హిందీలో చేయగా, దినేష్ మరాఠీలో జవాబిచ్చెను. దానికి ఫకీరు "నీవు నాకేమి యిచ్చెదవు? నేనెవరో నాకు తెలియదా" అన్నాడు. దినేష్ ఆ తిక్క మాటలకు జవాబివ్వలేకపోయాడు. అందులకు ఫకీరు "ఈ సంవత్సరము నీవు షిర్డీకి ఎందువలన రాలేదని" ప్రశ్నించెను.

దినేష్ ఆ ప్రశ్నకు విస్తుపోయి మాట్లాడలేకపోయాడు. అతి తత్తరపాటుతో యిట్లనుకొన్నాడు. "ప్రతి సంవత్సరము గురు పౌర్ణమికి షిర్డీ వెళ్ళి బాబా "దర్బారు"కు హాజరౌతాను. కాని ఈ ఫకీరుకు నేను షిర్డీ పోలేదను విషయమెట్లు తెలియుననికొన సాగెను. దీనికి ఫకీరు "ఇప్పుడు నేనెవరో తెలిసినదా! కొంచెము నన్ను సరిగా చూడమనెను. తుదకు దినేష్ చూడసాగెను. అతనిముందు ఒక ఫకీరు పొడవైన తెల్లని గుడ్డ 'కఫ్నీ'తో, ఒక తెల్ల గుడ్డ తలపై ధరించి నిలుచుండెను. అతను అచ్చు సాయిబాబా వలె ఉండుట దినేష్‌కు ఆశ్చర్యము కలిగించెను. దినేష్ మాట్లాడలేక పోవు సరికి, ఆ ఫకీరు "ఒక చిన్న కాగిత"మిమ్మని అడిగెను. దినేష్ వెంటనే ఆకాగితమందించి, కలమునకై వెతకసాగెను. అంతకు ఫకీరు "నాకు కలము అక్కరలేదు. తరువాత ఫకీరు వేలుతో వ్రాయసాగెను తరువాత ఆ కాగితము దినేష్‌కు ఇచ్చి" ఈ పత్రము భద్రముగా అన్ని వేళలా ఉంచుకో" అని చెప్పి అతని కొట్టు నుండి వెడలెను.

ఇదంతా దినేష్ ఒక భ్రాంతికి లోనైనప్పుడు జరిగింది.

తరువాత కొంత సేపటికి దినేష్ అనుకోసాగాడు. "ఈ ఫకీరు సామాన్యుడు కాడు. నా వద్ద నుండి ఒక్క రూపాయి కూడ తీసుకొనకుండా నేను షిర్డీ ఈ సంవత్సరము పోలేదని జ్ఞాపకము చేసెను. నేను అతనికి ఒక కప్పు టీ ఐనా యివ్వవలసినది." వెంటనే కొట్టులోని బాలుని పిలచి ఆ ఫకీరు ఎక్కడ ఉండెనో వెతకమన్నాడు. ఆ బాలుడు తిరిగి వచ్చి ఫకీరు ఎక్కడా లేడని చెప్పాడు. అక్కడ అనేక కొట్లు ఉన్నవి. దినేష్ అంతటా వెతికెను. కాని ఆ ఫకీరు మరే ఇతర కొట్టుకు పోలేదు, తరువాత ఆ ప్రాంతములో ఎప్పుడు కనపడలేదు. అప్పుడతనికి అర్ధమైనది "ఆ ఫకీరు సాయిబాబా తప్ప మరెవరు కాదు" అని.

దినేష్ అనుకొన్నాడు. షిర్డీకి లక్షలాది భక్తులు పండగ రోజులలో వస్తారు. కొందరు ప్రతి నెల షిర్డీ వెళ్ళుట అలవాటు చేసుకుంటారు. కొందరు ప్రతి పౌర్ణమికి వెడతారు, వెళ్ళనిచో ఎవరు గమనించరు. అనేక లక్షలాది భక్తులు షిర్డీ యాత్ర చేస్తారు. కాని బాబా తనవంటి భక్తులు గురుపౌర్ణమికి దర్బారుకు రాకపోవుట గుర్తించి బాబాయే స్వయముగా తన కొట్టుకు వచ్చుట అనునది ఆయన సర్వాంతర్యామి ఆయనకు ప్రతి చిన్న విషయము తెలియనని నాకు ఎరుక జేసిరి.

నీవు బాబాను హృదయపూర్వకముగా ప్రేమించినచో బాబా కూడ అదేవిధముగా ప్రత్యుత్తరమిచ్చును. నీవు నేను మరచి పోవుదము కాని ఈ అనుభవముల వలన తెలియునది బాబా మాత్రము మిమ్ములను ఎప్పుడూ మరువడు.

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక, దీపావళి సంచిక 2010.

# 37

# కృష్ణారావు కుటుంబమును బాబా కాపాడుట

1956 ప్రాంతమున సుభాష్ తండ్రి కృష్ణారావు సప్తఋషి (పూనావాసి) ఒక కొత్త కారు కొన్నాడు. ఆయన సాయి బాబా భక్తుడు కావున, షిర్డీ వెళ్ళి తన కారుకు బాబా దీవనలు పొందవలెననుకొన్నాడు. భారత దేశములో కొత్త కారుకు పూజ చేయించుట ఒక సాంప్రదాయము.

ఆ గురువారం నాడు కుటుంబమంతటితో కృష్ణారావు షిర్డీ బయలుదేరి మధ్యాహ్నమునకు చేరెను. ఇప్పటి వలె కాక, ఆరోజులలో షిర్డీ అంత జన సమర్ధములేని ఒక చిన్న గ్రామము. షిర్డీ చేరగానె కృష్ణారావు సమాధి వద్ద కారును ఉంచి లోపలికి ప్రార్ధన చేయుటకు వెళ్ళాడు తరువాత షిర్డీలోని పవిత్ర ప్రదేశములను దర్శించి కారు వద్దకు వచ్చారు. తరువాత పూజారి కారుకు (క్రొత్త వాహనమునకు) పూజలు జరిపాడు. అప్పుడు సాయంత్రము బాగా చీకటి పడింది. పూజారి పూజ ముగించగానే పూనాకు వెళ్ళవలెనని కృష్ణారావు ఆత్రుత చెందసాగెను. కారణము ఆయనకు పూనాలో చాల ముఖ్యమైన వ్యాపారపు పని ఉంది.

ఆ రోజులలో గురవారము రోజున షిర్డీ నుండి బయలు దేరక అక్కడే ఉండుట ఒక పద్ధతి. అది ఇప్పటికి కొనసాగుచున్నది. కృష్ణారావు కుమారుడు సుభాష్ చెప్పెను. “నాతండ్రి షిర్డీ నుండి బయలు దేరుట చూచిన గ్రామస్థులు రాత్రికి అక్కడే ఉండమని చెప్పిరి. ఆ రాత్రి అక్కడ బస చేసి తరువాత రోజు వెళ్ళమనిరి. గ్రామస్థులపై గౌరవము కొలచి మాతండ్రి “శేజ్ ఆరతి”కి ఉండి, అది అయిన తరువాత బయలు దేరారు. అప్పుడు సమాధి మందిరము పూజారి కూడ గురువారము రోజున వెళ్ళ వద్దని వారించెను. నీకేమైనా తొందర పని ఉన్నచో, అర్ధరాత్రి గడిచిన తరువాత, శుక్రవారమగును కనుక వెళ్ళవచ్చెనెను. అతని సలహా పెడచెవిన పెట్టి, నాతండ్రి మా అందరిని కూడ గట్టుకొని కారు నడప సాగారు. తొందరగానే మేము కటిక చీకటిలో, వీధి దీపములు లేకపోయినను రహదారి పైకి వచ్చాము. మా కారు ముందరి దీపపు కాంతి మినహా వేరే వెలుగులేదు, ఏమి చూడ లేక పోయితిమి. ఎక్కడ రహదారి అంతమగునో పొలములు ఎక్కనుండి ఉన్నవో కనపడలేదు. రాత్రి చీకటిలో పురుగుల ధ్వని మినహా రోడ్డు కిరువైపుల గల పొలములతో భయంకరముగా ఉన్నది. రహదారిపై ఎక్కడా రవాణా, రాకపోకలు లేవు. అంతలో మాకారు ముందు దీపములు ఆరిపోయినవి. పెద్ద శబ్దముతో మా కారు ఆగిపోయినది.

మా తండ్రి ఎంత ప్రయత్నించినను, దీపములు వెలుగలేదు, కారు బయలుదేరలేదు. ఇప్పుడు మా తండ్రి కారు దిగి రహదారిపైకి వెళ్ళి, అటువైపువెళ్ళు ఏదైనా వాహనమును, సహాయము కొరకు ఆపసాగెను. ఒక రెండు వాహనములు వచ్చినను ఆగలేదు. కృష్ణారావు రహదారిపై చాలా సమయము వేచియుండెను, ఎవరైనా సహాయమునకు వచ్చుదురని గ్రామములో బయలు దేరవద్దని చాల మంది వారించినను ఆయన ప్రయాణము చేయుట లో చాల విచారించెను. ఆయన చేతులు జోడించి బాబాను తన తప్పిదము క్షమించమని, ఈ కష్టము నుండి కాపాడమని వేడు కొనసాగెను.

అప్పుడే ఆయనకు ఒక రక్షణదళపు వాహనము వచ్చుటయు, ఆయన చేయి చూపగనే ఆగుట జరిగెను. అందులో నుండి ఒక సిపాయి దిగి ఏమైనదని విచారించి సమస్య తెలియగనే, తన ట్రక్కులో నుండి ఒక పెద్ద "ఫ్లాష్ దీపము" పట్టుకువచ్చెను. తరువాత ఇద్దరు కలసి కారు ఎక్కడ ఆగెనో అక్కడకు వెళ్ళిరి. ఆ సిపాయి మాకారు తలుపు తెరచి ఏమైనదో చూచెను. బహుశా కారులో అంతా సవ్యముగా నున్నదని గ్రహించి, చోదకుని వైపు తలుపు తెరచి కారుని బయలుదేరతీసెను. వెంటనే కారు దీపములు వెలిగి నడవసాగెను. సిపాయి ఒక్కసారి అరిచెను. "సాబ్! మీరు చాలా అదృష్టవంతులు. మీరు ఆగనిచో మీ కారు దిగుడు బాయిలో పడి అందరు ప్రాణములను పోగొట్టుకొనిడివారు అని.

ముందు దీపముల వెలుగులో మాకారు సరిగ దిగుడుబావి గట్టున నిల్చుండుట గమనించితిమి. అది ఒక గట్లు లేని బావి, నేలతో సమానముగా ఉన్నది. దానికి ఆనుకొనుకు గట్లు లేవు. నేను ఆ బావి వైపు చూడగానే గొంతుక ఎండిపోయినది, మాకు నీళ్ళ సమాధి తప్పినందుకు. అతి త్వరగా మా కారుని వెనుకకు తిప్పి రహదారిపైకి తెచ్చెను. కృష్ణారావు. హృదయ పూర్వకముగ కృతజ్ఞత తెలిపెను. వెంటనే సిపాయిని "తాము ఎక్కడ ఉ న్నామని" అడిగెను. దాని బదులుగా "వారు షిర్డీ సరిహద్దులలో ఉన్నా"రని చెప్పెను. తరువాత తన ట్రక్కులో ఎక్కి వెళ్ళిపోయెను. అప్పుడు కృష్ణారావు "బాబాయే సిపాయి రూపములో వచ్చాడును" కొనిరి.

కృష్ణారావు తన చేతి గడియారము చూడగా వేళ అర్ధరాత్రికి 5 ని॥ గడచెను. వెంటనే మరల చేతులు జోడించి బాబాను క్షమాభిక్ష కోరి తనకు సహాయమందిచినందుకు కృతజ్ఞత తెలిపెను. ఆ తరువాత కారు చక్కగా నడిచి క్షేమంగా ఇల్లు చేరాము.

ఒక సంవత్సరము తరువాత కృష్ణారావు కలకన్నారు అందులో బాబా ఆయన ఎదురుగా నుల్చుని కోపముగా "నీవు నన్ను చాలా ప్రమాదములో

వ్రేలాడదీశావు. నిన్ను కూడ నేను అట్లే ఉంచానా అన్నారు. వెంటనే కృష్ణారావు మేల్కొని "నేనేమి చేశాను. అందుకు బాబా ఎందుకిలా అన్నారు? తరువాత రోజు ఉదయము ఆయన పటము పూజా మందిరములో పడుటకు సిద్ధముగా వ్రేలాడుచున్నది. వెంటనే ఒక వడ్రంగిని పిలిపించి మేకు సవ్యముగా గోడలకి కొట్టి పటము క్రింద ఒక కఱ్ఱ పేడు పడకుండ అమర్చి, పటము సరిగా ఉండునట్లు చేసాడు.

బాబా, గ్రామస్థులద్వారా, పూజారి ద్వారా రాబోవు ప్రమాదమును కృష్ణారావుకు తెలిపెను. మన శరీరము జీవాత్మను ధరించును. అందుచే "సాధన" ద్వారా దీనిని కాపాడుకోవాలి. బాబా మనలను నూతిలో పడకుండా కాపాడును. బాబా మనలను అన్ని కర్మలనుండి రక్షించును, మిలిటరీ సిపాయిలు దేశము భద్రతను సరిహద్దుల వద్ద కాపాడునట్లుగా.

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక, దీపావళి సంచిక 2010.

# 38

## ఊది యొక్క శక్తి

నాశిక్ నివాసి శ్రీ మూలె ఒక ప్రసిద్ధ న్యాయవాది. ఆయన భార్య ఇద్దరు కూడ బాబావారికి మహా భక్తులు. మూలె అనేక ఆధ్యాత్మిక అభ్యాసములు, యోగా, ప్రార్ధనలతో బాటు, అనేక ఉపవాసములు కూడ చేసాడు. ఆయన ఉపవాసములు అతి కఠోరములు. ఆయన రోజులు, వారములు, కొన్ని నెలలుగా చేసేవారు. ఆయన పాలు త్రాగి, ఆయా ఋతువులలో వచ్చు పండ్లు మాత్రము తిని, చాలా రోజులు ఉపవాసము చేసేవారు. ఐనా అతడు చాలా హుషారుగా ఉండేవారు, ఒక ప్రకాశవంతమైన కాంతి వారి చుట్టూ ఉండేది. ఆయన ముఖ వర్చస్సు చాలా దేదీప్యమానంగా ఉండేది.

ఆయన భార్య వంటరిగా ఉన్నప్పుడు ఒక పెద్ద సర్పము వారింట ప్రవేశించినది. మూలె న్యాయస్థానమునకు వెళ్ళారు. ఇంట ఎవరు మగవారు లేరు. మూలె భార్య ఆపాము చూచి, అతి దీనముగా బాబాను ప్రార్ధించినది. ఆ పాము, ఒక మూల గదిలోకి వెళ్ళి చుట్టలు చుట్టుకొని ఉన్నది. ఎట్లో ధైర్యముతో ప్రార్ధనామందిరములోకి వెళ్ళి, ఒక పెట్టెతో "ఊది" ని తెచ్చింది తరువాత బాబాకు మోకరిల్లి, పాము చుట్టలుగా ఉన్న గది మూలకు వెళ్ళి "ఓ నాగ దేవతా! ఇది బాబా వారి ఊది" దీనిని నీవు గౌరవించు. తరువాత ఊదితో పెద్ద గీత గీసినది.

ఆశ్చర్యకరముగ ఆ పాము ఊది రేఖను దాటలేదు తరువాత ఆమె నిశ్శబ్దముగా తనపనిలో నిమగ్నమైనది. భర్త న్యాయలయము నుండి వచ్చిన తరవాత మంత్రగానిని పిలిచి వాని ద్వారా పామును ఇంటి నుండి వెడల గొట్టిరి.

ఊది శక్తిని మాటలలో చెప్పుటకు రాదు. ఊదిని నుదుట ధరించి, నీళ్ళలో తీసుకొనినచో, నీ అహంకారమును పామును తొలగించవచ్చు. మరొక ముఖ్య విషయము, నీ కుండలిని మేల్కొని నీ ఆత్మను వినుటకు తోడ్పడును.

సూచన: శ్రీ సాయి లీల పత్రిక సంపుటి 58, సంచిక మే 1978.

# 39

## బాబా కుల్కర్ణిని దీవించుట

కొల్హాపూర్ నివాసి బి.వి.కులకర్ణి బాబాయే తనను దీవించి, తన ఆధ్యాత్మిక ఉన్నతికి ఆయనే తోడ్పడెనని గాఢముగా నమ్మేవాడు. తన రోజువారి అభ్యాసము ప్రకారము ఉదయము 5 గం॥ మేల్కొని, తరువాత ప్రక్కపై పరుండి నిద్రపోయాడు.

కొంతసేపటికి బాబా గూర్చి కల కనెను. కలలో చాల వెలుగుతో నిండిన ఒక పెద్ద సుందరమైనగది, అందులో దివ్యమైన ఒక సింహాసనము ఉన్నవి. ఆ పెద్ద ఆసనముపై బాబా కూర్చుండెను. ఆయన ఒక పచ్చని శాలువా కప్పుకొనెను ఆశాలువా చక్కని బంగారు దారముతో అల్లబడెను. బాబా తలపై గల కిరిటము రత్నములు పొదిగిన బంగారు కిరీటము. ఆయన సమాధి మందిరములో "ఆరతి"కి ముందు ధరించు వస్త్రములతో కాలుపై కాలువేసుకొనిన భంగిమలో ఉన్నారు.

సింహాసనమునకు కొలది దూరములో భక్తులు గదిలోకి వచ్చుట, పోవుట జరుగుచున్నది. కాని కులకర్ణి, భార్యయు ముకుళి హస్తములతో ఎదురుగ నిల్చుండిరి. కులకర్ణి బాబా మందు మోకరిల్లి కూర్చుండెను. తరువాత బాబాతో "బాబా నీవు సింహాసనముపై కాలుపైకాలు వేసుకొని కూర్చుండిన నేను మీ పాదములు ఎట్ల తాకుచు నిమురుదును?" అని ప్రశ్నించెను. వెంటనే బాబా తన కాళ్ళు చాపెను. బాబా కాళ్ళను మృదువుగా నిమరసాగెను. ఆయన బాబా కాళ్లు చాల మెత్తగా మృదువుగా ఉండుట గమనించెను. కులకర్ణికి కపర్దే దినచర్య పుస్తకములో తాను చదివినది గుర్తు వచ్చెను. అందు కపర్దే "బాబా వయస్సు చాల ఎక్కువైనను పాదములు చాల మృదువు సున్నితము" అని వ్రాసిరి.

అప్పుడు కులకర్ణి అనుకొన్నాడు "ఇప్పటికి, అనగా 70 సం॥ తరువాత కూడా బాబా పాదములు అతి సున్నితము." బాబాని చూచుచు "బాబా నేను ఎంత అదృష్టవంతుడను. నేను నాచేతులతో నీ పాదములను నిమురుచున్నాను. బాబా ఇది అసంభవము. నీవు మహా సమాధి చెందిన 4 సం॥ తరువాత జన్మించితిని, కాని నీ లీలలు బహు విచిత్రములు. అందులో నేనుండుట నా అదృష్టము. నీ దయ ఎప్పటికి నాపై ఉండనియ్యి."

తరువాత కుల్కర్ణి అనెను. "చెందోర్కర్ వలె....." అనుచుండగా బాబా

ఆపి" అరె! చందోర్కర్ చాల చాల మంచివాడు," అన్నారు. కులకర్ణి సమాధానముగా "బాబా! నాచరిత్రలో "చరణ సవహాన్" అనగా పాదములను నిమురుటటలేక మర్దించుట" వెంటటే మరల బాబా వారించి "ఆ చరిత్ర చాల అద్భుతమైన గ్రంధముకదా. నీవు చదువుతావు కదా" అని అన్నారు.

కులకర్ణి తాను రోజు చదువుదునని చెప్పెను. అప్పుడు తాను అబద్ధము చెప్పానని అనుకొన్నాడు. కారణము కొన్ని రోజులుగ చదువుట కుదురలేదు. బాబా చెప్పసాగెను. "ఈ పుస్తకము చాల అద్భుతమైనది, ప్రత్యేకమైనది కనుక ప్రతిరోజు చదువుటకు ప్రయత్నించు. తప్పక చదువు." అన్నారు.

అప్పుడే కులకర్ణి నిద్ర నుండి మేల్కొనెను. అట్లే మేళుకువతో పడుకున్నాడు. చాల సమయము. ఆయన ప్రేమ, ఉద్వేగముతో మరియు దుఃఖముతో నిండెను. ఆయన తన ఏడ్పును నిగ్రహింపలేకపోయెను. అదివిని కుమారులు లేచిరి. అందరు కలిసి బాబాకు హారతినిచ్చిరి. బాబా దీవించెను.

నిండు మనస్సుతో చేయు ప్రార్థనలు బాబాకు చేరును. అవి ఆయన కోరిన రీతిలో వారి సేవ చేయుటకు తొడ్పడును.

సూచన: శ్రీ సాయి లీల పత్రిక సంపుటి 67, సంచికలు 8,9, నవంబరు-డిసెంబరు 1988

# 40

# దేవయాని సమస్యను బాబా తీర్చుట

30 సం॥లుగ దేవయాని. సి.జోషి, ఆమె కుటుంబము బాబాను గాఢముగా సేవించుచుండిరి. అంతేకాదు బాబా ఎల్లప్పుడు కొద్దిగానో, ఘనంగానో వారి సమస్యలను తీర్చుచుండెను. దేవయాని భర్త చంద్ర శేఖర్ న్యాయవాది, మరియు పాల సరఫరా వ్యాపారము చేయుదురు. ఐనను వారికి అనేక ఆర్థిక ఇబ్బందులు ఉండేవి. ఆమె భర్త న్యాయవృత్తి జరుపుచు, పాల సరఫరా వ్యాపారము మూసి వేయలేదు, కారణం వారికి ఆదాయ సమస్యలే. దేవయానికి చాల కష్టములున్నవి, ఏమి చేయవలయునో తోచలేదు. వారు పూణెలో ఉన్నప్పుడు స్వరగతే బాబా మఠంలో సాయంత్రము హారతికి వెళ్ళేవారు. ఒక గురువారం అక్కడకు వెళ్ళి వారి కష్టములను గురించి బాబాకు అత్యంత భక్తుడైన "శ్రీ లోంబార్"తో విన్నవించిరి. అతను ఆ మఠము అధిపతి. అనేక మంది భక్తులు అతని సలహా తీసుకొందురు. ఆయన లౌకిక, ఆధ్యాత్మిక సమస్యలకు సూచనలిచ్చును. శ్రీ లోంబార్ దేవయాని దంపతుల గోడువిని "ఊది" ఇచ్చి, చంద్రశేఖర్‌ను బాబాను భక్తిలో సేవించి, నిద్రకు వెళ్ళు సమయములో బాబాకు తన సమస్యలను చెప్పమన్నారు.

చంద్రశేఖర్ ఆయన చెప్పినట్లు చేసెను. తరువాత గురువారం బాబాను గూర్చి కల కనెను. కలలో చంద్రశేఖర్ ద్వారకమయి ద్వారము వద్ద ఉన్నారు. బాబా ద్వారము వద్ద నిల్చొండెను. బాబా అతనిని సాదరముగ చూచి, ముఖ్యద్వారము వద్ద దీపములు వెలిగించమనెను. తరువాత దీపములు ఎక్కడ ఉంచవలెనో చెప్పెను. ఆ తదుపరిరోజు చంద్రశేఖర్ భార్య సమేతముగ షిర్డీ వెళ్ళెను. తరువాత సాయంత్రము బాబా సూచించిన ప్రదేశములలో దీపములు వెలిగించిరి. అప్పుడు ధూళి ధూపములతో వానగా ఉండినను దీపము ఆరిపోక వెలుగుచునే ఉండెను. అది దీపముల అద్భుతము. వారు 2 రోజులు షిర్డీలో నివసించి మరలి వచ్చిరి. తరువాత వారము అనేకులు, పాల ధనమును ఇవ్వని వారు, పాల కొరకు వచ్చి దేవయానికి ధనమిచ్చిరి. దేవయానికి ఇతరుములైన క్రొత్త ఉద్యోగాలకి పిలపు వచ్చినది. వారి వద్ద చాల ధనము ప్రోగుపడెను.

**"జాన యేతే ఐహే సహాయియా సర్వథా**
**మాంగే జేజే తైసా తేతే లాబే"**

అర్థము: ఎవరైతే నా సహాయము కోరుదురో, వారికి నా సహాయము సమృద్ధిగా అందును, వారు కోరినది వారికి లభించును

బాబా అంటారు: " నా భక్తులకు వారు కోరినది ఇస్తాను. అందుకే నేనిచ్చేదే వారు కోరుకుంటారు."

సూచన: శ్రీ సాయి లీల పత్రిక: సంపుటి 67, సంచిక 8-9, నవంబరు-డిసెంబరు 1988

# 41

# నీల అంతర్ దృష్టి

అహమ్మదాబాదులో నివసించు నీల, ఉపాధ్యాయకు 1960 వేసవిలో ఒక అద్భుత అనుభవము జరిగినది. వేసవి సెలవలు గడుపుటకు వారి యావత్తు కుటుంబము ఆమెపుట్టిల్లు అహ్మద్‌నగరు చేరారు. ఒక రోజు వారి కుటుంబమంతయు, వారి కుమార్తెను, 3 నెలల శిశువును, వదలి షిర్డీ పోవుటకు నిశ్చయించిరి. కారణము ఆరోజులలో షిర్డీలో సౌకర్యములు చాల తక్కువ. కాని నీల వెళ్ళుటకు నిశ్చయించినది. వారు రాష్ట్ర రవాణ సంస్థ బస్సులలో షిర్డీ వెళ్ళవలెను, మరి ఏ ఇతర రవాణా లేదు. వారు ప్రయాణమగు సమయమున చాలా వేడిగాను, ఉక్కగాను ఉన్నది. కాని నీల చిన్న శిశువులకు ఏమాత్రము కష్టము కలుగలేదు, దారిలో ఏడవ లేదు. వారికి బస సమాధి మందిరంలో దొరకెను. కుటుంబీకులు ఆమెను, శిశువు వదలి పవిత్ర స్థల సందర్శనమునకు వెళ్ళారు.

ఆరాత్రి విద్యుత్ సరఫరా లేదనందున, గదులకు ముందు రెండు పెద్ద దీపములు ఉంచిరి. పురుగులు దీపముల చుట్టూ తిరిగుచు, ఆమెను, పిల్లను బాధించుట వలన, ఒక చాప కొంత దూరమున పరచి పరుండెను. నీల అనుకొన్నది "నా పిల్ల బాగ నిద్రించిన తరువాత బాబా దర్శనమునకు వెళ్ళెదను." కొద్ది సమయమునకే ఆమె నిద్రించగా, ఆమెకు కల వచ్చినది.

ఆకలలో ఒక ముసలి వాడు "కఫ్నీ" మోకాళ్ళ వరకు ధరించి, తలపైన ఒక తెల్లని వస్త్రము చుట్టుకొని, కళ్ళు దివ్యమైన తేజస్సుతో ప్రకాశింపగా, వచ్చి ఆమె కాళ్ళ వద్ద నిల్చుండెను. ఆమె "నీవెవరివని" అడిగెను. అంతలో మేల్కొని చుట్టూ అతని కోసం చూచెను, కాని ఎవరు లేరు. కాని అతని గుర్తులే ఆమె మెదడులో మసలసాగెను. అప్పుడామెకు తెలియవచ్చినది అతనే బాబా అని. నీలకు కంటినుండి ఉద్వేగముతో కన్నీరు చెంపలపై కారసాగెను. కొంత బాధ పశ్చాత్తాపముతో అనుకొనసాగింది. "అరె! ఆయనే బాబా. కాని ఆ విషయము తెలుసుకోలేక పోయాను. తెలివితక్కువగా ఆయన పాదములకు మోకరిల్ల లేదు. బాబా నన్ను చూచుటకు వచ్చి తన నిజరూపముతో కనపడుట వలన నేనెంతో అదృష్టవంతురాలిని. "కాని తన మనస్సులో తనకు కలిగిన అనుభమును సందేహించసాగెను. ఆమె అనుకొన్నది "నిజముగా బాబా వచ్చుట చూచితినా? లేక పొరపాటు పడితినా?" తరువాత మనస్సులో నిర్ధందముగా అనుకొంది, బాబా వచ్చి

తనను దీవించెనని. నీల దివ్య స్వరూపముతో బాబాను చూచుట ఎప్పటికి మరిచిపోలేదు.

బాబా శ్రీ సాయి సచ్చరిత్ర 28 అధ్యాయములో బాబా మేఘాతో అంటారు "నేను వచ్చుటకు ఏద్వారము అవసరములేదు. నాకు ఆకారము, ప్రమాణము అనునవి లేవు. నేను సర్వాంతర్యామిని" (ఓవి 199)

"ఓవరైతే నాలో ఒకరై, తన బరువు బాధ్యతలు నాపై ఉంచుదురో, వారిని నేను నియంత్రించెదను, వారి శరీర వ్యాపారమలను నిర్వహించెదను" (ఓవి200)

సూచన: శ్రీ సాయి లీల పత్రిక, సంపుటి 62, సంచిక 5 ఆగష్టు 1986

# 42

## ఊది:సర్వరోగనివారిణి

నీల కుటుంబము, 1960లో ఆయాత్రలో, షిర్డీలో 2 రోజులు ఉన్నారు. నీల షిర్డీ వెళ్ళినప్పుడు ఆమెకు మోకాలులో నొప్పి ఉంది. ఆమె ద్వారకామయి నుండి కొంత "ఊది"ని తీసుకొని తనగదికి వచ్చింది. తరువాత దానిని నీటిలో కలుపుకొని త్రాగి మరికొంత తన కాళ్ళపై వ్రాసుకొన్నది.

ద్వాకకామయిలో బాబాను కలిపి, ఆయన అనుమతితో వారు గృహమునకు తిరిగివచ్చారు. ఇంటిలో నీల తన శిశువును చూచుకొనుచు ఇంటి వ్యవహారములు చూచుకొనసాగెను. ఒకవారము తరువాత ఆమె మోకాలి నొప్పుల వలన బాధగా నున్నది, అది కూడ షిర్డీ నుండి వచ్చిన తరువాత అని జ్ఞప్తికి తెచ్చుకుంది. కాని తరువాత ఆమెకు సమస్యరాలేదు, ఊది ఆ నొప్పులకు పని చేసింది కావున.

ఇంటికి చేరిన తరువాత అతి జాగ్రత్తగా "ఊది" ఒక సీసాలో పోసి తన గూటిలో దాచినది. నీల అనుకొంది. "ఇది బాబా పవిత్ర" ఊది. నేను దీనిని జాగ్రత్త చేయవలయును. ఇది ఒక సర్వరోగ నివారిణి. ఏ వ్యాధి అయినా నివారించగలదు. అందుచే దానిని ఈ గూడులో ఉంచినచో ఎవ్వరు తాకరు"అని.

ఒక రోజు దేనికొరకో వెతుకుచు గూటిని తెరిచింది. అప్పుడు తను గూటిలో బాబా ఊదిని ఉంచిన సంగతి మరచింది. అక్కడ అనేక సీసాలున్నయి. అన్ని ఒక తరహాలోనే ఉన్నవి. నీల ఒక సీసా మూత తీసి చూడగా జరిగినది చూసి సంభ్రమాశ్చ్యవ్యములతో మునిగింది.

నీల చెప్పింది "నేను సీసా తెరవగానే అతి గుండ్రని పొగ" ఊది పై నుండి వెలువడి మూత వరకు వచ్చుట నన్ను అత్యశ్చర్యములో ముంచింది. కొంత సేపు ఇది నా ఊహ అనుకొన్నాను. తరువాత సీసాను కదలించితిని అని అనుకొన్నాను. ఊది సీసాను బాగా అల్లాడించాననుకొన్నాను. అందుచే ఊది నుండి పొగలాగ గుండ్రని వలయములొచ్చినవి. అందుచే నా వేలిని ఆ వలయాల మధ్య నుంచి ఊదిని తాకాను. అది చాలా వేడిగా ఉంది. ఓ బాబా! నాకు ఊదిని ప్రసాదించి దీవించినావు. నీ 'ధుని' నుండి వేడి ఊది ప్రసాదించావు". వెంటనే పొగతో కూడిన ఆ వలయాలు మాయమయ్యాయి. ఊది క్రిందకు సద్దుకున్నది. వెంటనే ఊది సిసాను తన ప్రార్ధనా మందిరములో ఉంచింది.

సూచన: శ్రీ సాయి లీల పత్రిక: సంపుటి 62, సంచిక 5, ఆగస్టు 1986

# 43

# ప్రార్థనల యొక్క శక్తి

ప్రార్థనలో నిక్షిప్తముగా శక్తి ఉండునని అందరు గుర్తించిన విషయము. ప్రార్థనలలో దాగి ఉన్నశక్తి భగవంతునిదే, ఆయన మన ప్రార్థనలు విని దీనికి బదులు చెప్పెదురు. అనేక మంది భక్తులు ప్రార్థనలు చేసి ఒట్లు వేసి తమ కోరికలు నెరవేరు వరకు అన్నముతినక, తమ కిష్టమైన మద్యము త్రాగక  ఉందురు. ఈ ప్రార్థనలు, ఒట్లు, గ్రామములకు, పట్టణములలో కూడ అక్కడ వచ్చిన తుఫానులు, వరదలు వంటి ఉపద్రవములు పోవువరకు ప్రార్థించినట్లు అయితే బాబా ఈ కోరికను తప్పక తీర్చును. ఈ కోరికలు నిస్వార్థముగ, జరిగిన ఉపద్రములు పోవుటకు. ఇక్కడ వ్రాసిన రెండు లీలలు అటువంటి వాటిని గురించి ఉదహరించుటకే.

నా స్నేహితురాలు మంజుల "యునైటెడ్ ఇండియా భీమా కంపని" వారి ఆంతరంగిక "ఆడిట్" శాఖకు బదిలీ అయ్యింది. ఆమె ఉద్యోగరీత్యా అనేక "ఆడిట్" చేయుటకు అన్ని ప్రదేశములు చూచుట జరుగును. సెప్టెంబరు 14వ తేదీన ఆమె  జట్టు  జమ్మూ వెళ్ళవలసి ఉంది. అ సమయములో ఉధృత వర్షములవలన జమ్మూ, శ్రీనగర్ పట్టణములు వరదలతో ఉన్నాయి. ధారాపాతముగ వర్షము కురియుచున్నది. సెప్టంబరు 6వ తేదీన నేను వార్తలు చూచుచున్నప్పుడు అక్కడ వరదలవలన వచ్చిన అగాధము భయకంపితుని చేసినది. ఆ సాయంత్రము మంజులకు జమ్మూ వరదలతో మునిగినదను వార్త పంపించితిని. జమ్మూ వెళ్ళుటకు ముందు వార్తలను చదువమని కూడ సందేశములో చెప్పితిని. అప్పుడు మంజుల బెంగుళూరు మల్లేశ్వరం బాబా గుడిలో ఉన్నది. ఆ రాత్రి ఆమెతో మాట్లాడి వెళ్ళవద్దని సలహా ఇచ్చితిని. మరుసటి రోజు ఉదయముననే నేను లెండీబాగ్‌లో అలవాటుగా ప్రదక్షిణలు చేయుచు, మంజుల యాత్ర గురించి తెలియగోరితిని. ఆమె రక్షణ కొరకు బాబాను ప్రార్థించాను, మొక్కుకున్నాను. "బాబా మంజుల క్షేమమును చూడుము. ఆమె తన వారితో జమ్మూ వెళ్ళు చున్నది. వారిని క్షేమముగా తిరిగి బెంగుళూరుకు తీసుకొనిరమ్ము. వారు క్షేమముగా తిరిగి వచ్చిన తరువాత నేను లెండీబాగ్‌లో ఒక వారము పాట ప్రతిరోజు దీపము వెలిగించెదను. "ఇది ఒక చిన్నదైనను నేను చేయు ప్రతిన, కాని అప్పుడు అంతకన్న ఏమి ఆలోచించలేదు.

7వ తేదీన వారి జట్టు జమ్ముకు వెళ్ళారు. కారణం వారి జట్టు పెద్ద వెళ్ళుటకే నిశ్చయించెను. ఆ ఉదయము మంజుల అస్వస్థతతో బాబాను తానేమి చేయ వలెనని ప్రార్ధించింది. బాబా శ్రీపాద శ్రీ వల్లభ చరిత్రలో 51 అధ్యాయము చదువమని అది కష్టములలో మునగకుండ రక్షించునని, ఆ అధ్యాయము ఒక కాగితముపై వ్రాయమని చెప్పెను. మంజుల ఒక కాగితముపై అది వ్రాసికొని, అది ఒక రక్షగా కూడా తీసుకొని పోయింది.

వారు జమ్మూ మధ్యాహ్నము 2 గం॥ చేరారు. అన్ని వంతెనలు ఉదయం 10గం॥ నుండి వరదలో మునిగిపోయినట్లు చెప్పిరి. భారత సైన్యము రవాణాను నియంత్రించుచు ప్రజలకు సహాయము చేయసాగిరి. నీటి మట్టము గృహముల 3వ అంతస్తు వరకు పెరిగింది. రావినది ప్రమాద సూచిక కన్న ఎత్తు పెరిగింది. ప్రజలు నిలచిపోయి భగవంతుని, నీటి మట్టము ప్రశాంతముగా తగ్గ వలెనని ప్రార్ధించిరి వచ్చిన జట్టులో వారు తమ కార్యాలయమునకు వెళ్ళగోరినప్పుడు, ఆశ్చర్యకరముగా వరద తగ్గుటయు, సైన్యము వంతెనలు దాటుటకు ప్రజలను విడుచుటయు జరిగెను. మంజుల తనతోటి వారితో పనిని సక్రమముగా పూర్తి చేసుకొని బెంగుళూరుకు తిరిగి క్షేమముగా వచ్చిరి. ఇక్కడ నేను నా స్నేహితురాలు, వారి బృందము క్షేమము కొరకు మొక్కుకున్నాను. కాని జమ్మూలో గల యావత్తు ప్రజానికము క్షేమముగా ఇళ్ళకు చేరిరి. రావినది వరద తగ్గినది. ఇదంతయు ఆ ప్రజల సామూహిక ప్రార్ధనల వలన, నా వంటి అనేకుల ప్రతినలు, మొక్కుకోవడం వలన.

మరి 2వ లీల సామూహిక ప్రార్ధనలు, మొక్కులు భజన సమూహమును, అందలి వ్యక్తుల ప్రాణములేవిధముగా రక్షింపబడినవను సంఘటనను గురించి నాగరాజ్ ఈ లీలను గుర్చి చెప్పారు. చాల సంవత్సరముల క్రితము కామత్, వారి సహచారణి వందన ఒక భజన సమాజము ఏర్పరిచిరి (బెంగుళూరులో). ప్రతి ఆదివారం వారు భజనలు చేయుదురు. త్వరితముగా అది ఒక పెద్ద జట్టుగా మారినది. నాగరాజ్ అతని స్నేహితుడు తేజ్‌కుమార్ ప్రతి ఆదివారం భజనకు వస్తుంటారు. ఒకసారి తేజ్‌కుమార్‌కు పెద్ద ప్రమాదము జరిగి, ఆస్పత్రి పాలైరి. ఆయన ఆరోగ్యము విషమమైనది. అతని శిరస్సుకు కఠినమైన దెబ్బలు తగిలాయి. నరముల వ్యాధి నిపుణుల ఆయన బ్రతుకుట కష్టమనిరి. భజన సమాజములో అందరు బయట ఆతృతతో వేచియుండి తమకు సాధ్యమై ఏ సహయమునకైన సిద్ధముగా ఉండిరి. వారు బాబాను శరణు కోరిరి. వారందరు వందన గృహమునకు వెళ్ళి, ఆమెను, కలిసి త్వరితగతిని స్వస్థత చేకూర వలెనని ప్రార్ధించిరి.

నాగరాజ్ ఈ విధంగా చెప్పారు. “ఆరాత్రి, చాల ప్రొద్దు పోయాక, వందన “శేజ్ హారతి”ని ముగించిన తరువాత కూడ మేము దోమతెర తీసి, బాబాను మేల్కొలిపితిమి. మేమందరము కలిసి తేజ్ స్వస్థత కొరకు ప్రార్థించాము. తరువాత మా సమాజము వారందరు ఒక కఠిన శపథము చేశాము. ప్రతి ఒక్కరు ఒక ప్రత్యేక శపథము చేసాము. అనగా ఒకరు కాళ్ళకు చెప్పులు లేకుండా ఒట్టి కాళ్ళతో కోపెర్‌గాం నుండి షిర్డీ వచ్చెదమని లేక సమాధి మందిరము చుట్టూ 108 ప్రదక్షిణలు చేయుదుమని లేక చరిత్ర పారాయణము చేసెదమని  ఇంకా అనేక రకములుగా.

వైద్యులు శస్త్రాలయమునకు తేజ్‌ను తీసుకు వెళ్ళ శస్త్ర చికిత్స ప్రారంభించిరి. లోపల ఎడతెరిపిలేక రక్త స్రావము జరిగినందున 4 లేక 5 సీసాల రక్తము కావలసి వచ్చెను. తీజ్ రక్తము ‘‘బి. నెగెటివ్’’ కావడంచే రక్తము అందుబాటులోకి తెచ్చుట కష్టతరమైనది. అప్పుడే బాబ అద్భుతశక్తి విశిదమైనది. ఒక మహమ్మదీయ వ్యక్తి వైద్యాలయము ముందునిల్చోని రక్తము ఇచ్చెను. అది “బి.నెగెటివ్” ఆశస్త్ర చికిత్స విజయ వంతమైనది తేజ్‌కు ప్రమాదము తప్పినది. మెదడుకు ఏమాత్రము నష్ఠము లేక ఇబ్బంది లేకుండ తేజ్‌కు స్వస్థత చేకూరునని మేము ఆశించితిమి కాని వైద్యులు చాలా కాలము ఆసుపత్రిలో తేజ్ ఉండవలసినదని చెప్పారు.

ఒక రోజు తేజ్‌కు కలవచ్చినది. అందులో తేజ్ సమాధి మందిరము వద్దకు వెళ్ళగా అది ఇప్పటి వలెకాక, చాలా ప్రత్యేకముగా ఉన్నది. అక్కడ ఒక ప్రదర్శన శాలలో ఉంచు సమాధి వలె ఉన్నది. అంటే ఆ సమాధి బాబా విగ్రహము లేకుండా ఉన్నది. దానిపై బాబా స్వయముగా కూర్చుని ఉన్నారు. తేజ్ బాబా సమాధి సమీపించి చూడగా బాబా తన భోజనముపై ఒక “జోలి”తో ఉండెను. “బాబా! ఆ జోలిలో ఏమన్నదని ప్రశ్నింపగా,” బాబా నవ్వి “నీ వంటి భక్తులు నా చరిత్ర చదువుదురు, కావున వారి చరిత్రను నేను నా జోలిలో ఉంచుతాను. నేను అనేక మార్లు దానిని తీసి, తరచిచూచెద”ననిరి.

తేజ్ పూర్తిగ నరముల పటుత్వము ఏమాత్రము లోపించక, స్వస్థత పొందెను. ఇప్పుడు సుఖ జీవనము సాగించుచున్నాడు.  ఈ లీలను బట్టి తెలియుదనది, శపథములు, సాముహిక ప్రార్ధనలు తేజ్‌ను మరణ ద్వారము నుండి బయటకు తీసుకువచ్చినవి.

సంఘము మనకు అనేకములిచ్చినది. మనము వాటిని తిరిగి సుందరముగ తగిన రీతిలో బదులివ్వవలెను. కనీసము మన జన సమూహము మంచికి ప్రార్థించవలెను.

వామనరావు సాయి ఈ భువిలోని ప్రజలక్షేమము కొరకు ప్రార్థించిరి. ఆయన భగవంతుణ్ణి అందరికి సద్గుణములు, నీతిని, ఇవ్వమని కోరిరి. ఆయన భగవంతుని, అందరికి మంచి ఆగోర్యమునిచ్చి, రక్షణతో దీవించమనిరి.

మనము నిరుపేదలకు, నిస్సహాయులకు సేవ చేయవలయును. బాబా దీనినంగీకరించుటయే కాదు, మనకు భౌతికముగను, ఆధ్యాత్మికముగను సేవ చేయుటకు శక్తి, సామర్ధ్యములు ఇచ్చును.

సూచన: 2004లో నాగరాజ్ చెప్పిన లీలలు.

# 44

# అసవారి శ్రద్ధా భక్తులు

ముంబయి వాసి  అసవారి వైకుల్ ఒక ప్రసిద్ధ 'లవణి' గాయకుడు. లవణి ఒక ప్రసిద్ధ మహారాష్ట్ర ప్రాచీన పరంపరానుగత పాట నృత్యము. ఆమె 'లవణి నృత్యపురాణీ'గా పేరొందినది, అసవారి బాబావారి మీద అనేక భక్తి ప్రధాన పాటలను అనేక గానకచేరిలలో పాడినది. ఆమె పాటలకు చేరిన భక్తులను మంత్ర ముగ్ధులుగా చేసినది. ఆమె పాట అంతరాళముల నుండి వచ్చి, తన చుట్టుపట్టల ప్రదేశమును స్థంభింపచేయునది. అసవారి గొంతు తియ్యదనము, దేవుని వరము ఆమెపాటతీరు బాబావారిపై ఆమె భక్తి భావములు వెల్లడి చేయును. అసవారి, ఒక సారి కచేరి అయిన తరువాత ఇంటికి వచ్చి చాలా ఆనందముతో బాబావారి చిత్రపటమునకు మోకరిల్లి నిద్రించినది.

తెల్లవారు చుండగా ఆమె బాబాను గూర్చి కల కన్నది. అసవారి ద్వారకామయిలో నుండగా, బాబా తన యధాస్థానములో పిట్టగోడవద్ద కూర్చుండెను. ఆయన ఒక తెల్లని కఫ్నీ ధరించి, మరియొక తెల్లని గుడ్డ తలపై కట్టుకొనెను ఆయన నుదుటిపై శివుని మాదిరి త్రిపుండములను ధరించెను. అవి గంధపు త్రిపుండములు. ఆయన ద్వారకామయిలో వున్న విధంగా వున్నారు. ఆయన హుక్కా పీల్చు 'చిలుము' 'సట్కా' నేలపై ఉన్నవి. ఆయన ధుని పైక తక్షణముగా చూచుచుండెను. అసవారి మెట్లుపైకి వెళ్ళి ఆయన దగ్గర నిల్చుండెను. బాబా తల త్రిప్పి ఆమెకేసి చూచెను. ఆయన ఒక్కరే ఉండిరి. ఆమెను లోపలికి రమ్మనిరి. నవ్వుతు బాబా చెప్పారు. "ఓ పిల్లా లోనికిరమ్ము". ఆనందముగా ఆమె వారి వద్దకు వెళ్ళి కూర్చుండెను. మృదువుగా ఆమె తల నిమిరి "ఓ తల్లీ! నీ పాటలను భక్తి శ్రద్ధలతో పాడుము. నీ జీవితాంతము పాడుము. అల్లా నిన్ను కరుణించును." అసవారి బాబా మాటలకు. అత్యంత ఆనందములో మునిగిపోయింది, బాబా మాటలకు, ఆమెకు గొంతులో ఒక 'కంతి' ఉన్నది. ఆమెకు బదులు పలుకుటకు తోచలేదు. బాబా చాలా కరుణతో ఆమెను చూడగా, అసవారి ఏడ్వసాగినది. బాబాను ఒక చిన్న పిల్లను లాగినట్లు ఆమెను దగ్గరకు తీసుకొని తలపై నిమిరారు. "నీవు ఎందులకు దుఃఖించెదవు? నా నుండి నీకేమి కావలయునని" అడిగారు. చివరకు  ఆమె చెప్పింది." బాబా నాకు తృప్తిగా, సుఖముగా ఉన్నది. "నాకేమి కోరికలేదు". బాబా ఇలా ఉచ్చరించారు. "అల్లా మాలిక్, అల్లా మాలిక్".

వెంటనే ఆక్షణములోనే బాబా అదృశ్యమయ్యారు. అసవారి నిద్రలోనే "బాబా" అని అరచి మేల్కొనెను. ఆమె గోడపై బాబా పటము చూచి మనస్సులోనే కృతజ్ఞతలు తెలిపింది.

అసవారి జ్ఞాపకము తెచ్చుకుంది. "బాబా ఆయన భక్తిగీతములు పాడుటకు అంగీకరించారు. ఆయన మొదటి దశ "నవవిధభక్తి" అనగా 'భజన కీర్తన, చింతనల ప్రాముఖ్యతను నొక్కి వక్కాణించారు. ఆయన ఇతర విధములైన భక్తి యుక్తులకు ప్రాధాన్యత నివ్వలేదు. ఈ విధంగా చేయుటవలన మనకు వందరెట్లు ఎక్కువ ఫలితము వచ్చును. వారి ధనాగారపు తాళము చెవి వారు నాకు ఇచ్చారు. ఈ కారణమునే శ్రీసాయి సచ్చరిత్ర 3వ అధ్యాయము సూక్తి (ఓవి) 12లో వ్రాయబడినది. "ఏవరైతే నా చరిత్ర వింటారో, చక్కగా వక్కాణిస్తారో, ప్రేమ,భక్తితో ఏవిధముగానైనా పాడెదరో, వారినే నేను రక్షించెదను, ఎవరైతే నా లీలలు స్తోత్రము చేసి, స్తుతించి పాడెదరో, నా లీలలను, దైవత్వమును వర్ణించెదరో, వారి వెనుక, వారి ప్రక్కగ, చుట్టూ, అన్ని వైపుల, నా అనుగ్రహము ఉంటుంది.

శ్రీసాయి సచ్చరిత్ర 21 అధ్యాయములో అనంతరావు పటంకర్ అనే ఆయన అనేక బ్రహ్మజ్ఞాన, తత్వజ్ఞాన పుస్తకములు చదివారు, కాని మనఃశ్శాంతి పొందలేదు అనే గాథ వర్ణించబడినది. బాబా గుఱ్ఱపు లద్దెల నుండి 9 విశిష్ట వస్తువులు గ్రహించు వృత్తాంతము వర్ణించిరి. ఆ 9వస్తువులు తొమ్మిదిరకములైన భక్తి మార్గములు అందు మొదటి మూడు అనగా శ్రవణము వినడములోని రకములు: మహా ఋషుల మహత్యము, వారి అద్భుతసాధనలు, చదువుట లేక వినుట, కీర్తన (మననము చేయాలి) స్మరణము (జ్ఞప్తికి తెచ్చుకొని, భగవంతుని నామములు, ఆయన దివ్య మంగళ స్థితిని ప్రార్థించుట) అనునవి మొదటి మూడు మెట్లు. బాబాయే అసవారి యొక్క దివ్య నామ సంకీర్తనమును బాహ్యముగా అంగీకరించారు.

సూచన: శ్రీ సాయి లీల పత్రిక: సంపుటి 63, సంచికలు 8-9, నవంబరు 1984

# 45

# జనార్ధన్ గారి అతిథి

ఈ లీల జనార్ధాన్ రామచంద్ర అడ్కర్ వారిచే వచింపబడినది. ఆయన "ఆరతి సాయిబాబా"గా ప్రసిద్ధి చెందిన మాధవరావు అడ్కర్ గారి మనుమడు మరియు రామచంద్ర మాధవరావు అడ్కర్ గారి కుమారుడు వారు తన శతవత్సరోత్సవము (నూరు సంవత్సరములు జీవించినవారు, శతాయుష్కులు) అనగా 100 పుట్టినరోజు 13 ఏప్రిల్ 2014న జరుపుకొని బాబా దివనలు పొందిరి.

జూలై 1980 నుండి ఆగష్టు 1984 వరకు జనార్ధన్ రామచంద్ర అడ్కర్ ఒక బ్యాంకులో ఉన్నతాధికారి. అప్పుడాయన షివ్నికి బదిలీ అయ్యారు. షివ్ని ఒక కుగ్రామము. అది చిన్‌ఛోలీబాద్ జిల్లా మధ్యప్రదేశ్‌లో పండూర్ణా పట్టణ సమీపమున గల పల్లె.

వేరే రాష్ట్రములో, వారి స్వగృహమునుండి కొన్ని వందల మైళ్ళ దూరమునకు, అందునా జనార్ధన్ కుమారుడు సాగర్ 2 నెలల పసివాడైనప్పుడు, ఈ ఉద్యోగమునకు వెళ్ళుట జనార్ధన్ తల్లితండ్రులకు చాలా వ్యాకులత కలిగించినది. ఆరోజులలో దూరపు పల్లెలలో దూరవాణి వంటి సౌకర్యము లుండేవికావు. అప్పుడు క్షేమ సమాచారము తెలియువిధము "ఉత్తరముల ద్వారా"నే. ఉత్తరములు చాల ఎక్కువ సమయము, అనగా కొన్ని రోజులు చేరుటకు పట్టేది. ఆ పరిస్థితులలో ఆయన తల్లిదండ్రులు చాల దిగులు పడిరి.

13 అక్టోబరు 1980న జనార్ధన్‌కు కలవచ్చింది, బాబా గురించి,అందులో బాబా వారింటి మందు తన బిక్షాపాత్ర పట్టుకొని నిల్చుండెను. అప్పుడే ఆయన కుమారుడు సాగర్ ఏడ్వుసాగెను. జనార్ధన్ మేల్కొనిరి. ఉదయము వేకువ ఝాముననే ఆ కల గూర్చి భార్యకు చెప్పెను. భార్య "ఈ రోజు దసరా పండగ. మనము ఒక బ్రాహ్మణునకు భోజనము ఎందుకు పెట్టకూడదని?" ప్రశ్నించెను? జనార్ధన్‌కు ఆమె సలహా చాలా నచ్చినది. ఆయన తన ప్రక్కవారు "కిషోర్ కొండోల్కర్" ను భోజనమునకాహ్వానించదలచెను. అది విన్నంతనే కిషోర్ కొండాల్కర్" చాలా సంతోషముగా అంగీకరించి వచ్చెను. సుమారు 1 గం॥కు భోజనము ముగించి, తాంబూలము నమలుచు సోఫాలో కూర్చుండిరి.

అప్పుడు ముఖద్వారము మూసి ఉంది. కాని హటాత్తుగా ఒక తెలియని అతిథి, 60 సం॥ వయస్సుగలవాడు, తలుపు తీసుకొని గదిలోకి వచ్చాడు. అతను చాలా పొడవరి, చిన్న గడ్డము, మీసములు కలవాడు అతను తెల్లని

పంచి, చొక్కా ధరించెను. జనార్ధన్ గుర్తుపట్టలేదు. అతను గ్రామస్తునిగా, బ్యాంకు వ్యవహారము మాట్లాడుటకు వచ్చెననుకొనెను. కావున వారి సంభాషణ ఈ విధముగా సాగెను. ఇందులో వారిని అతిథిగా చూడవలెను.

జనార్ధన్: నీకు బ్యాంకు వ్యవహారములలో సహాయము కావలెనా?

అతిథి: నాకు భోజనము కావాలి

జనార్ధన్: లోపలికి వచ్చి కూర్చోండి

జనార్ధన్ వంటగదిలోకి పోయి భార్యతో అతిథికి పూర్తి భోజనము పెట్టమనెను. భార్య వెంటనే పీటవేసి అతిథికి భోజనము పెట్టెను. దసరా సమయము కావున, భార్య "బాసుంది" చేసింది. జనార్ధన్ అతిథి బాసుంది అన్నములో కలిపి తినుట చూచెను. అది కొంచెము విచిత్రము. సంతృప్తి కరమైన భోజనము తరువాత, జనార్ధన్ అతిథిని మంచముపై కూర్చుండమన్నారు. చెప్పి ఈ విధముగా భాషించెను.

జనార్ధన్: నీ పేరేమిటి?

అతిథి: నాపేరు భగవాన్ (దైవము)

జనార్ధన్: నీ ఇంటి పేరు?

అతిథి: నా ఇంటిపేరు గర్‌ఫాడే,

జనార్ధన్: ఆ ఇంటిపేరుతో అనేక కుటుంబములున్నవి. కనుక శివానీలో నీకు చాలామంది చుట్టాలు ఉండవచ్చును.

అతిథి: వారి వల్ల నాకేమి ఉపయోగము?

జనార్ధన్: మరి నా ఇంటికి ఎందుకు వచ్చావు?

అతిథి: నా మనస్సు ఇక్కడకు వెళ్ళమంది

జనార్ధన్: మరి నేను మీకు ఏమి చేయ్యాలి?

అతిథి: నాకు 12 అణాలు ఇవ్వండి చాలును.

జనార్ధన్ 12 అణాలు ఎందుకనెను? దానికి అతిథి పండూర్ణా నుండి నడచివచ్చాను, తనకు ధనమున్నచో బస్సులో ఛిన్ ఛోలిబాద్ వెళ్లెదననెను. జనార్ధన్ ఆనందముగా ఆ డబ్బులివ్వగా, అతిథి తీసుకొని వెడలెను. కాని అతను బస్సు నిలుచువైపుకు పోక గ్రామములోనికి వెళ్ళెను.

కొన్ని నెలల తరువాత జనార్ధన్ డిగార్సే బాబు (ఛింఛోలిబాద్ నివాసి) ని కలసెను. సంభాషణలో జనార్ధన్ ఆయన భగవాన్‌గర్ ఫాడే తెలుసునా అని

అడిగెను. తరువాత డిగార్సేకి తన కల గూర్చి చెప్పెను, అతిథి వచ్చి భోజన సమయములో భోజనమడుగుట చెప్పెను. డిగార్స్ ఈ కథా సరళి, చమత్కారమును విని జనార్ధన్‌తో ఆ వూరి సన్యాసిని గూర్చి చెప్పాడు. ''ఛించోలిబాద్ ఊరి చివర ఒక ఊడలమ్రి కలదు. అది చాలా పురాతనమైనది. వేళ్ళు బలముగా భూమిలో ఉండుటచే మాను గుండ్రముగా బలిష్టముగా ఉన్నది. అక్కడ చెట్టు క్రింద 5000 మంది గుఱ్ఱములపై ఉండి సునాయాసముగా నిల్చుండవచ్చును. సాయి బాబా షిర్డీలో ఉన్న సమయములో ఇక్కడ ఒక "సూఫీ" సన్యాసి ఉండెను. అతని పేరు షేక్ ఫరీద్. ఆయన మ్రి చెట్టుపై తలక్రిందుగా వ్రేలాడేవారు. ఆయన సమాధి అక్కడ ఉంది. ప్రతి సంవత్సరము ఫిబ్రవరి నెలలో "ఉర్సు" జరుగును. కాని ఆసమయములో అన్నదానము హిందూ పద్ధతిలో శాకాహారముతో జరుగును. ఆయన మహారాష్ట్రగిరాడ్ నుండి వచ్చెనందురు. నాగట్టి నమ్మకము "సాయిబాబా బిక్ష కొరకు "సూఫీ" సన్యాసిగా మీ ఇంటికి వచ్చెను.

జనార్ధన్ ఆశ్చర్యపడలేదు. బాబా ప్రపంచములో ఏమూలనైనా, తన ఎన్ను కొన్న ఏ రూపములో నైనా ప్రత్యక్షమగును.

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక సంపుటి 5, సంచిక 4, జనవరి–మార్చి 2015

# 46

# మినాల్ యొక్క కల

ఈ లీల మివావ్ వి దాల్వీ చెప్పారు. వారు పూనె నివాసి. వారి సోదరి మాధురికి తగిన వరుని వెతుకుటలో తమ తల్లిదండ్రులకు కలిగిన కష్టములు, దురవస్థలను గూర్చిన కథ యిది.

మాధురి 1980లో జన్మించినది. ఆమెకు 3 నెలల వయస్సులో తల్లిదండ్రులు షిర్డీ తీసుకువెళ్ళిరి. సమాధి మందిరములోగల పూజారి శిశువును బాబా విగ్రహము వడిలో ఉంచెను. ఆ హృదయము హత్తుకొనే చర్యతో, బాబా మాధురి వెనుకనే యుండి మధురి నుంచి చెడ్డలకు అండగా నిల్చునని తలచిరి. ఆమె తండ్రి తల్లితో "ఆమె బాబా బిడ్డ. బాబాయే ఆమె మంచి చెడ్డలు చూచెదరు. మనము దిగుల చెందవలసిన పని లేదు" అని అన్నారు.

మాధురి కళాశాలలో చదువుచున్నప్పుడు ఆమెకు తగిన వరుని చూడసాగిరి. తమ బంధువులతో, స్నేహితులతో వధువు కొరకు సంప్రదించిరి. కాని వారికి లెక్కలేనన్ని సమస్యలు వచ్చినవి. ముఖ్యమైనది ఆమె జాతకము. దాల్వీలు సంప్రదించిన ప్రతి కుటుంబము ఈ సంబంధము తిరస్కరించినది. ఈ మధ్యలో మాధురి పునేలోనే ఉపాధ్యాయురాలిగా ఉద్యోగము సంపాదించినది. తగిన వరుడు దొరకగనే మాధురి పెళ్లి తిరస్కరించినది. కారణం అతను పూనెకు చాలా దూరంలో ఉండేవాడు. తాను ఉద్యోగము మానుటకు ఇష్టపడలేదు. తగిన వరులు పూనేకు దూరములో ఉండుటవలన ఆమెను ఉద్యోగం వదలమని ఆందరూ కోరారు.

దాల్వీలు, అయిష్టముగానే ఆఖరిగా ఒక జ్యోతిష్కుని సహాయము కోరిరి. మినాల్ అన్నది "నేను జ్యోతిష్కుని సంప్రదించినప్పుడు చాలా భీతి చెందాను. నాకు జ్యోతిష్యము పైన, రాశిచక్రము, గ్రహముల కదలికలు, చర్యలపై నమ్మకములేదు. నాకు బాబాయే శరణ్యము. బాబా నాకు సహాయపడును". నాకు "సావిత్రీ భాయి టేండల్కర్‌తో శ్రీ సాయి సచ్చరిత్ర 29 అధ్యాయములో వచించిన మాటలు గుర్తుకు వస్తాయి." ఆమె కుమారుడు బాపు వైద్య పరీక్ష నీయ వలయును. కాని జ్యోతిష్కుడు అతను పరీక్ష తప్పునని చెప్పారు. అందుచే ఆ సంవత్సరము పరీక్షకు వెళ్ళలేదు. కాని బాబా ."అతనిని పరిక్ష యివ్వమనండి, తప్పక ఉత్తీర్ణుడగును. ఆ జాతకమును మడిచి ప్రక్కన పెట్టండి అంతేకాదు జ్యోతిష్కులను, హస్త సాముద్రికులను నమ్మవద్దు" అన్నారు. నేను ఈ

సంఘటనలపై తీవ్రముగ కలత చెందాను. నా తల్లితండ్రులు ఓర్పు వహించాలి. కాని మూఢనమ్మకములను, దొంగ పండితులను నమ్మరాదు.

తరువాత వచ్చిన సమస్య మాధురి జాతకము చూపకపోతే, వరుని తల్లి తండ్రులు, వధువు వారిని అనేక ప్రశ్నలు అడిగెదరు. వారు జాతకమివ్వమని నొక్కి వక్కాణించెదరు. మాధురి జాతకము చూచి "ఇది చాల భీకరముగనున్నది. అమంగళకరము. ఆమెకు కుజదోషమున్నది. కాలసర్ప యోగమున్నది. అవి వరుని తల్లిదండ్రులకు చేటు చేకూర్చును. వారికి అనారోగ్యము అనేక దుష్ఫలితములు, చివరికి మరణము ప్రసాదించు" అని అన్నారు.

చిన్నప్పటి నుండి మినాల్ బాబాను తన తాతగా తలచినది. అందుచే బాబా పటము ఎదుట నిలచి "బాబా ఇది మూడాచారమా? నీవు మాత్రమే మాధురికి తగిన సంబంధము తేగలవు. నీవు తేలేకపోతే నేను గజానన్ మహారాజ్ వద్దకు పోతాను లేక స్వామి సమర్థ వద్దకైనా అందుచే త్వరగా ఏదో ఒకటి చేయి." ఆ విధముగా బాబాను నిలతీసియు నా మోచ్ఛారణ చేయుచు నిద్రించింది.

ఆ రాత్రికలలో "మాధురి ద్వారకామయి సభామంటపము బయట ఉన్నది. అందులో ఒక స్త్రీ వీధి ఉడ్చుచుండగా, ఒడిలో పిల్ల ఏడ్చినది. మినాల్ ఆ స్త్రీతో తాను బాబాను కలసికొనుటకు లోపలకి పోదలచితిని అని అన్నది. తాను బిడ్డను తనతో తీసుకొని వెళ్ళెదనని, బాబా ఆ శిశువుతో ఆడునని చెప్పెను. ఆ స్త్రీ మినాల్‌కు పిల్ల నివ్వగా, ద్వారకామయిలోకి ప్రవేశించినది. ఆమె బాబా తన రాతిపై స్థిరముగా కూర్చుని ఆమెపై ఒక చిరునవ్వు ప్రసరించెను. మినాల్ బాబాకు చిన్న పిల్లను ఇచ్చి కోవా బిళ్ళల పెట్టెను ఇచ్చి బాబా మాధురి పెళ్ళి రోజు నిశ్చయమైంది అని అనెను. వెంటనే చిన్న పిల్ల ఏడ్పుమాని వైచెను. బాబా బడిలో తృప్తిగా పడుకొనివేలుని చప్పరించ సాగెను. ఇది చూచి బాబాతో " మీరీ పిల్లను అనేక జన్మలనుండి ఎరుగుదురుకదా, సరియేనా" అన్నది. బాబా బదులాడక పిల్లతో ఆడసాగెను. తరువాత లేచి పోయ్యి వద్దకు వెళ్ళెను. కొన్ని పాలను కాచెను. మినాల్ తృప్తిచెంది "బాబా నీ ఆరతు"లు తెలియడములే"దనెను. జవాబిచ్చుటకు మారుగా బాబా "కొంచము ఆగు మహల్సాపతి వచ్చును. జీసస్ నీవు యశోదా కృష్ణుడవు. మేరీమాత నా బైజామా అని అన్నారు.

మినాల్ ఇలా అంటారు. "అప్పుడు నేననుకున్నాను ఇది "ఆరతి"లో ఒక వాక్యము. బాబా పిల్లతో ఆడసాగెను. నేను మహల్సాపతి కొరకు నిరీక్షింపసాగితిని. అప్పుడే మా తల్లి మేల్కొల్పింది. నేను తరువాత ఏమి

జరిగెనో యని ఆతృత చెందితిని, వెంటనే కళ్ళుమూసుకొని నిద్రకు ఉపక్రమించితిని. అదృష్టవశముచే కల సాగినది. "బాబా అన్నారు" ఊది తీసుకొనిపో! బిడ్డా ఇంకను 5 జన్మలు నీవు జీవించాలి" అని ఇది విని ఒక్కసారి ఉలికిపడ్డాను. తరువాత పూర్తిగా మేల్కొన్నాను.

మినాల్ ఇందులోని ఆంతర్యము కొరకు ఆలోచింపసాగింది. అనేక ప్రశ్నలున్నవి. "బాబా నిజముగా కలలో మాదిరి ఆ రూపముననే ఉండునా? నేను బాబాకు "కోవా మిఠాయి" మాధురి పెళ్ళి నిశ్చయము కాకుండా ఎందుకిచ్చాను? ఆ కలలోని శిశువు (పిల్ల) ఎవరు? బాబా ఇంకను 5 జన్మలు జీవించుననుట అర్ధమేమి?"

ఒక సంవత్సరము తరువాత మినాల్ ముగ్ధ దివాడ్‌కర్‌ను కలిసింది. ఆమె గొప్ప బాబా భక్తురాలు. బాబాను గూర్చి చాలా వ్రాసినది. ఆమెను తన కల అర్ధమేమని అడిగెను. ముగ్ధ చెప్పారు." నీవు బాబాకు చేయు ఆధ్యాత్మిక సేవ నిష్ఫలముకాదు. ఆ పిల్ల అజ్ఞానమునకు చిహ్నము నీవు బాబాకు "ఆరతి" గురించి తెలియదని చెప్పావు పాలు జ్ఞానమునకు ఒక గుర్తు. బాబా అది నీకు ప్రసాదించారు"

ఈ మధ్యకాలములో మినాల్ కుటుంబము శ్రద్ధతో బాబాను ప్రార్ధించారు. శ్రీసాయి సచ్చరిత్ర చదివి, బాబా నామస్మరణ చేశారు. తరువాత సంవత్సరము పూనెలో పనిచేయుచున్న ఒక ఉన్నత విద్యావంతునితో వివాహమైనది అందుచే మాధురి పూనె విడచి వెళ్ళవలసిన పనిరాలేదు. పెళ్ళి వైభవముగా జరిగెను ఏ ఆటంకములు రాలేదు. ఆ విధముగా మాధురి కల నిజమైనది.

సూచన: శ్రీ సాయి సాగర్ సంపుటి 5, సంచిక 4, జనవరి-ఏప్రిల్ 2015

# 47

## కౌముధి తాత-ఋణానుబంధ భావము

తరుచు అనుకుంటాము "నేను మా పిల్లలకు, కావలసినవారికి చాలా చేశాను కాని ఇప్పుడు నాకు వారి అవసరము చాలా ఉన్నప్పుడు ఏదో సాకుతో వారు నాకు లేకుండా పోయారు" ఇదే కర్మ, చక్రబంధములోని లీల, ప్రస్తుత జీవితములో ఋణానుబంధము.

15 రోజులుగా కౌముధి చాలా జ్వరముతో ఉన్నది. ఆ జ్వరముతో బాగా క్షీణించినది. బాగా ఎక్కువగా నీరసపడి, మంచము నుండి లేవలేని పరిస్థితికి వచ్చినది. 10 గం॥ సమయములో ఉదయము కౌముది తన తమ్ముని రాకకై చూస్తున్నది. చందు, తమ్ముడు, ఒక వైద్యుడు, తన వారిలో ఆమె పెద్ద, ఆమెకు ఇద్దరు తమ్ములు, ఇద్దరు చెళ్ళెళ్ళు.

కౌముది ప్రక్కపై ముడుచుకొని ఉన్నది. తను జీవితములో చేసిన త్యాగములు సినిమా వలె ముందు కదలాడుచున్నవి. తన తల్లి చనిపోయినప్పుడు ఆమెకు 15 సం॥ మాత్రమే. తరువాత 2 నెలలకు తండ్రి గతించెను. మిగిలిన పిల్లలను చూచు బాధ్యత ఆమెపై పడినది. తరువాత 20 సం॥ జీవితము భారముగా, అగమ్య గోచరము అయినది. కాని కౌముది ఆ ఒడుదుడుకులు చిరునవ్వుతో ఎదుర్కొంది. 19 సం॥ వయస్సులో ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా ఉద్యోగములో చేరింది. ప్రతి ఉదయము 5 గం॥ లేచి, అందరికి భోజనము వండి, కళాశాలకు వెళ్ళి తన ఉన్నత పట్టా (మాష్టరు డిగ్రీ) పొందినది. కళాశాల తరువాత ఇంటికి వచ్చి తన వారికి భోజనము పెట్టి తను ఇంత తిని పాఠశాలకు గరువుగా వెళ్ళేది. సాయంత్రము 6 గం॥ వచ్చి రాత్రి భోజనము తయారు చేసేది. వారి చదువులను పరిశీలించుచు, తన తరగతి పిల్లల బోధన సరియైన చివరగా రాత్రి 11 గం॥ ప్రక్కపై శయనించేది. ఆవిధంగా, చాలీచాలని జీతంతో కౌముది, అంత సులువైన పని కాకపోయినా సరియైన తిండిపెట్టి తనవారిని చదివించేది. తన చెళ్ళెళ్ళు సుష్మ, ప్రతిమలు విద్యావంతులైరి. కళాశాల పట్టాలు పొందిరి. వారికి తగిన సంబంధములు చూసి స్థిరపరిచింది. వారికి పురుడు పుణ్యములు చూసింది. ప్రసవమునకగు వైద్యపు ఖర్చులు భరించినది. కౌముది తన తమ్ములు చందు, నందులు చాల తెలివైన వారని గ్రహించి కష్టపడి చదవమని ప్రోత్సహించినది. కనుక చందు వైద్య కళాశాల నుండి పట్టభద్రుడయ్యాడు. ఒక గొప్ప వైద్యాలయములో వైద్యుడు. నందు ఇంజనీరుగా ముంబయిలో

ఒక బహుళ దేశ సంస్థలో పనియుచుండెను.

తనకు అస్వస్థతగా నున్నప్పుడు, తనవారందరకు తెలిపి, వారు తనను చూచుటకు పరుగుపరుగున వచ్చెదరనుకొన్నది. కాని దానికి విరుద్ధముగా జరిగెను. నందు తన బావమరిది గృహప్రవేశమునకు ఔరంగాబాదు వెళ్ళి రాలేకపోయేను. సుష్మ, తన ఆడపడుచుకు ఉదయపు అస్వస్థత వలన రాలేనని కబురుపంపెను. పత్రిమ తన కుటుంబముతో ఢిల్లీ వెళ్ళుచురాలేనన్నది. అందరు తామెంత విచారించుచున్నారో తెలుపుచు వ్రాసిరి. మిగినది చందు, "అతను వైద్యుడు, ప్రజాసేవలోను ఉన్నవాడు. తప్పక అక్కను చూడవచ్చును. చివరగా చందు నుండి ఉత్తరం వచ్చినది. తెరవగనే అతను రాడని అనుకొన్నది. ఉత్తరము తెరచి చదివినది. అతని స్నేహితునకు పెద్ద శస్త్రచికిత్స కారణమున తనకు వచ్చుటకు కుదరదని వ్రాసెను. ఏమైన ఒక సేవకురాలిని వినియోగించుకొనిన, తాను ధనము పంపుదునని వ్రాసెను. చందు ఉత్తరమొక ఆఖరి గడ్డిపరక. కళ్ళ నుండి ధారాపాతముగ కన్నీరు వర్షించగా తాను ఓదార్పు లేకుండా దుఃఖించినది "ఒక సేవకురాలు తన రక్తసంబంధీకులు తమ్ముడు, చెల్లెళ్లవలె సేవ చేయునా? నేను సేవకురాలిని పెట్టుకొనుచో, నా అస్వస్థత గూర్చి వారికి తెలుపుదునా! ఇప్పుడు తెలియుచున్నది ఎవరికివారు తమ కాళ్ళపై నిలబడవలెనని, కావలసినప్పుడు, వాళ్ళకి ఏ పనులు కావలసిన చేసితిని. నాకు తెలివి తేటలు, మంచి లక్షణములు ఉన్నను వివాహము చేసికోలేదు. కాని ఏమైనది? నాకేమి వచ్చినది. బంధువులన్నది పేరుకే, వారేమి చేయరు. ఇది నాకు ఈ రోజు తెలిసినది." కౌముది హృదయము నిండుగా ఏడ్చి మంచము మీద పడుకొంది బలవంతముగా.

అప్పుడే తలుపుపై తట్టిన శబ్దము. వ్యధగా కౌముది అనుకొన్నది. "ఇప్పుడు ఎవరు నన్ను కష్టపెట్టడానికి వచ్చారు?" ఎలాగో తలుపు తీసింది. ఒక వృద్ధుడు చిరిగిన తెల్లని "కఫ్నీ"తో ఎదుట నిల్చునెను. అయిష్టముగానే లోపలికి రమ్మని పిలిచినది. ముసలివాడు లోనికి వచ్చి వెనుక తలుపు వేసెను. మృదువుగా చెయ్యి పట్టుకొని మంచము వైపుకు నడిపించెను. అతని మెత్తని స్పర్శ తన జీవితమునే మార్చునన్నట్లనిపించెను ఆమె ఆ చేయిని తీసుకోకూడదనుకొనెను. దయార్ద్ర హృదయముతో, ప్రేమతో ఆమె చేతిపై నిమిరి, అతి మెల్లగా చెప్పసాగెను. "ఓ బిడ్డా! నాకు ఆకలిగా ఉన్నది మీ శాంతాబాయి చక్కని మెత్తని అన్నము వండినది నాకు ఒక పళ్ళెములో ఆ అన్నము నిమ్మకాయ ఊరగాయతో ఇమ్ము".

కౌముది ఆశ్చర్యపడినది. నా సేవకురాలు అన్నము వండినది అని ఇతనికెట్లు

తెలియును? ఏమైనా ఒక పళ్ళెమునిండా అన్నము వడ్డించి అతనికిచ్చి "ఓ తాతా! నీకు చాలా ఆకలిగా ఉన్నది కాని ఈ రోజు నీకు పెట్టుటకు ఏమిలేదు. జ్వరము వలన నాకు వంట్లో శక్తి లేదు నేను ఏమి చేయగలను".

అతను ఈ విధంగా అన్నారు "కౌముది. బాధపడకు ఈ రోజు వరి అన్నం తినదలచాను. నేను ఆనందముగా భుజించెదను" అతను కూర్చుని తృప్తిగా భుజించెను. "తల్లీ! ఇంకను కొలదిగా అన్నము మిగిలినది. అది కూడ పెట్టి త్రాగుటకు ఒక గ్లాసునీరు తెమ్మనెను. కౌముది వెంటనే వంటగదిలోనికి పోయి, మిగిలిన అన్నము ఒక లోటా నీరు తెచ్చిచ్చింది. అతను కొంతనీరు ఒక కప్పులో ఉంచి త్వరగా మిగిలిన అన్నము తినివేసెను. నీరు త్రాగెను. కౌముది ప్రక్కన కూర్చుండి మెల్లగ వీపు నిమిరెను. అతను ఒక పొట్లాము నుండి కొంత ఊదిని తీసి ఆ కప్పు నీటిలో వేసి, కౌముదికి ఇచ్చి "బిడ్డా! ఈ నీరు త్రాగు . నీ జ్వరము శరీరము నుండి పోవును. దిగులు చెంద"కనెను.

కౌముది రెండవ ఆలోచన చేయక దానిని త్రాగెను. ఆ ముదుసలి మనసారా నవ్వ సాగెను ఆమె నీరు త్రాగుటచూచుచు. ఆమె చెక్కిలి నిమిరి "బిడ్డా! ఇది మన మొదటి కలయికకాదు. నీ చిన్నప్పటి నుండి నేనెరుగుదు. సంవత్సరముల పూర్వము నీ తల్లితండ్రులు తమ పిల్లలతో నన్ను కలయుటకు వచ్చిరి. అప్పుడే నీ తల్లి పిల్లల సంరక్షణ నాకు అప్పచెప్పినది. తరువాత నీ తల్లి దండ్రులు గతించిరి. నీవు ఒక బాధ్యతాయుత దక్షత కలిగిన యువతిగా పెరిగావు చదువు నేర్చితివి. ఉద్యోగినిగా మారావు. అదే సమయములో నీ ఇతర పిల్లల బాధ్యత తీసుకొంటవి. వారందరికి ఉన్నత విద్య గరిపితివి. ఇద్దరు సోదరీలకు వివాహముచేసితివి నీ పేరుకు తగినట్లు (కౌముది అనగా చల్లని వెన్నెల) నీవు చల్లగా, హుందాగా, సంరక్షకురాలిగా, ఒక వెన్నెలలాగా నీ సోదర సౌదరీమణులను, చుట్టు ఉన్న వారిని చూచావు. దానినంతా నేను దూరము నుండియే గమనిస్తున్నాను. నీ తల్లికి వాగ్దానము చేసినట్లుగా మిమ్ములను కాపాడుచుంటిని. ఆఖరుకి నీ వారందరు గొప్పగా విజయము సాధించి నీకు దూరముగా వెళ్ళిపోయారు. ఇప్పుడు నీవు వంటరి దానివి. అందుచే నాకు నీ నుండి దూరమగుట ఎట్లు? నీవు ఒంటరివై అందరిని విడువబడినట్లగా జరిగిన నా వల్ల ఉపయోగమేమి? అందుకే నేనుగా నిన్ను కలియుటకు వచ్చాను. ఇంక నీకు చింతవద్దు. నీ క్రితం జన్మలో వారందరు నాకు సేవ చేశారు. ఈ జన్మలో వారి ఋణం సేవచేసి తీర్చుకొనినావు. ఇంక నీవు స్వేచ్ఛా జీవివి. అందుచేత "నేను వారి కెంతయో చేసితినని, వారు నన్ను మరిచారని

అనుకోవద్దు. బాధపడవద్దు. నేను ఇది చేశా, అది చేశా అను అహంకారము వద్దు. నీవు నీ వారికి కరుణ ప్రేమతో కూడిన పనులతో నీ పూర్వజన్మలో ఒక ప్రత్యేకవ్యక్తికి సేవ చేశావు. ఆయనే "సదానంద రానడే" ఆయన నీ వద్దకు తనకు తానుగా వచ్చును. తన పేరుకు తగినట్లు ఆయన పూర్తిగా సుఖశాంతులుగల ఆనందమయజీవి. ఆయనే నీకు తగిన వాడు నిన్ను సౌఖ్యవంతురాలిగా చేయును. నీవు ఏవిధమైన దానిని కోరవద్దు. కాని ఆయనను తిరస్కరించ వద్దు. నేను చెపుతున్నా, భరోసా ఇస్తున్నాను ఆయనను స్వీకరించు వివాహము చేసుకో. నా మాటలు వ్యర్థము కావు, నేను చెప్పిన దానిలో పూర్తి నమ్మకమునుంచు. ఈ రోజు నాకు వరి అన్నము పెట్టావు తరువాత 5 రోజులు అన్నము తినకు. ద్రవ పదార్ధములు అనగా వేడి తేనీరు, వేడి నీరు, మజ్జిగ, వంటివి తీసుకో. ఒక పొట్లము "ఊది" ఇచ్చెదను. నీటిలో కలిపి నుదురుకు పట్టు వేసుకో. కొంత నీటిలో కలిపి త్రాగు". అని అన్నారు.

ఆ తాత తన 5 వేళ్ళను "ఊది" పొట్లము పై ఉంచి కౌముది నుదుట వ్రాసెను. తురువాత వీపుపై మృదువుగా తడిమి వెళ్ళుటకు లేచెను. వెళ్ళుటకు ముందు "కౌముది, నేను వెళ్ళవలెను. నీకు కొద్ది రోజులలో స్వస్థత చేకూరును. నీవు జీవితములో తృప్తిగా, సౌఖ్యముగా ఉండెదవు. నాకు ఏదైనా కావలసినా, నాతో సంభాషించదలచినా నన్ను పేరుతో పిలు, నేను నీ ప్రక్కన ఉందును". తాత ద్వారము వద్దకు చేరగానే కౌముది అన్నది. "నిన్ను ఏ పేరుతో పిలువ వలెను?" తాత నవ్వి, తన చేతితో కొన్ని "బొగడ పువ్వులను" పూవులను తీసుకొని ఆమె వైపు విసరెను. తరువాత మాయమైపోయెను. తరువాత కౌముది ఆతృతతో చూడగా ఆపువ్వులు "సాయిబాబా" అను రూపములోకి వచ్చినవి. గదిఅంతయు దివ్య కాంతితో సుగంధముతో నిండిపోయెను.

ఆనంద భాష్పములతో తన తాత పేరు కేసి చూస్తు "ఎంత అదృష్టంతురాలిని. నేనెప్పుడు నాకై పార్ధించలేదు. నేను నీ భక్తురాలిని కాదు. ఐనా నాకు సహాయము చేయుటకు వచ్చితివి. నేనెప్పుడు అహంకారము చూపను. నా జీవిత భాగస్వామని, నీవు గుర్తించిన వారికై వేచెదను. ఆయనను నా జీవితములోనికి ఆహ్వానించెదను. ఈక్షణము నుండి నా హృదయ సింహాసమునపై నిన్ను నిలిపెదను. నిన్నే ఎప్పుడుతలచుదును. నీ నామస్మరణము చేయుదును. ఇప్పుడే నేను భౌతికముగాను, ఆధ్యాత్మికముగాను పూర్తిగా నివారణ పొందాను"

సూచన: ఉషా.పి.అధికారి వచనములు: శ్రీ సాయి లీల పత్రిక: సంపుటి 59, సంచిక 2, డిసెంబరు 1980

# 48

## బాబావారు శాంతారాంకు శారీరకముగాను, ఆధ్యాత్మికము గాను  సహాయము చేసిన విధానము

శాంతరాం.ఎ.నాయక్, మడ్కై, పొండాజిల్లా, గోవాలో జన్మించిరి. ఆయన తండ్రి రైతు. తన విద్యాభ్యాసము పూర్తికాగానే ప్రభుత్వ ఉద్యోగము వచ్చెను. త్వరలో అధికారి హెూదా పొందెను. దురదృష్టవశమున ఆతని కుడి చేయికి గాయమైంది. శాంతారాం అనేక వైద్యులకు చూపించి, ఆ నిపుణుల సలహామేరకు అనేక వైద్యములు చేయించుకొనినను ఫలితము రాలేదు. ఆఖరుగా ముంబయి వెళ్ళి, తన చేయికి వైద్యము చేయింపదలచెను. అప్పుడు గోవా భారతదేశ ప్రాంతము కాదు. కనుక భారతదేశములో ప్రవేశమునకు "వీసా" కావలెను. అనేక ప్రయత్నములు చేసినను "వీసా" దొరకలేదు. కనుక భారతదేశములో చట్ట విరుద్ధముగా ప్రవేశింపగోరెను. శాంతారాం ఒక చిన్న పడవ ఎక్కి కార్వర్ చేరి, అక్కడ నుండి ముంబయి వెళ్ళాడు. సముద్రయానములో చాల కష్టములపాలై బాబా దయ వలన ఏదోవిధముగ ముంబయి చేరెను. ముంబయిలోని బైకుల్లాలో ఒక క్రైస్తవ స్నేహితుని వద్ద బస చేయగా, ఆ స్నేహితుడు మంచి శస్త్రవైద్యునికి చూపెను. ఆ వైద్యుడు అతని చేయి తీసివేయవలెననెను. శాంతారాం చాల మధనపడెను. ఏమిచేయవలయునో తోచలేదు. చాల దుఃఖములో శయ్యపై పరుండి, ఇటు అటు తిరగసాగెను.

ఆఖరున నిద్రించగా బాబా కలలో కనపడి "వెంటనే షిర్డీకి రమ్మనెను. మరుసటిరోజు షిర్డీకి బయలుదేరెను, కాని ఎట్లు పోవలెనో తెలియదు. కొంత మంది స్నేహితులను సంప్రదించి, దాదర్‌పోయి, 18 ఆగష్టు 1957 మధ్యాహ్నం 3 గం॥ షిర్డీకి రైలెక్కెను. మరుసటి దినము రాత్రి 2 గం॥కు కోపర్‌గాం చేరెను. అక్కడ దిగినది తనొక్కడే. కొందరు ప్రయాణీకులు ప్లాట్‌ఫారముపై నిద్రించుచుండిరి. మొదటి సారి షిర్డీ వెళ్ళుచున్నందున శాంతారాం చాల భయ పడెను. ఎలా చేరాలో తెలియదు, ఏమి చేయాలో తోచలేదు. తికమక పడి శాంతారాం ఒక స్థంభము వద్దకు చేరి బాబాను సహాయమునకు ప్రార్థించెను. ఆ సమయములో ఒక ముసలివాడు టాంగా తో వచ్చి అతని ముందు ఆగెను. హిందీబాషలో" నువ్వు షిర్డీ వెళ్ళుచున్నావుకదా? రమ్ము, కూర్చో. ఇక వెళ్ళెద" మనెను. దారి నిర్మానుష్యము, శాంతారాం భయపడెను. కాని 5 ని॥లో షిర్డీ చేరిరి. ఆ ముదుసలి టాంగాను ఆపి, గుడి శిఖరమువైపు చూచుచు శాంతారాంకు దారి చూపెను. శాంతారాం బాడుగ ఎంతని అడిగెను.

బదులు చెప్పక, తన చేతి 2 వేళ్ళను 'V' ఆకారములో చూపెను. శాంతరాం అతనికి 2 రూకలు ఇచ్చెను. శాంతారాం తన సంచిని తీసుకొని చూచులోపల ఆముదుసలి టాంగాతో సహా మాయమయ్యెను.

ఆశ్చర్యముతో శాంతారాం గుడి వైపు నడిచాడు. అనేక ప్రశ్నలు మనస్సులో మెదిలినవి. టాంగాను 10 మైళ్ళు దూరమును 5 ని॥ నడుపుట సాధ్యమా? ఆయన ఎందుకు 2 రూపాయలు కోరెను? ఆరోజులలో అది చాలా ఎక్కువ. ఆ ముదుసలి టాంగాతో సహా ఎట్లు మాయమయ్యెను. కాని బాబాతో ఇవన్ని సాధ్యము. శ్రీ సాయి చరిత్ర 33 అధ్యాయములో "జామ్నేర్ మహిమ" వర్ణింపబడినది. అందు బాబా టాంగా తోలు వాని వలె వచ్చి రాంగిర్ బువాను, జామ్‌నగర్ కు తీసుకొని పోయి, అక్కడ వదలి మాయమగును.

శాంతరాం సమాధి మందిరమునకు వెళ్ళాడు. అక్కడ తలుపులు మూసి ఉన్నవి. తెరచువరకు నిరీక్షించెను. అంతలో కునుకుతీయగా అందుకలలో ఆతనికి పాత రోజులలో షిర్డీలో గల దృశ్యములు చూచాడు. మేల్కొని "కాకడ ఆరతి'ని చూచి, బాబాకు పుష్పములు సమర్పించాడు. బాబాను తన పై దయ చూపమని తన చేయి తీసి వేయకుండ కాపాడుమని వేడుకొన్నాడు. తరువాత ముంబయి చేరెను. 2 రోజుల తరువాత శాంతారాం, స్నేహితుడు వారి వైద్యునివద్దకు వెళ్ళారు. అక్కడ వైద్యుడు శాంతారాం చేయి తీసివేయవలసిన అవసరము లేదని కాని ఒక పెద్ద శస్త్ర చికిత్స చేయవలెనని చెప్పెను. దాని ఫలితముగా ఆ చేతితో వ్రాయుటకు వీలగుననెను. చాలా ఆలోచన చేసి శాంతారాం అంగీకరించగా శస్త్ర చికిత్స జరిగెను. అది విజయవంతమై 2 నెలల తరువాత కట్లు విప్పిరి. వైద్యుడు ఒక కాగితము, కలము ఇచ్చి వ్రాయమనగా "సాయిబాబా" అని మొదట వ్రాసెను. అప్పుడు శాంతారాం మనస్సు ప్రేమ, సంతోషములతో నిండెను. వైద్యము పూర్తి కాగానే గోవాపోయి ఉద్యోగములో చేరాడు.

మదుసలి తన టాంగాతో మాయమగు సంఘటన శాంతారాం మనసులో మాటిమాటికి తిరుగ సాగెను.రోజు రోజుకి బాబాపై గురి ఎక్కువకాగా శాంతారాం బాబా పేరు భక్తి శ్రద్ధలతో పాడసాగెను. బాబా నామస్మరణతో మనశ్శాంతి, ఓదార్పు పొందసాగెను. ఇప్పుడతనికి భక్తి మార్గమునకు త్రోవ దొరికినది శాంతారాం అనేక భక్తి, ఆధ్యాత్మిక గ్రంథములను పఠింపసాగెను. అతను కీర్తనలు, ప్రవచనములకు వెళ్ళసాగెను. అతని ప్రతి అడుగు ఆధ్యాత్మిక త్రోవలోనే ఉన్నది. మరి యొక రాత్రి షిర్డీలోని పాత సన్నివేశములు కలలో కనపడినవి. తరువాతి రోజుకూడా అదే కలవచ్చెను.

శాంతారాం మరల షిర్డీకి వెళ్ళదలచెను. ముంబయి వచ్చి కోపర్‌గాంకు రైలులో వెళ్ళి రాత్రి 2 గంటలకు చేరెను. మరల అతనికి ముసలివాడు, టాంగా, గుర్తురాసాగెను. శాంతారాంకు ఒక మిశ్రమ భావములు కలిగినవి. బాబా తన వద్దకు "టాంగావాలా" గా వచ్చుట ఆనందదాయకము, బాబాను గుర్తింపకుండుట, ఆయనకు పాదాభివందనము చేయకపోవుట విచారకరమైన విషయము.

ఇంటికి తిరిగి వచ్చిన తరువాత శాంతారాం లెక్కలేనన్ని తీర్థయాత్రలు చేసాడు. అనేక పుణ్యస్థలములకు వెళ్ళెను. అతను అనేక ఆధ్యాత్మిక గ్రంథములను మత పరమైన పుస్తకములను పఠించెను. చాలా కాలము శాంతారాం మనస్థిమితములేక ఒక కల్లోలస్థితిలో నుండి ఒక దేవుని వద్ద నుండి మరొక దైవము వైపు వెళ్లసాగాడు. అతనికి ఒక దైవము పై గురి కేంద్రీకృతము కాలేదు. అప్పుడు బాబా కలలో కనిపించి "అరే నీవు ఒక అడవి నుండి మరొక అడవికి ఏల పోవుచున్నావు? ఎందుకిన్ని గ్రంథములు చదువుచున్నావు? అనేక గ్రంథములు చదువ వద్ద" నెను.

అప్పటి నుండి శాంతారాం ఇక్కడకు అక్కడకు తిరుగుట మాని పుస్తక పఠనము తగ్గించెను. అతను బాబా ఉపదేశములను అనుసరించుచు, ఇంటి వద్దనే ఉండి బాబా మానస పూజ అనగా బాబాను మానసికముగా, విధియుక్తముగా భక్తులు చేయునట్లు చేయసాగెను. అనేక మార్లు బాబా దర్శనము, ఇతర అనుభవములు కలిగాయి. తరువాత లీలలో శాంతారాంకి కలిగిన మిగిలిన అనుభవములు తెలుసుకొందాము.

సూచన: ప్రసాద్ సంపుటి 33 సంచిక 9 ఆగష్టు 1979

# 49

# మడ్కైలో బాబావారి గుడి కట్టిన విధము

వెనకటి లీలలో ఉదహరించినట్లు, శాంతారాం.ఎ.నాయక్ పొండా జిల్లా, గోవా లోని మడ్కై నివాసి. అక్కడ ఆయన బాబాకు ఒక చిన్న గుడి నిర్మించారు.

అది ఏ విధంగా జరిగెనో ఇక్కడ వివరించెదను.

ఒక ఉదయం వేకువ ఝామున ఆయనకు ఒక నిర్మాణములో ఉన్న గుడి కలలోకి వచ్చెను. అందులో ఆయన పూజారి వలె బాబా విగ్రహము ముందు కూర్చుని అన్ని రకముల అర్చనలు చేయుచుండెను. తరువాత రోజు కూడ అదే కల కాని విగ్రహమునకు బదులు బాబా యే అక్కడ నిల్చుని ఉండెను, శాంతారాం బాబా ముందుండెను. బాబా శాంతారాంను అత్యంత దయతో చూచుచుండెను. అప్పుడు శాంతారాం బాబాను కొలుచుచు, "బాబా నీకై ఈ గుడి కడుతున్నాను నేను ఆర్థిక సహాయమునకు జనులను భిక్ష మడుగకుండా చేయుము". అప్పటి నుండి శాంతారాం తన జీతము నుండి కొంత సొమ్ము దాచసాగెను.

తరువాత కొంతకాలమునకు మరల శాంతారాం గుడి కట్టుచున్నట్లు కలగనెను. అందు శాంతారాం కూలీలకు సహాయము చేయుచున్నట్లు కలగనెను. ఆ కలతో ఉత్తేజుడై కలలో కనపడిన ప్రదేశము వెతుకుటకై వెళ్ళాడు. ఆశ్చర్యకరముగ, మడ్కిలో అటువంటి ప్రదేశమును కనుగొన్నాడు. అది తాను పుట్టిన చోటుయే. తక్షణమే శాంతారాం ఆ భూమి 'ప్లాటు'ను గూర్చి విచారించి, దాని హక్కుదారుని తనకు అమ్మమని కోరెను. ఆ హక్కుదారు అంగీకరించగనే ఆ ప్రదేశము తన స్వాధీనములోనికి తీసుకొన్నాడు.

తరువాత అతను మరియొక స్వప్నమును ఆ గుడి గురించి కనెను. ఈ సారి ఒక వాస్తు శిల్పిని కలిసి తాను కలలో చూచిన గుడిని గుర్చి తెలిపి తగిన "ప్లాను" గీయమన్నాడు. ఆప్లాను లభించిన తరువాత షిర్డీ వెళ్ళి బాబా సమాధిపై ఉంచి బాబాను ఇట్లు ప్రార్థించెను. "బాబా నీ నుండి ఏ సంకోచములేక ఏదైనా అర్థించవచ్చు. కనుక నేను గుడి కట్టుట ప్రారంభించిన తరువాత, నా చేతి డబ్బు ఖర్చు కాకుండా ఇతరులను బిక్ష మడుగకుండ, జనులు నాకు విరాళము లిచ్చునట్లు చేయి." ఇట్లు వేడుకొని ఇంటికి తిరిగివచ్చెను.

22 జనవరి 1976లో గుడి పని ప్రారంభించెను, కలలో 8 జూలై 1978లో బాబా ప్రత్యక్షమై ఇకపై ఒకరికే బానిసకమ్ము అని అన్నారు. మొదట శాంతారాంకు బాబా మాటలు అర్థము కాలేదు. చివరగా బాబా తనను

ఆయననే కొలువమని సేవ చేయమని కోరుచున్నారని గ్రహించెను. కాని తాను 45 సం॥ వయస్సులో ఉన్నానని, తను 22 సం॥లే ఉద్యోగము చెసెను కావున ఫించను రాదని, కనుక తాను ఉద్యోగవిరమణ చేయుట కుదరదని తెలుసుకొనెను. విరమణ చేసిన ఫింఛను రాదు. కాని సెప్టెంబరు '78లో 20 సం॥ ఉద్యోగములో ఉన్నను పింఛను అర్హత వచ్చునను కొత్త ప్రభుత్వ ఉత్తర్వు వచ్చెను. అతను చాల సంతసించి వెంటనే పదవీ విరమణ చేసాడు.

జనవరి 1979 లో దేవాలయము పూర్తి అయ్యింది. ఒక చిన్న విగ్రహము, పాదుకలు ప్రతిష్ఠింపబడ్డాయి. ఇది జరిగిన తరువాత శాంతారాం తన యావత్తు సమయమును గుడిలోని ఆరాధనలు చేయుటకు వెచ్చించెను. పుజలకు ఈ విధముగ బాబా అతనిని దీవించి అతని గుడి నిర్మించుట అను కోరికను సఫలము చేసారు.

సూచన: ప్రసాద్: సంపుటము 33 సంచిక 9, ఆగస్టు 1979.

# 50

## రాంబహూకు బాబావారిచ్చిన ఋజువు

1954 ప్రాంతమున, పూనా భక్తుడు రామ్ బహు కాకడే పొత్తి కడుపు నొప్పితో భాధపడుచుండెను. ఆయన వైద్యుడు. అది పార్శ్వశూలగా నిర్ణయించి కొని "ఆంటి బయాటిక్సు" మరియు పడకపై పూర్తి విశ్రాంతిని సూచించెను. రాంబహు స్వామి సమర్ధ మరియు శ్రీ సాయిబాబా భక్తుడు. ఒక మధ్యాహ్నము ప్రక్కపై పడుకొని తాను ముడి వస్తువులు తన ఆహారమని అనుకొనసాగెను. ఆయన ఆలోచన "మన ఉదరములోని ఆహారమే మన మనస్సును శరీరమును ప్రభావితం చేస్తుంది. అందుచే మనకు మన ఆహారము ఎక్కడనుండి వచ్చునో, ఎక్కడ నుండి మనము కొనెదమో తెలియవలయును. అంతేకాకుండ దానిని ఇంటికి ఎటుల తెచ్చెదమో, ఎవరు తెచ్చెదరో కూడ ముఖ్యము. ఎవరు ఆహారము తయారు చేయుదురో, వారు ఏ విధముగా చేయుదురో అను విషయముపై శ్రద్ధ వహించవలెను. మన శారీరిక మానసిక ఆరోగ్యము, మనము తీసుకొను ఆహారముపై ఉండునుకావున పై విషయములన్నిటిని మన మాలోచించవలెను.

రామ్‌బహు ఈ విధమైన ఆలోచనలతో సతమతమగుచుండగా, బాబా దర్శనమిచ్చి, "అరె నీ ఆహారపు వస్తువులను నారాయణ్ దగ్గర తీసుకో" అని చెప్పి అదృశ్యమయ్యేను. ఆ నారాయణ దుకాణము అతని ఇంటి సమీపమున ఉన్నది. కనుక రామ్‌బహు, బాబా సూచించిన రీతిలో ఆ దుకాణము నుండి సరుకులు తెప్పించ సాగెను. అతను స్వస్థత చేకురి, తన ఆరోగ్యము తిరిగి పొందసాగెను.

రామ్‌బహు ఉదయము వేకువనే లేచి ప్రార్ధనలో తన సమయము గడుపు చుండెడివాడు. 1960 ఒక అద్భుత ఘటన జరిగెను. ఉదయము 4 గం॥ సమయములో దైవధ్యానములో నుండగా స్వామి సమర్థ పవిత్ర దర్శనము జరిగింది. అతను తాను చూచునది నమ్మలేకపోయెను. ఇదికలయా అని ఆశ్చర్యపోయెను. మెలుకువలో ఉన్నప్పుడాయను సందేహముతో తనను తాను గిచ్చుకొనసాగెను. అప్పుడు స్వామి సమర్థ రాంబహుతో మాట్లాడసాగెను. ఐనను నమ్మలేకపోయెను ఆ నిమిషములో బాబా కనిపించి "అరే! నీకింకను సందేహమా? ఈయన స్వామి సమర్థయే! అనెను. రాంబహు బదులుగా "బాబా ఈ అనుభవమునకు ఋజువు కావాలి లేకున్న నెనెట్లు నమ్ముదు"ననెను. దానికి బాబా "నీకు ఋజువు కావాలా? ఈ ఉదయము నీకు "బాసుంది" ఇస్తాను. అప్పుడు నమ్మెదవు అని అన్నారు. దానికి రాంబహు తనకు తగిన

ఆధారము దొరికిన, తన ప్రార్ధనా (ధ్యాన) స్థితి నుండి బయటకు వచ్చెదనని బదులిచ్చెను.

ప్రతి ఉదయము 8 గం॥కు మారుతీ మందిరమును దర్శించేవాడు. ఆ రోజు మందిరములో ప్రవేశించగానే, ఒక తెలియని వ్యక్తి, నేను ప్రసాదమిచ్చుటకు "బాసుంది" తయారు చేశా, అది నీకు ఇచ్చెదను, కారణం మొదటి ప్రసాదము ఒక పుణ్యాత్మునికి ఇవ్వదలచి, నిన్ను గుర్తించాను. ఈ వెండి గిన్నెలో ఆ ప్రసాదమున్నది. స్వీకరించమనెను. రాంబహు ఆ వ్యక్తిని గుర్తించలేదు కాని "నేను అనేక మంది వ్యక్తులతో మాట్లాడుదును. అందులో ఒకరు అని "అనుకొనెను.

బాసుంది స్వీకరించి రుచిచూడగా అది బహుచక్కని, తియ్యటిది. అటువంటి బాసుంది ఇంతవరకు రుచి చూడలేదు. రాంబాహు మారుతి విగ్రహమునకు మోకరిల్లి ప్రదక్షణ చేయసాగెను. అప్పుడే అతనికి బాబా మాటలు గుర్తు వచ్చెను. ఆ గుర్తు తెలియని వ్యక్తియే బాబా, తనకు ఋజువు చూపెదననెను. వెంటనే ఆ వ్యక్తి కొఱకు గుడి నుండి పరిగెత్తెను, కాని ఆ మనిషి కనిపించలేదు.

సూచన: ప్రసాద్ సంపుటి 33, సంచిక 9, ఆగష్టు 1979

# 51

# చారుశీలను బాబా సందర్శించుట

చారుశీల వరడ్‌కర్ బాబా భక్తురాలు, సాధు సన్యాసులనగా చాల గౌరవము పూజ్యభావము. ఒకసారి ఆమెకు తెలిసినది ఒక గొప్ప సాధువు, ఆమె ఇంటి దగ్గర ఆశ్రమమునకు వచ్చునని. ఆతృతగా ఆమె సోదరికి విషయము తెలిపి, ఆ ఇద్దరు ఆ సాధువును దర్శించుటకు వెళ్ళ నిశ్చయించిరి. చారుశీల తన ఇంటి పనులను ముగించుకొని, వెళ్ళుటకు సిద్దమైంది. ఆమె ఎంత సేపు వేచియుండినను, సోదరి రాలేదు. ఆమె తన సోదరి ఇంటికి వెళ్ళిచూడగా, ఆమె చాలా సమయము ముందే వెళ్ళినట్లుగ చెప్పారు. చారుశీల చాల చెప్పారు నిరాశ చెంది దుఃఖపడెను. ఆమె ఇంటికి వచ్చి బాబాపటము ముందు కూర్చుని ఏడ్వ సాగెను. “బాబా! ఆమె నన్ను తీసుకువెళ్ళెదనని చెప్పి వాగ్దానము చేసి, తనుగా వెళ్ళిపోయినది. తన మాట నిలుపుకోలేదు. నాకు ఆ సాధువును దర్శింపవలెనని కోరిక “నేను దగాపడితినని అనుకోక తప్పదు” అని అనుకొనుచు నిద్రించినది, నిద్రలో ఒక అద్భుత కల కన్నది.

ఆ కలలో ఆమె ఒక చక్కని అందమైన ఆశ్రమము చూచింది. చారులత అక్కడ ఒక మూల నిల్చొని ఉంది. అందు సాయిబాబా, జనము నుండి తీసుకొనుచు ఆమె వైపు రాసాగెను. ఆయన వచ్చి ఎదుట నిలువగా, చారులత మోకరిల్లి, పాదములు గట్టిగా పట్టుకొనెను. ఆమె కన్నీరు కార్చెను, అది ఆనందము భక్తితోను, లేచినుంచుని చేతులు జోడించెను. బాబా ఆమె తలపై చేతులుంచి “ఇప్పుడు సంతృప్తి చెందితివా” అని అన్నారు. చారులత మేల్కొంది. ఇప్పుడామె పరమానందముతో ఉంది.

అప్పుడే ఆమె సోదరి ఆశ్రమము నుండి వచ్చింది. ఇలా చెప్పింది. “నీవు ఆశ్రమమునకు రాక పోవుటయే మంచిది. ఈరోజు సాధువు రాలేదు. కారణం ఆయనకు స్థిమితము లేదట. చారుశీల నవ్వి చెప్పింది. “ఇప్పుడు నాకు ఆశ్రమమునకు పోనవసరము లేదు. ఆయనే ఇంటికి వచ్చి దివ్యదర్శనమిచ్చెను.” ఆమె తన కలనంతయు వివరించినది. సోదరి ఆమెను దుఃఖపూరితము చేసి విడచినందులకు చాలా క్షమాపణలు చెప్పింది.

ఒకరోజు చారుశీల పిల్లలు మేడపై వసారాలో ఆడుకొనచున్నప్పుడు, వారు తమ ఇంటిలోనికి ఒక ముసలివాడు వచ్చుట చూసారు. అతను మిక్కిలి వృద్ధునిగా, కట్టె సహాయముతో నడచుచుండెను. చారుశీల కుమార్తె పరుగున

క్రిందకుదిగి త్రాటిపై బట్టలను ఆరబెట్టుచున్న తల్లికి తెలిసింది. వెంటనే ఆమె తలుపు వద్దకువచ్చి తెరచెను. అప్పటికే పిల్లలందరు అక్కడ గుమికూడారు. వారు ఆ వృద్ధుడు ముందరి ద్వారము వద్ద. తలుపు నానుకొని కూర్చుండెను. చారులత అపనమ్మకముతో నీవు "సాయిబాబావా" అనగా అతడు నవ్వెను.

చారులత పెద్ద కుమార్తె 12 సం॥ వయస్సుది చెప్పింది. "నాతల్లి నీవు సాయిబాబావా అనగానే నేను పరిశీలనగా చూచితిని. "కఫ్నీ" ధరించెను ఒక వస్త్రము తలకు చుట్టుకొనెను, తేడా ఏమిటంటే చేతిలో కట్టె వుంది. మా చుట్టు ప్రక్కల వారందరు వచ్చారు. మా తల్లి కొంచము పాలు త్రాగుదురా అని అడిగింది వారు అవును అనగానే మా అమ్మ ఒక కప్పు పాలు ఇచ్చింది. అది వారు త్రాగారు. మా తల్లిని కొంచెము నూనె దక్షిణ అడిగారు. నా తల్లి ఆయనకు ఒక సీసా నూనె రు. 1. 25 పైసలు దక్షిణ ఇచ్చెను. బాబా లేచి తల ఊపి నన్ను, నా సోదరిని దగ్గరకు పిలచెను. ప్రేమగా చేతులతో నిమిరి తలపై చెయ్యిపెట్టి దీవించెను. మేము అతని వెనుక మా ఇంటిని దాటగా, కొంతదూరము వెళ్ళి అదృశ్యమయ్యెను.

సూచన: ప్రసాద్ సంపుటి 33, సంచిక 9, ఆగష్టు 1979

# 52

## బొంబోరికర్‌ను బాబా ఆశీర్వదించుట

నాగపూర్ నివాసి డీ.బొంబోరికర్‌కు ఆదాయము సరిపోకపోవుటచే జీవనము నడుపుటకు కష్టముగా ఉంది. ఆయన ఒక ఉపాధ్యాయుడు. 10 మంది కుటుంబీకులతో వారిని పోషించి అవసరములు తీరుట కష్టమైంది. ఆయన అసహాయ దుస్థితిలో తాము అతి త్వరలో తిండి లేని దుస్థితిని చూడవలయునా యని ఆశ్చర్యపడెను.

1957 నుండి బొంబోరికర్ బాబాను హృదయపూర్వకముగా కొలుచుచుండెను. అర్చించుటతో పాటు అనేక ఆధ్యాత్మిక కార్యక్రమములు అనగా ప్రతి గురువారం 'కొండ భువన బాబా" మందిరములో భజనలు చేయుట పాటలు పాడుట చేయుచుండెను ఒక్క గురువారము కూడ మానలేదు. డిసెంబరు 1964లో బొంబోరికర్, దబోల్కర్ రచించిన శ్రీ సాయిసచ్ఛరిత్రను చేతితో వ్రాసెను. ఒక గురువారమునాడు పూర్తి చేసి, తరువాత గురువారము బాబా పాదములవద్ద నుంచ గోరెను బొంబోర్‌కర్ "శేజ్ ఆరతి" దర్శించి, భక్తి గీతములాలపించి, రాత్రి 1 గం॥ ఇంటికి చేరి పడుకొన్నాడు.

అతడు నిరాశతో ఇట్లనెను. "బాబా! అత్యంత భక్తితో నా ఆధ్యాత్మిక సేవలను కొలది సంవత్సరములుగా చేయుచున్నాను. నేను పూర్తిగా నా జీవితము నీ పాదముల వద్ద ఉంచితిని. నీకది తెలియదా? ఇప్పుడు నన్ను ఆకలితో మాడి చావమందువా? నీ భక్తుని ఇంట తిండికి, వస్త్రములకు లోటుండదని వాగ్దానము చేయలేదా? నా బరువు బాధ్యతలను నీ వద్ద ఉంచితిని. అందుకు నీవు నా అవసరములకు కొంత సహాయము, సహాకారము ఇవ్వవలెను. ఎవరైతే భక్తితో నీ చరిత్ర చదివి, పాడిన వారి చెంతనే ఉండెదనని, వారి ప్రక్క నిలుచుదునని నాకు మాట ఇవ్వలేదా? నీ చరిత్ర మొత్తము చేతితో వ్రాసితిని. దానికి 3 నెలల సమయము పట్టినది. ఐనా నన్ను కరుణించలేదు. ఏ భక్తుడైనా నీ యందు శరణువేడిన, అతని అవసరములు తీర్చుదు నంటివి. కాని నాన్నెందుకు గాలికి వదలినావు? నీ వాగ్దానములన్ని శుష్క వేదాంతములేనా? అన్ని అబద్ధములా, నీవు అబద్దముల వానివా? నాకు ఋజువుకావాలి, కొన్ని అనుభవములు నీవు అసత్యవాదివికావని నాకు జరగాలి. తరువాత గురవారం నీ గుడికి వెళ్ళి నేవ్రాసిన సచ్ఛరిత్ర నీపాదముల చెంత ఉంచెదను. తరువాత నీమహిమలు గానము చేయుదును. అప్పుడు నాకు ఋజువులతో తెటతెల్లముగ తెలియాలి కానిచో నీ వొక అసత్యవాదివని,

ఒక మాటకారివి, అమాయక భక్తులను దోచుకొని వ్యాపారము చేయుదువని నమ్మేదను. నీ పటములను వార్ధానదిలోకి విసురుదును. నిన్ను ధ్యానించితినని మరిచి పోదు" ననెను. ఆవిధముగా బరువుదించుకొని నిద్రించెను.

తరువాతి గురువారము దేవాలయమునకు స్నేహితుని ఇంటికి వెళ్ళాడు. తన స్నేహితుని కుటుంబముతో గుడికి వెళ్ళాడు. మొదట బాబాను కొలిచి పుస్తకము సమర్పించాడు. తరువాత ప్రసాదమిచ్చెను. 60 నుండి 70 వరకు భక్తులు వచ్చారు. కాని ఆ రోజు అతనొక్కడే భక్తుడు, బాబా పాటలు గానము చేయుటకు. బొంబోరికర్ అనుకునెను. "నేను ఒక గాయక వృత్తిలోని వాడనుకాను, నా గొంతుక శ్రావ్యముకాదు. కాని నాకు ప్రేమ, భక్తి ఉన్నవి. అంతేకాదు వాద్య సహకారము ఈ రోజు లేదు". ఆఖరుగా మిగిలిన వాద్యకారులతో తన శక్తి కొలది పాడెదనని అనుకొన్నాడు. వారు తమకు తోచిన రీతిలో సహవాద్యములు చేయవచ్చునని అనుకొన్నాడు.

సరిగా రాత్రి 8 గం॥ లకు భక్తి గానములు మొదలయ్యాయి. అది అంతయు ఆధ్యాత్మిక వాతావరణలో మునిగినది. బొంబోరికర్ కాళ్ళు తడబడగా, మనస్సు ఆగానముపై చింతతో నిండెను. బాబాతనకు ఋజువు చూపునా అని చింతిపసాగెను. తదుపరి పాట తరువాత పాటను పాడసాగెను. రాత్రి 10గం॥ అయ్యింది. ఏవిధమైన దాఖలా కనిపించలేదు. నిరాశతో బాధాజనిత హృదయముతో, గుండెలాగుచుండగా పాడసాగెను. "నా వద్ద కుబేరుని వలె ధనముండగా, నా ఇంటిని ధ్వంసము చేసికొంటిని. నేను దారిద్యమును కౌగలించుకొంటిని ఇప్పుడు ఇంటింటికి బిక్షాటనచేయుచుంటిని. నా కోశాగారము నుండి కొన్ని కణములు (ధూళి) ఇమ్ము. నీ కోశాగారము నిండా దైవత్వమున్నది. నీ దర్బారు నుండి రిక్తహస్తములతో వెళ్ళుట చాలా బాధాకరము"

పాటల తరువాత పూజారి "హారతి" కిరమ్మని పిలిచెను. బొంబోర్కర్ బాబా విగ్రహము చూచి "రేపు నా మాటను నిలబెట్టుకునెదను. నిన్ను వార్ధా నదిలో ముంచెదను. తరువాత అందరు భక్తులతో నిల్చుండెను. "ఆరాత్రి" జరిగినది. బాబా ఆతనిపై తన మహిమ చూపెను. "తరువాత జరిగినది నన్ను పరవశింపజేసినది". బాబా విగ్రహము చాల పెద్దదైనది. అది నవ్వసాగినది. అది వేదిక నుండి దిగి, గుడి చుట్టూ తిరుగసాగినది. నాకళ్ళను బాగా పెద్దవి చేసి చూడసాగితిని. నేను విగ్రహమును పరవశించి చూడగా అమిత సంతోషముతో కన్నీరు ధారగా కారినది. నాకు తెలిసి మెళకువతో స్పృహలోనే యుండితిని, కాని ఏమి జరుగుచున్నది? తరువాత దృశ్యము మారినది. నేనొక సుందర వనములో ఉన్నాను. సుగంధ ఫలభ రిత వృక్షములు,

పుష్పములు చుట్టూ ఉన్నవి. ఒక పెద్ద చెట్టుకు ఊయల కట్టబడినది. అందులో బాబా మానవ శరీరముతో కూర్చుని యున్నారు. ఆయన ఊగుచున్నారు. ఆయన ముఖము దయ, కాంతులతో నిండియున్నది. నా పై ఆయన చేతులలోగల పువ్వులను వేసారు. "ఇదిగో! తీసుకొనుము. నీవు నిజాయతీ పరుడవు. జీవితమంతా ఆవిధముగానే ఉండు అని అన్నారు. ఆ దృశ్యము 3 నిముషములుంది. కాని బాబా నాకు మరుపురాని ద్యివ్యమైన అనుభవమును ఇచ్చారు. ఇది జరిగాక అతని ఆర్ధిక పరిస్థితి మెరుగు కాసాగింది.

బొంబోరికర్ చెపుతారు."నేను ఇంకను షిర్డీ పోలేదు. కాని షిర్డీ భగవానుని దయ, కరుణ నే పాడు పాటలలో కనపడును. ఒకప్పుడు నా యావత్తు కుటుంబము పస్తులతో ఉన్నది. కాని పరిస్థితులు బాగైనవి. ఇప్పుడు ధృడముగా చెబుతున్నాను, మాకు అన్న వస్త్రములకు లోటు లేదు. ఏ బాబా భక్తుని ఇంటిలోనైనా సరె. బాబా తన మాటను నిలబెట్టుకుంటారు".

సూచన: ప్రసాద్ సంపుటి 33, సంచిక 9, ఆగష్టు 1979

# 53

# బాబా బాలచంద్ర గోండ్‌కర్‌కు ఒక ప్రత్యేకమైన కార్యక్రమము ఇచ్చుట

బరోడా నివాసి బాలచంద్ర గోండ్‌కర్ ఈ క్రింది లీలల అనుభవము పొందారు ఆయన నమ్మకము బాబా తన భక్తులను 3 సాటిలేని పద్ధతులలో త్రోవ చూపుతారు, అని ఆయన ప్రగాఢ విశ్వాసం.

1. ఆయన సాక్షాత్ దర్శనము: అనగా మానవరూపములో వచ్చెదరు. అటువంటి అనుభమునకు అచంచల భక్తి వారిపై ఉండవలెను. ఉదాహరణ ప్రహ్లాదుడు, ధృవుడు. ఇటువంటి భక్తి చాలా వరకు అసాధ్యము.

2. చమత్కార దర్శనము: మనము చాలా కష్టములలోను దుర్దశలలోను ఉన్నప్పుడు ఒక మూడవ వ్యక్తి వచ్చి సరియైన సమయములో సహాయము చేయును. అప్పుడు ఉపశమనము పొంది "నీవు భగవంతుని వలె వచ్చి సహాయము చేసినారు" అనెదము.

3. కలలో సాక్షాత్కరించుట: బాబా మనకు కలలో కనిపించి, సరియైన మార్గము చూపెదరు లేదా ప్రమాదమును సూచించెదరు. అప్పుడు ఆయన పలుకులను శ్రద్ధగా ఆచరింపవలెను. కాని తరచు దానిని వినము, గుర్తించము. కనుక రాబోవు ఫలితము అనుభవించవలెను.

బాలచంద్రకు 1998లో ఒక వింత కల వచ్చెను, "ఆ కలలో నేను ద్వారామయిలో ఉన్నాను. బాబా పిట్టగోడనానుకొని కూర్చుండెను. ఆయన ముందర అనేక మంది భక్తులు కూర్చున్నారు. బాబావారికి వివిధములైన పనులు చెప్పుచున్నారు. అప్పుడు "నాకు ఏదైన కార్యము చెప్పమనికోరగా బాబా "బంగాళదుంపల" (ఆలూ) పలుచని రేకులు (చిప్సు) పంచమని పురమాయించిరి. "అవి గుడిలోని ప్రసాదము అందరి భక్తులకు ఇమ్మ"నిరి అప్పుడు నేను మేల్కొన్నాను. తరువాత ఉదయముననే నా భార్యకు కల గురించి చెప్పెను. భార్యని "ఈరోజు గురువారము కావున భక్తులందరకు బంగాళదుంపల (ఆలూ) రేకులు (చిప్సు) ''హారతి'' తరువాత పంచవలయును" అన్నాను.

తరువాతి గురువారము, హారతి వేళకు కొంచము ముందుగా బాలచందర్ బాబాగుడికి వెళ్ళాడు. పూజారి ఒక్కసారి యే హారతి పాట పాడి ఆ దినము పూజ ముగిసినదనెను. బాలచందర్ భక్తులందరికి 'ఆలూచిప్సు' ప్రసాదముగా

పంచి పెట్టాడు. పై గురువారము కూడ ఆరతి ఒక పాట తోనె ముగిసెను. మరుసటి గురువారము, పూజారి అనుమతితో బాలచందర్ 'హారతి'లో 4 పాటలు పాడెను. అప్పటి నుండి షిర్డీలో వలె హారతిలో ఎక్కువ పాటలను పాడు విధము బాలచంద్రుడు కల్పించాడు. అంతేకాకుండా పూజారికి అన్ని "హారతి" పాటలను నేర్పి, హారతి పాటల పుస్తకముకూడ పూజారికిచ్చాడు.

తరువాత కొంతకాలమునకు హౌసింగ్ సొసైటీ తమ గృహ సముదాయములో తమ భవనము ముందు బాబా గుడి కట్టుటకు యోచించారు. వారికి బాలచందర్ బాబా మందిరములో 'హారతి' పాటలను పూజారికి నేర్పి తన కాలము, శక్తి యుక్తులను బాబా సేవలో గడుపుట తెలియును కావున, వారు బాబా మందిర నిర్మాణమును పర్యవేక్షింపమని కోరిరి. బాలచందర్ అంగీకరించగా మందిర నిర్మాణ బాధ్యత ఏవత్తు ఆయన భుజస్కంధములపై పడినది. త్వరలో మందిర నిర్మాణము పూర్తి కాగా జయపూర్ వెళ్ళి బహుసుందర మైన ఒక ప్రతిమను తీసుకు వచ్చారు. ఆ విగ్రహము వేదోక్తులతో ప్రతిష్ఠించిరి. ప్రాణప్రతిష్ఠ జరిగెను. దాని తరువాత అనేక గుడి గోపురముల నిర్మాణమునకు, అతని సహాయముకోరగా, బాబా కొరకు వారికి సహకారములు అందజేయబడెను. అప్పుడు తెలియవచ్చెను బాబా తనను ఆలూచిప్పు ఎందువలన పంచమనెనో. తరువాత "ఆతను సాయి సాగర్ పత్రిక" బరోడా శాఖకు పర్యవేక్షకునిగా ఎంపిక అయ్యాడు. జనులు పత్రిక సంపాదకునిగా గుర్తింపసాగిరి.

కొన్ని సంవత్సరముల తరువాత బాలచందర్ ఒక ప్రమాదములో చిక్కుకొని, కాలు విరుగగా, మూడు నెలలు ఇంటివద్దనే ఉండవలసి వచ్చింది. ఆ సమయములో అతని స్నేహితులు పలువురు షిర్డీ పోయి వచ్చారు. తనకు కూడా వెళ్ళ వలెనని కోరిక యున్నది. కాలు ప్రమాదము మూలముగా ఎక్కడికి వెళ్ళలేడు, కనుక షిర్డీ యాత్ర అసంభవము. ఒక మధ్యాహ్నము నిద్రించగా ఒక కల వచ్చినది.

బాలచందర్ షిర్డీలో ఉన్నాడు. ఆశ్చర్యకరమైన విషయము, షిర్డీలో భక్తులు లేక ఖాళీగా ఉన్నది. బాలచందర్ ముఖ దర్శనమునకు ప్రయత్నించగా, అక్కడి రక్షణ ద్వార పాలకులు వెళ్ళనీయలేదు. బాలచందర్ ఈ విధముగ బ్రతిమాలసాగెను. "నేను 5 ని॥ తిరిగి వచ్చెదను". చాలా బ్రతిమిలాట తరువాత అతనిని అనుమతించారు. బాలచందర్ బాబా సమాధి ఎదుట నిల్చొండెను. బాబా ప్రతిమకు బదులు బాబాయే సింహాసనముపై ఆసీనులై యున్నారు. మరికొందరు భక్తులు ఎదురుగా కూర్చుండిరి. బాలచందర్ సమాధి మెట్లెక్కి

బాబాకు మోకరిలాడు. బాబా దీవించి, తలపై చేతులుంచారు బాలచందర్ మిగిలిన భక్తులతో కూర్చుండి మనసారా బాబాను చూసాడు ఆ తరువాత మందిరము నుండి వెలుపలకు వచ్చాడు.

ఇటువంటి దివ్యదర్శనము, అందున దీర్ఘకాలము చూచు భాగ్యము కల్గినను బాలచందర్ తృప్తి పొందక, తిరిగి పుణ్యతిథులలో బాబాను చూడగోరాడు. రక్షణవ్యక్తులతో (ఇదివరకున్నవారిలో) మరల వెళ్ళవలెనని బ్రతిమాలాడు. అప్పుడు రక్షణ భటులు బాలచందర్‌ను పంపుటకు ఇష్టపడలేదు. బాలచందర్ తన మనసారా అనేక మారులు బ్రతిమాలిన తరువాత లోనికి విడిచారు, ఇప్పుడు బాలచందర్ బాబా విగ్రహమును చూచెను. ఈ కలను బట్టి బాలచందర్ తెలుసుకొన్నది, 1918లో మహా సమాధి తరువాత కూడ, భక్తుల కోరికలను బాబా మన్నించునని.

ఆ సంవత్సరాంతమున బాబా సాయి సచ్చరిత్రను ఏడు రోజులలో చదువుట ముగించెను. అప్పుడు బాబా తన వద్దనే ఉన్నట్లుగా భావించాడు బాబా ఆయన ఆర్థిక ఇబ్బందులు పోగొట్టి ఆయన మానసిక పరిస్థితిని కాపాడారు. బాలచందర్ ఈ విధంగా చెపుతారు. “మన జీవితమును బాబాకు, మన అహంకారము, గర్వము, ఈర్ష్య, కోరికలను బాబాకు సమర్పించినచో తప్పక బాబా వారి కృపకు పాత్రులమగుదుము”.

సూచన: శ్రీసాయి సాగర్ పత్రిక: దీపావళి సంచిక 2010.

# 54

# గోండ్‌కర్ జీవితకాలము, బాబా పొడిగించుట

ఈ కథ బాలచంద్ర గోండ్‌కర్ జీవితమును బాబా 12 సం॥ పొడిగించిన వృత్తాంతము. అప్పటి నుండి గోండ్‌కర్ హృదయము ప్రతిస్పందనలోను "శ్రీరామ, సాయిరామ" అని ఆనందముగా పాడుచునే యున్నది.

30 జనవరి 2009లో, గోండ్‌కర్ తన స్నేహితులతో కలసి షిర్డీకి నడకతో వెళ్ళెను. బరోడానుండి షిర్డీకి 400 మైళ్ళు. మొదటి రెండు రోజులు రోజుకు 35 మైళ్ళు నడచిరి, ఆవిధముగా రెండవ రోజు పూర్తి యగు సరికి 70 మైళ్ళు నడచిరి. ఇది 60 సం॥ వయస్సు గల బాలచందర్‌కు ఆలోచింపలేని ఒక సాహసము. బాబా దయవలననే ఆ దూరము నడవగలిగెను. ఆ విధంగా 6 రోజులలో నాసిక్ జిల్లా 'సతనా' అనె పల్లెచేరి రాత్రి విశ్రాంతి తీసుకొనిరి.

రాత్రి పది గంటల సమయములో మిత్రులు గాఢ నిద్రలో నుండగా బాలచందర్ ఛాతీలో సలుపుతో కూడిన నొప్పి మొదలైనది. దాని కారణమున బాలచందర్ నెమ్మదిలేక బాధతో నిదురింపలేకపోయెను. ఒక పొట్లము "ఊది" తీసుకొని నుదుటికి వ్రాసెను. 1 గంట తరువాత మరల నొప్పి ప్రారంభమైనది, భరింపరాని బాధగా మారెను. అంతేకాదు దానితో ఊపిరి తీయలేని పరిస్థితి వచ్చెను. బాలచందర్ స్నేహితులను లేపదలచెను. కాని వారు అలసటచే గాఢ నిద్రలో నుండిరి. 2 గంటలు ఆ బాధను ఓర్చుకొనెను. అతనికి మరణమాసన్న మైనట్లు తోచింది. ఐనను మనస్సులో బాబా నామోచ్ఛరణ చేయుచుండెను. మానసికముగా అందరు గురువులకు, దేముళ్ళకు దేవతలకు, తల్లిదండ్రులకు మోకరిల్లసాగెను. తరువాత తన స్నేహితులు బాబా భక్తుల వైపు తిరిగి వారి క్షేమము కోరెను. ఆకస్మాత్తుగా గుర్తువచ్చింది ఆ రోజు కూతురు, అల్లుడు ఆరాత్రి ప్రయాణమై నాసిక్ ద్వారా వెళ్ళుదురని. ఒక వేళ ఏదైన విపరీత పరిణామము జరిగిన వారికి సమాచారము అందజేయవచ్చునని వారు తనకు సహాయముగా వచ్చుదురని తలిచాడు.

బాలచందర్ తన కాళ్ళవైపు చూడగా అక్కడ ఒక కుక్క పడుకున్నది. అతనికి ఆలోచన వచ్చినది: చావు సంభవించి, దూతలు రాగానే కుక్కకు తెలియును అది బిగ్గరగా అరచును. కాని ఈ కుక్క సావధానముగా, ప్రశాంతముగా నిద్రించుచున్నది. ఈ ఆలోచన అతనిని శాంతపరచగా, తను నిద్రించెను అందులో ఉత్కంఠ భరితమైన కల వచ్చినది. అందు ఎవరో బాబా ఊదిని ఇచ్చి "రేపు తప్పక ఇదే వేళలో నిన్ను కలుసుకొనెదననెను" ఆ

బాబా ఊదితో తనకు నెమ్మది కలుగ సాగెను. అతని మరియొక రోజు బ్రతుకుతానన్న ఆశ కలిగినది. బాలచందర్ 4 గం॥కే లేవగా, అతను, స్నేహితులు కొన్ని "ఊదివత్తులు" వెలిగించిరి. బాబా జండా పట్టుకొన్ని బయలుదేరారు.

బాలచందర్ తన స్నేహితులతో నడక సాగింపగా, కొద్దిసమయములో అతని స్నేహితుడు ఇంద్రవదన్ దారిలో కలిసాడు. ఇంద్రవదన్ బాబాకు అమిత భక్తుడు, బాలచందర్ అతనిని చాలా ఇష్టపడును. ఇంద్రవదన్ ఎప్పుడు తీరిక కుదిరిన ప్రతిరోజు 4 నుండి 5 గం॥ బాబాను ప్రార్థించును అంతేకాదు తరచు బాబాను గూర్చిన ఆసక్తి కరమైన వార్తలు పంపును. ఇంద్రవదన్ అన్నాడు. "గోండ్‌కర్ కాకా, నిన్నరాత్రి గాఢమైన ధ్యానములో ఉండగా బాబా కనిపించి నీకింకను 12 సం॥ ఆయుర్దాయము ఉన్నదనెను. ఇంక నీవు ఆయన సేవ చేయుము. బాలచందర్ అత్యాశ్చర్యము పొందెను అతను అనుకొనెను. "బాబా ఎంత దయార్ధ్రహృదయుడు. రక్షకుడు. నాకు 60 సం॥ నిండినవి. ఇక నుండి నా జీవితము మంచి పనులకు వెచ్చించెదను.

బాలచందర్ షిర్డీకి నడక సాగించెను, తిరిగి ఇంటికి చేరెను. తిరిగి రావడంతోనే "ఓం సాయి పాదయాత్ర భజన మండలి" ప్రారంభించి, ప్రతి గురువారము రాత్రి 9 గం॥ నుండి 10.30 గం॥ వరకు బాబావారి భక్తి పాటలు పాడి భజన చేయసాగెను. దానితో అనేక మతపర ప్రక్రియలను చేయసాగెను. అనేక మంది పూజారులను గుజరాత్ నుండి షిర్డీకి తీసుకువచ్చి షిర్డీ సాయి బాబాను కొలుచునట్లు చేసెను. తన ఖర్చుతో పేదలైన భక్తులను షిర్డీకి తీసుకొని వచ్చెను. బాలచందర్ ఒకే కోరిక తాను బాబా సేవచేయుచు, తన సద్గురువు బాబా సేవలోనే మరణించవలెనని.

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక: సంపుటి 3, సంచిక 4, జనవరి – మార్చి 2013

# 55

# మనోహర్ యాత్రానుభవములు-1

ఈ తరువాత రెండు లీలలు మనోహర్ కాలినడకతో అనేక పవిత్ర స్థలములకు యాత్రలు పోయినప్పుడు కలిగిన యాత్రానుభవముల వృత్తాంతము.

ఒకసారి మనోహర్ (ఆయన ఆఖరి పేరు (ఇంటిపేరు) చెప్పబడలేదు.) జూనఘడ్ నుండి షిర్డీకి నడకతో యాత్ర చేయుచు పోర్బందర్ చేరునప్పుడు జరిగినది. పట్టణము చేరుచుండగా, మనోహర్ ముఖ్యరహదారికి కొలది దూరములో ప్రక్కనగల రామ మందిరము వద్ద విశ్రాంతి కొఱకు ఆగాడు. అక్కడ ఆయనకు రామనంది (మధ్యయుగ సాధువు రామానంద్ శిష్యులు) అక్కడ దేవాలయములో పూజలు చేయు పూజారి పరిచయమయ్యెను. పూజారి "నాయన! యే పవిత్ర స్థలమునకు పోవుచుంటివని" ప్రశ్నించెను. అందుకు మనోహర్ తాను కాలినడకన షిర్డీ పోవుచుంటినని బదులు పలికెను. షిర్డీపేరు చెప్పగానే పూజారి కళ్ళు ఆనందముతో మెఱవసాగెను. మనోహర్‌ను పూజారి రాత్రికి రామమందిరములో బస చేయమనెను. తాను తలచినదదే గావున సంతోషముగా నంగీకరించెను. పూజారి ఆతనికి సాధారణ భోజనము పెట్టి ఆతనితో సంభాషింపసాగెను. పూజారికి షిర్డీపై చాల ప్రశ్నలుండగా "ఎక్కడ మహారాష్ట్రలోని షిర్డీ? ఎప్పుడు నీ వక్కడికిచేరగలవు? నీకు బసకు ధర్మశాల లక్కడగలవా?యని యడిగెను. మనోహర్ యతనికి కావలసిన వివరమ్ములన్నీ వినిపించాడు.

తరువాత పూజారి తన యనుభవములు చెప్పెను. "కొన్ని దినముల క్రితమిక్కడకు ఒక ఫకీరు వచ్చెను. నేనతనికి స్వాగతము పలికి, భోజనము చేయుదువాయని" ప్రశ్నించితిని. అతను భోజనము నిరాకరించి, ఒక లోటా పాలను యడిగెను. పాలు స్వీకరించెను. కొంతసేపు సంభాషించెను కాని ఫకీరు హిందీ పూజారికి అర్థము చేసుకొనుట చాల కష్టమయ్యెను. పూజారికి ఫకీరు చెప్పిన ఒక వాక్యము తనకు పూజారి గురువు తెలుసుననుట. తరువాత ఫకీరు సెలవు కోరెను, పూజారి వేడినను, నిరాకరించి తను బయలు దేరుటకు ముందు యొక గ్రంథమునిచ్చి చదువమనెను. అది యొక ఆధ్యాత్మిక గ్రంథము. పైన కావి రంగు గుడ్డచే కప్పబడియున్నది. దానిని తీసుకొని చూడకుండ భద్రపరచెను. ఫకీరు తరువాత బయలు దేరగా పూజారి ద్వారమువద్ద నిల్చుండి ఫకీరు పోవుట నిరీక్షించెను. కాని యతను మూడడుగులు పోయి మాయమయ్యేను. పూజారి యాశ్చర్యపడి, వెనుతిరిగి లోపలికివచ్చి

పుస్తకమునుతెరవగా యది సాయి బాబా చరిత్ర, దానిపైగల ఛాయాచిత్రము చూడగా, అది ఫకీరు వలెనున్న సాయిబాబా చిత్రము. దానిపై వ్రాసినది మరాఠిలో నుండి నందువల్ల చదువలేక పోయెను. అనేక మందిని పూజారి యడుగగా, ఒకరు సాయిబాబాను గూర్చి తెలిపిరి. మనోహర్ సాయి బాబా యొక గొప్ప సాధువని, మహారాష్ట్రలో నివసించి 1918లో సమాధిలోనికి వెళ్ళారని చెప్పాడు. అది విని పూజారి చాలా ఆశ్చర్యపడెను. అనేక సంవత్సరముల తరువాత కూడ సమాధి పొందినను, తిరిగి యచ్చట ప్రత్యక్షమయ్యేను. పూజారి కూర్చుని నాతో చాలా సేపు సంభాషించెను. పూజారి యుత్తర ప్రదేశ్ వాడు, బాబా మహారాష్ట్రలోనివాడు, అయినను బాబా పూజారి గురువు నెరుగును. సాధువు తన కళ్లముందు మాయమగుట చూచెను. "ఇదంతయు నాకు విచిత్రముగనున్నది, నేను యొకసారి షిర్డీ వెళ్ళవలెను" యని పూజారి పలికెను.

సూచన: ప్రసాద్, సంపుటి 33, సంచిక 9, ఆగష్టు 1979.

# 56

# మనోహర్ యాత్రానుభవములు–2

మరియొకసారి కాలినడకతో ఋషీకేశ్ వెళ్ళునప్పుడు, మనోహర్ శంకరా చార్య నగరులో మహేష్ యోగి యొక్క స్వర్గాశ్రమములో ఆగాడు. ఈ ఆశ్రమం గంగాతీరమునయున్నది. మనోహర్ యక్కడ కొలది రోజులుండ దలచెను. ఆశ్రమ సంరక్షకుడు రమ్నేష్ బ్రహ్మచారి, గద్వాల్ ప్రాంతమువాడు, రామ్నేష్ మనోహర్‌ను యాహ్వానించి, గదిచూపి యుండమనెను. గోడపై వ్రేలాడు బాబా చిత్రపటము మనోహర్‌ను ఆశ్చర్య పరచెను. అతను రామ్నేష్‌ని అడుగగా, మహారాష్ట్ర నుండి కొలది సంవత్సరములకు పూర్వము యొక బ్రహ్మచారి వచ్చి యుండి, పోవునప్పుడాచిత్రపటము నిచ్చె ననెను. రామ్నేష్‌కు ఆ సమయములో బాబా కూర్చితెలియదు కాని యా చిత్రపటమును స్వీకరించెను. దానిని తన గదిలో వ్రేలాడగట్ట దలచెను. కారణము, అది ఆగదిని మరింత ఆకర్షణీయముగ చేయునని.

ఒక తరుణములో రామ్నేష్ మిగుల అస్వస్థత పొందెను. వైద్యమంతయు నిష్ఫలమయ్యేను. మంచమునకే పరిమితమయ్యాడు. అతను శయ్యపై నుండగా దృష్టి యాచిత్రపటముపై పడెను. అతనాలోచింపసాగాడు. "నేను గనుక స్వస్థత పొందినచో నిన్నారాధింతు"ననెను. ఆశ్చర్యకరమైన విషయము, ఆ సాయంత్రము నుండియే యతను కుదుట పడసాగెను. కొలది కాలములోనే అతడు ఆరోగ్యవంతుడయ్యేను. అప్పటినుండి తనదైనవిధములో పటము నారాధింపసాగాడు.

రామ్నేష్ జ్ఞప్తికి తెచ్చుకోసాగెను. "నేను చాలా కాలముగా యోగా చేయుచుంటిని, నా కొక యాసనము చాలా కష్టమై వేయలేక పోయితిని. అనేక మార్లు ప్రయత్నించినను విఫలమైనది. ఫలితము లేదు. తదుపరి బాబాను సహాయముకోరి "నీవు గనుక గొప్ప సాధువువైనచో, నీ పేరు తలచుకొని యాసనము వేయుదును. నేను సాధించి సఫలత పొందినచో నీవే నా 'సద్గురువు'. వనెను. తరువాత మరియొక సారి ప్రయత్నింపగా విజయుడయ్యేను. దానిని సునాయాసముగా సాధించెను. దానిని తాను యొక మంచి గురువు శిక్షణలో సంపూర్ణముగా సాధించితిననుకొనెను. అందుచే బాబా పై నమ్మకము, భక్తి శ్రద్ధలు మరింత పెరిగినవి. రామ్నేష్ ఆశ్రమములో గల యితర ప్రముఖులతో చెప్పగా వారు కూడ విధిపూర్వకముగా బాబాను కొలువసాగిరి. తరువాత బాబా "హారతి" గూర్చి తెలుసుకొని ప్రతిరోజు చేయసాగారు. మరాఠీ

తెలియకపోయిన  శ్రీ సాయి సచ్చరిత్రలోని యొక అధ్యాయము ప్రతిరోజు చదువసాగెను. 1979లో షిర్డీ యాత్ర చేసారు.

సూచన: ప్రసాద్ సంపుటి 33, సంచిక 9 ఆగష్టు 1979

# 57

# బాబా తేల్కర్‌ను రక్షించుట

ఈ లీల దశరథ్.ఆర్.తేల్కర్‌ను గురించి 1963 సంవత్సరములో దశరథ్ అతి శ్రద్ధగా తన విద్య పై దృష్టి సారించి, మెట్రిక్యులేషన్ పరీక్ష కొరకు అర్థరాత్రి వరకు చదువసాగెను. పరీక్ష తరువాత సెలవులలో తన యిష్టానుసారము, ఆనందింపవచ్చునని అనుకొనెను. దశరథ్ కుటుంబము ముంబయి వాస్తవ్యులు, వారు తమ సెలవులను, వారి తరతరాల గృహము, ఖజ్నిలో గడిపిరి. తన స్నేహితులను కలసి సంతోషించెను. వారందరు కలసి ఆనందించిరి. ఉదయముననే అందరు కలసి దగ్గరలోగల యరణ్యములోనికేగి, అక్కడగల మామిడి పళ్ళు, పనసపళ్ళు (తొనలు), జీడి పళ్ళు, పప్పులు తినసాగిరి. వేరే సమయములో కొండపైకి వెళ్ళుట. అక్కడ గల చెఱువులలో ఈదుట చేయసాగిరి. దశరథ్ కుటుంబమునకు చేయ తగిన సహాయము చేయచుండగా ప్రపంచమును పట్టించుకోకుండా కాలము గడిపిరి. అవసర పడినప్పుడు తండ్రితో పొలమునకు వెళ్ళి దశరథ్ సహాయము చేసెడివాడు. ఒకొక్కప్పుడు పల్లెలోకి పోయి కిరాణా సరుకులు గాని, ఒక మూట ఉల్లిపాయలు గాని తల్లి కోరినచో తెచ్చేవాడు.

13 మే 1963న ఒక భయంకర సంఘటన జరిగింది. దశరథ్ గుర్తు చేసుకొనెను. "ఆరోజు ఉదయం, నేను మాతండ్రి గారు ధాన్యమును బియ్యము. చేయుటకు "మురుదమ" (జంజీరా) కు వెళ్ళుటకుగాను బస్తాలలో ఎక్కించి ఎడ్ల బళ్ళలోకి వేశాము. మురుద్ (జంజీరా) ఖజ్నీకి 8 మైళ్ళ దురముగ ఉన్నది. మేము మురుద్ చేరుసరికి 12 గం॥ ఐనది. అక్కడగల ధాన్యపు మరలో మా వంతుకు వచ్చు సంఖ్య (కార్డు నెంబరు) తీసుకొంటిమి మా ధాన్యము మరపట్టుటకు సాయంత్రం 6 గం॥ సమయము నిర్ణయించబడినది. అప్పుడు జరిగిన సంఘటన. మేము మర పట్టగనే బియ్యము మూటలుగట్టి బళ్ళలోవేసితిమి. ఖజ్ని దారిలో బయలు దేరితిమి. 2 మైళ్ళు వెళ్ళగానే, చిమ్మచికటి అయినది. మేము తెచ్చిన దీపము వెలిగించితిమి. దానితో బళ్ళముందు నడవ సాగితిమి. మా యుద్దేశము బళ్లు మమ్మనుసరించునని. అప్పుడు సమయము 8 గం॥ రాత్రి నేను నా చుట్టు చూడలేక పోయితిని. నా తండ్రి బళ్ళ వాళ్ళను వేగముగా రమ్మనుచుండిరి. మేము మరి 3 మైళ్ళు వెళ్ళుసరికి కిరోసిను దీపము రెపరెపలాడి ఆరిపోయినది. మా దగ్గర మరియొక సీసా కిరోసిను లేదు. 10 గం॥ రాత్రి, చుట్టూ తూనీగల మిణుగురు పురుగులరోద.

అప్పుడు మా కష్టములు ప్రారంభమైనవి. దగ్గర యే గ్రామములేదు. అడవిలో వెళ్ళు చుంటిమి. అందుచే రాత్రి ఆగుటకు కుదరదు. చుట్టు పట్లగల కొండజాతివారు ఒంటరులైన పాదచారులను హింసించి దోచుకుందురు. మాబండిలో 5 బస్తాల బియ్యముంది. నా చేతిలో ఎద్దులకు వేసిన తాడు ఉన్నది. కాని ఎద్లు చాలా జాగ్రత్తగా, మెల్లగా పోవుచున్నవి. ఇప్పుడు చీకటి దట్టమైనది, మేము అడవి మధ్యన యుంటిమి, నేను చాలా భీతి చెందితిని. నాకు తగని ఆలోచనలు, సందేహములు, పిచ్చి ఊహలు వచ్చినవి. జుట్టు నిక్క పొడుచుకున్నది. నేను మాకు సహాయముగా బాబాను రమ్మని ప్రార్థించితిని.

బండి మరియొక మైలుదూరము వెళ్ళగా కొందరు జనులు వచ్చుచున్న శబ్దము వినిపించినది. వారు తమలో తాము మాట్లాడుకొనుచుంటిరి. నేను బళ్ళను ఆపుటకు ప్రయత్నించితిని. నాకు నోరు ఎండిపోయినది. మా తండ్రి కొలదిగా నిద్రలోకి జారినారు. మేల్కొనిబండి, ఎందులకాపితివని అడిగినారు. నేను భయముతో నోరుమేదపలేదు. ముగ్గురు వస్తాదులు, పెద్దపెద్ద వెదురు కర్రలతో హడావిడిగా వచ్చి బళ్ళ ఎదుట నిల్చారు. పారిపోవుటకు సమయముకాదు. దారిలేదు. కారణం అంతా అడవి, వారు ముగ్గురు వస్తాదులు. ఒకరు అరిచారు.“ ఎవరు మీరు? ఎక్కడకు వెళ్ళుచున్నారు? బండిలో ఏముంది?” భయస్తులైన మా తండ్రి వణుకుచున్న కంఠముతో” మేము ఖజ్ని వాస్తవ్యులము కాము. ధాన్యమును మరపట్టించుటకు మురద్ వెళ్ళాము”. అన్నారు. వారు మమ్ములను బండిదిగి మా వద్ద గల ధనవంతయును ఇవ్వమనిరి. వారు చెప్పినది చేయుట ఒక్కటే మార్గము. బండిదిగి నేను నా జేబులో డబ్బుకొరకు చేయి సరిగా అప్పుడే బాబా మా సహాయమునకు వచ్చిరి.

నలుగురు మనుష్యులు, దీపములతో మమ్ము సమీపించిరి వారు గట్టిగా మా తండ్రిని పేరుపెట్టి పిలిచిరి. ఆ దొంగలు సంఖ్యతక్కువ కనుక పారిపోయిరి. నేను వారిపై రాళ్ళు విసిరితిని. ఆ వచ్చిన ఆపద్భాంధవులు జరిగిన దాడిపై విచారించి వెంట యిద్దరు రాగా మిగిలిన యిరువురు వెనుదిరిగారు. వారు గ్రామము వరకు మా వెంట వచ్చారు మా తండ్రి వారిని యింటికి ఆహ్వానించగా వారు తిరస్కరించిరి. మా తండ్రి మమ్ములను రక్షించి, ప్రాణములు కాపాడినందులకు కృతజ్ఞత తెలిపారు. వారెవరని అడుగగా” తాము నలుగురము అడవిలో నివసించెదమని, మారు పేర్లు గాని, గ్రామముగాని లేద’నిరి. ఇది చెప్పి తొందరగా వెనుదిరిగిరి. నేను, మా తండ్రి ఈ సంఘటనకు భయగ్రస్తులమై “బాబాకు చేతులతో సమస్కరించి శిరస్సువంచి కృతజ్ఞతలు చెప్పితిమి.” మేము ఇల్లు చేరుసరికి రాత్రి 1 గం॥ అయినది బస్తాలు దింపి,

నిద్రకు పక్రమించితిమి. మరుసటి ఉదయము ఈ సంఘటన ఏవత్తూ, రాత్రి జరిగిన విషయములు ప్రతివారికి నివేదించితిమి. కలిసికట్టుగా అందరు అనిరి. "మీరు బాబా భక్తులు వారికి అర్పించుకొనిరి. మీరు అత్యంత ఆపదలలో ఉండిరి కావున బాబా మీ వద్దకు పరుగు పరుగున వచ్చి మిమ్ములను భద్రముగా గృహమునకు చేర్చిరి".

"మాకు సందేహములేదు. బాబాయే స్వయముగా నలుగురు వ్యక్తులుగా వచ్చి మమ్ములను కాపాడిరి".

సూచన: శ్రీ సాయి సాగర్ సంపుటి 11, జూలై–ఆగష్టు 2003

# 58

# బనీ యొక్క అంత్యక్రియలు బాబా స్వయముగా నిర్వహించుట

హరి.పి.నాయక్, ముంబాయి నివాసిశ్రీ కృష్ణుని గురించి చిన్నతనములో విన్న కథలు అనగా "ఏకనాథ్ మహారాజ్" గృహమున శ్రీకృష్ణుడు స్వయముగా నివసించి గృహకార్యములు నిర్వహించుట తెలియును. ఆ దేవదేవుడే, నదికి పోయి రోజు వారి భార్యకు నీరు తెచ్చుట, జానాబాయికి గోదుమపిండి విసరియిచ్చుట. వారి ఇంటి చుట్టూగల పరిసరములు శుభ్రము చేయుట మొదలగు పనులు యాదైవము శ్రీ కృష్ణుడే చేసిన కథలు ఆయనకు కంఠస్థము. ఏమైనను బాబా ఊహింప లేని పనులు, సహాయము, స్వయంగా వారి కుటుంబమునకు చేసి వారినెల్లప్పుడు బాబాకు ఋణగ్రస్తులుగా చేసెను. బాబా తనకు తానుగావచ్చి వారి పిన్నికి అంత్యక్రియలు నిర్వర్తించెను.

కళ్ళ నీళ్ళతో హరి జరిగిన వృత్తాంతము ఈ విధంగా వివరించినాడు. "ఆయన పిన్ని గొప్ప బాబా భక్తురాలు తనజీవిత కాలమంతా బాబా నామోచ్ఛరణ చేయుచు, చరిత్రను చదువుచు గడిపెను. కొన్ని సంవత్సరముల క్రితము బని జబ్బుపడి, చాలమంచి వైద్యము జరిగినను, ఆరోగ్యము క్షీణింపసాగెను. వాతావరణ మార్పు, చక్కని ప్రశాంతమైన పరిసరములు యామెకు స్వస్థత చేకూరుటకు సహాయపడవచ్చునని వైద్యులు సలహానిచ్చిరి. హరి తండ్రి, మరిద్దరు పినతండ్రులు నీలకాంత్ మరియు గజానన్‌లు ఆమెను నాసిక్ జిల్లాలో తగిన ప్రదేశమునకు మార్చదలచిరి. వారు వెళ్ళి చుట్టుపట్ల ప్రదేశములు వెదకి యొక గ్రామమును చూచిరి ఆ గ్రామము చక్కని పచ్చని ప్రదేశములో, కాలుష్యరహితమైన, గాలితో ప్రశాంతముగనున్నది. కాని అది పట్టణ ప్రాంతములకు దూరముగ ఒంటరి గ్రామముగ నున్నది. ఆమె పరిస్థితి చెప్పనలవిగానిదిగ యున్నందున తండ్రి పాండురంగ్, తన సోదరులతో కలిసి "బనీ"ని యక్కడకు తరలించి, వారుకూడ యామెతో నివసింపసాగిరి.

ఒకవారములో యామె మృత్యువుకు దగ్గరై, రాత్రి 11 గం॥ తుదిశ్వాస విడచెను. ఆ సమయములో పాండురంగ్, నీలకాంత్‌ల పత్నులు గూడ దగ్గరుండిరి, కాని గజానన్ తన గృహమునకు వచ్చెను.

పాండురంగ్, నీలకాంత్‌లు సందిద్ధావస్తలో పడిరి. కారణం వారెవరిని ఎరుగరు. అంత్యక్రియలకు కావలసిన కట్టెలు, యితర సామగ్రి ఎక్కడ దొరకునో

తెలియదు. చివరకు నది ఒడ్డున అంత్యక్రియలు చేయుటకు నిశ్చయించిరి. వారు భారము బాబా పై యుంచిరి. బాబా పేరు చదువుచు, కొంత సందేహముతోనే బయలు దేరిరి. కొంత దూరము పోయిన తరువాత వెనుకనుండి "ఆగు" అను ఉరిమిన శబ్దము వచ్చినది. వారి తిరిగి చూడగనే, ఒక పొడవాటి మనిషి, తెల్లని పొడవైన వస్త్రములతో, శిరమున తెల్లటి పాగతో, కఱ్ఱ కిర్రు చెప్పులలో దర్శనమిచ్చెను. అతను చెప్పసాగెను. "చేయవలసినదంతా నాకెఱుకయే. అంతయు నేను జరిపింతును. దిగులు పడవద్దు. మీరిద్దరు యింటికి వెళ్ళండి. అక్కడ వంటరిగా ఇద్దరు మహిళలున్నారు. వారికి మగతోడవసరము". పాండురంగ, నీలకాంత్ దిగ్భ్రమ చెందారు కారణం '.ఇంటివద్ద తమ భార్యలు వంటరిగా, దిగులుగా యున్నారని''. మంత్రముగ్ధులవలె, వారు నెమ్మదిగ, యతనిని ప్రశ్నింపక వెనుదిరిగిరి. కాని తరువాత జరిగినది వారిని నోట మాట రాకుండ చెసినది. వారి యింటి ముందు అంతిమయాత్రకు కావలసిన సామాగ్రి అంత ఉన్నది, కుండ పిడకలతో పాటు పూలదండలుకూడ. వారు యింటి లోనికి పోయి భార్యలతో "బనీ" దేహము సిద్ధపరచమనిరి. తుదకు ఆకట్టెను పాడిపై ఉంచిరి. తరువాత సమస్య వాహకులు. మోయుటకు ఇద్దరు మాత్రమే ఉన్నారు. వారికి ఒక కంఠము వినిపించినది. "మీ ఇద్దరు ముందు పట్టుకోండి వెనుక సంగతి నేను చూచుకొనియద"నని. ఒకేసారి ఇద్దరు వెనుకకు తిరుగగా, వారికి మొదలు చూచిన మనిషియే కనపడెను.

వారు స్మశానము చేరగనే యా వ్యక్తి తొందరగా చితి పేర్చెను వారు చేయవలసిన పనులు చెప్పి ఆ వ్యక్తి సహాయపడెను. బనీ దేహము చితిపై చేర్చబడెను. ఇప్పుడు ప్రశ్న చితియెవరు ముట్టించెదరని? తరువాత జరిగినది వారిని దిగ్భ్రాంతులుగా చేసినది. ఆ వ్యక్తియే చితి ముట్టించి మాయమయ్యెను. చితి బాగా రగిలి మండినది. ఆ వెలుగులో వెతకగా వెనుకటి వ్యక్తి యెక్కడ కానలేదు.

త్వరలో చీకటి పడినది కాని యామనిషి కనపడలేదు. తన ప్రచండ మహా భక్తురాలి అంత్యక్రియ తరువాత, బాబాయే షిర్డీకి రాత్రికిరాత్రి మరలెను.

సూచన: శ్రీ సాయి సాగర్ సంపుటి 13, సంచిక 9, జనవరి 2005.

# 59

## శైలేష్ యొక్క ఆనందకరమైన అనుభవము

ఒకసారి శైలేష్ తన భార్య రాజశ్రీ, తల్లితో పూనె నుండి నాసిక్‌కు తీర్థయాత్ర చేయసాగెను. అతని భార్య మొదట షిర్డీ వెళ్ళి పిమ్మట త్రయంబకేశ్వర్ చూచి వెనుదిరుగుదామనెను. కాని అతని తల్లి మొదట త్రయంబకేశ్వర్ వెళ్ళవలెననుటచే, అతనంగీకరించెను.

వారు షిర్డీ చేరగనే, వెంటనే గదికిపోయి, స్నానపానాదులు ముంగించుకొని గుడి సముదాయమునకేగిరి. శైలేష్ సమాధి మందిరము దర్శనమే ముందుయని "చావిడి"కి దారితీసెను. కొంత సమయము బాబా ఛాయచిత్రము ముందు కూర్చుని కళ్ళు మూసుకొని ధ్యానములోనుండగా నొక దివ్యదర్శనములో బాబా విష సర్పములతో నాడు కొనుట చూచెను. బాబా బిగ్గరానరచెను. "నేనే త్రయంబకేశ్వరుడను. మీరు బయలు దేరుటకు ముందు మిమ్ములను సువాసన గల ముక్కలుగ (పొడెముగా) చేసెదను.

శైలేష్‌కు బాబా మాటలు అర్థము కాలేదు. బాబా వ్యాఖ్యలు తనను తను పొడిగా, ముక్కలుగా చేయుటయేమియో తెలియలేదు. తరువాత వారు సమాధి మందిరమునకు వెళ్ళిరి. అక్కడ జనము విపరీతముగా నుండిరి. ఎలాగుననో నెట్టుకుంటూ వెళ్ళగా శైలేష్ బాబాపాదుకలపై శిరస్సునుంచి నమస్కరించుటయెట్లని యలోచింపసాగెను. అనుకోకుండ తనవంతు వచ్చు సరికి భక్తులు కొంచముండగా, ఒక సువాసనాభరిత గంధము చుట్టుముట్టినది. ఆశ్చర్యకరముగా ఆ సువాసన తన బట్టలకు తనవంటికి, మరి చేతిలోని సంచికి వచ్చినది. చాలా సంవత్సరముల తరువాత కూడ యాసుగంధము తన చేతి సంచికి యున్నది.

శైలేష్ భార్య రాజశ్రీ ప్రార్థనా మందిరములో షిర్డీలో కొనిన బాబా విగ్రహము (బొమ్మ) ఉన్నది. సమాధి మందిరములోని విగ్రహమువలె ఆ బొమ్మకు రాజశ్రీ బంగారు కిరీటమును, మంచి చక్కని యుత్తరీయము రుద్రాక్షదండను మెడకు వైచి అలంకరించినది. అక్టోబరు 2004 ప్రాంతమున రాజశ్రీ కొక అనిర్వచనీయమైన అద్భుత యనుభవము కలిగెను. ఒక ఉదయపు సమయమున ఆమె ఆ దైవ విగ్రహమును పూజించుచుండగా, బాబాను చూచినది, ఆయన అన్నారు. "నా తలవెంట్రుకలు మురికిగాయున్నవి అంటుకొనుచున్నవి. ప్రతిరోజు నీవు పాలతో స్నానము చేయించిన, తరువాత బంగారపు జలతారపు యుత్తరీయము నన్ను గుచ్చు కొంటున్నది. నీవు నా చిరిగిన "కఫ్నీ"ని బాగుచేయ మనిరి. భయముతో వణుకుచు రాజశ్రీ "ఆయన పాగా (ప్రివేశ్) ను తీసి

వేయదునా అనగా బాబా "అవును తీసివేయ"మనెను. మెల్లగా పాగాను తీయగా పెద్ద జుట్టు క్రిందకు రాసాగెను. అనేక చాపలు తివాసీలు వేసినను, ఆ తలనీలాలకు సరిపోవు, కారణం యింకను కొంతజుట్టు నేలపై యున్నది. ఆ శిరోజ సముదాయము మధ్య యొక ఆకుపచ్చ పాము వుంది. రాజశ్రీ భయముతో జంకసాగెను. బాబా మృదువైన యోదార్పు కంఠములో "భయమువలద"నెను. తరువాత రాజశ్రీ బాబా శిరోజములకు యభ్యంగన స్నానమాచరించి, తలకు పాగా చుట్టి, ప్రివేశ్‌ను ముడివైచెను. తరువాత చిరిగిన కఫ్నీని బాగుచేసెను.

ఇదంతయు జరిగిన తరువాత బాబా రెండు జోలెలను రాజశ్రీ ముందించి "నీకు కావలసినవి తీసుకొమ్మనెను. ఒక సంచి నిండా మణులు రత్నములున్నవి. రెండవ దానిలో భిక్షకు వచ్చిన యాహార పదార్థములున్నవి. వెంటనే రాజశ్రీ యన్నది. "బాబా నీ బిక్ష నుండి కొంత ప్రసాదమివ్వండి". ఆవెంటనే రాజశ్రీ తన ధ్యానము నుండి బైటికి వచ్చినది.

కొన్ని సంవత్సరముల క్రితం రాజశ్రీ భర్త ఆమెపై అలిగి అసంతృప్తితో "రాజశ్రీ ఒక పాత్ర తెచ్చి అందులో "ఊదిని" వేయి". బాబా వారి ఊది పొట్లము లిక్కడపడినవి. మనము అతి పవిత్రమైన బాబా వారిచ్చిన కానుకను అగౌరవ పరిచినామ"నెను. వారి యింట "ఊది"ని ఒక పెద్ద కాగితములో నుంచి, దానిని మడిచి పొట్లముగా చేయుదురు. కాని రాజశ్రీ తన భర్త చెప్పినది పూర్తిగా మరచెను.

కొన్ని వారముల తరువాత రాజశ్రీ ఒక పాత స్నేహితురాలిని కలియగా ఆమె తన యింటికి రమ్మని పిలువగా, రాజశ్రీ వారితో వెళ్ళెను. వారు టీ త్రాగుచు, తినుబండారములు తింటూ మాట్లాడు కొనసాగిరి. రాజశ్రీ సెలువు కోరగా, స్నేహితురాలొక యిత్తడి భరిణ, గణేశు బొమ్మ కల దానిని, యిచ్చెను. అప్పుడు రాజశ్రీ తన భర్తతో జరిగిన సంభాషణ, "బాబా ఊదిని గురించన విషయము". చెప్పెను. రాజశ్రీ "నేను ఆ విషయము పూర్తిగా మరచితిని. కాని బాబా ఎన్నడు మరచిపోలేదు. కనుకనే మన కలయిక కూర్చెను. నేను మీయింటికి వచ్చుట, అనేక బహుమతులతోపాటు ఊదిని భద్రపరచుటకు చక్కని భరిణను నాకు బహుకరించుట. నేను నా భర్తకిచ్చిన వాగ్దానము గుర్తు చేసితి"వనెను. "నా బాబా ఎంత దయార్ధ్ర హృదయుడు, కరుణామయుడు. నేను హృదయపూర్వకముగా నీవిచ్చిన కానుకకు అభివందనములు తెలుపుచున్నా"ననెను.

సూచన: శ్రీ సాయి సాగర్ సంపుటి 13, సంచిక 9, జనవరి 2005.

# 60

## బాబా తన భక్తులను రక్షించును

సింధు దుర్గ జిల్లా మాల్వాన్ నివాసి మాయా.ఎ.సావంత్. ఒక భక్తుడు, ప్రస్తుతం ముంబయి లోని కుర్లాకి మకాము మార్చారు. కొద్ది సంవత్సరముల పూర్వము నవంబరు నెలలో అతని మామగారు స్వర్గస్తులైరి. ఆ సంవత్సరము, దీపావళి సెలవులలో మాయా 6 సం॥ కుమారుడు వైభవ్ తన స్నేహితుని యింటికి దీపావళి పండగకు పెద్ద ఎత్తున చేయు సంబరములుచూడ వెళ్ళెను. అతని స్నేహితుని యిల్లు దీపములతోను, దండలతోను, యితర యలంకారములతో నుండుటచూచి చాలా ముగ్దుడయ్యెను.

వైభవ్ యింటికి వచ్చి వారింట దీపావళికి కావలసిన యత్నము లేమి లేకపోవుట ప్రశ్నించెను. “ఈ సారి మనయింట దీపావళి యందరివలె జరుపరా” దనెను. అతని తాత స్వర్గస్తులైనందున పెద్ద సందడి లేకనే జరుగువని చెప్పెను. కాని మాయ బాబావారికి నైవేద్యము కొఱకు కొన్ని పిండివంటలు చేసి, కొన్ని “కారా” సరుకులనంగడి నుండి కొనితెచ్చింది.

కొంత సమయము తరువాత యీమె పెద్దకుమార్తె జ్యోతి మధ్యాహ్న భోజనము చేయుచుండగా బియ్యపు మూట కానరాలేదు. మాయా యది యలమార పైన యున్నదనెను. జ్యోతి మేజా పైనెక్కి, డబ్బాను క్రిందులకు తెచ్చెను. ఆమె తెరచి కేక వేసి రమ్మని అరచెను. మాయ కుమార్తె జారిపడెనని భ్రమపడి పరుగునవచ్చెను. జ్యోతి తల్లికి యాడబ్బాయిచ్చెను. కాని యందు వేరు విధములైన తీపి పదార్థములు తిను బండారములున్నవి అవి యన్నియు అప్పుడే తయారు చేసిన వాటి వెలె యున్నవి. మాయా చేతులను జోడించి “జై సాయిబాబా” అనెను. అప్పుడే ప్రక్క నుండు “విజు” (ఆమె కూడా సాయి భక్తురాలు) వంట గదిలోకి వచ్చి “నాకు కూడబాబా ప్రసాదము ఇవ్వమని” అడిగెను. ఒక సంవత్సరము తరువాత మాయా మాల్వాన్‌లో వారి స్వగృహమునకు వెళ్ళినది.

ఒక రోజు పెళ్ళి జరిగి ముంబయిలో నివాసముండిన తన కుమార్తె నుండి “టెలిఫోను” వచ్చెను. “తన భర్తకు ‘ఆస్తమా’ (ఉబ్బసవ్యాధి) వచ్చినదని”. మరుసటిరోజు మాయా భర్త కలసి రైలు స్టేషనుకు రాగా వారికి “రిజర్వేషను” లభించలేదు. సాధారణ టిక్కెట్లతో రైలెక్కిరి. రైలు పెట్టెలో చాలారద్దీ యున్నది. ఐనను లోనికి వెళ్ళ గలిగిరి. మాయా భర్త కూడ వయస్సు మళ్ళిన వారు. 12 గం॥ నిల్చుని ప్రయాణము చేయవలయును, కాని బాబా వారికి సహాయపడునని

తలచి యాపేరును జపింపసాగెను.

తరువాత స్టేషనులో నొక పొడవాటి వ్యక్తి పెట్టెలోనికి వచ్చెను. జనములోనికి త్రోసుకొనివచ్చి, క్షణమాగి, పెట్టె కలియచూచెను. వెంటనే,కిటికి ప్రక్కనగల యొక స్త్రీని, బాలును గమనించి "మీకు టిక్కెట్లు యున్నావా" యనెను. టిక్కట్లు కొనలేదని చెప్పగా అక్కడ నుండి ఖాళీ చేయమనెను. తరువాత మాయ వద్దకు పోయి మీరా జాగాలో కూర్చుండమనెను. "మీకేమైనా యిబ్బంది కలిగినచో తరువాత పెట్టెలో తాను నుండెదనని, తనకు చెప్పిన వారికి సహాయపడుదునని, తాను తుదివరకు నుండెదనని" పలికెను.

కొంత సేపటికి పెట్టె ఖాళీకాగా, తమకు సహాయపడిన వ్యక్తికి కృతజ్ఞతలు తెలుపుటకు మాయా భర్త వెళ్ళగా, తరువాత పెట్టెలో అతను కనిపించలేదు. ఎక్కడా రైలు మొత్తములో అతడు లేడు. మాయ, భర్తయు కదులుచున్న రైలు నుండి ఎక్కడకు పోయేనని ఆశ్చర్యపోయిరి. తరువాత బాబాయే వారికి సహకారిగా వచ్చెనని తెలుసుకోగా, మాయా పోడవాటి మనిషిగా వచ్చినది బాబాయే యని. "నేను మీకు సహాయకారిని. ఎల్లవేళల మీతో ఉంటానని" యా పోడవరి చెప్పిన మాటలు గుర్తు చేసుకొనెను.

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక జనవరి–మార్చి 2013

# 61

## విజయకుమార్ ఊది శక్తిని అనుభవించుట

తరువాతి రెండు లీలలు పూనే వాసి వి.డి.మూలె యను పి. విజయకుమార్‌ను గూర్చి:

విజయకుమార్ తండ్రి బాబాకు గొప్ప భక్తుడు. తన ఉద్యోగంలో విశ్రాంతి సమయము బాబా సేవకే నియోగించెను. అతనే భివపురి కాసర వద్ద నాసిక్– ఇగత్‌పురి రైలు మార్గములోనున్నది. శ్రీసాయి మందిర నిర్మాణమునకు చాలా వరకు కారణభూతులు, సహాయకులు ఆయన నుండే విజయకుమార్, తనకు వీలైన రీతిలో, బాబాకు సేవలు చేయుట నేర్చిరి.

విజయకుమార్ బాల్యములో, బహు సాహెబ్ లోంబర్ ఇతనిపై చాల దయ చూపిరి.వీరు పూనా–సతారా మార్గములో గల శ్రీసాయిబాబా మఠమును, బాబా సహాయముతో నిర్మించిరి. లోంబార్ బాబా దీవెనలు పొందిరి. తన పరీక్షకు ముందు, విజయకుమార్, తన స్నేహితులతో కలసి, లోంబార్ గృహమునకు పోయి, వారి దీవన పొందుదురు. ఆ బాలురు యింటికి రాగానే, వారినుత్తేజపరచి, “మీరు బాబాను పరీక్షల సమయముననే తలచెదరు. మరి సంవత్సరములో యితర సమయములో మీకు ఆయన జ్ఞాపకం రారా?” తరువాత విజయకుమార్ వైపు తిరిగి “నీవు నాయకుడవు. వారి లాగే నుందువా? బాబాయే యేమి చేయవలయునో అది చేసెదరు. “ఊది”, ప్రసాదములు తీసుకొని. ఇంటికి పోయి, శ్రద్ధగా చదువుము. తరువాత అతని భుజము తట్టాను. అతను స్నేహితులతో యింటికి వెళ్ళాడు.

విజయకుమార్‌చెప్పారు. “ఆరోజులలో విధ్యుత్‌సరఫరాలేదు అందుచే అర్థరాత్రి వరకు నూనె దీపములకాంతిలో చదివి, పరిక్షలకు వెళ్ళెదము. ఇదే విధముగా మొత్తము పరీక్షల నిత్తుము. నాకు బాబావారి ఊదిని బహు సాహెబ్ మాకిచ్చుట చేత నాకు ఈ పరీక్షలు బాగా రాయగలనని నమ్మకము.

ఒకసారి విజయకుమార్ తీవ్రమైన యస్వస్థతతో అలసిపోయిరి. వేద్యము చేయించికొనినను యతనికి స్వస్థత చేకూరలేదు. రెండుమార్లు వైద్యులను మార్చారు. వారి నుండి నెల రోజులకు పైననే వైద్యము పొందినను బాగుపడలేదు. ఒక రోజు విజయకుమార్, వైద్యుని వద్దకు పోగా సూదిమందు నిచ్చి యింటికి పోమ్మనెను. ఇంటికి వచ్చి పడుకుని నిద్రించెను. వెంటనే యతనికి బాబా మాటవినిపించెను. “నిద్రించుచున్నావా? లే నీ కొఅకు

ప్రార్ధన చోట పీటపై "ఊది" యుంచితిని. దానిని పూజించు. ఆలస్యమెందుకు? వెళ్ళు తీసుకో! విజయకుమార్ బాబా తన వద్ద నిలుచుని యుండుట చూచెను, వెంటనే లేచి, ఊది భరిణె తీసుకొని, బాబా ముందు పట్టు కొనెను. బాబా కొంచము ఊది తీసుకొని, కళ్ళు ముసుకొనెను. తరువాత ఆ ఊదిని భరణెలో వేసారు. మొత్తమంతయు కలిపెను. తరువాత అన్నారు. "ఇది సరే, అల్లా మాలిక్ పైనుండి చూచుచున్నాడు ప్రతి రోజు ఉదయము, సాయంత్రము ఊదిని నీట కలిపి, లోనికి తీసుకో కొంత నుదుట ధరించు." తరువాత విజయ కుమార్ బాబా పాదాలకు మోకరిల్లి శిరస్సు వంచి నమస్కారము చేసాడు. అంతలో కల ముగిసింది. విజయకుమార్ కళ్ళు తెరిచి బాబా కొఱకు చూచెను, కాని బాబా అదృశ్యమయ్యేరు విజయకుమార్ బాబా యనుజ్ఞ పాటించి స్వస్థత పొందెనని వేరే చెప్పనవసరము లేదు.

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక: సంపుటి 7, సంచిక 2, ఏప్రిల్–మే 2009

# 62

# బాబాగారి దయచే విజయకుమార్ ఆశీర్వదింపబడుట

ఒక సమయములో విజయకుమార్ తన జీవతములో అనేక ప్రతికూల పరిస్థితుల నెదుర్కొన వలసి వచ్చెను. ఏదియు అతనికి యనుకూలించలేదు. తను కష్టముల కడలిలో మునుగుచున్నట్లు భావించెను. ఎందుచూచినా యతను నిరాశనే యెదుర్కొనెను. అతని కుటుంబీకులు, స్నేహితులూ తనకి ప్రతికూలించిరి. అదంతయు యతని జీవితములో భౌతిక, మానసిక ఆరోగ్యము మీద దాడి చేయగా,యేమి చేయుటకు పాల్పడలేదు. తన జాతకము తీసుకొని యొక ప్రసిద్ధ జ్యోతిష్కుని వద్దకు వెళ్ళగా, బాగా పరిశీలించి, యతనికి యేది కష్టములు కల్గించుచున్నదో చెప్పలేకపోయెను. అతనిని గ్రహముల ప్రతికులతకు సరియైన సమాధానమివ్వలేకపోయెను.

తుదకు బాబా వద్ద శరణుకోరి వారి దీవనలు పొందుటకు మానసికముగా ప్రయత్నించెను. విజయకుమార్ తన జాతకము తానే తెలిసికొని తద్వారా జోతిష్కములోని యనేక విషయములనెరింగెను. అతను జ్యోతిష్కమును తీవ్రముగా పరిశోధించి, తృప్తిపడక అప్పుడు ప్రసిద్ధిలోనున్న "భవిష్యవాణిని" కూడ చదివెను. విజయకుమార్ సంఖ్యాశాస్త్రము, రత్నములు, మణులు (జమ్సు) గురించి, వాస్తుశాస్త్రము, వ్రాతను (దస్తురి) గురించి, మరి యనేకములను పట్టుదలతో అభ్యసించాడు. ఆసమయములోని అనేకులు తనకు సహాయము చేసి త్రోవ చూపినను సంతృప్తి చెందలేదు. మనశ్శాంతి పొందలేదు, తన జీవితములో యేదో తెలియని లోటు కనపడింది.

విజయకుమార్ ఉద్యోగరీత్యా యనేక మార్లు షిర్డీ వెళ్ళ వలసి వచ్చెను. అందుకు చాలా ఆనందపడెను. షిర్డీ వెళ్ళిన ప్రతిసారి మొదట ద్వారకామయికి వెళ్ళి సాగెను. కారణం బాబా ద్వారకామయిలో 60 సంII నివసించి, తన భక్తులకు యనేక మార్లు తన లీలలద్వారా తన అనుగ్రహము చూపెను. షిర్డీలో ఉన్నప్పుడు, ద్వారకామయిలో బాబాను ప్రార్థించి, వారి నామపారాయణముచేసి, అక్కడ చాల సమయము కూర్చుని శాంతిని పొందెను. కాని తన ఉద్యోగ రీత్యా ఎక్కువగా ప్రయాణములో గడుపుచు, తక్కువగా బాబా సేవ చేయసాగెను.

అప్పుడు కాలక్రమేణ విజయకుమార్ షిర్డీ వెళ్ళలేకపోయెను. అతని దృష్టి ఉద్యోగముపైన, "భవిష్యవాణి" పైన నిలిచెను. ఒక రోజు పనిభారముతో

మధ్యాహ్నము భోజనము చేయలేక పోయాడు. చాలా అలసటతో యిల్లు చేరెను. పడకపై చేరుటకు వేచియుండక, బాబా పటము యేదురుగ నిల్చోని, ఊదివత్తి వెలిగించి, ప్రార్ధన చేసి. అప్పుడు పడుకొన్నాడు.

మరుసటి దినము ఉదయము 4 గం॥ సమయములో కలలో తాను ద్వారకామయిలో ఉన్నట్లుగ, అదియు చాలపూర్వకాలపు ద్వారకామయిగా ఉండెను. అందు 4 ప్రక్కలరాతిగోడలు, పైకి పోవుటకు చాలా మెట్లు, ముందు విశాలమైన స్థలమున్నది. ఒక మూల మట్టితో కట్టిన గుడిసె, ప్రక్కన రెండు గదులు ఉన్నాయి. బాబా ముందు స్థలములో కూర్చుని ఒక పుస్తకము చదువుచుండెను.

విజయకుమార్ అనుకొనెను. "బాబాయే పూర్తి అదినాయకుడు ఆయనకు మరియు సర్వంతర్యామి ఆయన మరియేమి చదవక్కరలేదు. అతని ఉత్సుకత పెరిగి బాబా యేమి చదువుచున్నాడో చూచుటకు వెళ్ళెను. సమీపించిన కొలది బాబా యతంయు నెరిగి ప్రేమతో చూడసాగెను. తరువాత బాబా పుస్తకము మూసి గదులవైపు బాబా నడిచారు. "బాబా వెంటనడచి విజయకుమర్" గది చేరగనే అక్కడ తలుపు కఱ్ఱలలో నడ్డముగా బంధింపబడెను. విజయకుమార్‌కు గణుగాపూర్ గుర్తుకు వచ్చెను. ఆ నర్సింహా దేవాలయములో సరస్వతి నిర్గుణ పాదుకలు యుంచబడి ద్వారమునకు కడ్డముగా యొక కఱ్ఱ యేటవాలుగా ''కాకడ మరియు మధ్యాహ్న 'ఆరతి' సమయమున యుంచబడును. (దైవమునకు ప్రసాద సమర్పణ చేయునప్పుడు), కాని విజయకుమారే కఱ్ఱలను తీసుకొనిలోనికి వెళ్ళాడు.

బాబా ఒక కఱ్ఱ మంచముపై కూర్చుండెను. దాని మీద పాతదైన మరియు పూసల చాప పరచబడినది. గది మూల యొక కుండలో నీరు ఉన్నది. విజయకుమార్ భయపడుచు, సందేహించుచు ముందుకు సాగి నమస్కరించెను. బాబా చూచి "ఇక్కడకెందులకు వచ్చితివి? నీకేమి కావలెననెను. అతి భక్తితో వినయముగా "బాబా నీకంతయు ఎఱుకయే. ఏల ప్రశ్నించెద"వనెను. బాబా "సరే, మంచిది". విజయకుమార్ చెప్పసాగెను."బాబా నాకు సరియైన మార్గము చూపుము. నేను యటుయిటు తిరుగాడను. అప్పుడు నీవు చూపిన మార్గములో యనుసరించెదను. "అంతబాబా" సరే. ఈ గదిని ఊడ్చి, శుభ్రము చేయి. మూలమూలలా తుడువుము. అంతేకాదు. యీ మంచుము క్రింద శుభ్రము చేయి. గది తళతళ మెరువవలెను. ఆమూల చీపురు కలదు".

ఒక మంచి వినమ్రతగల బాలుని వలె గది ఊడ్చెను. చివరగా బాబా తృప్తి చెందిన తరువాత, సందేహించుచు విజయ కుమార్ తన జాతకము

బాబా ముందుచెను. బాబా యేమని అడిగి జాతకము తీసి చూచెను. తరువాత తాను కూర్చున్న పూసల చాపక్రింద నుంచి, ఒక పాత డబ్బాతిసి, అందులోంచి కొన్ని పటిక బెల్లం తీసి విజయకుమార్ చేతులయందుంచెను. విజయకుమార్ బాబాకు కృతజ్ఞతతో నమస్కరించి గది బయటకు వచ్చాడు. కల ముగియగనే అతడు మేల్కొన్నాడు. తరువాత స్నానమాచరించి యొక గంట కాలము బాబా నామస్మరణ చేసెను. తరువాత తన జాతక పుస్తకము తీసుకొని సతారా మార్గములోగల బాబా మఠమునకు పోయి, విగ్రహము ముందు నిలుచుని తన హృదయపూర్వకముగా బాబాకు కృతజ్ఞతలు తెలిపెను. తరువాత తాను తెచ్చిన జాతక పుస్తకమును మడిచి, బాబా విగ్రహము మీద కప్పిన యుత్తరీయము క్రింద ఉంచెను. మరియొక సారి కళ్ళను మూసుకొని బాబాను ప్రార్థించాడు.

ఒక పిన్న వయస్కుడైన పూజారి ఆతనితో "చాలకాలము తరువాత బాబా మఠమునకు వచ్చితివి బాబా నీపై "లీల" చూపించియుండవచ్చు"ననెను. విజయకుమార్ యంగీకార సూచనగా తలయాడించెను. పూజారి అతనికి, కొబ్బరికాయ, బాబాదండ, కొన్ని కోవాబిళ్ళలు ప్రసాదముగా ఇచ్చెను. ఆతను ధుని వద్దకేగి, తాను మరెన్నడు తనజాతకమెవ్వరికి చూపనని నిశ్చయించుకొన్నాడు. ఇప్పుడు పూర్తి మనశ్శాంతి పొంది, తన పనికి వెళ్ళాను.

ఆ సాయంత్రము విజయకుమార్ తన కలను గూర్చి చాలా గట్టిగా ఆలోచించాను. దాని అంతారార్థము తెలిసికోసాగాడు "మానవ దేహము యొక యిల్లు. అది నెల్లప్పుడు దుమ్ము ధూళితో యుండును. ఆదుమ్మే లోపలగల ఆరు అంతః శత్రువులు అనగా గర్వము, కోపము, కోరికలు మొదలైనవి. ఆదుమ్ము పారత్రోలవలెను. మన చెడు నడవడిని, భావములను తొలగించాలి. అప్పుడే సద్గురువు దీవనలు, కరుణ పంచదార స్ఫటికముల వలె పొందగలము. మన జీవితమునకు తీపి తోడై మనకు సరియైన జీవిత పథము లభించును. అదే జ్ఞానమార్గము, మన జీవితమును యింకను మధురముగా జేయును. ఈ యనుభవమతనికి మరింత యుత్సాహమును, ఆశను ప్రసాదించగా, అతని పరిస్థితి మరింత బాగుపడి వృద్ధిచెంద సాగెను.

విజయకుమార్ జ్యోతిష్క సూచనలు మరింత ఖచ్చితము, శుద్ధము కాగా, యతని స్నేహితులు, బంధువులు తన సలహాల కోసము రాసాగిరి. బాబా దయవలన తన ఆర్థిక పరిస్థితి మెరుగయ్యేను. తరువాత గృహము నిర్మించుకొని, వివాహమాడి, సౌఖ్యముగా జీవించసాగెను.

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక: సంపుటి 7, సంచిక 2, ఏప్రిల్-మే 2009

# 63

## బాబా వివేక్ కుటుంబమును పోషించుట

బాబా దయ కరుణ లేనిచో జీవితములో యేదియు విలువైనది కాదనుటకు ముంబయి భక్తుడు వివేక్ మజ్‌గావ్‌కర్ ఒక ఉదాహరణ. ఆయన జీవితము బాబా చుట్టూ తిరుగును. ఒకసారి బాబాయే అతనిని అలక్ష్య యవమాన పూరితమైన జీవనము నుండి రక్షించెను. ఇప్పుడు బాబా దయవలన తాను సుఖముగా, సంతోషంగాను నున్నాడు.

ఒకసారి అతని బంధువులాతనిని షిర్డీ తీసుకొని పొమ్మనిరి. ఆ సమూహములో పిల్లలు ఆడవారు ఉన్నారు. ఆయన ఒక పెద్ద వ్యాన్ అద్దెకు తీసుకొని వారందరిని షిర్డి సంతోషంగా తీసుకువెళ్ళాడు. రాత్రికి బస చేసి ఉదయమే "కాకడ హారతికి" వెళ్ళిరి. తృప్తికరముగా బాబా దర్శనమైంది. ఉదయపు ఫలహారమైన తరువాత వారందరు సిద్ధమైరి. "అక్కల్‌కోట చూడాలని అనుకొన్నారు". వారి సామానులు తీసుకొని ప్రయాణమునకు సిద్దమైరి. సమయము 11 గం॥. "అక్కల్‌కోట" షిర్డీకి చాలా దూరమని వివేక్‌కు తెలియదు. డ్రైవరుని అడుగగా రెండు గంటల సమయమగునని తెలిపెను. వివేక్‌కు డ్రైవరు కూడ "అక్కల్‌కోట" మార్గము, సమయమెంత కావలెను అను విషయములు యెరుక లేదు 2గం॥లో "అక్కల్‌కోట" వెళ్ళుదమని ఒంటి గంటకు మధ్యాహ్న భోజనము చేయవచ్చుననుకొనిరి.

2 గంటల ప్రయాణం తరువాత కూడ "అక్కల్‌కోట" పరిసరము కానరాలేదు. వివేక్‌కు తామెక్కడున్నామో తెలియలేదు. డ్రైవరు వారిని దగ్గరకు చేరితిమని పదేపదే చెప్పసాగెను. చివరగా డ్రైవరు మార్గము షోలాపుర్ ద్వారా యున్నదని మార్గముపై గల గుర్తులనుండి గ్రహించెను. ప్రతిసారి తాము "అక్కల్‌కోట" చేరుదుమని చెప్ప సాగెను. తుదకు రాత్రికి, అలసట ఆకలితో వారు యక్కలకోట చేరినారు.

అక్కల్‌కోట ఒక కుగ్రామము. వసతులులేవు. వివేక్ మొదట స్త్రీలు పిల్లలుండుటకు జాగా చూచి, తరువాత భోజనమును గూర్చి వెతుకవచ్చుననుకొనెను. సంస్థాన్ వారి భక్తనివాస్ నిర్మాణములో నున్నది కావున అక్కడ వసతి యేర్పాట్లు లేవు. చుట్టు పట్ల గల యన్నియు రాత్రి సమయము గావున మూయబడినవి. అందుచే వివేక్‌కు బస, తినుటకు రెస్టారెంట్లు లేవు. పిల్లలు ఆకలితో అరచుచుంటిరి, వారి పరిస్థితి దయనీయము. అతను డ్రైవరుతో ముఖ్య మార్గము గుండా కొలది దూరము పోయినచో

తిండి దొరకునని చెప్పెను. కాని ప్రతిచోట నిర్మానుష్యముగ, చీకటిగా ఉన్నది. తుదకు యొక తమలపాకుల దుకాణము, దానినానుకొని రేకుల పాక ఉన్నవి. ఆకలి దహించుచున్నందున అక్కడియజమాని నడుగగా అంతయు మూసి ఉన్నది. తిండిదొరకుట దుర్లభమని చెప్పెను. అత్యాకలితో ముందుకు వెనుకకు తిను ప్రదేశములు కొరకు వెతుకగా యొక దుకాణము కనపడెను. అక్కడి యజమానిని ప్రార్థింప అతనేమి చెయును? అతి దయతో వారిని మాటలను జాలితో విన్నాడు.

తుదకు గ్రామములోనికేగి భక్ష్యములేమైన దొరకునని వెతుకగా నిరాశయే మిగిలినది. అంతయును నిష్ఫలముకాగా బాబాను పిలిచి "నాకెటువంటి పరీక్ష పెట్టితివి? చిన్న పిల్లలు వెంటనున్నారు. వారి పరిస్థితి చూడలేకున్నాను. మలమల మాడుచుండిరి. వారికొఱకైనా కొంత తిండి ప్రసాదించమని" వేడెను. వివేక్ డ్రైవర్‌ని తాము మొదట చూచిన దుకాణమునకు పోనివ్వమనెను. అక్కడ జరిగినదానికి అతడు దిగ్భ్రాంతి చెందెను. వారాదుకాణము చేరు సరికి దుకాణదారుడు పరుగు పరుగున రమ్మని, ఆగమని పిలచెను. "ఆగండి! లోనికి రండ"ని ఆహ్వానించెను. వివేక్‌కు యేమి జరుగుచున్నది, యేమగు చున్నది తెలియలేదు. వారందరు ఆ హొటలుకి వెళ్ళగా వరుసన నాలుగు, యైదు స్టీలు బాల్చీలతో వేడి వేడి తినుబండారములున్నవి. ఒక బాల్చీలో జీడిపప్పు సరుకులుండగా, మరి మిగిలిన వాటిలో "ఆలుకూర", పూరీలు, "అన్నము" పప్పుతో కూడి మసాల సరుకున్నది. ఆశ్చర్యముతో వివేక్ "కొద్ది సేపటిముందు నాతో యేమి లేవంటివి. ఇప్పుడివన్నీ యెచట నుండి వచినవ"ని ప్రశ్నించెను. అందుకాతడు "మీరు వెళ్ళగానే యొక ముసలివాడు వీటన్నిటితో వచ్చి యీ భోజన పదార్థములనిచ్చెను. ఆయన "నా పిల్లలు యాకలితోనున్నారు. వారు కొంత సమయములో వచ్చెదరు. ఈ భోజనమారగింప చేయు" మనెను.

వెంటనే వివేక్‌కు తెలిసినది. బాబాయే యీ కరుణా పూరిత కార్యము చేయునని. వెంటనే వారు కూర్చుని అమృతోమయమైన ఆ ప్రసాదమారగించిరి. ప్రతి ముక్క తునక తినునప్పుడు, కృతజ్ఞాపూరిత జలధారలు కంటినుండి కార్చబడినవి. వివేక్, బంధువులు "అక్కల్ కోట"లో రెండు దినములుండిరి. తరువాత వెళ్ళునప్పుడు యా తమలపాకుల దుకాణము యజమానికి కృతజ్ఞతలు తెలిపిరి. ఆయజమాని తెలియజేసెను ఏమంటే "ఆ వృద్ధుడు మరి తన బాల్చీలను తీసుకొనుటకు రాలేదని."

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక: సంపుటి 7, సంచిక 2, ఏప్రిల్ – మే 2009

# 64

# కదం గృహమును బాబా అనుగ్రహించిన విధానము

బాబా "మంగళాచరణము"లో చెప్పబడినది. "కుంటివాడుకూడ పర్వతముల నెక్కగల"దని. బాబా దయతో యేదియుకూడ, యతిదారుణ పరిస్థితులలో కూడ అసాధ్యముకాదు.

లక్ష్మణ్ రంజీవ్ కదం పర్వతసమానమైన యిబ్బందులలో ఉన్నాడు. కద ఒక ఖార్ఖానాలో యొక నీచ వృత్తి పనివాడు. అతను చదువరికాడు. అందుచే తన పనిలో వృద్ధిరాదు. జీతము తక్కువ, కుటుంబములో జనమనేకులు. కాని దరిదాపు 3 సంవత్సరముల పూర్వం ఒక పెను మార్పు వచ్చింది. మాంసాహారము తినుట మానెను. తులసి మాల ధరించును, ఆధ్యాత్మిక జీవనము గడుపును. అప్పుడే యొక ఘోర సంఘటన సంభవించినది.

ఒక రోజున పనిలో నున్నప్పుడు, ఒక యినుప ముక్క యెగిరి వచ్చి యెడమ కంటిలో పడింది. దానికై మూడు నెలల వైద్యము జరిగింది. కాని ఆతని చూపు పూర్తిగా పోయినది (ఆకన్నులో) తరువాత కంటి తీసివేయవలసి వచ్చినది. ఈ బాధలున్నప్పటికి కదం మనస్సు పోగొట్టుకొనక, తనతలరాతగా భావించి పనిలోనికి పోయెను.

ఈ పరిస్థితులలోనే, పాత యిల్లు, పెరిగే కుటుంబమునకు చాలని కారణమున వడ్వాల్‌లో యొక పెద్ద గృహము నిర్మించుకొనెను. ఆగృహములో దయ్యములున్నవని, వారు నిద్రించునప్పుడు యెవరోవచ్చి వారి ముఖముపై కొట్టుచున్నారని ఆ ఇంటి సభ్యులు అన్నారు. కదం యది క్రొత్త యిల్లు కావున దయ్యములు మొదలగునవి యుండవనెను. కనుక కదం స్వయంగా యాగృహములోనికి వెళ్ళి అక్కడ నిద్రింపసాగెను. ఆరాత్రి బాబాను గూర్చి అద్భుతమైన కలవచ్చెను. అందులో బాబా తనవైపు కొన్ని అడుగులు నడచెను. ప్రతి అడుగుకు యొక యెఱ్ఱని పద్మముండెను. ఆవిధముగ కల ముగిసెను.

కదం దానియర్థమునకై పలువురనడిగెను. ఎవరు సరియైన సమాధానమివ్వలేదు. అందుచే కదం బాబాకు చిన్న గుడి కట్టదలచాడు. అందుచే బాబా తన గృహమున వసించుననుకొనియెను. అప్పుడే తను పని చేయు కార్ఖానా యజమాని పరిహారముగా రు. 32,000/- యిచ్చెను. వెంటనే

కదం ముంబయి వెళ్ళి 2 అడుగుల ఎత్తుగల బాబా విగ్రహముతెచ్చెను. దానిని సాంప్రదాయ బద్ధముగా గుడిలో ప్రతిష్ఠించెను. బాబా తన గృహములో (గుడిలో) ప్రవేశింపగానే కుటుంబమంతయు క్రొత్త యింటికి విచ్చేసిరి. చాల సుఖముగా నుండిరి. కారణం బాబా వారింటికి విచ్చేసి రక్షించును కావున.

సూచన: శ్రీ సాయి లీల పత్రిక: సంపుటి 67, సంచిక 8–9, దీపావళి1988

# 65

# సత్యవాన్ మధ్యాహ్న భోజన అతిథి

సత్యవాన్ దేవేంద్ర పంచాల్ పూణెలో యొక చిన్న గ్యారేజ్ గల కారు పనివాడు. అతను బాబా భక్తుడు తన యింటి వద్ద గల ఇస్కాన్ మందిరములో సేవలిందించును.

జూన్ 2008లో మధ్యాహ్నం 12గం॥ దాటినాక, గుడిలో సేవలందించి తన గృహమునకు వచ్చాడు. అతని భార్య మధ్యాహ్న భోజనము పెట్టుటకు ముందు కొంత సమయము కూర్చుండ మనింది. అప్పుడే ద్వారము వద్ద శబ్దమురాగా సత్యవాన్ వచ్చినదెవరోయని వెళ్ళెను. ఒక వృద్ధుడు, తెల్లని టోపీతో, మరి తెల్లని చొక్క, తెల్లని ధోతి ధరించి, భోజనమునకు తెల్లని "జోలి"తో నిల్చుని యుండెను. అతనికి తెల్లని గెడ్డము మీసములున్నవి కాని ముఖము దివ్యవర్చస్సులో ప్రకాశించుచున్నది. సత్యవాన్‌కి అతనిని చూడగనే యొక గగనమంత శాంతి తనపై వర్షించిన భావము కలిగెను.

ముసలివాడు ఇలా పలికెను. "నాకు ఒక రూక, ఒక చపాతీ మరియు యొక 'భక్రి' యివ్వు. "సత్యవాన్ తన భార్య భోజనము సిద్ధము చేసినది గావున తినుటకాహ్వానించెను. వారు కుర్చుండగానే భార్య భోజనము వడ్డించెను. తినుచు యీ విధముగ సంభాషించిరి.

సత్యవాన్ "బాబా యెచట వారుమీరు? "బాబా" నేను భగవంతుని గ్రామము వాడను" సత్యవాన్‌కి బోధపడలేదు. మరల బాబా చెప్పెను "భగవంతుని గ్రామమనగా నేను షిర్డీ నుండి వచ్చితినని". సత్యవాన్ షిర్డి మాట వినగానే "బాబా షిర్డీలో స్పష్టముగా నీవెక్కడ నివసింతువు? నీతో యెవరున్నారు?" నేను షిర్డీ వచ్చినచో నిన్ను ఎక్కడ కలియవచ్చును? బాబా సమాధానమిచ్చెను. నేను షిర్డీలోనే యుందును. నాకు యిద్దరు పిల్లలు ఒకరు వైద్యులు"

సత్యవాన్ సమస్యలోపడెను. ఈ వ్యక్తి కుమారుడు వైద్యుడైన యితనేల యింటింటికి తిరుగాడును? అంత చదువరియైన కొడుకు కలిగినచో, పెద్ద బంగళాలో షిర్డీలో యుండవచ్చును. సత్యవాన్ అడిగెను. "నీ ఖచ్చితమైన చిరునామా యేమిటి?" బాబా చెప్పారు. "నేను గుడిలో యుందును నా బస, తిండి అక్కడే." అది బోధపడలేదు. తిరిగి సత్యవాన్ ప్రశ్నించెను. "కాని గుడిలో నిన్నెక్కడ కలియుదును?" దానికి బాబా యొక విచిత్రమైన,

అపురూపమైన సమాధానమిచ్చెను. "నీవు షిర్డీ వచ్చినచో మందిర ద్వారము వద్దనే మనము కలియుదుము. నేను పిలచెదను. నీవు దాని గురించి దిగులు చెందకు".

ఇంక సత్యవాన్ మెదడు మొద్దుబారినది. ఏమిచెప్పవలెనో తెలియలేదు. బాబా పరిస్థితి గమనించి, సంభాషణ మార్చెను. భగవాన్ కృష్ణుని పటమును తీవ్రముగా చూచుచుండెను. ఆ పటము సత్యవాన్ మందిరము నుండి తెచ్చెను. అందుచే సత్యవాన్ సమాధానముగా నేను గుడిలో సేవ చేయుదును. మరియు నేను కష్ట భక్తుడిని అని చెప్పగా శ్రీకృష్ణ భక్తుడనని నీవు చెప్పకు అని బాబా అన్నారు. "సత్యవాన్ ప్రశ్నించెను" "ఎందువలన?" బాబా జవాబు. "ఒక మనిషి భక్తి మార్గమును సరించవలెను. కాని తాను భక్తుడనని చెప్పకూడదు. నీవు భక్తుడునని "బాకా ఊదుట" అవసరమా? మరియొక క్రొత్త భక్తుని చూచినచో వినయముగా సంభాషించు. సరియైన భక్తి మార్గము సూచించు. కాని నావొక భక్తుడనని గర్వపడకు. ఆతనికన్న యెక్కువ తెలుసునని అనుకోకు. భక్తి మార్గమున వినమ్రుడవుగా నుండుము గర్వము, అహంభావము వద్దు. నీవు యార్జించినది మనస్సులో భద్రపరుచుకో. నీవు సంపాదించినది చాల తక్కువ. యేమిలేదనకో. ఇంకను పొందవలసినది అనంతము. నీ స్వభావమిటులుండ వలెను. భార్యతో పోట్లాడకుము. మీరిరువురు పరస్పరము గౌరవించుకొనవలెను. నీ ద్వారము వద్ద యిద్దరు రాక్షసులున్నారు. నీ భార్యతో పోట్లాడినచో వారు యింట ప్రవేశింతురు. వెంటనే లక్ష్మిని తరిమివేయుదురు నీ జీవితమును నాశనము చేసి చింకిచేటగా మార్చుదురు" ఈ విధముగ బాబా సత్యవాన్‌కు యనేక సలహాలు బోధనలు చేసెను.

బాబా భోజనము ముగించి, లేచి, చేతులు శుభ్రపరచుకొనెను. బాబా చెప్పారు. "నేనొకసారి' యరణ్యములోని పోయితిని అక్కడ యిద్దరు వ్యక్తులను కలసితిని...." సత్యావాన్ బాబాతో తన పనికి యలస్యమగుచున్నదనెను."సరె, సరె నేనును వెళ్ళ వలె" నని బాబా పలికెను. అంతలో బాబా సత్యవాన్‌ని తాను యొక రూక నడిగితినని గుర్తు చేసెను. కాని తన వద్ద చిల్లర రూకలు లేనందున భార్యను ధనము తెమ్మనెను.

సత్యవాన్ తానెక్కడి పోవలెనని వృద్ధునడిగెను.బాబా తాను పండరిపూర్ వెళ్లవలెననెను. అతని భార్య 10 రూపాయలతో వచ్చెను. సత్యవాన్ అది తీసుకొనే లోపల బాబా అదృశ్యమయ్యెను. యిరువైపుల వెతుగగా యెక్కడను అగుపించలేదు.

విచారముతో సత్యవాన్ జ్ఞప్తికి తెచ్చుకొనిరి. “నేను భక్తులకు చెప్పన వసరములేదు. యావ్యక్తి బాబాయేనని. నేను చాలా జాగ్రత్త మనిషిని కాని ఆదినమేమైనదో తోచడంలేదు. ఆయనకు దక్షిణ సమర్పించలేదు. కాలికి నమస్కరించలేదు. బోధలను తృంచినందులకు, ఆయనను వారించినందులకు, ఆ సువర్ణావకాశము కోల్పోయినందులకు, బాధగానున్నది. నా కోరిక “బాబా మరల వచ్చి మాయింట భోజనము చేయవలె”నని

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక: సంపుటి 8, సంచిక 1, జనవరి – మార్చి 2010

# 66

# బాబా దినేష్‌ను రక్షించిన విధము

దినేష్ మల్హార్ థోత్రే వారి ప్రగాఢ నమ్మకము: ఏమిటంటే నీ యావత్తు ఆధ్యాత్మిక శక్తిని కేంద్రీకరించి, బాబాపై పూరిగ నమ్మకముంచి, బాబా ఒక్కరే అనుకొనిన, ఎవ్వరు కూడ, ఏవిధముగను నీ కపకారము చేయలేరు. ఇదివారి అనుభవము. పూనా నివాసి దినేష్ బజాజ్ కంపెనీలో యొక అధికారి. అతని విభాగములోని పర్యవేక్షకుడు చాల కచ్చితమైన, ఖండితమైన వ్యక్తి. కాని వింత పద్ధతిలో ఆయన ప్రతివారు యిచ్చిన పనిని తన పద్ధతిలో, తాను చెప్పిన నటులనే చేయవలయుననువాడు. పని సక్రమముగా, సంతృప్తికరముగా జరిగినను, తన పద్ధతిలో జరగనిచో నొప్పుకొనెడివాడు కాదు. మరియొక అలవాటు ప్రతిదానికి చిటపటలాడుచు యా రోజు పని విషయముగాక, ప్రపంచములోని ప్రతి సంగతిని గూర్చి చర్చించువాడు.

1966లో దినేష్ పర్యవేక్షకుడు, ఒక సాధువైన వ్యక్తిని దర్శించుటకు తనతో రమ్మనెను. అతనన్నాడు. ''దివేష్, నాతోరా. నేను యీ "మహారాజ్"నుకలియాలి. ఆయన చాలా మహిమాన్వితుడని" విన్నాను. దినేష్ తిరస్కరించి "నాకొక్కడే మహారాజ్. ఆయన షిర్డీ శ్రీ సాయిబాబా. నన్ను క్షమించండి. షిర్డీకి తప్ప వేరే ప్రదేశమునకు రాను. ప్రతి రోజు పర్యవేక్షకుడు దినేష్‌ను తనతో రమ్మని అడుగుట, దినేష్ మృదువుగా తిరస్కరించుట జరుగుచున్నది. అతని తిరస్కారము అపర్యవేక్షకుడిగా సక్రమముగా అనిపించలేదు.

ఒకవారము తరువాత దినేష్ పర్యవేక్షకుడు తన చేతిలో యొకరకమైన విభూతి పట్టుకుని, దినేష్ బల్లవద్దకు వచ్చి "నీవు మహారాజ్‌ను దర్శించుటకు నిరాకరించితివి. ఇప్పుడనుభవించు. యతని శక్తి యేమిటో"యనిపలుకుచు, యా విభూతిని దీనేష్ పైకి యూదెను. దానికి దినేష్ "మహారాజ్ చాలా శక్తి వంతుడే కావచ్చు కాని యతనిని పరిపాలించేది, సాయిబాబాయే. సర్వశ్రేష్ఠ భగవానుడు" కాని యా సంఘటన దినేష్ మనశ్శాంతిని దెబ్బతీసినది. దినేష్ అన్నాడు. "నేను నెమ్మది లేని వాడినయ్యాను. మానసికముగా వ్యధ చెందినాను. నేను పనికి పోలేదు. నాయిల్లు విడిచి వెళ్ళలేదు. బయటకు పోలేదు. ఎప్పుడు పడుకొనుటయే. నాకుటుంబమువారికి జరిగిన సంఘటన తెలుపలేదు. నా భార్యతో కూడ మాటలాడలేదు. నాకుటుంబీకులు ఆందోళన చెందిరి నాకేమైనదని, నాకు ఉద్యోగము జీవితములో యతి ముఖ్యముగావున, నేనెప్పుడు

పనికి పోవుట మానలేదు గావున, నేనింత సోమరిగా యెందుకు మారితినో తెలియలేదు. కాని ఒక్క విషయము తెలుసును బాబాయే యీ విషమ పరిస్థితి నుండి కాపాడునని. నేను గృహములో గడిపినంత కాలము బాబా నామజపము చేయుచు, ఆయనను పూర్వపు శక్తి, మనోనిబ్బరము ప్రసాదించమని వేడితిని. ఆవిధముగా యుద్యోగము నుండి దూరమై కొద్ది కాలము గడిపితిని.

"ఒకరోజు మధ్యాహ్నము, అతిగా నిద్రమత్తుగా, బద్ధకముగా అనిపించి, నేలపై పరుండి నిద్రించితిని. నిద్రకు ముందు బాబాను నాకు మీరైనా ఈ సందిగ్ధావస్థ దాటుటకు మార్గము చూపమని ప్రార్థించితిని. చాలాకాలము పాటు నిద్రించి మేల్కొనగానే బాబాను మంచము వద్ద చూచితిని. ఆయన అక్కడ కూర్చుండి నావైపు దయార్థ్ర దృష్టిసారించి "ఎందుకు దిగులుగానుంటివి? నిన్ను సంరక్షించుటకు నేనున్నాను. నీకేమి చెడు జరుగదు. లేచి పనిలోనికి పో" అని పల్కిరి. నేను బదులు చెప్పు సరికే అదృశ్యమైరి. తొందరగా లేచి బాబా నన్ను యొక క్రొత్త జీవితములోకి నెట్టారనుకొన్నాను. నా సోమరితనము, బద్ధకము మాయమైనవి. నా భార్యను పిలిచి జరిగిన విషయములు వివరించితిని.

నా మనోచాంచల్యము తగ్గి ప్రశాంతత వచ్చినది. నేను ఆహ్లాదపూరితుడనైతిని. వెంటనే పనిలోకి పోవుదుననుకొంటిని, కాని పని వేళ మించినది. మరుసటి ఉదయము క్రొత్త యుత్సాహముతో పూర్వపు మాదిరిగా పనిలోనికి పోయితిని. నా పర్యవేక్షకుడు యాశ్చర్యముతోను, కొంత నిరుత్సాహముగను నన్ను చూడసాగెను. ఆ తాంత్రిక చేష్ట నాపై యెక్కువ కాలము ప్రభావము చూపలేదు, ఆయన ఊహించినట్లు. నేను కూడా దానిపై యేమియు చెప్పలేదు, ఆయనతో.

కొద్ది నెలల తరువాత దినేష్ యొక స్నేహితుని కలుసుకొనుటకు వెళ్ళెను. అప్పుడక్కడ యొక ప్రసిద్ధి చెందిన హస్త సాముద్రికుడుండెను. ఆ సాముద్రికుడు కీర్తి ప్రతిష్టలకు, ప్రచారమునకు దూరము. కాని భవిష్యత్ సూచించుటలో బహుదిట్ట. స్నేహితుడు, యా సాముద్రికుడు, యిరువురు దినేష్‌ను చేయి చూచుటకిమ్మనిరి. కాని దినేష్ బదులు చెప్పెను. నా జీవితము బాబా చేతులలోనున్నది. నా జీవితములోని హెచ్చు తగ్గులు ఆయన నిర్ణయములో. నాకేది మంచిదో యదియే వారు చేయుదురు. అందుచే భవిష్యత్‌లో యేమున్నాదో తెలుసుకొనుట యెందులకు?

ఆ సాముద్రికుడు చాలా వృద్ధుడు. అనేకమార్లు దినేష్‌ను ప్రార్ధనా పూర్వకముగా యడిగెను. ఆయన యెదో చెప్పుటకు ఆత్రుత పడసాగెను.

ఆయన వయస్సుగమనించి ఆఖరున దినేష్ తన చేయి చూచుటకంగీకరించెను. దినేష్ తాను ప్రశ్నలడుగనని గట్టిగా చెప్పెను. ఆ జ్యోతిష్కుడు దినేష్ చేయి చాల సేపు పరిశీలించెను. తరువాత చెప్పసాగెను. “మిమ్ములను కష్టములలోని పడవేయదలచిన యా మనిషి తప్పక దాని పర్యవసానము పొందును ఆయన మరొక మాసము దినములుండి పోవును. దినేష్ యింటికి వచ్చి ఆలోచింపసాగెను. “నేను యెమియు చెప్పకముందే యా జ్యోతిష్కుడు తన పర్యవేక్షకుడు తనపై చేసిన చర్య యెట్లు తెలిసికొనెను? ఇప్పుడు యొక నెల సమయమలో యేమి జరుగును? ఇదంతయు కాలమే తెలుపును.”

ఒక నెల తరువాత తను పనిచేయు సంస్థ ఎక్కువ సమర్థత చూపిన వ్యక్తికి అన్ని శాఖల, తరగతులవారినుండి యెంపిక చేసి సత్కరింపదలచిరి. దినేష్ పర్యవేక్షకుని కాసన్మానములభించినది. దినేష్ అనుకొనెను. “ఇదంతయు బాబ కోరిక, నేను చెప్పేదేమిలేదు.” కాని తరువాత జరిగినది అనూహ్యము. ఆ పర్యవేక్షకునికి ఉదయము సన్మానము సత్కారము, కాని సాయంత్రము పని నుండి తొలగించిరి. ఇప్పుడతను ఉద్యోగభ్రష్టుడు, పనిలేదు. ఇదంతయు బాబా లీల దినేష్ జ్యోతిష్కుని భవిష్యత్ వాణి, సూచన. తరువాతి నెలలో అంతకన్న అఘాతము. ఆ పర్యవేక్షకుడు కాలము తీరి స్వర్గస్థుడయ్యెను, కొలది అస్వస్థత తరువాత.

బాబా ఉవాచ: నీవు నాటినదే ఫలితమునిస్తుంది. దినేష్ తప్పక నమ్ముతాడు. ప్రతి వ్యక్తికి జీవితంలో కష్టములు వచ్చును. కాని యేమహారాజ్ వద్దకు, తాంత్రికుని వద్దకు వెళ్ళనవసరములేదు. బాబా నీకు అభయమిచ్చినట్లు నిన్ను కాపాడును. “నేను నీ బరువు బాధ్యతను వహించెదను. కానిచో వాగ్దానము అబద్ధము”

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక: సంపుటి 1, సంచిక 1, మే–జూన్ 2010

# 67

## బాబా పలుచని గాలిలో వ్యక్తమగుట

సరోజతాయి కస్తూరి బరోడా వాసి, తీవ్రతరమైన భక్తి భావముకలదు చిన్నతనముండి బాబాపై నమ్మకము వారే పరమాత్మయని నమ్మును.

ఒకసారి సరోజతాయి 6 సం॥ క్రితం వివాహమైనను పిల్లలు కలుగనందున కృంగిపోయెను. దంపతులు పిల్లలకై పరితపించిరి. ఆమె బాబాను తన కోరిక తీర్చమని ప్రార్థించినది, వేడుకొన్నది. తరువాత వారి రువురు సంతాన సాఫల్యము కొఅకు సంప్రదించి, పరీక్షలు చేయించుకొన్నారు.

గర్భమునకు సంబంధించిన శస్త్రచికిత్స గురించి సరోజతాయి "బినా ఆసుపత్రిలో చేరింది. అందులో చాలా బాధనోర్చుకొంది. అది తప్పనిసరియని యామెకు తెలుసు. ఆ పని జరుగుచుండగా నిమలిత నేత్రములతో బాబా జపము చేసినది. తన కంఠములో మెల్లగా "సాయిరాం, సాయిరాం" అని ఉచ్ఛరించినది. ఆ కార్యము జరిగన తరువాత మెల్లగా స్వస్థత చేకూరింది. మరల వైద్యులు పరీక్షించి ఆరాత్రికి ఇంటికి వెళ్ళమనిరి. ఆమె భర్త తనకై వేచియుండగా, యిఋవురు మోటారు వాహనముపై యింటికి వెళ్ళారు. 20 అ॥ దూరము పోవు సరికి ఒక తెల్లని మేఘము వంటిది కాంతవంతముగా అగుపడినది. వారిరువురు ఆశ్చర్యచకితులుకాగా వారికిది మెల్లగా ఫకీరు ఆకారమున కనపడినది. ఆమె భర్త కస్తూరి బ్రేకులు వేచిచూడగా నిర్గుణుడైనబాబా సగుణరూపమున దివ్యదర్శనమిచ్చెను. బాబా తన మహత్యముతో యీ రోజులలో కూడ దివ్య స్వరూప దర్శనము పొందగలరని నిరూపించెను.

బాబా దయార్ద్ర దృష్టితో సరోజతాయి "మహారాజ్! నేను నిన్ను పిలుచుట" లేదనెను. అందుకుబాబా "కొద్ది నిముషములక్రితము, వైద్యశాలలో నన్ను పిలచితివి. ఎందుకు? అందులకామే "నేను షిర్డీ సాయి బాబాను స్మరించి తిని. నిన్ను పిలువలేదు. మహారాజ్" అనెను. బాబా ఇలా చెప్పేరు. "నేను షిర్డీ నుండి వచ్చాను. దిగిలు చెందకు. నీకు చక్కని ఒక మగబిడ్డ కలుగును త్వరలో". బాబా ఆమె భర్త కస్తురి వైపు తిరిగి 2 రు॥ దక్షిణ యివ్వమనెను. వెంటనే జేబులో చెయ్యిపెట్టి అతని వద్ద వున్న 1 రు॥ తీసి ఫకీరుకిచ్చెను. బాబా తీసుకోక 2 రు॥ మాత్రమేయివ్వమనెను.

భగవంతుని అవతారము కళ్ళ ముందు చూచుట మానవ బుద్ధికి అగమ్యగోచరము. మెదడు భంగపడి బుద్ధి, మనస్సు మూసుకు పోయినప్పుడు అనిపించును. ఫకీరు, ఆనేక సూచనలు చేసినను నీవు యాంత్రికముగానే సమాధానమివ్వగలవు.

శ్రీ కస్తూరి తన భార్యకు జరిగిన దానికి కలత చెంది, ఫకీరుతో మహారాజ్. నా భార్యకు స్వస్థతలేదు. నేను తొందరలో యింటికి పోదలచాను. దయతో యీ నాణెము స్వీకరించు"దనెను. అతను బాబా జోలిలో వేసెను. కస్తూరి తన మోటారు వాహనమును నడుపుటకు సిద్ధముకాగా బాబా పెద్దగా"నీవు నాకు యొకరూక బాకీ పడితివి. షిర్డీ వచ్చినప్పుడు తప్పక యీయవలె"ననెను. క్రమముగా మాయమయ్యెను.

శ్రీ కస్తూరి వాహనము నడుపుచు, తాను చూచింది ఏమి అయివుంటుందని నిర్ధారించుకోసాగాడు. అది చలిరాత్రియైనను చెమటలు పట్టసాగెను. కొంతసేపు ఆగి, భార్య వైపు తిరిగి "మనము చూచినది యెవరితోను చెప్పవద్దు. అది నమ్మశక్యము కానిది. ఎవ్వరు నమ్మరు. మనము కథలల్లుచుంటిమని అనుకొనియెదరు. కాని ఈ రోజు భగవంతుని లీలలు చూచితిమి. మన ఆయనకు మోకరిల్లి నమస్కరించవలసినది చాలా పెద్ద తప్పు చేసితిమి."

చాల సంతాపముతో అరచెను. "బాబా నీయందు ప్రగాఢ విశ్వాసమున్నదని వక్కాణించుచుంటిమి. కాని వాస్తవికముగా నిజమనునది వేరుగానుండును. నిజానికి నీయందు నిజమైన విశ్వాసము లేదు. మేము నిన్ను చూచుచున్నామనునది యొకవేడుక, ప్రకటన. కాని మేము తదేకముగా పనికిరాని వస్తువులను చూచుచుంటిమి. అది మాకు సౌఖ్యము, సంపద యిచ్చునను కొంటిమి. ఆవిధముగా యెల్లవేళలా యజ్ఞానమను గాఢాంధకారములో యుంటిమి. ఓ దయగలదేవా! మాకే కనుక అచంచల భక్తి విశ్వాసములున్న, మా హృదయాంతరాళముల నుండి నిన్ను ప్రేమించిన, మా జీవితములను నీ చేతులయందుంచిన, ఏ శక్తియు యీ భువిలో మమ్ములను నీనుండి వేరు చేయదు. బాబా నీకరుణ యీ మాయా జాలమును తునాతునకలు చేయును. అప్పుడే మా జీవితములు పునీతములై మా జీవనము నీ చేతులయందుంచగము. అప్పుడే నీవు మమ్ములను సరియైన భక్తి మార్గమున యుంచగలవు. బాబా "మాయ యను యాచ్ఛాదన మమ్ము పూర్తిగా కప్పినది. అందు వలననే నీ స్పష్టమైన యాకృతి చూచినను దానిని గ్రహించనైతిని.

నేను నా భార్య ఆరోగ్యము కొఱకు. వ్యాకుల పడుచు నిశ్చయమైన ప్రయత్నము చేసి నీకు 2 రు॥ యివ్వలేకపోయితిని. ఐనా నీ భక్తునిగా చెప్పుకుంటాను. బాబా నన్ను క్షమించు. ఈ క్షణము నుండి నా జీవితము నీ చెంత నుంచెదను. ఈ సంఘటనతో సరోజ్‌తాయి మరియు ఆమె భర్తకు బాబా యందు భక్తి ఆకాశమంత యెత్తు పెరిగినది. వారి భక్తి నానాటికి వృద్ధిచెంది, బాబా సర్వాంతర్యామి అనునది కళ్ళార గాంచిరి.

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక: సంపుటి 7, సంచిక 2, ఏప్రిల్ 2008

# 68

# రామచంద్రుని సందేహములు బాబా నివృత్తి చేయుట

1962లో షిర్డీలో పెద్ద ప్రమాదము జరిగింది ఒక గోడ కూలి 22 మంది జనం చనిపోయిరి. వార్తాపత్రికలు ఆ వార్తను ప్రముఖంగా ప్రచురించి, వారి యభిప్రాయముకూడ నిచ్చిరి. ముంబయి నివాసి, రామచంద్ర గోవింద్ కొయండె ఆ వార్తను అపనమ్మకముతో చదివెను. ఆ వార్త ఆయనకు విపరీతార్థములో స్పందింపజేసెను. బాబా దైవత్వమును, గూర్చిన తన అభిప్రాయమును కదిలించినది. రామచంద్ర ప్రశ్న ఒక్కటియే. "బాబా దైవస్వరూపుడైన ప్రజలనేల రక్షింపలేదు? ప్రజలన్న ఒక స్వాభిమానము కలవానిగా తారసపడిన ప్రతిభక్తుని అదే ప్రశ్నవేసి, సంతృప్తి కరమైన సమాధానము పొందలేకపోయాడు.

1965 నాసిక్‌కు పోలీసు సహాయక "ఇన్స్పెక్టరు"గా శిక్షణ పొందుటకు వెళ్ళాడు. తన సహ ఉద్యోగులు కొందరు షిర్డీకి తోడురమ్మని కోరారు. అతను నిరాకరించాడు. కారణం బాబాను దైవముగా యంగీకరించక, బాబా 22 మంది మరణము నుండి కాపాడలేక పోయెననెను.

1972లో రామచంద్ర భార్య ఒక యాత్రాసంస్థ ద్వారా తీర్థయాత్రకు సమాయత్తము అయింది. ఆ యాత్రలో వారు అలంది, దేహూరోడ్డు, నాసిక్ త్రయంబకేశ్వర్, ముక్తిధాం, షిర్డీ చూసెదరు. ఆ యాత్ర రెండు దినములు కావున, రామచంద్ర, భార్య, ముగ్గురు పిల్లలు, తండ్రి, అత్తగారు మొ॥ అందరు యాత్రకు బయలు దేరిరి. నాసిక్ నుండి మధ్యాహ్న సమయమునకు షిర్డీ చేరారు. ఆరోజు గురువారము కావున వారికి "పల్లకీ" సేవను చూచు భాగ్యము కలిగింది. రామచంద్ర ఆ ఊరేగింపులోని దైవ శక్తి కారణమున రామచంద్ర బహువిధముల ప్రేరితుడై, తనకు తెలియకుండానే అందులో తన్మయత్వముతో ఐక్యము అయిపోయాడు. తరువాత ఉదయము అలందీ, దెహూరోడ్ దర్శించుటకు పూణెకు బయలుదేరారు.

తదుపరి వారు ముంబయికి తిరిగి వెళ్ళిరి. తరువాత గురువారము నాడు ప్రాతఃకాలము 5 గం॥ సమయమున బాబా కలలో కన్పించెను. ఆయన ఎదురుగా గోడకు బాబా పటము యున్నది. బాబా యా పటము నుండి ఎదుటి గోడ వరకు చేయి చాపెను. అక్కడ గోడకు తన చొక్కా తగిలించియున్నది. ఆ చేయి చొక్క జేబులోనికి వెళ్ళి యందుడి "బీడీ" తీసుకొని

పొగత్రాగసాగెను. రామచంద్ర ఆశ్చర్యముగ నోరు తెరిచి చూడ సాగెను. అతను జన్మలో బీడి, సిగరెట్టు త్రాగలేదు. మరి తన చొక్కా జేబులో బీడి ఎట్లు వచ్చినది? అప్పుడు బాబా, రామచంద్రల నుడుమ యీదిగువ గల సంభాషణ జరిగినది.

బాబా: నాకొక సందేహము గల్గిన ప్రశ్న. షిర్డీలో ఎందుకు 22 మంది చనిపోయిరి? నీవేల రక్షింపలేదు?

రామచంద్ర : ఇప్పటికి నా ప్రశ్నయదే! అనేక మంది భక్తులను అడిగాను. కాని యెవ్వరు తృప్తికరమైన జవాబివ్వలేదు.

బాబా: బిడ్డా! ప్రతినాణెనమునకు రెండు వైపులుండును. కాని నీవు యొక వైపు నుండే చూచుచున్నావు.

రామచంద్ర : బాబా నీవు చెప్పునది అర్ధము కావడములేదు.

బాబా: జన్మించిన ప్రతివ్యక్తి చనిపోకతప్పదు. నిజముకాదా?

రామచంద్ర : అవును.

బాబా: అతనికి కాలము తీరినప్పుడు చావకతప్పదు. ఎవరెక్కడున్నను యింటివద్దనున్నను మరెక్కడైన, కారణం మరణము తప్పదు దానిని దాట జాలము.

రామచంద్ర : అవును.

బాబా: ఆ 22 మంది యొకేసారి మరణించాలి. వారెక్కడున్నను, యింటివద్దైనను మరెక్కడైనను యేక కాలమరణము తప్పదు. దానికినీవంగీకరించెదవా?

రామచంద్ర : అవును.

బాబా: ఐనచో నాణెము రెండవ వైపు ఎందుకు చూడలేదు?

రామచంద్ర : ఇంకను నాకు "ఆరెండవవైపు" అర్ధమగుటలేదు.

బాబా: శిశువా! ఎవరైతే ఒక నిర్ణీతకాలములో మరణించవలెనో, వారు కచ్చితమైన ఆ వేళలో, ఎక్కడున్నా, రోడ్డు పైనున్న యింటిలో ఉన్నను చావక తప్పదు. ఒక వేళ వారు షిర్డీ వచ్చి, నా పాదముల చెంత మరణించినచో కర్మ బంధనములనుండి విముక్తులగుదురు. వారికి మోక్షము వచ్చి, స్వర్గమునకు చేరుదురు. ఇది నీకు సమ్మతమేనా?

అప్పుడే రామచంద్ర నిద్ర నుండి లేచాడు. నాణెము రెండవవైపు చూచుట అనగా అర్ధమైంది! కాని బాబా తన చొక్క నుండి "బీడి" యెట్లు తీసెను? రామచంద్ర ఎప్పుడు బీడి త్రాగలేదు. బాబా పటము మొక గోడపైన, తన చొక్క యెదురుగోడపైన కలవు. అట్లగుచో బాబా ఎట్లు తీసెను? తాను తరువాత గురువారం షిర్డీ పోయి బాబాను అడిగెదను అని అనుకొన్నాడు.

తరువాత గురువారం "ధూప్ ఆరతి" ముందు షిర్డీ చేరారు. రామచంద్ర ఒక కట్టబీడిలు కొనెను. పూర్వము బాబా యుపయోగించిన వస్తువుల ప్రదర్శన చోటు యుండెను. అది బాబా సమాధిమందిరము కుడి ప్రక్కన గల యొక పెద్ద హాలు మాదిరి గది. రామచంద్ర అక్కడకు వెళ్ళి గాజు తలుపులతో కూడిన ప్రదర్శనశాల యెదుట నిలబడెను. బాబా పాదుకల వద్ద రామచంద్ర తను తెచ్చిన బీడీల కట్ట యుండెను. కనులు మూసుకొని నిలబడెను. బాబా నీవు నాకు దర్శనమిచ్చి నాయింట బీడీ త్రాగితివి. ఇప్పుడు ఈ యొక్క కట్ట బీడీలు తెచ్చి నీ పాదుకల వద్ద యుంచితిని. నా యీ బీడీ కట్ట స్వీకరించుము. నన్ను దీవించి నీ భక్తుల క్షేమ సమాచారములు సంరక్షింపుము. రామచంద్రుడు కన్నులు తెరుచు సరికి బీడీ కట్ట అదృశ్యమైనది. అతనికి తెలుసు బాబా తను పెట్టిన నైవేద్యము స్వీకరించెనని.

సూచన: శ్రీసాయి సాగర్ పత్రిక: సంపుటి 7 సంచిక3 జూలై–సెప్టెంబరు 2009.

# 69

# కృష్ణారావుకి అద్భుతముగా స్వస్థత చేకురుట

మానవ శరీరము పంచ మూలములతో తయారు చేయబడినవి. అవి భూమి నీరు, గాలి , అగ్ని, మరియు ఆకాశము (ఈథర్) కాని బాబాకి వాటిని అదుపుచేయ శక్తి గలదు. కాని బాబా ప్రకృతి ధర్మమునందు కలుగజేసుకోను అనేది యొక చెప్పని సూత్రము. కాని తన భక్తుల కోరికపై తన మహత్యముల ద్వారా అది జరుగును. అటువంటిదే జరిగినది కృష్ణారావు సీతారాం మకమ్‌లె అను భక్తుని విషయములో.

సతారాలో యుండు భక్తుడు 2002లో వడెగాంలో పనిచేయుచుండెను అతను భవన నిర్మాణ గుత్తేదారునిగా పనిచేయుచు, మోటారు వాహనముపై వడెగాం వెళ్ళు చుండెను. కృష్ణారావు నిర్మానుష్యమైన రహదారిపై బండి నడుపుచుండగా ఒక త్రిచక్ర శకటము యతి వేగముతో ఎదురయ్యి గుద్దెను. ఆ దూకుడుకు కృష్ణారావు రహదారి కటువైపుగా పడెను. తొందరలో అటు వెళ్ళు కొందరు వచ్చి సతారా ఆసుపత్రిలో చేర్చిరి. వెంటనే బాధతో ములుగుచున్న అతని కుడికాలుకు ఎక్స్‌రే తీసిరి. ఎక్సురే ద్వారా ఆతని తుంటి ఎముక విరిగినదని, ఆ రెండు ముక్కలు కొలదిగా ప్రక్కకు తొలగినవని తేలింది. కృష్ణారావు వైద్యుడు శస్త్ర చికిత్స ద్వారా అతకవచ్చునని యది మరుసటిరోజు చేయుటకు నిర్ణయించిరి. ఆ సంఘటన జరిగిన మరుక్షణము నుండి కృష్ణారావు అతి శ్రద్ధతో బాబాను ప్రార్థింపసాగెను, బాబాయే ఏకైక రక్షకుడు అంతేకాదు గత 8 సం।। గా కృష్ణారావు బాబా పల్లకితో షిర్డీకి నడచుచుండెను బాబా పల్లకి మరి నెలరోజులలో సాగును. తాను విరిగిన ఎముకతో షిర్డీ ఎట్లు పల్లకితో నడువగలడు?

తరువాత రోజు వైద్యుడు మత్తు "సూదిమందు" యిచ్చి చక్రముల కుర్చీలో కూర్చుండ బెట్టి శస్త్ర వైద్య గదికి తీసుకొని వెళ్ళిరి. కాని మత్తు మందు వికటించిన కారణమున కృష్ణారావు శరీరమంతయు చమటచే తడి ముద్దగా మారింది. వైద్యులది చూచి శస్త్ర చికిత్స వాయిదా వేసి గదికి తీసుకొనివచ్చిరి. ఆతని కాలికి లాగుడు పెట్టి (ట్రాక్షన్) బరువు కట్టెదమని అనుకొన్నారు. వారు అతనికి కొలది రోజులు అతనిని కదలలేని పరిస్థితిలో యుంచుదుమనిరి (కాని యెన్ని దినములో చెప్పలేదు)

రెండు రోజులు గడిచినవి. కృష్ణారావు చింతాక్రాంతునిగా నిమ్మళము లేని వాడయ్యెడు. అతను గృహమునకేగి పల్లకీ యేర్పాట్లు చెయగోరెను. అతని

స్నేహితులు చూచుటకువచ్చి "పల్లకి"కి కావలసిన యేర్పాట్లు జరుగుచున్నవనిరి. కృష్ణారావు "బాబాపల్లకి"ని గూర్చి యాలోచన విడువలేక పోయెను. తను వారితో కలియుట ఆత్రత చెందెను. కాని ఆతని సందేహము విరిగిన యెముకతో పల్లకితో నడిచి పోగలడాయని. రెండుముక్కలుగా విరిగిన యెముక తొందరలో యతుకుకొని పల్లకితో తాను నడిచి వెళ్ళగలడాయని చింతింపసాగెను.

ఆలోచనలో నిద్రించి ఉదయము 5 గం॥ కలగనెను. ఆకలలో బాబా యొక తెల్లని "కఫ్నీ" ధరించి యతని ముందు ప్రశాంతముగా నిల్చోండెను. కృష్ణారావు ప్రేమతో పులకితుడయ్యేను. చేతులు జోడించి నమస్కరించెను. బాబాయనెను "అరె! నీవు పల్లకితో పాటు నడిచివచ్చెదవా? సరే! లేచి నుంచుని నడు." కృష్ణారావు బాబా మాటలు విని యొక్కసారి లేచెను. కృష్ణారావుకాలు 30 కెజి బరువు తో లాగబడుచున్నది. ఆ బరువుతోనే నడవసాగెను. అతను నడచి ప్రధాన ద్వారము వరకు వెళ్ళెను. వైద్యులు, నర్సులు వెనుక పరుగున వచ్చి "నీకు ప్రధానమైన ఎముక విరిగినది. ఈ విధముగ ఇంత దూరమెట్లు నడచు చుంటివి?" అని ఆశ్చర్యపోయిరి.

కృష్ణారావుకు వారి మాటలు వినపడలేదు. బాబా మాటలే చెవులలో ప్రతి ధ్వనించుచున్నవి. అతని కంతయు తెలిసినది బాబా తనను షిర్డీ వరకు నడవమనెను. బాబాయే తన సంరక్షణ చూచుకొనును. వైద్యుడు దిగ్భ్రాంతి చెంది "నర్సుతో" యాతనికి కట్టిన బరువు తీసివేయమనెను. చాలా కోపముతో వెద్యుడు యిక ఆతని బాధ్యతయే, తన క్షణికోద్రేకమైన పనికి వచ్చు పరిణామమునను భవించవలసినదేయని–ఆతనిని వదలి వేసెను.

సంతోషముగా కృష్ణారావు యిల్లు చేరాడు. బాబా పల్లకి యేర్పాట్లులో చురుకుగా పాల్గొనెను. తరువాత సతారా నుండి షిర్డీకి పల్లకితో నడిచాడు. అతనికి యే వైద్య సహాయము దారిలో యవసరము రాలేదు. అతనికి నడచునప్పుడెవరు సాయపడలేదు. అతని ఎముక సరియై నయమగుట యనునది యెక వైద్య పరముగ అద్భుతము. తరువాత కూడ కృష్ణారావు ప్రతి సంవత్సరము షిర్డీ యే కష్టము లేకయే నడచి వెళ్ళెను. కృష్ణారావు, చెపుతాడు "మానవ శరీరములోని మూలధాతువులు యన్ని కూడ బాబా చేతిలో మట్టి మాత్రమే."

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక దీపావళి సంచిక సంపుటి 8, సంచిక 3, అక్టోబరు–డిసెంబరు 2008.

# 70

# బాబా నీతూ కుటుంబమును షిర్డీకి పిలుచుట-1

తరువాతి రెండు లీలలు నీతూ.పి.భోన్స్లే కుటుంబమును గూర్చి. 22 మార్చి 2012న తన కుటుంబమును షిర్డీ యాత్ర తీసుకువెడుతున్న కారణమున నీతూభోన్స్లే చాలా ఉత్సాహముగానున్నది. నీతూ షిర్డీకి చాలా మారులు వెళ్ళినది, కాని యామే తల్లిదండ్రులకది మొదటి మారు కాక ప్రత్యేక కారణమున్నది ఆమె తండ్రి గత సంతవ్సరముపైన అస్వస్థతతోనుండగా, యామె కుదుటబడిన తరువాత తన తల్లిదండ్రులతో కలసి షిర్డీ వచ్చెదనని మ్రొక్కుకున్నది. ఆమె తండ్రి అధిక రక్తపోటుకులోనై కాళ్ళురెండు మరింత యెక్కువగా వాచెను. తండ్రి పాండురంగ్, వారి కుటుంబ వైద్యుని సలహామేరకు మందులు తీసుకొనుచున్నాను స్వస్థతలేదు. తనకాళ్ళ వాపు కారణముగ మనస్సు కుదురులేక చిటపటలాడుచుండెను. పాండురంగ్ వైద్యుడాతనిని ఒక గుండెజబ్బుల వైద్యుని వద్దకు పంపగా అతడనేక గుండెకు సంబంధిత పరీక్షలు ఎక్స్రే పరీక్షలు చేయించెను అతనిని అధునాత పరికరములతో గూడిన వైద్యశాల యందుంచెను. నీతు, అతని తల్లి కూడ యుండిరి. కాని నీతూ యధికముగ భయపడి ఆందోళన చెందెను. ఆమె మనస్సులో అనేక ప్రశ్నలు, సందేహములుద్భవించెను. ఆ పరీక్షల వలన వచ్చు ఫలితమేమి? అతని కాళ్ళ వాపుకు అసలు కారణమేమి? అతనికి భయంకర గుండె జబ్బు యున్నదా?

నీతూకు బాబాపై అచంచల విశ్వాసమున్నది. తన తండ్రికి యేమైన తీవ్రమైన వ్యాధి లేనిచో వారితో కలిసి షిర్డీ వచ్చెదనని మొక్కుకున్నది. అదృష్టవశమున ఆమే ప్రార్ధనను బాబా వినెను. అంతయు సవ్యమే, మిగలినది షిర్డీయాత్ర మాత్రమే. కాని యది మ్రోక్కుకున్నంత సులభముకాదు.

నీతుయే తేదీ సూచించిన తండ్రి వెంటనే తిరస్కరించుట, తల్లి ఆమె అక్కకు వివాహము జరుగువరకు తాను షిర్డీ రానని చెప్పుచుండెను. ఇప్పుడామె చింత యెప్పుడు, యేవిధముగ తన మ్రొక్కు తీరునని ఇంకను తండ్రి కాళ్ళ వాపులు తగ్గక యేమి ఫలితములేదు. అంతేకాక తండ్రి పాదములు మరింత వాచినవి, పరీక్షలు యన్నియు ప్రతికూలముగా సూచించినవి. ఆమె ప్రార్ధనలను యింకకు సాగించెను, బాబాయే యీ సమస్యకు

పరిష్కారమెసగునని.

ఒక రాత్రి నీతు తల్లికి కలవచ్చింది. అందులో బాబా తొందరపాటుగా ఆమె వద్దకు వచ్చి యొక పచ్చని పదార్ధముతో కూడిన పాత్ర యిచ్చెను. అది యొక క్రీమువంటి ఘన పదార్ధము. నీతూకు యివ్వనా యని యడుగగా బాబా వద్దనెను. తల్లి మేల్కొంది. తరువాత ఉదయము అందరకు చాలా యుత్తేజముతో, యందరికి చెప్పసాగెను. నీతూ యా పచ్చని పదార్ధమేమని యాశ్చర్య పడసాగెను. బహుశా బాబా తండ్రికి పూయుటకు యేదైన పదార్ధము తెచ్చెనను కొనసాగెను.

"బాబాను ఎందుకు అడగలేదు" అని తల్లిని నీతూ ప్రశ్నించెను. ఆ రాత్రి నీతూ తల్లి మరల స్వప్నములో బాబా "యవి తన వద్దగల వేప చెట్టు యాకులముద్ద. బాబా దంచి, రుబ్బి మీకై తయారు చేసిన ఆకుల ముద్ద. నా ఊది నందుకొంత కలపండి. తరువాత ఆతని పాదములపై వ్రాయగా అతిని వాపులు మాయమగుననెను.

నీతు యేమాత్రము సందేహించక బాబా చెప్పినట్లు చేసేను బాబా మాట ఎప్పుడు అసత్యములుకావు. తరువాత తొందరలో వాపు తగ్గింది. ఆయన రక్తపోటు కూడ క్రమేణ తగ్గసాగెను. ఇప్పుడు షిర్డీ యాత్ర వెళ్ళుట, తన మ్రొక్కు తీర్చుకొనుట మిగిలినది. కాని తల్లి నీతూ అక్క వివాహమగు వరకు పోవుట కుదరదనెను. అటులైన నీతూ మ్రొక్కు యెప్పటికి తీరునని దిగులు చెందసాగెను. బాబా యామె సమస్య తీర్చెను. మరల యామె తల్లి కలలో యంగుపడి నవ్వుచు ''మీరందరిని షిర్డీ వెంటనే వచ్చుటకు స్వాగతించుచున్నా"ననెను. ఆవిధంగా 2012లో కుటుంబమంతయు షిర్డీ యాత్రచేసిరి.

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక: సంపుటి 3, సంచిక 4, జనవరి – మార్చి 2013

# 71

# బాబా నీతూ కుటుంబమును షిర్డీకి రప్పించుట–2

ఆధ్యాత్మిక అవగాహన విషయములో ప్రతి మానవుడు యీ ప్రపంచము లోనికి తన పుణ్యపాపముల పట్టికతోనే వచ్చును. మనపూర్వజన్మల కర్మ ఫలితములు మనకు తెలియవు. మనమేమి చేసితిమో, మన గమ్యమేదో కానరాదు. కాని మనము గొప్పగా చెబుతాము "బాబాకు నాపై దయకలదు. అందుకే నాకు కలలో చాలా మార్గగుపించెను." కాని బాబాకు సమదృష్టి కలదనునది యొకసత్యము.

నీతూ కుటుంబము షిర్డీ యాత్రకు బయలు దేరిరి. బాబా నీతు తల్లి సూచించిన విధముగ బాబాయే పిలచిన కారణమున యాత్ర సఫలీకృతమని భావించిరి. పూనే విడుచుటకు ముందు ఉదయము నీతూ వారితోటలో రెండు విడచిన మల్లెపూలను చూచింది. వాటిని కోసి వెంటనే ఒక ప్లాస్టిక్ పాత్రలో ఉంచెను, బాబాకు సమర్పించుటకు. వారు యింటి నుండి శివాజీనగర్ బస్సు స్టేషన్‌కి వెళ్లారు. కష్టపడకుండా బస్సు లభించింది. నీతూ బస్సులో బాబా చిత్రపటము చూచి "బాబా మాతో ప్రయాణించు చున్నందుకు నీకెన్నో అభినందనలనెను." వారికి కూర్చుండుటకు జాగాలభించగా, యాత్ర మధ్యములో తరచూ ప్లాస్టిక్ పాత్ర తెరచుచు వాడిపోకుండా చూడ సాగెను. వారు మధ్యాహ్నము "12 గం॥ హారతి" దర్శింపచ్చుననుకొనిరి. కాని వారు చేరు సరికి మధ్యాహ్నము 1 గం॥ అయ్యింది. ఆమె తల్లి ఒక శాలువ, పళ్ళెము నిండా సమర్పించుటకు వస్తువులు తీసుకొని రాగా గుడి కాంప్లెక్సులో వరుసలో నిలబడిరి. అక్కడ అపరిమితమైన భక్తులు వున్నారు మరియు యెంతకును తగ్గుట కనిపించలేదు. వారి 3 గం॥ సమయము ఆ క్యూలో గడపగా, ఆమె తల్లి "మనమెప్పుడు సమాధి మందిరము చేరుదుము? బాబాయే మనలను షిర్డీ పిలిచిరి. ఇప్పుడాయన మనలను క్యూలో యున్నట్లు యెట్లు గమనించును?"

కాని బాబాయే పిలచినచో, వారు యన్ని విషయములను చూచుకొందురు తుదకు క్యూ కదలగా వారు సమాధి మందిర ప్రవేశద్వారము చేరిరి. అక్కడ క్యూ రెండు భాగములైనది. కుడివైపున క్యూ దర్శనము కాగానే బయటకు గుడి నుండి బయటకు దారి యున్నది. కాని ఎడమ భాగపు వరస బాబా

సమాధి యెదురుకువచ్చి బయటకు పోవుచున్నది. వెంటనే తల్లి అన్నది.” మనము యడమ వైపు వరుసలోసాగిన, బాబా యెదుటకు వెళ్ళుదుము.” ఆ విధముగ చేసి వారు బాబా సమాధి యెదుటకు పోయిరి.

ఆమె తల్లి పూజారికి తన “శాలువ” యిచ్చి సమాధిపై వేయమనగా యతడు తొందరగా వేసి, యతి తొందరలో తిరిగియిచ్చెను. తరువాత పళ్ళెములో వస్తువు తీసుకొని, బాబా కాళ్ళ వద్ద గల తులసిమాల యందుంచి యట్లనెను. “అమ్మా! ఈ సారి వచ్చునప్పుడు నీ అల్లునితో దర్శనమునకుర”మ్మనెను.

తల్లి చాల అబ్బురపడి, బాబా తన ప్రార్థనలు విని పూజారి ద్వారా యామె ప్రార్థనకు జవాబు పలికెననుకొన్నది. నీతు అతి జాగ్రత్తతో తెచ్చిన మల్లెపూలు పూజారికివ్వగా, యతడు వాటిని బాబా పాదములపై నుంచెను. తరువాత తనతో తెచ్చిన ధనపు సంచిని (ప్లాష్టిక్ సంచి), తమ ప్రయాణము విజయవంతమైనందుకు కానుకగా సమర్పించెను. పూజారి బాబా పాదములయందుంచి తిరిగి యిచ్చివేసెను. నీతూ అమిత యానందముపొంది నది, బాబా తన ప్రయాణమును, యితర విధులను స్వీకరించినందులకు. బాబాను తన హృదయుమునకు మనస్సునకు తృప్తికాగా బాబాను ప్రార్థించుచు బయటకు వచ్చిరి. ఆ డబ్బులు హుండిలో వేసిరి.

నీతూ, తల్లిదండ్రులు షిర్డీలో గల యితర దివ్య స్థలములను దర్శించి సాయంత్రము 5 గం॥ తిరిగి పూణె బస్సులో యింటికి చేరిరి. ఆ రాత్రి మరల నీతు తల్లి కలగాంచెను. బాబా చిరునవ్వుతో కనిపించి.” నేను నీ కొఱకు చాలా కాలముగా వేచియున్నాను. షిర్డీలో చూచుటకు దిగులు చెందకు. నేను యెప్పుడు నీ యింటి వద్దనే యుండెదను. నాకు నీ గృహములోని మల్లెల మాల కొఱకు వేచి చూస్తాను. సరే, ప్రశ్నలకు సరియైన సమాధానము వచ్చినదా” అనెను.

బాబా యదృశ్యమయ్యేను. తరువాత ఉదయము, సంతోషముగా నీతూ తల్లి యందరికి తన కల చెప్పెను. నీతూ తన మ్రొక్కును సక్రమముగా చెలించినందులకానందము తృప్తిని గాంచెను. తరువాత యామె యాలోచనలు మల్లెపూలపైకి, వాటిని బాబా పాదములపై నుంచుట, వాటి సుగంధము బాబా పాదములపై విస్తరించుట వాటి యొక్క యదృష్టముల పైకి విస్తరించినవి.

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక: సంపుటి 3, సంచిక 4, జనవరి – మార్చి 2013

# 72

# బాబా "ఊది" కులకర్ణి ఎగ్జిమా నయము చేయుట

ఈ లీల రేఖా కులకర్ణి వర్ణించినది. ఆమె తన తల్లిదండ్రుల, సోదరుల పేర్లు చెప్పలేదు. అందుచే వారిని శ్రీ&శ్రీమతి కులకర్ణిగా సూచింపడినది.

రేఖా కులకర్ణి తల్లి యొక ఆధ్యాత్మిక వాతావరణములో పెంచబడి యోగులు, సన్యాసులు యన్న మిక్కిలి గౌరవము, పూజ్య భావము కలిగినది. వారు హిందువువైన ముస్లిములైన అతి భక్తితో వందనమాచరించెడిది. ఆమె నమ్మకము, సాధువులకు యోగులకు కులమతములు లేవని, వారు ప్రపంచములో ఆధ్యాత్మిక ప్రేమ, భావము కులమత రహితముగా వ్యాప్తి చేయుదురని. కాని ఆమె తండ్రి యనేకమంది దేవతలను, దేవేరులను పద్ధతిలో సకర్మకముగా పూజించినను, సాధువుల సన్యాసులపై నమ్మకము లేనివాడు. అతనికి "ఊది" విభూతులపై విశ్వాసము లేక అది యొక బూడిదగా భావించెడివాడు.

ఒకసారి కులకర్ణికి కాలిపై ఒక "గడ్డ" వచ్చెను. దానినాతడు లక్ష్యపెట్టలేదు. కొన్ని రోజులకు మరిన్ని గడ్డలు వచ్చినవి, అవి వ్యాపించసాగినవి. అప్పుడతడు జాగ్రత్తపడి వైద్యుని సహాయముకోరెను. పరీక్షించిన వైద్యుడది "ఎగ్జిమా" అనెను. తగిన "పూతమందు", యితరవైద్యము చేసెను ఐనను యది వ్యాపింపసాగెను. మరి యొక అనుభవజ్ఞుని పరిశీలన నిమిత్తము రైల్వేవైద్యాలయములోని పెద్ద వైద్యుని వద్దకు పంపిరి. ఆయన 'వైద్యముతో కూడ తగ్గిలేదు. రోజులు గడచిన కొద్దీ అది ముదిరి పరిస్థితి దిగజారెను. తనమోకాలి మేరకు వ్యాపించి, చీలికలు వచ్చి ద్రవము కారసాగెను. మరల వైద్యుని వద్దకు పోగా, గాయమము విషమించెనని, అతని పరిస్థితి ముదిరి, పరిధి దాటినదని చెప్పారు. కనుక ఈసారి ముంబయి పోయి యక్కడనే వైద్యము తీసుకొనమన్నారు. కులకర్ణి చాల దురవస్థకు లోనైనాడు కారణం భార్య పిల్లలతో ముంబయి వెళ్ళుట చాల అవస్థతో కూడినది.

మరుసటి దినము రేఖా అన్న (యతనిని దాదా యని పిలుచును) తన ఉపాధ్యాయునితో తాను చాలా కాలము బడికిరాలేనని చెప్పెను. ఆ ఉపాధ్యాయుడు అతనిని కూర్చుండబెట్టి వివరములకై ప్రశ్నించెను. దాదా తండ్రి ఆనారోగ్యము తండ్రి అవస్థను వివరించెను. బడిపంతులు తన

పూజామందిరమునకేగి, కొంత "ఊదిని" తీసుకొవచ్చి, ఒక పోట్లము యిచ్చి, "ఇది బాబా ఊది, బాబా నామస్మరణ చేసి, నీ తండ్రి పగుళ్ళకు, గాయములకు పూయుము. కొంత ఊదిని నీట కలిపి త్రాగింపుము నీ తండ్రి వ్యాధి నుండి కుదుట పడినాక బాబాకు రు॥5 పంపుదుమని మొక్కుకోండి అని అన్నారు . అందరు ఒకసారి షిర్డీ యాత్ర చేయండని పలికెను. దాదా "ఊది"ని యింటికి తెచ్చి తన గురువు చెప్పిన దంతయు చెప్పెను. కులకర్ణి అదంతయు విని "వైద్యులు, నిపుణులు నయము చేయలేని ఎగ్జిమా బాబా బూడిద వలన నయమగునా? దానిని నాకాలికి పూయవద్దు. మీరే యంచుకొను"దనెను.

శ్రీమతి కులకర్ణి నెమ్మదిగా బాబా దివ్యలీలలు చెప్పి బాబా దైవత్వము చులకన చేయవద్దనెను. ఐనను శ్రీ కులకర్ణి ఒప్పుకొనక, ఆమెను "ఊది"ని వ్రాయనీయలేదు. శ్రీమతి కులకర్ణి యతనిని మొప్పించుట అసాధ్యమనుకొని, శ్రీ కులకర్ణి నిదురించినప్పుడు, ఆమె చాటుగా కొంత ఊది "ఎగ్జిమా" పై వ్రాసెను. తరువాత ప్రార్ధనామందిరమునకు వెళ్ళి బాబాను తన భర్తను క్షమించమని, దయ చూపి భర్తను కరుణించమని వేడెను. కొంత సేపటికి కులకర్ణి గుడ్డలు మార్చమని, యవి తడిగా ఉన్నవనెను. శ్రీమతి కులకర్ణి ఎక్కువ ద్రవము ఎగ్జిమా నుండి కారినట్లు చూసెను. వాపు చాల వరకు తగ్గింది. కాలి నొప్పి చాల వరకు నిమ్మళించి శ్రీ కులకర్ణి ప్రశాంతముగా యొక్కువ సమయము మూలుగు లేకుండ నిద్రించాడు.

శ్రీమతి ఈ విషయము గ్రహించి, యతను నిద్రించు సమయమున ఊది, ఆయన పగళ్ళకు, గాయములకు పూయసాగెను. ఆ రాత్రియంతయు ద్రవము స్రవించగా, మరుసటి దినము శ్రీ కులకర్ణి మేల్కొని తన కాలు వంక చూసాడు. అతి ఆశ్చర్యముతో శ్రీమతిని యేమందు పూచినావని అడిగెను. వెంటనే శ్రీమతి "మీరు" ఏ ఊది" నైతే (బాబా ఊదినే) కాదన్నారో దానినే పూతగా వేసితి"ననెను. వెంటనే భర్త యామెను మరికొంత ఊదిని తెమ్మని, నుదుటకు పూసుకొని, కొంత నీట కలిపి త్రాగెను. ఈ విధముగ ఆ "ఊది"వైద్యము ఒక వారము సాగించగా 7వ నాటికి పగుళ్ళు, గాయములు మాని, తన ఎగ్జిమా పూర్తిగా మానిపోయి, ఒక నల్లటి మచ్చ యేర్పడెను.

తరువాత కులకర్ణి వైద్యుని కలువగా, ఆ కాలు చూచి వైద్యుడు ఆశ్చర్య పోయాడు. ఆయన యే వైద్యుడు, యే మందుల నిచ్చి పోగొట్టెనో తెలియజేయమనెను. అప్పుడు కులకర్ణి వైద్యులెవరో కాదు శ్రీబాబాయే, సర్వరోగ నివారణి యా "ఊది"యే యనెను. తరువాత శ్రీ కులకర్ణి బాబాకు అత్యంత భక్తుడై షిర్డీ దర్శించెను. ఎగ్జిమా సంపూర్ణముగా తగ్గదు నయముకాదు. కాని

బాబా శక్తి వలన ఊది మహిమ వలన కులకర్ణికి మరల తిరిగి రాలేదు, ఆ వ్యాధి కనపడలేదు.

సూచన: శ్రీ సాయి లీల పత్రిక: సంపుటి 59, సంచిక 8-9, సెప్టెంబరు 1985

# 73

## బాబా రావెంకర్ జీవితమును రక్షించిన విధము

శశికళకు ఆదినము ఒక బాధాకర జ్ఞాపకము, ఆరాత్రి తన భర్త జీవితమునెట్లు కాపాడెనో గుర్తుకు వచ్చెను. ఆ భయంకర కాళరాత్రిని గుర్తు జేసుకొనిన కొలది ఆమె జుట్టు నిక్క పోడుచుకొని ఏరోజుకూడ ఏ శత్రువైన మిత్రుడైన ఇటువంటి భయంకర అనుభూతి పొందరాదని ప్రార్థించును.

శశికళ హృదయమంతా శ్రద్ధాభక్తులతో నిండి యున్నది. దానిని భూమిమీద యే శక్తియు కదల్చలేదు. తనకు బాబాపై గల గాఢ నమ్మకముతో, ఆమె ఎంతటి ప్రతికూలతనైనను ధైర్యముగా ఎదిరించగలదు. శశికళ ఎప్పుడు తను దురదృష్టవంతువైనవారికి చేయుతనిచ్చును. స్నేహితుల కన్నీరు తుడిచి, కష్టములనుండి గట్టెక్కించును. ఈ లీల బాబా తన భర్తను మృత్యుకోరల నుండి యెటుల కాపాడెను తెలియజేయును.

1984లో శశికళ తన జీవితములో అత్యంత కష్టకాలములోనున్నది. జీవితములో ప్రతి మలుపు తనకు, భర్తకు అతి సమస్యాపూర్యక పరిస్థితిని తెచ్చుచున్నవి. ఆమెకు ఈజీవితపు ఊబి నుండి యెటుల బయట పడుదుమని యబ్బుర పడుచుండెను.

చివరగా శశికళ అంబర్‌నాథ్ వెళ్ళి తన అత్త (పిన్ని)తో ఉండుటకు నిశ్చయించుకొనినది. ఒక వారము గడువక ముందే యీ దుర్ఘటన ప్రాప్తించినది. ఒక రాత్రి తనకుటుంబములోని మగవారంతా, వంటగదిలో రాత్రి భోజనము చేయుచుండగా, శశికళ యింటి వెనుక ఖాళీజాగా నున్నది. కొంత సమయమునకు అక్కడకు దగ్గర నున్న స్నాన వాటికకు వెళ్ళినది. అంతలో అకస్మాత్తుగా ఒక నల్లని దెయ్యపు ఆకారము తనపై దూకింది. భయముతో "సాయీ" అని అరవగా యాదుష్ట దెయ్యము మాయమైనది.

ఆమె అరుపులు విని మగవారందరు అటు పరుగున వచ్చిరి. కాని వారికి యేమియు అగుపడలేదు. కాని శశికళకు, ఆకస్మిక దిగ్భ్రాంతి వలన నోటమాట రాలేదు. జరిగినది గుర్తురాలేదు. తరువాత రోజు ఆమావాస్య. శశికళ, భర్త రేవంకర్ మాత్రమున్నారు. రాత్రి 7 గం॥కు శశికళ వంటగదిలో భోజనము తయారు చేయుచున్నది. భర్త పూజా మందిరము ప్రక్కన నిద్రించుచుండెను. ఆకస్మికముగ భయగ్రస్తురాలైనది. కారణము తెలియలేదు. కిటికీ గుండా చూడగా, ఆ నల్లని దెయ్యము, నక్కుతూ కిటికినెక్కి, దాని గుండా వంటగదిలోనికి ప్రవేశింపసాగెను. ఆమె వెంటనే "బాబా రక్షింపు"యని

అరచెను. వెంటనే ఆదుష్ట దయ్యము మాయమయ్యింది. ఆమె నిద్రించు భర్తపై పడెను. వెంటనే యేమి జరిగెనని భర్త అడుగగా, ఆమె భయముతో మూగబోయెను. ఆమె కిటికీ వైపు చూపసాగెను. భర్త "ఊది"ని ఆమె నుదుటవ్రాసెను. తరువాత కొలది సేపటికి తాను చూచిన భయానక దృశ్యమును గూర్చి చెప్పెను. బాబా దయవలన, తన పూర్వపు ప్రశాంత స్థితిని పొందినది. తరవాత యే జరగరాని, భయానక ప్రతి క్రియలు లేవు.

తరువాతి రోజు గురువారము. శశికళ యధావిధి బాబా హారతి నిర్వహించి అందరికి పళ్ళు పంచినది. రాత్రి 10 గం॥కు తను, భర్త యధావిధి నిద్రింపసాగిరి. ఆమె అత్త (పిన్ని) 11 గం॥ రాత్రి వరకు ఉన్నది. తరువాత పడుకొన్నది. కాని శశికళ నిద్రింపలేదు. ఆమె భర్త నిద్రలో అరచుచు "అయి! ఆయి" యని చెప్పసాగెను. శశికళ యేదైన పీడకల అనుకొని లేవలేదు. ఈమూలుగు, అరుపులు 5 నుండి 10 ని॥ సాగిన తరువాత ఆమె అత్త లెచి అతనిని మేల్కొల్పసాగెను. కాని రేవంకర్ కదల లేదు. వారికి తాను ప్రతిస్పందన చేయలేదు. ఆమె అత్త చల్లని నీరుమీద చల్లగా ఫలితములేదు. వెంటనే శశికళ కొంత ఊదిని తెచ్చినుదుట వ్రాసి నీట కలిపి త్రాగించెను. ఊది కలిపిన నీరు బయటకురాగా కన్నులు మూసియున్నవి. అతని తల క్రింద దిండు క్రిందకు జారెను. ఆందోళనతో శశికళ అతనిని కదలించగా, అతని శరీరము కట్టెవలెనైనది. హృదయ స్పందన లేదు, శరీరము చల్లగా ఐనది. ఆమె, 'అత్తా' ఇద్దరు అరుస్తూ రేవంకర్‌ను మేల్కొల్పసాగిరి.

అనేక మంది జనులు గుమికూడిరి. వారును యతనిని మేల్కొల్ప సాగిరి. ఈ విధముగా యొక అర్ధగంట సాగినది. శశికళ ఏడ్చుస్తూ, బాబాను ప్రార్ధింపసాగినది. తుదకు యామె బాబా దీవించు భంగిమలో గల పటము తెచ్చి భర్త దిండు వద్ద యుంచెను. దీనంగా అరవసాగెను "బాబా నన్ను విధవరాలిగా చేయకుము. నా భర్తకు జీవితమును కానుగాయిమ్ము నీవే ఆపని చేయగలవు. ఇంతవరకు ప్రశ్నింపకుండా జీవితములో అన్ని కష్టములు, బాధలు అనుభవించాను, శ్రద్ధా భక్తులతో. కాని యిప్పుడా శాంతీ ఓర్పులేదు. నీవు నా భర్త ప్రాణము నీయకున్న, నన్ను కూడ ఆయనతో తీసుకొని పొమ్ము. అదే జరుగకున్న నీవు కళంకితుడవగుదువు. నేనెప్పుడు నీపై సందేహించలేదు, నీపై విశ్వాసము సడలలేదు. బాబా! అనేకులు నా ధృడ విశ్వాసము గూర్చి హేళన చేసిరి. దానిని నేనెదుర్కొనినాను. నిన్నే ప్రార్ధించాను. ఇప్పుడు నీవు నాకు వైవాహిక జీవితమిచ్చెదవో లేదో నీపైన నేయున్నది.

ఈ విధముగా అనుచు, యేద్చుచు, రేవంకర్ ఛాతీపై కొంత ఊదిని

బలవంతముగా రుద్దినది. అప్పుడే ఆమె అత్త కొన్ని వెల్లుల్లి పలుకులు నమిలి యతని ముక్కు వద్ద గాలి ఊదసాగింది. మెల్లగా రేవంకర్ కనులు తెరచి కూర్చుండ సాగెను. పెద్దగా అరవసాగెను. "ఆ నల్లని దెయ్యపు జీవులు నన్ను బలవంతముగా దూరమునకు లాగసాగిరి. కొంత దూరము పోయినాక వారు బిగ్గరగా అరచి పారిపోయిరి, కారణం ఒక ముసలివాడు, తెల్లని గడ్డముతో ప్రత్యక్షమై వారిని బెదిరించెను. వారు వెళ్ళగనే నన్ను జాగ్రత్తగా, మృదువుగా మోసుకొని యిక్కడ తీసుకు వచ్చెను."

ఇది విని అందరు పులకిత హృదయముతో ఉండిరి. శశికళ యానందము వర్ణనాతీతము. ఆమె విశ్వ విజేతగా, మాహదానందమయిగా భావించినది. నిశ్శబ్దముగా బాబాకు, ఆయన అత్యంత కరుణాపూరిత దయామయ చర్యకు వందనములర్పించినది. ఆమెకు, బాబాకు యేపని అసాధ్యము కాదని, యెరుకయే.

సూచన: శ్రీ సాయి లీల పత్రిక సంపుటి 59, సంచిక 8-9, సెప్టెంబరు 1985

# 74

## బాబా పాదములే పవిత్ర స్థలము

నీనా పి.సాఖ్య ముంబయి వసైలో నివసించును. ఒక సారి ఆమెకు "సెప్టిసిమియా" యను రక్త సంభంధిత వ్యాధితో వైద్యశాలలో అతి దారుణపరిస్థితిలో చెరెను. ఆమె పరిస్థితి గంటగంటకు కృంగగా మృత్యుద్వారమునకు చేరేను. ఆమె సగము స్పృహ తప్పిన పరిస్థితికి వచ్చింది. ఎంత మంది వైద్యము చేసినను ఆమెకు ఉపయోగము లేకుండ పోయింది . బాబా గురించి కల వచ్చెను.

నీనా తాను బాబా సమాధి మందిరలోనుండెను. బాబా విగ్రహమునకు బదులు బాబా నే చూచెను. ఆమె బాబా సమాధి మెట్లెక్కి పైకి చేరి, బాబా పాదముల పై శీరస్సు ఉంచి నిద్రించెను. అప్పుడు బాబా ఆమెను బలవంతముగా కుదిపి కఠినముగా పలికెను. "నీనా! జాగ్రత్తగా విను. ఏమైనను సరే, నా పాదములు విడువుకు. నీ శక్తి కొలది వాటిని యంటిపెట్టుకొనుము. "తరువాత యొక భారీ కొండ చిలువ ఆమె దేహము నుండి జారినది. ఆ కోమా పరిస్థితిలో కూడ పాము జారుట వలన కలిగిన చల్లదనము, స్పర్శ ఆపాదమస్తకము తెలిసినది. చాలా భయపడినను, ఆమె బాబా పాదములు వదలక తన హృదయాంతరాళముల నుండి "సాయినాథ్, సాయినాథ్" అని అరచుచుండెను.

నీనా ఆ కాళ సర్పమును గుర్తుకు తెచ్చుకొని "ఈ భయంకర స్వప్నమేమందుకు? నా దేహముపై పాకిన కొండ చిలువ మృత్యువా? నాకు స్థిరముగా యొక విషయము అవగతము. నేనెప్పుడు సాయినాధుని తలచినా, పిలచినా (రక్షణకొరకు) ఆయన పరుగు పరుగన వచ్చి, తన వాగ్దానము నిలుపుకొను నన్నది నా ధృడవిశ్వాసము.

"నిత్యమే జీవంథ జనహైచి సత్య
నిత్యఘయియా ప్రచీత అనుభవె"

అర్ధము: "నేను నిత్యమన్నది తెలుసుకో మరియు ఎల్లప్పుడు నా
చిరంజీవత్వము అనుభవములోనికి తెచ్చుకో"

నాకు ప్రసాదించిన జీవితానికి నేను బాబాకి కృతజ్ఞతలు తెలుపుకుంటాను. నా జీవితము వారి సేవ చేయుటకు అంకితము అగుటకు కోరుతున్నాను. నేను తన పాదముల చెంత నా జీతతమాఖరు వరకు యుండుటకు

సహాయమడుగుదును.

నీనా తండ్రి నారాయణ తుకారం గవండ్ బాబా అత్యంత భక్తుడు ఆయన కారణముగా కుటుంబమంతా సాయి భక్తులు. ప్రతి సంవత్సరము శ్రావణమాసములో నారాయణ శ్రీసాయి సచ్చరిత్ర పారాయణచేయును. ఆయన పారాయణ చేయు 7 దినములు గదియంతయు పొగాకు కాల్చు వాసన, ధూపముతో నిండియుండును. దాని చిహ్నము బాబా తన చిలుము పీల్చుచు యాగది యందున్నట్లుగా ప్రతివారికి తెలియును.

అధ్యాయము 3 ఓవి 12లో (శ్రీసాయి సచ్చరిత్ర) డబోల్కర్‌ని అనిరి "మూజె జొ గయిని వడెకొడె మాజె చరిత్ర, మాజె పవడా త్యి చేయ మి మగె పుడె ఛోకేడె ఉభాచే"

అర్ధము: ఎవరైతే నా స్తోత్రములు కీర్తించెదరో, లేక నా చరిత్ర నా జీవితమును గూర్చి తెలిపెదరో, యతని యెదురుగ నేనుందును, వెనుకగాని, చుట్టూకూడయుందును. బాబా మాటలు యెంత నిజములో యీ నాటికి! ఈ రోజు వరకు, ఈ కాలములో కూడ తన చరిత్ర చదువునప్పుడు వచ్చి వినును. అదే ఆయన నిత్యమనుటకు నిదర్శనము.

సూచన: శ్రీ సాయి లీల పత్రిక: సంపుటి 66, సంచిక 8–9, నవంబరు–డిసెంబరు 1987

# 75

## నరహరి బాబాను కలియుట

ఇది యెక కౌమారములో అడుగిడిన యువకుడు బాబాతో కలిసి దైవ ప్రభావము వలన యుండిన అదృష్టగాథ. అతని 'విధి' లేక 'రాత' దరిద్రముగా, భరించరానిదిగా యున్నప్పటికి, బాబా దానికి యెదురు నిలచి మార్చెను. ఆ యువకుడే నరహరి వాసుదేవ్ రైకర్. అతనొక మతిపోవు భయంకర చావును చూచి, బాబా మానవ నాగరికత భవిష్యత్తును, దానికి 1978 తరువాత వచ్చు విచారకరమైన పరిస్థితిని గూర్చి చెప్పుట వినెను. బాబా అతనికి, జీవితములో జరగు అనేక సంఘటనలను తెల్పెను అవి అన్ని కలియుగములో మనము నిత్యము యనుభవించునవి. ఆ జీవితగాథ చాలా సుదీర్ఘము: కనుక యనేక లీలలుగా చెప్పబడినది.

డిసెంబరు 1912, ఒక సోమవారమునాడు నరహరి, 16 సం॥ వయస్సు కుర్రవాడు, తన దరిద్రమైన జీవితముపై విసుగు చెంది, బాబా పాదములను శరణు వేడగోరి, షిర్డీ వెళ్ళదలచెను. ముంబయి నుండి తనొక్కడే యా కష్టతర ప్రయాణము చేసి తుదకు షిర్డి 4 గం॥కు చేరెను.

ఆ గ్రామము దుమ్ముదూగరతో కూడినదై, మార్గములు గుంటలలో రాళ్ళతో నిండియున్నవి. ప్రతిచోట చెత్త పోగులున్నవి. నరహరి యెదురుగా వచ్చు యొక పల్లె భామను బాబా 'ఎక్కడ' యుండునని యడిగెను ఆమె మౌనముగా వేలుతో దారి చూపెను. అతను ముందుకు కొంత సాగి, యొక గుడిసెవద్దకు రాగా, యక్కడ నిల్చోనిన స్త్రీని దాహము తీర్చుకొనుటకు నీరడిగెను. ఆమె "బాబా మీరు ఎక్కడ నుండి వచ్చుచు"న్నారనెను. నరహరి తాను ముంబయి నుండి బాబాను కలియగోరి వచ్చితిననెను. ఆశ్చర్యకరముగ, ఆమె కుర్చుండమని, యొక పళ్ళెములో వేరు సెనగ పప్పు, కొంత బెల్లము తీసుకొని వచ్చి, మరియొక గ్లాసు నీరు తెచ్చెను. వాటిని తీసుకొని తినమని, మొదట కూర్చోని ముంబయి విశేషములనడిగెను.

దానికి నరహరి "నేనొక యనాధను. నా తల్లిదండ్రులెప్పుడు గతించిరో తెలియదు, జౌళి పరిశ్రమలో పనిచేయు నా పినతండ్రి యింటికి తీసుకొని పోయెను. నేను తరుచు ఆయనతో వెళ్ళుదును. అక్కడ బాబా భగవన్ స్వరూపము గూర్చి విని బాబా రక్షణ, సహాయము కోరి వచ్చాను. "నాపిన తండ్రి మరల పెళ్ళి చేసుకొనెను. ఆమెకు యిద్దరు పిల్లలు. నన్ను ద్వేషించును. నాకు యామెకు పడదు. నాచె ఉదయము నుండి సాయంత్రము, రాత్రి వరకు పనిచేయించి,

మిగిలిన యెంగిలి మెతుకులు పడవేయును. ఆమె చెపుతుంది, నేను ఉచితముగా భోజనముకు వచ్చెదనని, కనుక వారికి భారమని. అది నాకు చాలా బాధాకరము. అందుచే బాబాను యడగ వచ్చితిని నాకేమి భవిష్యత్ యున్నది యని. ఆయన దీవెనలు పొందగోరితిని, తరువాత నా బ్రతుకు బ్రతకదలచితిని. జేబులో 3 అణాలతో షిర్డీ వచ్చుటకు సాహసించితిని"

ఆ దయార్ద్ర హృదయవతి అన్నది. "అరె! నాకొడకా! నీ గాథ వినుటతో చాల విచారించుచున్నాను. గొప్ప భవిష్యత్తును నీకు భగవంతుడు అనుగ్రహించును. ఈ సాయంత్రము భోజనమునకు మాయింటికి రమ్ము. నేనొక పేదరాలను. కాని కలిగినదానితో నిన్ను తప్పక పోషింతును. నీవు మాయింటి యెదురుగనున్న తిన్నెపై నిదురింపవచ్చు. ఆమె మాటలకు నరహరి కంటినుండి నీరు వచ్చినది. తన పినతల్లి, యా పేదరాలి ప్రవర్తన తులనాత్మక పరిశీలన చేయలేకుండ యుండలేకపోయేను.

నరహరి ద్వారకామయి వెళ్ళిచూడగ యచట యొక వృద్ధుడు గోడ వైపుకు తిరిగి నిద్రించుచుండెను. అతను యొక మురికిది, చిరిగిన తెల్లటి కఫ్నీ ధరించి ఉండెను. ఒక మురికిది, తెల్లని (అది తెల్లగా లేదు) గుడ్డ తలకు చుట్టుకొనెను. 6 అడుగుల ఎత్తు కల్గి సన్నముగను, మంచి బలము గల్గిన వ్యక్తి వలెనుండెను. అంత నరహరి మెట్లపై కూర్చుండి నిద్ర లేచు వరకు వేచియుండెను. అరగంట తరువాత మేల్కొని "అబ్దుల్లా కొంచము త్రాగుటకు నీరు యి"య్యమనెను.

నరహరి, సమీపములో నెవరు లేక పోవు సరికి, నిల్చుని, దగ్గర గల బాల్చీ నుండి కొంత నీరు తీసుకొని యిచ్చెను. అతను యేమో గొణగసాగెను, తరువాత నీరు యిచ్చి ఎదురుగ నిల్చుండగనే బాబా "నీవెవర"వనియడిగెను. నరహరి తాను ముంబయి నుండి వచ్చితినని బాబాను కలియవలయునని, అతనెక్కడ యుండునని అడిగెను. వెంటనే బాబా "గాడిదా, నీ ఎదుట ఎవరిని చూచు చున్నావనె"...... వెంటనే హడావిడిగా నరహరి అతని పాదముల పై శిరస్సు నుంచి మోకరిల్లెను. ఇది నరహరి తొలుత షిర్డీ వచ్చినప్పుడు జరిగిన సంఘటన.

సూచన: టెసోనేరి 21 దివస్, వ్రాసినది: నరహరి వాసుదేవ్ రైకర్

# 76

# షిర్డీలో నరహరి వసతి- మొదటి 8 రోజులు

నరహరిని బాబ తనప్రక్కన షిర్డీలో 3 వారములుంచెను. అతను ద్వారకమాయిలో 5వ రోజున ఒక అగోచరమైన, అర్థముకాని సంఘటన చూచెను. దానిని నరహరి తన యలోచనలలో యీ విధముగ గుర్తు తెచ్చుకొనెను:

ఆ రోజంతయు బాబా చాలా చిరాకుతో నుండిరి. ఆరాత్రి ఒక భయంకర సంఘటన చూచితిని. బాబా ద్వారకామయిలో సాయంత్రము చికటి పడు వరకు ఉండిరి. మొదటి అందరిని యింటికి వెళ్ళమనిరి. తరువాత కఠినముగా అబ్దుల్లాను వెళ్ళమనిరి. "ఈ రోజు యిక్కడ యెవ్వరు ఉండరాదు. రేపు రావచ్చును, కాని సూర్యోదయము తరువాత". తరువాత నావైపు తిరిగి "నీవు యిక్కడనే నిద్రించు". ఇది విని మిగిలిన భక్తులు నాకేసి కోపముతో, కళ్ళు చిట్లించి చూచి అయిష్టముగా కదలిరి. తరువాత బాబా తన వద్ద కూర్చుండ బెట్టుకొని త్రాగుటకు పాలిచ్చెను.

చివరగా నన్ను నిద్రించమనెను. కాని ఖచ్చితముగా యిట్లు వక్కాణించెను "జాగ్రత్తగానిను. కొంచము కూడ భయపడవద్దు. ఏమి చూచినను నీవు లేవవద్దు. కుదురుగా పడుకొనియే చూడు. నీవు లేచి నుంచునినచో చనిపోవుదువు. నిశ్చలముగా పరుండుము. ఏవిధమైన అరుపులు, ధ్వనిచేయవద్దు. ఏమివచ్చినను, యే ఆకరమైనను నీవు నీ శయ్య నుండి కదలరాదు లేవరాదు. నిశ్చలముగా, పడుకొనిచూడు. అంతా స్పష్టమేనా? ఆ తరువాత నా ప్రక్కపై శయనించమని, తన "సట్కా"తో గిన్నెలో గల పాలతో యొక గీత నా ప్రక్క నుండి గీసెను. మరల బాబా "నా సూచనలననుసరించు. కదలుట, లేచుట చేయవద్దు" నేను సావధానముగ, తొందరగా పడుకొని కొంత సమయము తరువాత బాబాను చూడసాగితిని. బాబా గోడ ప్రక్కన "ధుని"కి యెదురుగ కూర్చుండెను. ఆయన ప్రక్కన మంచినీటి కుండ కలదు, అటుపై చిన్న పాత్రలోపాలు, కొన్ని రుద్రాక్షలు ఉన్నవి. ఆయన నిదానముగా కూర్చుని "అల్లా" నామము జపించు చుండెను తరువాత నాకు గాఢ నిద్ర పట్టినది.

కొంత రాత్రిగడచిన తరువాత ఒక పెద్ద ధ్వని, జారుచు పడుచున్న చప్పుడుతో మెలకువ వచ్చినది. నేను భయపడుచు లేచాను కాని బాబా సూచనలు, మాటలు నా చెవులలో ప్రతి ధ్వనించుచున్నవి. నేనొక ప్రాణములేని జీవము వలె కదలక యుంటిని. ఒక భయానకమైన నల్లత్రాచు నా పాదముల నుండి జారుతు ప్రాకినది, కాని బాబా గీచిన గీత దాటలేదు. అంత ఆ సర్పము నా ముఖము

వద్దకు వచ్చి నిల్చినది. నా తల వైపు భాగము నిల్చొనియున్నది. దాని మెడ భాగము నాపై దాడి చేయుటకు సిద్ధముగనున్నది. దాని మెడ 3 నుండి 4 అడుగులున్నది, చాల పెద్దది, కళ్ళు ఎఱ్ఱని "పూసల"వలె మెరియుచున్నవి అది బాబా వైపు కోపముగా చూచుచు, కాటు వేయుటకు సిద్ధముగా వున్నది. కాని "ధుని" ముందు యుండుటచే బాబా ముందుకు పోలేదు. నిజానికి అక్కడ నుండి బాబాను దాడి చేసి కాటు వేయవచ్చు కాని యెంత ప్రయత్నించినను చేయలేకపోయినది నాకది యర్ధము కాలేదు. బాబా ధ్యానములో కూర్చుండెను, అల్లాను స్మరించుచు. ఆయన తల వెనుక దివ్య కాంతి చక్రమున్నది. ఆ కాంతి పుంజము మరింత తేజోమయమై ద్వారకామయియంతయు ప్రకాశింపసాగెను. ఆ కొండ చిలువ మాటిమాటికి బాబాను కరచుటకు ప్రయత్నించెను. అది ధునిని దాటలేదు, కాని తోకను మాటిమాటికి నేలపై నిరర్ధకముగా బాదుచున్నది. ఇది చాల సమయము జరిగినది.

తదకు బాబా తన సమాధి నుండి బయటకు వచ్చెను ఆయన తల వెనుక గల తేజోమయ కాంతిపుంజము మాయమయ్యెను. ఆయన నేత్రముల నుండి ఒక తేజోమయ కాంతి రేఖ వెలువడి సర్పమును తాకెను. సర్పము కళ్ళనుంఢి ఒక కాంతిపుంజమను వెలువడి, బాబా కళ్ళనుండి వచ్చు వెలుగును మధ్యలో తాకెను. ఆకాంతి రేఖలు కలియుచోట ఒక సుందర దృశ్యము ఒక చిన్న "బాల సాయి", తక్కువ పరిమాణపు బొమ్మ సాయి బాబా వలెనుండెను. ఆ బొమ్మ వలెనుండు సాయి ముందుకుసాగి, సర్పము నుండి వచ్చిన కాంతి రేఖను చుట్టుముట్టెను. తరువాత ఆబొమ్మ సాయిబాబాలోకి మాయమయ్యెను. తరువాత ఆ సర్పము నావంటి పైకి జారగా నేనెక్కడికి పోయితినో భగవంతుని కెరుక. అంత నేను భయముతో అల్లాడగా, పూర్తిగా తడిసి పోయితిని. నేను సగము మరణించి తినను కొంటిని, తరువాత యెప్పుడు నిద్రించితినో తెలియదు.

బాబా తరువాత ఉదయము, నన్ను కుదిపి లేపగా నేను అధిక జ్వరపీడితునిగా యుంటిని. బాబా తన "సట్కా" (కఱ్ఱ)తో నా తలపై ముమ్మారు కొట్టగా, జ్వరము పోయినది. బాబా ముఖము, కాళ్ళు చేతులు కడుగుకొని శుభ్రపడి తనతో రమ్మనిరి. బాబా అతి వేగముతో గ్రామములోనికి నడువగా నేను వెనుక పరిగెత్తితిని. ఒక యింటి వద్ద బాబా ఆగి హరి యనువానిని పిలచి మాకు "టీ" యివ్వమనిరి. టీ త్రాగి, హరిని దీవించి మేము ముందుకు సాగి, యెత్తు ప్రదేశములో వున్న వృక్షము వద్దకు చేరితిమి. అక్కడ క్రింది,

ముందురాత్రి చూచిన పాము చచ్చిపడియున్నది. బాబా కన్నీటి ధారలతో **"బిడ్డా! ఈ ప్రపంచములో నీ ప్రాణములు యింకొకరికి దానము చేయుట కన్న ఉత్తమమైన పని లేదు"** అని పలికిరి.

తరువాత బాబా పెద్దరాతిలో యొక రంధ్రము చేయసాగిరి నేనును యట్లే చేయగా యొక పెద్ద గుంట యేర్పడినది. బాబా పాము నందుంచిరి, ఆయన కొంత సేపు యటులనే నిలచి, తరువాత చేతులు పైకెత్తి ఆకసము వంక చూచుచు "అల్లా! ఈ పామును కరుణించు" యని ప్రార్థించిరి. వెంటనే ఆ రంధ్రము బురదతో కప్పి, చెట్టు ఆకును తృంచి, దానిపై ఉంచిరి. ఆకస్మికముగా పెద్ద గాలిరాగా, చిన్న సుడిగుండ మేర్పడి మమ్మిరువురని ధూళి కప్పినది. 5 ని॥ల తరువాత అంతయు తగ్గినది. నేను పాతిన సమాధిని చూడగా అక్కడ "పారిజాత సుమముల రాశి" యున్నది.బాబా త్వరితగతిని షిర్డీకి నడిచిరి, నన్ను వెనుక చూడవద్దని చెప్పారు.

మేము ద్వారకామయి చేరుసరికి పెద్ద జన సమూహము, గ్రామ ప్రజలు, ఆ వెనుకటిరోజు రాత్రి విశేషములుతెలుసుకొనుటకు వచ్చిరి కొందరు కొన్ని బహుమతులతో నన్ను ప్రలోభ పెట్టసాగిరి. నేను ఆ రాత్రి గాఢముగా నిద్రించితినంటిని. తరువాత ఉదయము మేము ఇరు వురము యెక్కడికి వెళ్ళితిమనియడుగగా, అమాయకముగా "ఉదయపు నడక" యంటిని.

8వ రోజున నరహరికి తాత్యాకోతే పాటిల్" కు బాబా క్రొత్త జీవితము ప్రసాదించెను యని తెలియవచ్చెను. ఇప్పుడు అతడు మరి 5,6 సం॥ వరకు జీవించును. అందుచే తాత్యా దిగులు చెందవలసనక్కర లేదు. బాబా ఎందుకిట్లు చేసెనో నరహరికి అంతు పట్టలేదు. ఆ పాము ధుని దాటలేక బాబాను కాటు వేయలేదు. అందుచే ఆరాత్రి యెవరు మరణింంతురు? ఎవరి కొఱకు ఆ పాము తన ప్రాణము లర్పించెను. ఆ విధముగా బాబా తన అంతమును సూచించెనా?

ఆయన అన్నారు. "తాత్యా! నీవు దిగులు చెందవద్దు. నేను 1918 వరకు ఉండెదను. ఈ యిటుక నా వద్దనే ఉండును. ఇది నా జీవనరేఖ, అందుచే అతి జాగ్రత్తగా చూచెదను. ఈయిటుక పగిలినచో, నేను మరి యెక్కువ కాలము జీవించను. పుట్టిన ప్రతి మనిషి గతింపక తప్పదు. మరెందుకు నీవు దుఃఖించెదవు? భగవంతునికి జీవులును స్థిర సంఖ్యలో యుంచుటకు ఒక ప్రత్యేక పద్ధతి తెలియును. అందుకే జనులు మరణింతురు. కాని చావుకు కారణములనేకములు. కొందరు యాకలివలన, కొందరు వ్యాధులతోను, మరికొందరు ప్రకృతి వైపరీత్యముల కారణమున (అనగావరదలు మొ॥).

కాని 80–90 సం॥ తరువాత జన సంఖ్య విపరీతమై అపూర్వ వ్యాధులు ప్రపంచమంతటా ప్రబలును. ఖండముల లో, ప్రపంచములో సరికొత్త వ్యాధులు ప్రబలి అనేకులు మరణింతురు. వాటిని నిరోధించుట అనితర సాధ్యము. ప్రజలకు సాటివారిపై సానుభూతి, దయ మొ॥ లోపించి, వారికి గల ధనమే గుర్తించ బడును. ధర్మము కుంటుపడగా, మంచివారు, పవిత్రులు, వివిధములైన కష్టములకు, బాధలకు లోనగుదురు. ప్రభుత్వములకు పెక్కు కష్టములు రాగా అరాచకము జరుగును, ధర్మ పరిపాలన సాగదు. ఇదే భవిష్యత్తులో మానావాళికి జరిగేది.

బాబా సూచించినదే యీ రోజు, యీ కాలములో జరుగుచున్నది. అనేక వ్యాధులు: హెచ్.ఐ.వి., ఎయిడ్స్. కరోనా, మరి అనేక క్రొత్త వ్యాధులు, వైరస్ కారణముగా ప్రబలిన డెంగూ, చికిన్ గునియా, ఎలోబావైరస్ స్వేన్‌ఫ్లు మొదలైనవి ప్రబలినవి.

తరువాత బాబా నరహరికి చెప్పిరి. "నీవు అదృష్టవంతుడవు నీవెన్నటికి ఆకలి బాధతో నుండవు. నీకెప్పుడు నిద్రించుటకు చోటు, కట్టుకొనుటకు బట్ట అనగా అన్నవస్త్రములకు, వసతికి లోటుండదు. ఇదే నా దీవన" ఆ విధముగనే బాబా దీవెన జరిగినది.

సూచన: టెసోనేరి: 21 దివస్ నరహరి వాసుదేవరైకర్ రచన.

# 77

# షిర్డీలో నరహరి వసతి– 9–18 రోజులలో

9వ రోజు ఉదయము నరహరి ఉదరము ఆకలితో భగభగ లాడుచున్నది. బయజాబాయి ఒక గంపెడు అప్పుడే జేసిన “భక్రీల”లతో వచ్చింది. నరహరి దంతధావనము చేయకయే భక్రీలకు ఎగబడ్డాడు. వాటిని తినసాగెను. బాబా ఇట్లా అన్నారు. “చూడుడు ఆకలి వలన మనుషులు సమదృష్టి యుక్తాయుక్త విచక్షణ లేక తమ స్థితినెట్లు కోల్పోయదరో! ఇతడు పట్టరాని యాకలిచే గుడ్డివాడైనాడు సమతాదృష్టి లేని మనిషి ఒక దెయ్యమగును. తన పొట్టనింపుకొనటకే ఆలోచించును. చిన్న పిల్ల చేతి నుండి తినుబండారములు లాగుకొనును. అందులకు సందేహింపడు. రాబోవు కాలములో మనిషి ధన సంపాదనకే ప్రాధాన్యమిచ్చి, తన కుటుంబముకుగాని, ప్రేమాభిమానము చూపవలసిన పిల్లలను గాని లక్ష్య పెట్టడు. ధనము సంపాదించుచోట, అతని చర్యలు దెయ్యము కూడ సిగ్గుపడునట్లు చేయును.”

బాబా మాటలు యీ రోజున యెంత నిజమో చూడండి. ప్రపంచములో ఆకలి, పోషకాహరలోపము యెంత విచ్చలవిడిగానున్నదో చూడండి. ప్రపంచములో యాకలి బాధ తీర్చుటకనేక సంస్థలు కలవు. భారతదేశములో యనేక మంది భక్తులు, క్షుదార్తి తీర్చుటకు “సాయిరోటి, సాయి భరోసా” లకు దానము నిచ్చు చున్నారు. ఇతర భక్తులు దేవాలయములలోను, గురుద్వారాలలోను అన్నదానము చేసి, అనేకులకు కులమత బేధములు లేక సేవ చేయు చున్నారు.

11వ రోజున నరహరి షిర్డీలో నివాసము, బాబాతో కలసి నివసించుట ఉదయమే మొదలైనది. బాబా నరహరిని కుదిపి “అరె బాబా! లేచి తొందరగా నాతోరా” అనిరి. నరహరి మేల్కొని బాబాను అనుసరించి, ఒక చిన్న మారుతి గుడి వైపు తొందరగ నడువ సాగెను. అది దగ్గరలోనే యున్నది. రావి చెట్టు క్రింద గల హనుమాన్ విగ్రహము చుట్టూ 11 ప్రదక్షణలు చేయమని బాబా ఆజ్ఞాపించగా, నరహరి చెప్పినట్లు చేసెను. తరువాత గుప్పెడు మట్టి ప్రహారిగోడ వద్ద ఉంచి దీపము పెట్టమనెను. తరువాత మరొక గుప్పెడు మట్టి (తడిది) పూర్వపు యధాస్థానమున ఉంచమనెను. పిదప వారు “చావడి”కి మరలిరాగా, బాబా నరహరిని స్నానమాచిరింపమనెను. తరువాత గ్రామస్థుడు తెచ్చిన టీ స్వీకరించిరి. బాబా సాయంత్రము వరకు మరల రావద్దనెను.

“వెళ్ళు గ్రామములో యిక్కడ, అక్కడ అని లేకుండ మొత్తము రోజు గడుపు.

సాయంత్రం ద్వారకామయిలోనన్ను కలుసుకో” మని చెప్పారు. నరహరి బాబా యాజ్ఞల ప్రకారము చేసెను. ఆ సాయంత్రము నరహరి ద్వారకామయికి రాగానే బాబా పిలిచి ధుని నుండి గుప్పెడు భస్మము తీసుకొని, అతనిపైచల్లి యేవో గొణగసారారు. తరువాత శ్రద్ధగా ధుని వద్ద నరహరిని కూర్చుండ మన్నారు. చాల సమయము తరువాత యిద్దరు “ద్వారకామయి” వదిలి “చావడి’కి వెళ్ళిరి. ఆఖరుగా బాబా నరహరితో “ఇప్పుడు నా పని ప్రారంభమైనది. ఇంక దేనిని గురించి దిగులు వద్దు” యనెను. నరహరికి తన భవిష్యత్తు గురించి యాలోచనతో, యందేదో మంచి లేదని సందేహింపసాగెను. బహుశా యిప్పుడు జరుగుచున్నది దానికి బాబా చేయు విరుగుడనుకొనెను. బాబా యేమి చేయునో, యెందులకో యెవరూహింపగలరు?


18 రోజున బాబా యతనిని పామును పాతిన స్థలము వద్దకు తీసుకుపోయారు. అప్పుడు మధ్యాహ్నము గడచినది. అక్కడ చేరగనే బాబా ఆకాశము వైపు చూచి, చేతులు పైకి చాపి “ఓ దేవా! ఈ బాలునిపై కరుణచూపు. జీవితాంతము రెండు పూటల యితనికి భోజనము సమకూర్చు. అతని యవసరములు చూడు, తీర్చు” యనెను. తరువాత బాబా నరహరిని కళ్ళుమూసుకొని, నిశ్శబ్దముగా మూసిన నేత్రములతో కూర్చుండమనెను. కొద్ది సేపటిలో ఒక అతీంద్రియ విశేషము జరిగినది. తన తలచుట్టు యొక సుడిగుండము తిరుగాడుచున్నట్లు భ్రమింపసాగెను. నరహరి తదుపరి తాను కుదుపుకులోనైనట్లు భావించెను. ఆ భ్రమ క్రమేపి వృద్ధి చెంది తాను కొయ్యగా మారినట్లు భయపడెను. తాను క్రిందకు లాగబడుచున్నట్లనిపించెను. ఈ గాథయంతయు వింతగాయనుపించి అలసటకు లోనయ్యాడు. నరహరికి యేమగుచున్నదో తెలియలేదు. అతను తన జీవితము, భవిష్యత్తును బాబాకు వదలేను. అందుచే యింకేమియు చేయజాలడు. తను పడుకొని నిద్రింపసాగెను. తిరిగి మేల్కొనుసరికి చీకటైనది. బాబా కొఱకు చూడగా వారు లేరు తొందరగా ద్వారకామయి పోగా, బాబా యగుపించిరి. ప్రశాంతముగా బాబా పలికిరి “రా నాబిడ్డా! నీ జీవితము ఈరోజు నుండి వృద్ధి పొందును.”

బాబా యనేకమార్లు నరహరితో “నీ తలరాత క్షుద్రము. జీవితములో నీకు వ్రాయబడినది అతి స్వల్పం” మనిరి. బాబా శపథము అతనికి తిండి బట్టలకు కొదవ లేదు. ఈ బాలుడు తనకు తానుగా షిర్డీ వచ్చి, బాబా శరణు కోరెను. బాబా యతని మార్చుటకు కంకణం కట్టుకొని, దాని నాయన మార్చెను. ఇదే ఈ లీలలో వివరించినది.

సూచన: టెసొనేరి: 21 దివస్ నరహరి వాసుదేవరైకర్ రచన.

# 78

# షిర్డీలో నరహరి బస: బాబావారి జోస్యము



బాబా గీసిన అరచేతి పటము



డా॥శశికాంత్ జావేరి యొక్క అరచేయి పటము

ఈ లీల చాల గూఢమైన, మాటలలో వర్ణించలేని లీల. ఇందుబాబా అనేక విషయములను, భవిష్యత్‌లో జరిగేవి, చెప్పారు.

నరహరి 19వ రోజు ఉన్నప్పుడు ఈ ఉదంతము జరిగింది. ఆరోజంతయు బాబా చాలా ప్రశాంతమైన స్థితిలో నుండిరి. ఆ రాత్రి అందరిని ద్వారకామయి నుండి పంపి వేసిరి. నరహరిని నిద్రించమని,తాను యడిగినప్పుడు మాత్రము మేల్కోనమని చెప్పిరి. కొన్ని మార్లు రాత్రి సమయమున బాబా నరహరిని లేపి తను చెప్పునది యతి శ్రద్ధగావినమనిరి బాబా తనధుని నుండి పెద్దరాసి ఊదిని తీసి తన ముందు జల్లిరి. అందు యొక చేయి బొమ్మ గీసిరి. కొన్ని గీతలు వేసిరి. దృఢముగా బాబా గట్టిగా చెప్పారు. "ఇది ఒకరి కుడిచేయి అరచేయిలో బొటన వ్రేలు దిగువన గల ఉబ్బు భాగము (మౌంట్ ఆప్ వీనస్) అక్కడ గల రేఖలు ఒక చేప యాకారమును సూచించుచున్నవి. అక్కడ నుండి ఒక స్ఫుటమైన రేఖ చూపుడు వేలు వైపు వెళ్లు చున్నది. దానిని నంతయు నేను పటములో గీసితిని. నీకు అవగాహనమైనదా" అని అడిగారు.

నరహరి తల అడ్డముగా ఆడించి అర్ధముకాలేదని సూచించెను. బాబా ఆశ్చర్యపడి మరల విశదీకరించిరి. "ఓరి గాడిదా! ఇదే ఆవ్యక్తికి గుర్తింపు. జాగ్రత్తగా పరిశీలించు. నీ మెదడులో అవగాహన చేయి. అది నీ బుఱ్ఱలో స్థిరపడవలెను. అతను నా స్నేహితుడు. నీవు మరణించుటకు ముందు నిన్ను కలియును. ఆ స్నేహితుడు సముద్రపు యొడ్డునకల యొక వైద్యశాలలో నిన్ను కలియును. అతని చేయి జాగ్రత్తగా పరిశీలించి, నేను నీకిచ్చు వస్తువు అతనికి యీయవలయును మరచిపోవద్దు. ఇప్పుడు జాగ్రత్తగా, శ్రద్ధగా, నిదానముగా

వినుము. ఆ యువకుడు భగవంతుని సర్వాధికారి శ్రేష్ఠయని నమ్మడు. అందుచే నీవు చెప్పునది వినడు. అతనికి తెలియజేయి: తాను ఇప్పటి నుండి 3 రోజుల తరువాత యొకనితో పోరాటమునకు దిగును, 4వ రోజున తన మధ్యాహ్న భోజనము తప్పిపోవును, అందుచే రాత్రి వరకు యాకలితోనుండును. ఈ రెండు జరిగినచో యతనికి నేనిచ్చునవి చేరవేయి.

ఈ విధముగ నరహరి చావు, తను వెళ్ళి పోవుట యనగా తన మహా సమాధిని చేరుట, గూర్చి భవిష్యవాణి చెప్పెను. ఈ క్రింది విషయములు, కథా భాగములో వ్రాయుట నాకు అత్యంత కష్టతరమైనది. అదంతయు జరుగుటయైనది కనుక బాబా మాటలలోనే వ్రాయుచుంటిని. బాబా చెప్పిన మాటలలోనే వ్రాయుచుంటిని. బాబా చెప్పిన మాటలు యధావిధిగా నా శక్త్యానుసారము వ్రాసితిని. దీనికి పాఠకులు మన్నింతురుగాక!

బాబా చెప్ప సాగెను: "ఈ బాలుడు నేను పరమపదించిన 20 సం॥ తరువాత జన్మించును. అతని కుడి చేయి అరచేతిలో నేను చూపిన రేఖలుండును. అతను నీవు చనిపోవుటకు ముందు కలియును. అతడే నీ అంత్యక్రియలు చేయును. అంత్యక్రియలు చాల ముఖ్యము. ఒక మనిషి మరణాంతమున, తన దుఃఖ భారమునుండి విమోచనం పొందును సౌఖ్య ప్రదమైన కాలములోనికి వెళ్ళును. అప్పుడతను చాల స్వచ్ఛమైన జీవుడు. కారణం అతడేమి తీసుకొని పోవుటలేదు. అతని దేహము దగ్ధము కావించబడినది. అదియు యిక్కడనే వదలివేయబడినది. ఇక నుండి నీవు సాముద్రికము నేర్చుకొనెదవు. దానికి వలసిన పరిజ్ఞానము నీవు పొందెదవు. నీకు తిండి, బట్ట, వసతులకు కావలసిన జ్ఞానమే లభ్యమగును. అది నీకు బ్రతుకు చివర వరకు చాలు. నా దీవనల వలన నీ వెన్నడు ఆకలితో ఉండవు".

బాబా అతనిని దగ్గరకు తీసుకొని, కౌగలించుకొని, తన హృదయమునకు దగ్గరకు చేర్చుకొని, తలపై తాకి, కొంత సమయము కుదురుగా నుండమనెను. అతి తొందరగా యెక్కడకోవెళ్ళి కొంత మేరకు తిరిగి వచ్చెను. కాళ్ళు కడుగుకొని, ధునికి ప్రదక్షణ 7 మార్లు చేసెను. తరువాత తలకు కట్టబడిన వస్త్రమును రెండుగా చించి ధుని ఊదిపై కప్పెను. తరువాత కొంతకాలము యాగుడ్డపై నిల్చుండి, తన పాదపు గుర్తు యా గుడ్డపై కొచ్చు వరకుండెను. తరువాత రెండవ గుడ్డలో (తలపాగా గుడ్డ) మొదటి వస్త్రము (ముక్కను) పెట్టి, దిట్టము గా కట్టి నరహరి కిచ్చెను. దానిని బాబా స్నేహితునిగా పిలువబడు యా వ్యక్తికి నరహరి ఇయ్యవలయును.

బాబా నరహరికి ఆయువకునికి చెప్పవలసిన మాట నీవిధముగ వచించెను:

బాబా గుడ్డపై తానిచ్చిన పాదముల గుర్తులతో రెండుజతల పాదుకలు చేయించవలెను. ఒక జత తన భక్తుల దర్శనమునకు, మరియొకటి అభిషేకమునకు. ఈ పాదుకలు నా భక్తుల "ఉద్ధరణకు", వారి కోరికలు తీరుటకు. వారికి గల విశ్వాసమునకు వారు పూర్వ జన్మలో చేసిన మంచి పనుల ప్రతిఫలము, ఇబ్బడి ముబ్బడిగా వచ్చును. అభిషేక తీర్థము నా పాదుకల అమృతము. అది అసాధరణ వ్యాధులకు, వంధ్యత్వమునకు, కష్టమైన కాన్పులకు, ఒక ప్రదేశానికి పవిత్రత ఇచ్చే ఔషధము.

బాబా నరహరి చెవిలో మంత్రోపదేశము చేసెను. దానిని తన వద్దకు వచ్చు యువకుని కుడి చేతిలో చెప్పమనెను. ఆ మంత్రము నిండుమన్సుతో పవిత్రముగా జపింపవలెను. అదియు రాత్రి 1గం॥కు 30 సంవత్సరముల పాటు. ఆ జపము పూర్తియైనప్పుడే పాదుకలు పవిత్రమై శక్తి పొందును. వాటికి జీవము వచ్చి శక్తి వంతమగును. ఆ తరువాత భక్తుల ప్రయోజనమునకు ఉపయోగించవచ్చును. నాగరికత, సమాజం పెరిగిన కొలది ఈ రోజున సామాజిక పరిస్థితి హీనమగును. ప్రజలు వారి విలువను ధనముతో కొలుచుదురు. అనగా వారెంత ధనవంతులు అయిన కాని వారి మానవతా విలువలకు మూల్యములేదు. జనసాంద్రత పెరిగి చీమల వలె అగుదురు. ప్రజలకు తోటి వారిపై ప్రేమానురాగములు, బంధములు లేక, డబ్బును గూర్చి చర్చించెదరు. మానవుల గుర్తింపు ధనము తోనే, వారికి గల సిరి సంపదల మూలముననే. నా భక్తులకు భరోసాయిచ్చుటకు నా పాదములే శరణ్యము. కనుక సరియైన సమయములో నా స్నేహితునకీ మూటనియ్యి. అతను దానిని తప్పక అనుసరించును. కారణము నేను వక్కాణించుచుంటిని అతను చేయునని. నరహరీ గుర్తుంచుకో, ఈ మంత్రము నీవెవరి వద్ద చదువనని, యెవరకి చెప్పరాదని నీవు షిర్డీలో యున్నంత కాలము, నాతో యున్నప్పుడు నీవుచ్ఛరింపరాదు. కాని షిర్డీ దాటగనే యిది క్షీణించును. కాని నీవాతని కుడి చెవి వద్దకు వెళ్ళగనే స్ఫురించును. నీవు అతనికి స్పష్టముగా చెప్పగలవు.

తరువాత ఉదయమునకు ఈమంత్రములోని యొక్క మాట గుర్తురాలేదు. షిర్డీకి, బాబాకు వీడ్కోలు చెప్పుటకు సమయము దగ్గరగుచున్నది. బాబా 21వ రోజువ ప్రయాణించుటకు నిర్ణయించిరి. 20 రోజున మంత్రము గుర్తు తెచ్చుకొనుటకు నరహరి ప్రయత్నించెను కాని నిష్ఫలము. బాబా తన దగ్గర కూర్చుండ బెట్టుకొని" "నేను చెప్పాను నీకామంత్రము గుర్తుకురాదని, తగిన సమయము వచ్చువరకు జ్ఞప్తి యుండదు. ఇది భగవంతుని నిర్ణయము. దిగులు చెందకు. భగవంతుడు తనపని చేయును. ఇదే దైవ నిర్ణయము.

మనకు అర్ధముకాదు. మన మందరము భగవంతుని సేవకులము. ఆయన నిర్ణయము ప్రకారము యున్నచో సుఖముగా ఉందుము. మనమందరము యాచకులము. ఆయనను కోరుదుము. కాని ఆయనకు తెలుసు ఎవరికి ఏమి యియ్యవలెను, ఎప్పుడు యెంత యివ్వవలెననునది. ప్రతి రోజు బిక్షాటన చేయుదును. అది నేనీశరీరము విడుచువరకు. ఇది నా భక్తులకు వారెక్కడున్నారో చూపుటకు, వారీ జగన్నాటకములో వారి పాత్రయేమో తెలుపుటకు. వారు కనుక తక్కువ అదృష్టముగలవారికి, దిగువనున్న వారికి కొంతైన సేవ చేసిన అదే నిజమైన భక్తి భగవంతునకు, కష్టజీవుల కన్నీరు తుడుచుట, వారితో దయతో మాట్లాడుటయే నిజమైన గురుభక్తి. ఇదే నా గురువు నాకు బోధించినది ఇదే ఆయన నిధికి నాకిచ్చిన తాళపుచెవి. దానినీకిచ్చుచున్నాను. యిదే జీవితమునకు మహామంత్రము.

ఆఖరి రోజు అనగా 21 దినమున బాబాను విడుచుటకు నరహరి చాలా దుఃఖించెను. బాబా దగ్గరకు చేర్చుకొని జీవితములో సుఖ దుఃఖములున్నవి. ఏ కష్టకాలములోనైన, క్లిష్ట సమస్యలలోలైనా, నీవు కుదురుగా మెల్లిగా వ్యవహరించిన, ధైర్యము దానంతటదే వచ్చును. నీకు "శ్రద్ధ సబూరీ"లున్న ఏ పరిస్థితి, సంఘటనలనైనా నీవు తప్పక ఋజు మార్గములోనే ఎదుర్కొనెదవు. ఈ విధముగనే నా భక్తులీ ప్రపంచములో ఉండవలెను. నా భక్తుల్లెరికి. కలసిన ప్రతివారికి నా గురువు సందేశముగా, "శ్రద్ధ, సబూరీ"లే నా పరమ వాక్యములుగా"పలుకుము.


నరహరి ఆ రోజున షిర్డీ నుండి వెళ్ళవలసినది. బాబా పోయి రమ్మనెను. కోపర్‌గాం వెళ్ళుటకు ఒక భక్తుని టాంగా ఉన్నది. బాబా అతని తీసుకువచ్చి టాంగాలో కూర్చుండమనెను, దానికి ముందు బాబా నరహరి శిరము తాకి, అతనికి 16 రూపాయలిచ్చి "ఈ లక్ష్మి నీవద్ద యుంచుకోనుము. ఇది అన్న వస్త్రములలోటు లేకుండా జేయును, ప్రయాణ ఖర్చులకు అవసరపడును".

ఆ విధముగా నరహరి బాబాతో గడిపిన సువర్ణ దినములు ముగిసెను. 5 సం॥ తరువాత బాబా మహా సమాధి పొందెను. నరహరి యాసమయములో షిర్డీ రాలేకపోయెను. నరహరి ప్రతివారికి "శ్రద్ధ, సబూరీ"లను గూర్చి చెప్పెడివాడు. ఎట్లు జీవించవలెనో బోధించును అదే బాబా తన యాఖరి రోజున చెప్పిన విషయములు. తరువాత అనేకులు వస్త్రములు, తిండి వస్తువులు, కిరాణా పళ్ళు మొ॥ వాని నిచ్చి దర్శించిరి, నరహరి దీనికి నెప్పుడు గర్వించలేదు, బాబా దీవెనలతో హుందాగా స్వీకరించెను.

సూచన: టెసోనారి 21 రోజులు: నరహరి వాసుదేవరైకర్ రచన.

# 79

# బాబా వారి జోస్యము నిజమగుట



డా॥ శశికాంత్ జి.జావెరి

కాలము గడిచినది. 1961 మార్చి నెలలో నరహరి.వి.రాయకర్, కెయియం వైద్యశాల, ముంబయిలో ఉదరకోశ వ్యాధి నిమిత్తము చేరెను. డా॥ శశికాంత్ జి. జవేరి ఈ హాస్పిటల్‌లో డా॥ బి.యన్. పురందర్ వద్ద, పని చేస్తున్నారు. జావేరి ఆసుపత్రిలో తన స్నేహితులతో (ఏ వార్డులో మిత్రుడు ఖాళీగా ఉండునో యక్కడ) ప్రతి సాయంత్రము కలియును. ఒక రోజు మిత్రులు సంభాషణ మధ్య రాయకర్ అను ఒక రోగి ప్రసిద్ధ హస్తవాసి నిపుణుడని, అతని జోస్యమెన్నడు తప్పు కాలేదని చెప్పెను. ఒక స్నేహితుడు జావేరిని రాయకర్‌కి పరిచయము చేసెను. జావేరి రాయకర్‌ను చాలా యిష్టపడెను. కారణము రాయకర్ సాధువుగా, నెమ్మదిగా, చాల రోజుల నుండి తెలిసిన వానివలె మంచి సుగుణశాలీగా ప్రవర్తించును. ఒక సాయంత్రము తమాషాకు తన చేయి చూడమని (జోస్యమన్నను, హస్తసాముద్రికమన్నను చివరకు భగవంతుడన్నను జావేరికి నమ్మకములేదు) యిచ్చెను.

రాయకర్ చాలా సేపు ఆ చేతిని పరిశీలించెను. ఒక పాత సంచి నుండి భూతద్దము తీసి మరింత ఆత్రముగ చూడసాగెను. అంత ఆశ్చర్యముగా '.నీవె ఆ వ్యక్తివి. ఓ సాయినాథ్! నీవు వూహాతీతముగ చేయుచుంటివి ఓ! ఆఖరికి నీ స్నేహితుని కలసి తిని" అని అన్నాడు. జావేరీకి ఏమియు తెలియలేదు, అర్ధమగుట లేదు. తరువాత రాయకర్ యొక పాత డైరీ తీసి, జావేరీకి 1912లో గీసిన అతని అరచేయి చూపెను. ఇప్పుడు జావేరి మరింత కలవరపాటు చెందెను. కాని వెంటనే నిశ్చయముగా అది యాదృశ్చికమనెను.

రాయకర్ వెంటనే నీవు 1938 ప్రాంతమున పుట్టితివనెను. తరువాత "బాబా చెప్పిరి. తాను మహా సమాధి పొందిన 20 సం॥కు నీవు జన్మింతువని". జావేరీ తికమకపడుచు బయటకు నడిచి యాలోచింపసాగెను. "ఆ స్వర్గం నిమిత్తం. ఎవరీబాబా? నాకు ఆ బాబాతో పనియేమి? నేను యీ గందరగోళము యింతటితో విరమిస్తాను", కాని అతని మనస్సు అతనికి కుదురు నివ్వలేదు. మనశ్శాంతి కరువైంది.

తరువాత రోజు ఆదివారము అతనికి ఖాళీ. అందుచే రాయకర్ వద్దకు వెళ్ళి కూర్చుండెను. రాయకర్ నవ్వుచూ చెప్పెను. "మీ మనస్సు చికాకు గానున్నది బుద్ధి మిమ్ములను ప్రశాంతముగా కూర్చుండనివ్వదు. నాకు తెలుసు మీకు నే చెప్పినది నమ్మశక్యంకాదని. అందుచే కొంచెము తమాషాకి వచ్చారు "జావేరి ఐనని తల ఉపగా, రాయకర్ సంభాషణ పొడిగించిరి. "3 రోజుల తరువాత యొక కలహములో మీరుందురు. తదుపరి దినము మీకు మధ్యాహ్న భోజనముండదు. రాత్రి వరకు యాకలితో నుందురు. ఈ రెండు సంఘటనలను జరుగకుండ చూచినచో, మీరు శ్రీసాయిబాబా యాజ్ఞనలను పాటించ నవసరములేదు సమ్మతమేనా" యని రాయకర్ అనిరి. జావేరి, యిదంతయు యొక తమాషాయనికొని, యంగీకరించెను. అతనికి తెలియదు వేరొక లౌకిక శక్తి అతనిని ప్రేరేపించుచున్నదని. మరల రాయకర్‌ని యడిగి, బాబా చెప్పిన విధముగా చేతునని అతని యంగీకారమును వాగ్దానముగా పొందెను.

3 రోజుల తరువాత, తాను తన స్నేహితులు శివాదిలో గల తమ ఇంటికి తిరిగి వస్తున్నారు. అప్పుడు తను, 5 గురు స్నేహితులు ఒక మిత్రుని యింట బస చేసిరి. 12 గం॥ మధ్యాహ్న సమయమున యొక బస్సులో యింటికి బయలు దేరిరి. బస్సు ఖాళీగా యున్నది. ఒక యువతి చిన్న పిల్లతో వచ్చి అతని ముందు కూర్చున్నది. ఆయువతి. టిక్కట్టు కొన్నది. కాని చిన్న పిల్ల దానితో ఆటలాడుచు కిటికీ నుండి బయటకు విసిరినది. తరువాత బస్సు నిల్చినపుడు బస్సులో టికట్ తనిఖీదారుడొచ్చి అందరిని పరిశీలించుచు, ఆ యువతిని టికట్ చూపమనెను. ఆమె జరిగినది చెప్పినది. జావేరి, స్నేహితు లందులకు సాక్ష్యామిచ్చిరి. అతను మాట్లాడక వెళ్ళిపోయెను. కాని బస్సు కండక్టరు వచ్చి ఆమెపై అరచెను, తూలనాడెను. జావేరి, అతని స్నేహితులు కలుగజేసుకొని కలహమునకు దిగిరి. వారు బస్సును పోలీసుల వద్దకు తీసుకువెళ్ళిరి. ఆ విధముగ బాబా మొదటి జోస్యము నిజమైనది. జావేరి మనస్సు కలత చెందెను.

4వ రోజు జావేరి, స్నేహితులు మధ్యాహ్నము 2 గం॥ కు భోజనమునకు

వెళ్ళిరి. డబ్బు ఆదా చేయుటకు, ఒక భోజనానికి ఆర్డరు చేసి ముగ్గురు తినెదరు. ధనమాదాచేయుటకు, తను స్నేహితుడు యొక భోజనము కోరగా ఆదా చేసిన సొమ్ముతో వారు సినిమా చూసెదరు. అప్పుడు వారు పురపాలక సంఘం యొక్క యెత్తైన భవన ప్రాంగణమున, ముఖ్య రహదారి వద్ద ఉంటిరి. ఆ భవన యెదురుగాగల "నడక రహదారి" (పేవ్‌మెంటు) పై జనము లేరు. కనుక దానిపై యొక మంచము వేసిరి (రేకు పాక క్రింద). రాత్రి భోజన మారగించసాగిరి. జావేరి సంతోషముగా మొదటి ముద్ద నోటిలోకి తీసుకొని "ఈ భాగవు జోస్యము తప్పు, అందుచే సాముద్రికము తప్పు అని అను కొనసాగెను.

ఆ భవనములో అనేక మంది 'గోవా' వాసులుకలరు. వారికి చుట్టుపట్ల నడక దారి (పేమెమెంటు) పై దుకాణములు కలవు. ఒక స్త్రీ, 'గోవాది" పరుగున వచ్చి డాక్టరు గారు వెంటనే రావాలి, 20 సం॥ యువకుడు నోటి నుండి నురగలు గ్రక్కుచున్నాడు, మూర్ఛ పోవుచున్నాడు అన్నది. వెంటనే అతనిని వైద్యశాలకు తరలించి, అందుచేర్చి, వైద్యము చేయసాగిరి. ఆ రోగి పరిస్థితి విషమించి కన్ను మూసెను. అది రాత్రి సమయము కావున భోజనము చేయలేదు.

ఇప్పుడు జావేరి సందిగ్ధములో పడి ఓటమి యంగీకరించెను. ఆ రాత్రి నిదురలేదు. ఆలోచనలు సుడిగుండాల వలె ముసురు కొన్నవి. "ఎవరీ సాయిబాబా? 20 సం॥ ముందు తన హస్తమునగల రేఖలను, తనపుట్టుకకు ముందే యెట్లు తెలుసుకొనెను. ఆయన మహా సమాధికి ముందు ఆ సంఘటనల నెట్లు చెప్పగలిగెను? 1912లోనే రాయకర్‌కు యీ రెండు వృత్తాంతములు జరుగునని యెట్లు నిర్ధారించెను. తుదకు జావేరి యీ సర్వ శ్రేష్ట శక్తి ముందు తలవంచి, యా శక్తి గల అనంతమైన జ్ఞానము నంగీకరించెను.

మరుసటి దినము జావరి నెమ్మదిగా పోయి రాయకర్ ముందునిల్చొండెను. జరిగినదంతయు చెప్పి అతడు చెప్పినది అంతా నిజమనెను. తరువాత తన మిగులు సమయమంత రాయకర్‌తో గడిపెను. ప్రతిరాత్రి తన పని ముగిసిన తరువాత రాయకర్ వద్దకుపోయి బాబా గూర్చి అడిగెను. రాయకర్ అతనికి బాబా దైవత్వము గూర్చి చెప్పెను. రాయకర్‌తన పెట్టెను క్రిందకు దింపమని అందుండి చిన్న మూటను తీసెను. "నేను అతి కొలది రోజులలో చనిపోయెదను. నామరణము తరువాత యీ మూట తెరచి, యందుగల ముద్రలతో (గుర్తులతో) రెండు జతల పాదుకలు చేయించవలయును. ఒకటి రాతితో మరి రెండవ జత యిత్తడిది. నామరణము తరువాత నా సమస్త వస్తువులను నాతో పాటు

దహనము చేయి. "కొలది సమయములోనే రాయకర్ స్వర్గస్థులయ్యారు. జావేరి అతని సూచనలను తప్పక పాటించి, అతని అస్తికలను, భస్మమును నాశిక్ గోదావరిలో కలిపెను.

రాయకర్ మరణము తరువాత జావేరి ఆ మూట తెరువగా, అందు ఒక పాత నల్లని వస్త్రముపై, యింకను పాత బడిన బాబా అడుగుల ముద్రలున్నవి. జావేరి పాదుకలను తయారు చేయించి, వాటిని తన యింటికి తీసుకొని వచ్చెను. ఆ నల్లవస్త్రము పాదుకలపై కప్పెను. కొన్ని అగరుబత్తులను వెలిగించి, కళ్ళు మూసుకొని, బాబా తనకు అందించిన మంత్రము పఠించెను. కళ్ళు తెరవగనే ఆ నల్ల వస్త్రమెందును కానరాలేదు. ఎంత వెతికినను నిష్ప్రయోజనము. తుదుకు జవేరీకి స్ఫురించినది: ఆ వస్త్రము తన గూటికి పోయినది లేదా భగవానుని పాదుకలలో కలసినది. తరువాత 36 సం॥ రాత్రి 1 గం॥ లేచి, జవేరి శ్రద్ధా భక్తులతో ప్రతి రాత్రి మంత్రము జపించి తరువాతనే నిద్రించేవాడు. జవేరికి మంత్రపఠనము తరువాత యెందులకు నిద్రించవలెనో అవగతము కాలేదు. కాని తన గురువు యాజ్ఞను పాటించెను.

ఈ లీల చాలా పెద్దది. కావున తదుపరి గాథలోనికి పొడిగించబడును.

సూచన: టెసోనారి 21 దివస్: నరహరి వాసుదేవరాయకర్ రచన.

# 80

# డా॥ జావేరి– బాబావారి మహిమాన్వితమైన పాదుకలు

జావేరి మనస్సులో గురు దక్షిణను గూర్చిన ఆలోచనలు బాధింప సాగినవి. ఆయనకు యుక్తమమైన దక్షిణ: బాధలకు లోనైన మానవులకు సహాయము చేయుట: మానవ సేవయే మాధవ సేవ కనుక. బాబా దీనికి చాలా యిష్టపడును, సంతోషించును. కనుక తరువాత 30 సం॥ పరిశోధన చేసి ఆయుర్వేదములో ఉబ్బస వ్యాధి గ్రస్తులకు యుపశమనమిచ్చు యొక మందు కనుగొనెను. తరువాత 7000 పైన రోగులకు చికిత్స చేసెను.

ఇప్పుడు కూడ డా॥ జావేరి పూణెలో యుండి ప్రతి రోజు రోగులను చూచును బాబా అతనిని యనేక విధముల దీవించెను. రాయకర్ కూడ. శ్వాసకోశ సంబంధిత వ్యాధుల నుండి నివారణ పొందిన ప్రతిరోగిని వారి హృదయాంతరాళముల నుండి దీవించెను. ఈ విధముగ అయన ప్రశాంతముగ, తృప్తిగా జీవించుచున్నాడు. డా॥ జావేరి సర్వాధికారి భగవంతుడు, అల్లాయైన, మరే పేరుతో స్మరించిన, అతని శక్తి వలననే యీ భువి నడచుచున్నది. అందుచే భువిపై విశ్వాసము యుండవలెను. అది తన యనుగ్రహమందరికి యిచ్చును. వారెవ్వరైనను, అందరికి సూర్యకాంతి, పీల్చుటకు గాలి, వృక్షసంపద పెరుగుటకు వర్షము, తినుటకు తిండి మొదలయిన అన్నీ నిష్పక్షపాతముగా, పెద్ద శ్రేయోభిలాషిగా యందజేయును.

కనుక ప్రతి భక్తునకు శ్రద్ధ, సబూరి (దయ, కరుణ) ఉండవలెను. దానితోపాటు వారి అవసరములను తగ్గించుకొనుట, సుఖముగను, తృప్తిగను జీవించుట అలవరచుకోవలెను. ఎవరు, ఎప్పుడు మరణించవలెనన్నది దైవ నిర్ణయము, అది శాస్త్రము, మానవ విజ్ఞానముతో చెప్పలేరు. భక్తులు దీనిని మనస్సులో నుంచుకొని, తమ ప్రవర్తన, యితరులతో నడవడి ఉపయోగకరముగ చేసుకోవలెను.

డా॥ జవేరి అంటారు "బాబావారు మానవులకు భవష్యత్తులో యేముందో ముందే జ్యోశ్యము చెప్పరి". అది సంపద, యారోగ్యమును గూర్చి, ఆరోగ్యమును గుర్చి బాబా "పావ్ గరమ్, పేట్‌నరమ్, దిమాగ్ తండా, రోగ్‌కోమారో దండా" అనగా "కాళ్ళు వేడిగా ఉంచుకో, ఉదరము మెత్తగా, మనస్సు ప్రశాంతముగా,

తరువాత రోగమును కొరడాతో తరుము.” వీటిని రాయకర్ చెప్పారు. కాళ్ళు వేడిగా అనగా యెల్లప్పుడు చురుకుగా ఉండి దూరము నడవవలెను. నీ పనులు నీవే చేసుకో, కష్టపడు, అటువంటి భక్తుడు యెప్పుడు రోగికాడు. కడుపు మెత్తగా యుంచు అనగా తినుబండారములతో పొట్ట పెంచకు. నీ కడుపుబ్బరము వచ్చు వరకు తినకు. నీ భోజనము సరియైన సమయములో చేయి. రోజుకు రెండుమారులే చేయి. కొంచెము తక్కువ తిను. మనస్సు ప్రశాంతముగా అనగా, నెమ్మదిగా, నిశ్శబ్దముగా ఉండుము. శాంతముగా, సమభావ దృష్టితో అన్ని వేళల పనులు చేయి. ఆఖరుగా, చికాకుగా, తొందరపాటుతో నిర్ణయాలు తీసుకోకు. అంటే సబూరి: శాంతగుణము అలవరచుకో. శాంత స్వభావుడు యెప్పుడు సుఖవంతుడే. అటువంటి భక్తుడు రోగమును కొరడాతో ప్రాలద్రోలును. అతడు రోగ రహితముగా యుండి ఆరోగ్యము పెంపొందిచుకొనును.

తరువాత డా॥జావేరి రెండు జతల పాదుకలను గూర్చి చెప్పెను. భక్తుడు పాదుకలకు యభిషేకము చేయవచ్చు. అదియతని పుణ్యము పెంపొందించి యతని సంపద పెంచును. పుణ్యమంటే తన మంచి పనుల వలన, సద్గుణ సంస్కరణ వలన వచ్చునది, మంచి కర్మ.

జావేరికి బాబా యిచ్చినమంత్రము

“జన్మ, జన్మో, జన్మి. శ్రీ చరణ, శ్రీభాగ్యసాయి”

ఇది ఏకైక మంత్రము, ఫలవంతము, పంచమహాభూతసహితము

శ్రీ: జీవము మొదట నీటి నుండి వచ్చినది. అనగా శ్రీ జల ధాతువు.

చరణ:భూమి (పృధ్వీ) కారణము గనే మనము స్థిరముగా కేంద్రీకృతముగ యున్నాము. ఇది పృధ్వీధాతువు “చరణ్” దాని సూచించును

శ్రీ: అగ్నిధాతువుకూడ

భాగ్య: అదృష్టము లేక విధికి సూచన అది గాలివలె (వాయు) ఎల్లప్పుడు మారును. ఇది వాయు ధాతువు

సాయి: అంటే సాక్షాత్ యీశ్వర అనగా సర్వాధికారి, సర్వశక్తి మంతుడు. ఈ సమస్త భువిని చుట్టి వ్యాపించినవాడు. ఇదంతయు యాకాశము లోనిది. అందుచే సాయి అకాశమే. (పంచమ భూతము: యాకాశము)

పంచభూతములు: పృధ్వి: భూమి, జల:నీరు, వాయు: గాలి, తేజ: అగ్ని,నిప్పు, ఆకాశ:జాగా(స్పేస్)

జావేరి యంటారు: భక్తుని యాలోచనలు (విహారములు) మానసిక రూపు

(మనిషి) మేధస్సు, విచక్షణ (బుద్ధి) ఆత్మ (తను) యనేవి యొక్కటై యుత్తేజము పొంది పనిచేయును. ఈ యొక్క ఉత్తమమైనశక్తి మరియు పవిత్ర ప్రకంపనముల వలన (మంత్రముల) జరుగును. ఈ శక్తి ఆత్మనుండి వచ్చి పరమాత్మను చేరును. అటులనే ఆకాశము నుండి యంతరిక్షకిరణములు (శ్రీసాయి). భక్తుడు మంత్రము చదువుచున్నప్పుడావహించును. అందువలన కొందరు దివ్యదృష్టి కలవారు, సగుణ, నిర్గుణాత్మకమైన అనగా కంటికి కానరాని వానిని చూచెదరు, తెలుసుకొందురు. అటులనే కొందరికి దివ్యశక్తి, దివ్యజ్ఞానము కలుగును. ఇవన్ని అతిమెల్లగా, కాలానుగుణముగా కలుగును మరికొందరికి నికృష్ట, నిర్భాగ్య రాతలు, అసాధారణ వ్యాధులు నయమగును. భక్తుల నడవడి, వారి క్రియలు లేక పనులు కాలానుగుణముగ మహామంచిగా అగును. అతడు సర్వాంతర్యామి అనగా సాయి వైపులాగ బడును. కనుక యీ యేకైక మంత్రమును యల్లప్పుడు జపించి ప్రార్థించవలెను. ఈ లీల మనకు పాదుకులకు అభిషేకం వలన కలుగు ఫలితము యొక్క సంగ్రహావలోకనమిచ్చినది.

ఈ క్రింది సమాచారము కొల్హాపూర్ వాసి గంగను గూర్చి:

బాలకృష్ణ రామచంద్ర బాక్రే గారి కుమార్తె, పూనావాసి, గంగ, 2004 డిసెంబరున ఆకస్మాత్తుగా అనారోగ్యముపాలైంది. ఆరాత్రి ఆమె భోజనము వండింది, కుటుంబమందరు కలసి భోజనము చేసిరి, తరువాత యింటిపనులు ముగించి గంగ నిద్రించింది. ఉదయము 6 గం॥ మేల్కొనింది కాని తన అవయములు కదల్చలేకపోయెను. ఆమె అవయవములు మొదలులోను, చివరలు చచ్చుపడినవి. తండ్రి యేదో ఘోరమైన విపత్తు వచ్చినదని గ్రహించి వెంటనే హాస్పిటల్‌లో చేర్చెను. ఆమెను 'ఐసియు'లో నుంచిరి. అన్ని పరీక్షలు నిర్వహించి, ఒకవారము తరువాత పక్షవాతమని తేల్చి యింటికి పంపివేసిరి. ఆ వ్యాధి నిర్ధారణ వలన బాలకృష్ణ చాల కృంగిపోయెను. వైద్యులు, పక్షవాతము చెందిన యామె కండరము లెప్పుడు సవ్యమగునో, తనకు మంచి పరిస్థితి యెన్నటికి సమకూరునో నిర్ధారింపలేకపోయిరి. ఈ పరిస్థితిలో యింటికి చేరినది.

బాలకృష్ణ యొక వైద్యుని నుండి వేరొకరివద్దకు, తన కుమార్తెకు బాగగునను కోరికతో తిరిగి ఈ భూమిపై గల ప్రతి వైద్యము చేయించెను. గంగకు నరముల సంబంధిత నిపుణులు వైద్యము చేసిరి. ఆయుర్వేద, హెూమియో, యునాని, సకల వైద్యములు చేసిరి. బాలకృష్ణ కోట్లాది రూపాయులు ఒక సంవత్సరమున్నర పాటు ఖర్చు చేసెను. ఫలితములేదు. గంగ శయ్యకే పరిమితమైనది. దైనందిక కార్యక్రమములకు ఒక నర్సును యేర్పరచిరి.

ఒక రోజు యొక భక్తుడు బాలకృష్ణకు "శ్రీభాగ్య సాయిబాబా మంత్రము"

గూర్చి, బాబా పాదుకలను గూర్చి చెప్పెను. వెంటనే పూణె వెళ్ళి గంగ పేరిట అభిషేకము, పాదుకులను చేయించెను. మంత్రమును యెడ తెగక పఠించెను. అతి భక్తి శ్రద్ధలతో తీర్థము, ఊది గంగకిచ్చెను. ఇది ఒక సంవత్సరము పాటు చేయగా గంగకు అద్భుతమైన ఫలితము వచ్చెను. ఇదివరలో మంచమునకే పరిమితమైన గంగ, యిప్పుడు యింటి పనులన్నియు నిర్వహించుచు, కుట్టు పని నేర్చుకొనెను. తన విశ్రాంతి సమయమున, సంపాదించుచున్నది. ఇదంతయు బాబా దయవలన, ఆయన ఊది, తీర్థముల వలన, మంత్రమహిమ వలన జరిగెను. గంగ, ఆమె కుటుంబము బాబాకు ఋణగ్రస్తులు.

బాలకృష్ణ జ్ఞాప్తి చేయుదురు: ప్రయాణమునకు, పూలకు, అభిషేకమునకు ఖర్చు రు. 1800/-, నేను ఖర్చు చేసిన కోట్ల రూపాయలతో పోల్చిన చాలా తక్కువ, అనేకమంది వైద్యులకు, వైద్యశాలలకు , మందులకు పోసిన ధనము చాలా చాలా! ఇప్పుడు నేను యారోగ్యవంతురాలైన కుమార్తెను చూస్తున్నాను. బాబా మంత్రమిచ్చిన భక్తునకు, ఆ ఏకైక మంత్రమునకు, పాదుకులకు యెంతో ఋణపడియున్నాను.

జావేరి భక్తులు పొందిన కొన్ని లాభములను గూర్చి చెప్పుదురు: శ్రద్ధ, సబూరి కల భక్తులు పాదుకులముందు తమ కోరికలు 3 మార్లు అనుకోవలెను తన కోరిక తీరువరకు వాటిని తరచు మననము చేయాలి. మనకు జీవితంలో అనేక కష్టములు బాధలు వచ్చును కాని యవి పరిష్కరింపబడును. కష్టములనగా, ధనము లేక పోవుట, సంతానములేకపోవుట, వివాహము జరుగకుండుట, ఉద్యోగలేమి, అనారోగ్యము, వ్యాధులు, వ్యాపార కష్టనష్టములు, గృహ వాస్తు దోషములు మున్నగునవి. అవి యన్నియు తీరును. బాధలు కాలక్రమేణ తొలగును.

# 81

## ఉమా మహేశ్వరరావు అచంచల విశ్వాసము

ఈ లీల హైదరాబాదులోని సివిల్ సర్జన్ డా॥ ఎ.ప్రభాకరరావు గారిచే వివరింపబడినది. హైదరాబాదువాసి. శ్రీ బి.ఉమామహేశ్వరరావు "సాయిప్రభ" పత్రికకు సంపాదకులుగానుండిరి. ఆ పత్రిక ప్రతినెల ముద్రింపబడి అంతటయు ప్రచారము చేయబడినది. ఆయన పూర్తిగా సాయి భక్తులు. ఆ సమయంలో గుండె వ్యాధితో బాధపడేవారు దానివలన స్పృహ తప్పెడివారు. ఆ స్పృహతప్పుట 2,3 గంటలుండెడిది. ఒకొక్కప్పుడు ఒకటి రెండు రోజులు అపస్మారక స్థితిలోనుండెడివారు. 1969లో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో జేరిరి. అప్పుడాయనకు గుండె పోటు తీవ్రముగ వచ్చినది. గుండె యాగినదని వైద్యులు వారిని మరణించిరని ప్రకటించిరి. కాని యింటికి పోవు సమయమున వారికి క్రమముగా దేహములోనికి ప్రాణములొచ్చినవి.

1983లో తన పూజా మందిరమున బాబా చిత్రము ఫోటో ముందు కూర్చుని ప్రార్థన చేయుచుండిరి. ఆ పటము బాబా యొక చెయ్యి పైకెత్తి దీవించునట్లున్న పటము. అపురూపముగ, అనూహ్యముగా బాబా చేయినుండి యొక కాంతి పుంజము వెలువడి, ఉమామహేశ్వరావు ఎడమ వైపునకు పోయి హృదయభాగమునచేరినది. ఆ కాంతి పుంజము తీవ్రత వలన వారి ఛాతీ భాగమున మూడంగుళముల వ్యాసముతో యొక కాలినమచ్చ యేర్పడినది. ఆ తరువాత ఆయన మరి ఛాతీనొప్పిని యనుభవించలేదు. ఆయన తనకిచ్చిన మందులన్నిటిని మానివైచెను. కాని బాబా ఊది రోజుకు 2 మార్లు సేవించుచుండెను. దానిని యతడు మందులు తీసుకొను సరియైన వేళకే తీసుకొనుచుండెను. ఉమామహేశ్వరరావు నమ్మకము ఊదియే యన్నిటికి ఔషధము. దాని వలన ఖర్చు, (మందుల కోరకు) తగ్గినది, అతనికి మానసిక శాంతి లభించినది. ఆయన యనేక మార్లు ధ్యానము లోనికి వెళ్ళినప్పుడు బాబా అగుపడి తనకేమికాదని, భయపడవలదని ప్రమాదము లేదని అభయమిచ్చెడివారు. 1983లో జీవితములో ధ్యానము వంటి స్థితి చాల సాధారణమయ్యేను.

1987 జనవరి రాత్రి 3.30కు బాబా ఉమామహేశ్వరుని కలలో అగుపడి హెచ్చెరిక చేసెను. "ఈరోజు నీకు మంచి రోజుకాదు. 10.30 నుండి 11గం॥ మధ్య నీ జీవితమునకు ప్రమాదము". తన శవము నేలపై యున్నది. కాని బాబా తన తలవద్ద ఉండి తన చేతిని ఛాతిపై ఉంచెను. ఆశ్చర్యకరముగ

ఆయన శివనేషన్ స్వామిని మరియు శ్రీఅయోధ్యని దగ్గరగా నిల్చుండి క్రిందికి తనను చూచుచున్నట్లు కాంచెను.

ఆ ఉదయము తన దగ్గరబంధువులకు, మిత్రులకు తాను చనిపోవుచునట్లు సందేశము పంపెను. ఆతని బంధుమిత్రులువచ్చి, బాబా ఆ యనను సంరక్షించునని తెలిపిరి. కాని ఉమామాహేశ్వరరావు "బాబా తనకు గతములో అభయమిచ్చెడివాడని, కాపాడుటకు తాను యుందునని, యే అవాంతరము జరుగదని చెప్పెడివాడని, కాని యీతడవ అట్టి అభయము లేదని చెప్పెను. అంతట బంధుమిత్రులందరు కలసి ఆయన కొఱకు సామూహిక ప్రార్ధనలు జరిపిరి. వారాయనను విష్ణు సహస్రనామము పారాయణ చేయమనిరి. కొందరు బాబా నామ స్మరణ చేయమని, మరికొందరు తనకు నచ్చిన రీతిలో ప్రార్ధించమనిరి. ఆ క్లిష్ట సమయమాసన్నమైనది. సమయము 10.40 ఉదయము. ఉమామహేశ్వరావు శయ్యపై కూర్చుని పుస్తకము చదువసాగెను. అతనికి తల తిరుగుచున్నట్లనిపించెను. వెంటనే ప్రక్క నుండి ఉరికి, సాయినాధుని పాదములపై వ్రాలెను. పటమొక కూర్చీలోనున్నది క్రమముగా అపస్మారక స్థితిలోకి జారెను. బాబా పటము ముందు పడెను. కాని ఉమామహేశ్వరరావు అసాధారణ లక్షణములు ప్రదర్శించెను. బిగ్గరగా గురకపెట్టగా అతని ఉదరము అల్లాడసాగెను. ఈ స్థితి సుమారు ఒక గంట కాలమున్నది. కాని అతని గుండె, నాడి స్థిరముగనున్నవి. ప్రతివారును ఆందోళనతో సంధిగ్ధావస్థలో పడిరి. ఉమామహేస్వరరావు అందరికి ఖచ్చితముగా తనకు వైద్య సహాయమందిచవద్దని, తాను హాస్పిటలుకు వెళ్ళే పరిస్థితి తీసుకురావద్దని వారించెను. కాని తుదకు అతని కుమారుడు కొన్ని చీటీలపై వ్రాసి, బాబా పటము యెదుట నుంచి బాబా యాజ్ఞకు లోబడుదుమనెను. ఒక చిన్న బాలునిచే చీటి తీయమనగా అందు "ఔను" అనే సూచన యున్నది.బాబా యతనిని హాస్పిటల్‌కు తీసుకుపొమ్మని చెప్పుచున్నట్లుగా భావించి, అతనిని తరలించగా పూర్తిగా కోలుకుని తిరిగి వచ్చెను.

ఒక సంవత్సరము తరువాత అతడు తీవ్రమైన గుండెపోటుకు గురియై స్పృహ కోల్పొయెను. ఈ సారి అతని ఊపిరి, గుండె ఆగి పోగా వైద్యపరముగా మరణించెను. ఆతని భార్య అతని యిచ్ఛకు వ్యతిరేకముగా హాస్పిటలుకి తరలించెను. ఆయన దారిలో శ్వాస అందుకొనెను. ఆతనికి మెదడులో రక్త స్రావముకాగా మొత్తము పక్షవాతమొచ్చెను. ఆతని ముఖ్య ప్రాణాధార చిహ్నాము స్థంభింపగా ఆధునిక సదుపాయములుగల మరియొక పెద్దవైద్యశాలకు తీసుకొనిపోయిరి. వైద్యుడు మెదడు "స్కాన్" చేసి, యతితక్కువ పద్ధతిలో శస్త్ర

చికిత్స చేయుదుమనిరి. దాని వలన మెదడులో స్రావము అరికట్టబడును. ఉమామహేశ్వరరావును రక్షకదళ వైద్యకళాశాల ఆసుపత్రికి మార్చిరి. అతి మంచి వైద్య సహాయము సమకూర్చిరి. కాని అతడు కుదుట బడుట సందేహమనగా యతని బంధు మిత్రులకు తెలియజేయబడినది. అతనికి యనేక క్లిష్ట పరిస్థితులు రావచ్చును. ఉమామహేశ్వరారావు కుటుంబము బాబాను నమ్మి ఆయనయే తగు ఉత్తమైనది చేయునని నమ్మిరి. రెండు రోజుల తరువాత యొక యద్భుతము జరిగి ఉమామహేశ్వరరావు బాబా నామ ఉచ్ఛరణతో స్పృహలోనికి వచ్చెను. డా॥ ప్రభాకరరావు అతని స్థితిగతులను విచారించి యిట్లనెను "ఉమామహేశ్వరరావు తాను వైద్యశాలకు వెళ్ళుట గర్హించెను. తన కోరిక నెరవేర్చనందుకు భార్యపై అసంతృప్తి ప్రకటించెను. అతను వైద్యులను తనను వదలిపెట్టి యింటికి పంపమని కోరెను. అతనికి కావలసిన ఔషధము బాబా ఊదియే, వైద్యలెంత కారణములు చెప్పినను, వారి సూచనలు సలహాలు వినలేదు కనుక వైద్యులు తమ సలహా పాటించక వైద్య సూచనల కెదురుగా వెళ్ళెనని వ్రాసిరి. వారికి తన వైద్యుడు బాబాయే అనెను. ఆమె సరే వారికి కావలసిన మంచి చేయుడనెను. ఇటువంటి భయంకర సంఘటనలోను, ఉమామహేశ్వరావు తన అచంచల స్థిర భక్తివిశ్వాసములను బాబాపై ప్రకటించెను. తాను బాబాను ఊదిని నమ్మెను. ఆతని విశ్వాసములో నాకు పావువంతు కూడ లేదు అంత యున్ననుచాలు"

సూచన: శ్రీ సాయి లీల పత్రిక: సంపుటి 66, సంచిక 8, నవంబరు 1987.

# 82

## అశ్వని బిడ్డలకు బాబావారు స్వస్థత చేకూర్చిన విధము

1985 జూలై నెల యశ్వని.ఎ.ఛిప్‌కర్‌కు చాలా గడ్డు నెల. ఆమె ముంబయి నివాసి. నెల మొదటిలో యామె పెద్ద కుమారునికి మెండు విపరీతంగా "ఎలర్జీ" లక్షణములు వచ్చినవి. అతని ముఖము వాచి, కనురెప్పలు కూడ వాపు చెంది, వాని నేత్రములు చిన్న చీలికలుగనైనవి. ముఖము, శరీరము యెఱ్ఱనై కనులలో తెల్ల గుడ్డు ఎఱ్ఱని చారలతో నిండినది.

అశ్వని నేత్ర వైద్యునికి వెంటనే చూపించగా, అతడు పరిక్ష చేసి ఎలర్జీ విరుగుడు మందుల నిచ్చెను. అశ్వని బాబాను పార్థించెను. "నేను తెలిసి, తెలియక చేసిన తప్పులు మన్నింపుము. మా పెద్ద కుమారుని బాధలు, నొప్పి నాకిచ్చి యతనికి స్వస్థతచేకూర్చుము. అశ్వని యతనికి సూచించిన మందు లిచ్చెను. అతుల్ (కుమారుని)కి ఆవాపు బాధలు తగ్గి క్రమేణ కొన్ని రోజులకు అంతయు మాయమయ్యెను.

అతుల్‌కి స్వస్థత కూడిన తరువాత, తన చిన్న కుమార్తె శ్రద్ధకు విస్తారముగా విరేచనాలు వచ్చినవి. ఆ అతిసారవ్యాధి ఆమె పుట్టిన రోజుకు కొలది ముందుగ వచ్చినది. 6 రోజులు ఉన్నది. తరువాత శ్రద్ధ 2 వారములు బాగున్నది. అశ్వని శ్రద్ధకు ఒంట్లో నీరు తగ్గనందుకు (నిర్జలీకరణ) జరుగనందుకు సంతసించెను. అందుచే వైద్యశాలలో చేర్పించనవసరము రాలేదు. కాని ఆ అతిసారవ్యాధి తిరిగి యిబ్బడి ముబ్బడిగా తిరుగ బెట్టినది. ఇప్పుడు చాలా విరేచనాలు వచ్చి వాంతులు కూడ అయ్యెను. బరువు క్షీణించి అతినీరస పడెను. అశ్వని ఆమెను ఒక పిల్లల వ్యాధి నిపుణునికి. ఉదరకోశవ్యాధి నిపుణునికి చూపెను. శ్రద్ధగా వారిచ్చిన మందులను వాడెను. నయమగుటకు బదులామె క్షీణింపసాగెను. నీరసము జ్వరముతో బాధపడసాగెను. అశ్వని మామగారు శ్రద్ధను వాడియా వైద్యశాలకు తీసుకొనిపోయి చూపమనిరి. కాని ఆమెతండ్రి నిరాకరించి, వైద్యశాలలో చేర్చినచో మరేదైన వ్యాది సంక్రమించవచ్చుననెను.

ఆ రోజు ఆదివారము. అశ్వని తన కుమార్తె అతిసారవ్యాధి ఆవారమంతయు సాగుచున్నదని అనుమానించెను. అందులకామెయేదైన స్వదేశీ మందులనిచ్చి తనకుమార్తె విరోచనములకు కట్టడి చేయవలయు ననుకొనెను. ఆ సమయమున యశ్వని తమ్ముడు వచ్చి శ్రద్ధను పట్టుకొనగా తాను వంటగదిలోనికి పోయి చింతపండు పులుసు చేయసాగెను. తన తమ్ముడి మెడలో తులసి మాల యున్నది. దానిని తీసి శ్రద్ధ మెడలో వేసెను. వెంటనే అతిసారము తగ్గి ఆమె ఆటలాడసాగెను.

అశ్వనికి తులసి మాల మహాత్యము గుర్తుకు వచ్చెను. "ఒక సారి మా అక్క రెండవ పురిటికి మాయింటికి వచ్చినది. ఆమె అలవాటు, తన కుమారుని నుదుట ప్రతిదినము ఉదయము "ఊదిని" పూయుట. ఒక రోజు ఊది పొట్లము తీయగా అందు తులసి మాల ఉన్నది, ఊదితో పాటుగా! ఎవరికి తెలియదు, ఊది పొట్లములోనికి తులసి మాల వచ్చినట్లు. ఆమె సోదరి దానిని బాబా ప్రసాదముగా భావించి, తన కుమారుని మేడలో వేసెను. తరువాత దానిని యశ్వని తమ్ముడు తీసుకొనెను. శ్రద్ధకు అతిసారము వలన నీరసమొచ్చినది కనుక తమ్ముడామె మెడలో మాలవేసెను. బాబాకు మాత్రమే తులసి మాల మహత్యము, మహిమ తెలియును.

తరువాత రోజు శ్రద్ధను తీసుకొని పోయి వాడియా ఆసుపత్రిలో చేర్చు కొనమనగా, వైద్యులు శ్రద్ధ తగినంతగా కోల్కొన్నదని వైద్యశాలలో చేర్చనవసరము లేదనిరి. ఆమెకు కొన్ని "ఎలక్ట్రోలైట్" మందులిచ్చి, ఆద్రవములను మరికొన్ని రోజులు త్రాగించమనిరి. శ్రద్ధ కొద్ది రోజులలో శక్తి పొందినదై యారోగ్యవంతురాలయ్యెను.

శ్రద్ధ యతిసారవ్యాధిగ్రస్తురాలైనప్పుడు, అతుల్ అతని మామ యింటికి వెళ్ళగా, అశ్వని తల్లి అతనిని సంరక్షించెను. ఒక రోజు ఉదయము అతుల్ వేచి, సముదాయిరింప వీలు లేకుండ యేడ్వసాగెను. అతను చెప్పెను. "ఒక ముసలివాడు, తన చేతిలోగల చిన్న కట్టెతో నన్ను కొట్టెను. అతనికి పెద్ద తెల్లని గెడ్డమున్నది. అతను చెప్పెడు: నేను గొఱ్ఱె మాంసము తినుచున్నాను.

అశ్వని తల్లి అతనిని యింటికి తెచ్చెను. అశ్వని అతనిని చేతులలోకి తీసుకొని సముదాయించినది. అతుల్ బాబా పటము చూడగనే యేడ్వసాగెను. అతడు బాబా పటము చూడగనే పటము వైపు వ్రేలిడి, ఈతడే నన్ను కొట్టెను. నేను గోఱ్ఱమాంసము తినలేదు. అందుచే నన్నెందుకొట్టవలెను? వినగానే యతుల్‌కి యిస్తున్న యన్ని మందులను ఆపివేసెను. త్వరలో అతను పుష్టిగా, ఆరోగ్యవంతుడయ్యేను.

ఆఖరుగా అశ్వని అన్నది: ఈ కాలము నాకు అతిగడ్డుకాలము. బాబాపైగల మా విశ్వాసము, గురి మమ్ములను రక్షించి, ఈ బాధలు, కష్టములు తట్టుకొనుటకు సహాయపడెను. బాబా మేము ప్రార్ధించిన వెంటనే పరుగు పరుగున వచ్చి నా యిద్దరి పిల్లలను రక్షించెను. వారికి వందనములు. ఇప్పుడు నా పిల్లలు ఆరోగ్య వంతులు.

సూచన: శ్రీ సాయి లీల పత్రిక: సంపుటి 65, సంచిక 8–9, నవంబరు 1985

# 83

# బాబా వజీర్ భాయి జీవితమును మార్చుట

వజీర్ భాయి జీవితము దయనీయమైనది. ఉదయము నుండి రాత్రివరకు మోటారు మెకానిక్‌గా పనిచేయుచు, రోజుకు అర్ధరూపాయి సంపాదించును. అది ఆకలి తీర్చుటకు అందరకు కొంత "భేల్" కొనుటకు సరిపడును, బ్రతుకుటకు సరిపోవును. అతనికి అంతుపట్టనది తానెప్పుడు రెండుపూటల సంతృప్తిగా భుజింతునని! వజీర్ భాయి జేబులో చేయి పెట్టి అర్ధరూపాయి నాణెమును పట్టుకొని, యే దుకాణము తనకు అంతకన్న యెక్కువ కూలి నిచ్చునని (యాలోచింపసాగెను). ఏ దుకాణము మరి కొంత భేల్‌యిచ్చునని. ఈ ఆలోచనలతో అతడు వంతెనను దాటసాగెను. వంతెన మధ్యలోనున్నప్పుడు యెదురుగ వచ్చు ఒక ఫకీర్‌ను చూచెను. కాని అతనని గుర్తింపలేదు, కారణం కడుపులో దహించుచున్న ఆకలి. ఫకీరు వజీర్‌భాయిని దాటి కొంతమందుకు పోయి, కొన్ని సెకనుల తరువాత అరచుచు "వజీర్‌భాయి, వజీర్‌బాయి" యని పిలువసాగెను. వెంటనే వజీర్ వెనుదిరిగి, తనను పిలుచు ఫకీర్‌నుచూచి ఆశ్చర్య చకితుడై "ఆతనికితన పేరెట్లు తెలుసు"నని ఆలోచింపసాగెను.

ఫకీరు వచ్చి యెదుటనిలచి: కుమారా! ఎందుకింత దిగులు? చింతవద్దు. నీ జీవితము త్వరలోనే మారును. బాగగును. 8 రోజుల తరువాత ఒక వ్యక్తి తానుగా నీ వద్దకువచ్చును. అతడు నీ జీవితమును మార్చును". ఆ ఫకీరు ప్రేమ పూర్వకముగా తలపై చేయియుంచి "అల్లా నిన్ను కాపాడు"నని దీవించెను. వజీర్ తన జేబునుండి కొంత ధనమివ్వదలచెను. ఫకీరు "నీ అర్ధ రుపాయి నాణెము వద్దు. వెళ్ళి కొంత "భేల్" కొని యారగించు. అల్లా అంతయు మంచి చేయ"ననెను. ఇది చెప్పుచు వేగముగా ఫకీరు నిష్క్రమించెను. వజీర్‌భాయి ఆ సంఘటనకు దిగ్భ్రాంతి చెందెను. అతను తను ప్రార్థించు బాబా పటమును గుర్తుకు తెచ్చుకొనెను వెంటనే ఆ ఫకీరును బాబాగా గుర్తించెను. వెంటనే ఆతడు తిరిగి చూడగా ఫకీరు అక్కడ లేడు.

వజీరుభాయి బాబా భక్తుడు. అతను, తరచు యితర భక్తులు బాబా లీలలను నెమరు వేసుకొని, బాబా కష్టకాలము కనపడి యేవిధముగా వారి సమస్యలను పరిష్కరించునో "తెలుపుదురు." నాకు కూడ యటువంటి అనుభవము జరిగినదా! నేను ఆ ఫకీరు నెన్నడు చూడలేదు. కాని యతనికి నా పేరు తెలుసు. అతనికి నా జేబులో ఉన్న డబ్బులు తెలుసు, నేను "భేల్" తినుదునని తెలుసు. ఇదంతయు ఆయన విశ్వవ్యాప్తికత తెలియజేయును. అతను మామూలు ఫకీరు కాదు. ఆయనయే బాబానా? బాబా నావంటి

పేదవాని  వద్దకు వచ్చుటయా? నేను ఒక గాఢ భక్తుని కాను నేను నానా సాహేబ్ రాస్నే యింటగల ఫోటోను పూజింతును. నేనేమి "హారతి వంటి కర్మలను, పూజలను చేయను. అందుచే బాబా యేల నా సహాయమునకు వచ్చును?నాకు  చాలా తికమకగా నున్నది. అనుచు, యీ యాలోచనలతో మెల్లగా యింటికి నడిచాడు.

వజీర్‌భాయి "రస్నే చావల్"లో సాయిదాస్‌గుడి వెనుక నివసించును. దామోదర సవల్‌రాం రస్నే యనే దాము అన్న తన కుటుంబమును అహ్మద్‌నగర్ నుండి పూణెకు మార్చెను. శ్రీ సాయి చరిత్ర 25 భాగములో దామోదర్ అన్నను గుర్చి వివిధ వివరములున్నవి. అతనికి యిద్దరు భార్యలు, కాని పిల్లలు లేరు. బాబా వారిని కరుణించి 4 మామిడి కాయలు ఇచ్చి ఆ ఫలములు నీ చిన్న భార్యకియ్యి. ఈ పళ్ళ మహత్యము వలన నీకు నలుగురు పుత్రులను నలుగురు పుత్రికలనిచ్చును. పూణెలో దాము అన్న శివాజి నగరు ప్రాంతమున ఒక యేడంతస్తుల భవనము (చావల్) కొనెను. నానాసాహిబ్ రస్నే, అతని పెద్ద కుమారుడు, అందు రెండు గదులు కొని, 1945లో దానిని గుడిగా మార్చెను. దూరప్రాంతములనుండి కూడ భక్తులు వచ్చి "హారతి"కి విచ్చేయుదురు. ప్రతి గురువారం, పండుగుల రోజులలోను ఆ గుడి భక్తులతో కిటకిటలాడును. నానాసాహబ్ అందరి భక్తుల కొరకు మరొక గుడి కట్ట వలెననుకొనెను. ఆ భవనము యెదురుగ యొక చిన్న గుడి కట్టబడెను. వజీర్ భాయి దానికి తనకు తోచిన సహాయము చేసెను. అతను ఆ గుడి నిర్వహణ చూచుచుండెను.  ప్రాతఃకాలమున పెందలకడనే లేచి, గుడి నేలను తుడిచి తళతళలాడునట్లు శుభ్రపరచేవాడు.

వజీర్‌భాయి యిల్లు చేరినప్పటికి, ఆ ఫకీరు  యాలోచనలతో కలవరపడి, తుదకు నిద్రించెను. ఉదయం 5 గంll సమయమున బాబా కలలో అగుపడి (ఫకీరు రూపమున) "అరె! ఎందుకింత కలవరము? నిన్ను వంతెనవద్ద కలసిన ఫకీరునేనే! అల్లా నిన్నెప్పుడు కాపాడును. అంతయు సవ్యమే!" అని చెప్పి బాబా  మాయమయ్యెను.

వజీర్‌కు తెలుసు బాబా వాక్యములు అసత్యము కావని. 8వ రోజు ఉదయము వరకు నిరీక్షించెను. అతను జీవితములో ఏదో మార్పు వచ్చునని .యాశ్చర్యముతో ఆ రోజు చూడసాగెను. మూలె పేరుగల యొక పెద్ద మనిషి వారి గ్యారేజ్‌కి వచ్చి వజీర్‌భాయి పనితీరు చూచెను. వజీర్‌భాయి పనితనముకు మెచ్చి తనతో పనిచేయుదువా అని అడిగారు. వజీర్ అంగీకరించగా, మూలె తన అత్యంత పెద్ద కార్ఖానా (పుణెలోనె)లో పని యిచ్చెను. త్వరలో వజీర్‌కు

రెండు పూటల సౌకర్యకర భోజనముతో పాటు ధనము సమకూడెను. కొంతకాలమునకు తానే యొక కార్ఖానా కొని యందు పని కొనసాగించెను. ఈ విధముగా బాబావారి “మంచి రోజులు ముందున్న” వన్నమాటలు నిజమైనవి.

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక: సంపుటి 3, సంచిక 3, మే – జూన్ 2000

# 84

## బాబా వజీర్‌భాయిని పరామర్శించుట

వజీర్ కార్ఖాన కొన్న తరువాత, గుడివెనుక "చాల్" దగ్గరగా ఒక యిల్లు నిర్మించుకొనెను. అందు తల్లిని తీసుకొని వచ్చి నివసింపసాగెను. వారిరువురు తమ సమయము, గుడిని శుభ్రపరచుచు. "హారతి"కి కావలసిన యేర్పాట్లు చేయుచు గడిపిరి. తరువాత నానా సాహెబ్ రస్నే వారికి గుడి నిర్వహణ అప్పగించెను. అప్పుడే వజీర్‌భాయికి వివాహమయ్యింది. ఆసమయములో ఆభాగము విడిగానుండి విద్యుత్తు లేకుండెను. వజీర్ 4 గం॥ లేచి లాంతరుతో గుడితెరిచేవాడు. గుడి తుడిచి, కడిగి, సుందరముగ కాకడ హారతికి సిద్ధము చేసేవాడు. ఒక రోజు యధావిధి లేచి గుడి తలుపులు తెరవగా, అందు పెద్ద త్రాచుపాము చుట్టలు చుట్టుకొని యుండెను. అది పాదుకలపైనున్నది.

ఆ త్రాచు చాలా పెద్దది తన శరీరమును 3 అడుగుల వ్యాసముతో చుట్టలుగా వ్యాపించినది. ఎత్తిన దాని పడగ సుమారు 10 అంగుళములున్నది. కాని యది కుదురుగనుండి వజీరు నేమి చేయలేదు. బుసలు కొట్టనందున వజీర్ భయపడలేదు. కాళ్ళు ముడుచుకొని యెదురుగ కూర్చుని నమస్కరించెను. అతి వినయముగా "బాబా నేను చేయు సేవలో నేమైనా లోపమున్నాదా" యనెను. ఆ పాము తనతలను ప్రక్కలకు తప్పి "లేద"ని అర్ధమిచ్చునట్లు ఆడించెను. తరువాత "బాబా నా సేవ నీకు సమ్మతమేనా" యని ప్రశ్నించెను. అందులకు పడగను క్రిందకు దించి "ఔ"నన్నట్లు సంజ్ఞ చేసెను. ఇంకనేమి యడుగవలెనో తెలియక అక్కడ స్థిరముగా కూర్చొండెను. తరువాత మెల్లగా పాము యాతనిని వ్రాయుచు ప్రాకెను. దాని చల్లని స్పర్శ యనుభూతిపొందెను. ఆ పాము బుస్సలు కొట్టలేదు. యతనికి యేమి ప్రమాదము కలుగ చేయలేదు.

తరువాత వజీర్‌కు సహాయము చేయు వ్యక్తి రాగా, వజీర్ జరిగిన వృత్తాంతమంతయు విశదీకరించెను. ఆశ్చర్యముతో యతడిట్లనెను."వజీర్! నీవు నీజముగా ధన్యుడవు. నేను యీ గుడికి చాలా కాలము నుండి వచ్చుచున్నాను. కాని బాబా నాకు యీ రూపమున కనపడలేదు. నీవెంత అదృష్టవంతుడవు"

ఒక రాత్రి 2 గం॥ సమయమున వజీర్ తలుపుతట్టు శబ్దము వినెను. ఆవ్యక్తి "వజీర్! ఓ వజీర్‌భాయి! ఇక్కడ వజీర్‌భాయి యుండెనా?" అనెను. లాంతరు తీసుకొని వజీర్ తలుపు తెరవగనే అతనొక ఫకీర్‌ను తలుపు వద్ద చూచెను. ఆ ఫకీర్ "నేను దూరము నుండి వచ్చుచున్నాను. చాలా రోజులుగా

యేమితినలేదు. చాలా ఆకలిగ ఉన్నది నీవేమైనా నాకు తినుటకివ్వగలవా?" అని అడిగెను. వజీర్ తల్లితో ఫకీర్ స్థితి చెప్పెను. అతనికి తగిన భోజనము సిద్ధము చేయమని కోరెను. తరువాత తల్లికి సహాయము చేయగా, యిద్దరు కలిసి మంచి విందు భోజనము చేసి అతనికి పెట్టిరి. ఫకీరు వారిని సముచితముగా దీవించి వెడలిపోయెను.

ఫకీరు వెళ్ళగనే వజీర్‌భాయి "ఆ ఫకీరు బాబాయే అనిపించుచున్నది కాని నావంటి పేదయింటికి బాబా వచ్చుటయా? అతని తల్లి ఆ ఫకీరు బాబాయే యని ధృవీకరించెను. కాని వజీర్ యింకను సందేహించుచు నిద్రించెను. 5 గం॥ ప్రాంతమున బాబా కలలో అగుపడెను. ఆయన వజీర్ భాయికి భరోసా పలుకుచు "నీకు ఆర్థిక పరిస్థితి మెరుగు పడినదని నాకు చెప్పుట మరిచితివా? వజీర్ భాయి ఆ ఫకీరును నేనే" అనెను. దానికి బదులుగా వజీర్ "బాబా! నిన్ను ఏల మరువగలను? నీ దయవలననే నేనిట్లుంటిని." బాబా నవ్వుచు దీవించి చెప్పసాగెను. "అల్లా నీకెప్పుడు సంరక్షణయిచ్చును." తరువాత వజీర్ మేల్కొనెను.

వజీర్ భాయి యత్యంత నమ్మకముతో "మహా సమాధి తరువాత బాబా ఎక్కడ? ఆయన షిర్డీకే పరిమితమా? లేక వేరేదైనా గుడిలో ఉన్నారా? లేక చిత్రపటములోనా! కాదు. ఆయన ప్రతిభక్తుని, తనను నమ్మి ప్రేమించేవారి, తనపై గాఢ విశ్వాసమున్న వారి హృదయాంతరాళములలోనే" అని అందురు. అందువలనే బాబా అన్నారు. "నువ్వెక్కడున్నా సరే! నీవు నాకొఱకై చేతులు చాపి ప్రార్థించిన అది భక్తిశ్రద్ధలతో, అక్కడనే నీ యెదుట, రాత్రి పగలు ఎల్లప్పుడు యుండెదను". (శ్రీ సాయి సచ్చరిత్ర, అధ్యాయము 15 ఓవి 67). ఈ వాగ్దానము ఎప్పుడూ, యీ రోజు కూడా, నిజము. ప్రపంచములోగల యావన్మంది భక్తులు దీని అనుభవములో నున్నారు. నీవు నిజమైన, స్థిరమైన భక్తునిగా ఉండిన, నీవు నీ ఆడంబర, బాహ్య కర్మలను త్యజించి, నీవు ఏకాంతముగా నీ అంతరాళములోనికి చూచుకో (దర్శించు). అనేక మంది భక్తులకు వజీర్ భాయికైన యనుభవమే జరిగినది. నీకు కూడ బాబాపై యత్యంత భక్తి, స్థిరచిత్తము యున్నచో అటువంటి అనుభవము, వారికి జరిగిన రీతిలోనే లభించును. బాబా నీవద్దనే, నీ యాశయములు, కోరికలు తీర్చుటకు, నిన్ను తృప్తిపరచుటకు వేచియున్నారు. నీ జోలిని ఖచ్చితమైన నమ్మకము భక్తిలతో నేసినచో అది జరుగును.

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక: సంపుటి 8, సంచిక 3, మే- జూన్ 2000

# 85

# సంతోష్ ఘోడ్కే బాబావారి దయ: అనుభవించిన విధము

"బాబా దయా వీక్షణములు (రహెమ్ నజర్) నా పుత్రుడు సాయిరాజ్‌పై అన్ని వేళల ప్రసరిస్తాయి అందుకు నేనెప్పుడు బాబాకు కృతజ్ఞుడను" అంటారు సంతోష్ ఘోడ్కే. ఆయన పూణెవాసి, బాబా భక్తుడు. "ఒకసారి నేనుపడుకున్నప్పుడు, ఒకటిన్నర సంవత్సరముల సాయిరాజ్ నేలపై ఆటలాడుచుండెను. అప్పుడే యీ యమితాశ్చర్య సంఘటన జరిగింది. ఒక ఛాయాపూరితమేఘము మా గదికి కిటికి గుండా వచ్చి మానవ రూపము దాల్చినది. "అరె! నిదురించుచున్నావా! లే షిర్డీకి పోవలెనుకదా? ఒక్క సారి నిదుర నుండి యులిక్కి పడిలేచితిని. అన్ని వైపులా వీక్షింపగా నెవరు కానరారు. తరువాత సాయి రాజ్ కొఱకు చూచితిని. చిన్నమే జా క్రిందకు పాకెను. దానిపై పంకా యున్నది. దాని ముందు భాగము, రెక్కలు యొక యినుప చట్రముతో కప్పియున్నవి. కాని సాయిరాజ్ తన చిరు హస్తపు వేళ్ళను యా చట్రములో పెట్టెను. బాబా దయ వలన వేళ్ళకు ప్రమాదము కలుగలేదు. బాబా నన్ను అదిలించి మేల్కొల్పనిచో యేమయ్యెడిది? బాబా సకాలంలో నన్ను యదిలింపకున్న నా పుత్రుని వేళ్ళు తెగుటగాని అంతకన్నా ఘోరము జరిగియుండెడిది. నేను చెప్పేది "బాబా మన వెనుక నీడలా యుండి, యెల్లడల తన కరుణాపూరిత దయా వీక్షణములతో మనలను కాపాడును".

ఈ మధ్య నేను షిర్డీ పోయి, సమాధి మందిరము చాలా ఊహలతో దర్శించాను. నేను బాబా పాదుకులకు శిరోవందనమాచరించి, సమాధిని స్పృశింప గోరితిని. కాని యీ మధ్య సంస్థాన్ వారు సమాధి మూడువైపుల గాజు తెర యుంచిరి వారి ఉద్దేశ్యము అవగతము. ఈ రోజులలో ఇక్కడ జన సమర్థము పెరిగిన కారణమున కొన్ని జాగ్రత్తలు తీసుకొనవలయును. కాని నేను మిక్కిలి నిరుత్సాహము చెందితిని కారణం సమాధి స్రృశించిన గాని, మరే విధముగనైన భౌతిక స్పర్శకాని చేయలేక పోయినచో నా యాత్ర పూర్తి కాదని నానమ్మకము. నేను యింటికి కన్నీళ్ళతో మిక్కిలి అసంతృప్తితో విచ్చేసితిని.

కొండనుండి పడినట్లుగా నా దినచర్యలో మునిగితిని, కాని యెంత ప్రయత్నించినను సమాధి తాకలేదనువ్యధ, గాజు తెర కారణముగ నామెదదు

దొలిచివేయసాగినది. ఆ ఆలోచన మూలముగ యెందులోను నిమగ్నముకాలేక పోయితిని. ఉదయము, మధ్యాహ్నము, సాయంత్రము యేవేళలోనైనను ఆ ఆలోచన కారణమున పనిలో శ్రద్ధలేకుండెను. ప్రతి రోజు ప్రార్థింపసాగితిని: "బాబా యీ సారి వచ్చినప్పుడు సమాధిని తాకనిమ్ము".

ప్రతి రోజు యీ విచిత్ర కల వచ్చుచునేయున్నది. "బాబా సమాధి దిగువన యొక పెద్ద సొరంగమున్నది. అందుండి బాబా వచ్చుచుంటిరి. నా ముందరనే ఆయన పోయి సమాధి రాతిపై కూర్చుని "ఇప్పుడు హృదయపూర్వకముగ, మనస్సునిండ దర్శనము చేయి. ఆ అవకాశము తీసుకొని మనసార యెక్కువసెపు తల యాయన పాదములపై యుంచితిని. ఆయన పాదములొత్తితిని. వారన్నారు "ఇప్పుడు నీకుతృప్తిగానున్నదా?" ప్రతిరోజు దీనికై పార్థించితివి. ఇప్పుడు సంతృప్తి చెందితివా "ఆ మాటలు వింటూనే మేల్కాంచితిని కాని ఆయన పాదములు, సమాధిని తాకుట అనునది చాలా యెక్కువగా తీరినది. భక్తుని అతి చిన్న కోరికను తీర్చు అంతటి యద్భుత భగవానుడివి నీవు!"

చాల సంవత్సరముల క్రితం సంతోష్ షిర్డీ నుండి కొంత "ఊది" తెచ్చెను. దానిని యొక చిన్న భరిణలో ఉంచెను. ప్రతిరోజు ఆయన కుటుంబమందరు ధరింతురు ఆభరణలోని "ఊది"ని. అంతేకాదు ఆయన యింటికి వచ్చు ప్రతిభక్తుడు "ఊది"ని ధరించును, కాని యెల్లప్పుడు బాబా మహత్యమున ఆభరిణి నిండియే యుండును. ఈ "ఊది"కి యెల్లప్పుడు ద్విగుణీకృతమగు లక్షణము కలదు. ఆకారణమున వారు సంతృప్తిగల జీవితము గడపుచుండిరి. ఎవరైన అస్వస్థులైన, మొదటి మందు ఊదిని లోనికి తీసుకొనుట, పైన వ్రాసుకొనుట, ధరించుట. సెప్టెంబరు 2006లో సాయిరాజ్, 6 నెలల వయస్సులో, అకస్మాత్తుగా మెలితిరిగసాగెను, అపస్మారకుడయ్యెను. సంతోష్, భార్య యేమిచేయలేక దిగులు పడిరి. సంతోష్ బాలునితో దగ్గర గల సిద్ధార్థ వైద్యాలయమునకు తీసుకుపోయెను. డా॥లాల్వాని వైద్యులు పరీక్ష చేయునప్పుడు, సాయిరాజ్ మరియొక త్రిప్పట వచ్చి కన్నులు తేలవేసాను డా॥లాల్వానికి రోగి తీవ్రపరిస్థితి అర్థమై మరియొక పెద్ద ఆసుపత్రికి తరలించెను. తన కారుని బయటకు తీసి, కూర్చుండమని, శరవేగముతో తరలెను. సంతోష్ బాబాను వేడుకొనుచు, జేబునుండి "ఊది" పొట్లముతీసి, సాయిరాజ్ నాలుకపైన, నుదుట పూసెను. అప్పుడు సాయిరాజ్ ఊపిరి అస్తవ్యస్తముగా నుండెను. సంతోష్ కుమారుని యూపిరి కొలదిసేపాగుట, మరల సవ్యమగుట దిగ్భ్రాంతి కలిగించెను. కాని "ఊది" పూసిన తరువాత శ్వాస నిలకడగనుండి సంతోష్‌కి కొంత అలజడి తగ్గించినది.

ఆసుపత్రిలో సాయిరాజ్‌ని పరీక్షించి "ఐసియు"లో చేర్చిరి. వైద్యులు

సాయిరాజ్ పరిస్థితి విషమమనిరి. సంతోష్ బయట కూర్చుని ఆవేశముగా, ఆతృతతో బాబాను తన పిల్లవాని రక్షింప ప్రార్థించెను. డా॥లాల్వాని దగ్గర కూర్చుండి బాలునకు అతి మంచి వైద్యము జరుగునని భరోసానిచ్చెను. కాని సంతోష్ యిదంతయు బాబా చేతిలోనె ఉన్నదని, బాబాయే సాయిరాజ్ పరిస్థితి మార్చగలడని గట్టిగా నమ్మెను. ఆయన బాబాకు పూర్తిగా దాసుడై "నీవె శరణ్య"మనసాగెను. అతని చింతన అంతయు బాబా "ఊది" యొక్క శక్తిపైననే. "శ్రీసాయి సచ్చరిత్ర"లో బాబా ఊదికి ప్రాణములు కాపాడు శక్తి యున్నదని చదివెను.

చాల స్పష్టముగా యేకాగ్రతతో సంతోష్ అంటారు. "నాకు చెప్పారు సందర్శకులను, కాలష్య కారణముగా లోనికి చూచుటకు వెళ్ళనివ్వరు. కాని నేను సాయిరాజ్ నుదుట "ఊది"ని ఉంచుటకు చాల తొందరపడుచుంటిని. నాకు "ఊది" ఒక్కటే అమృత ఔషధమని, అదే ప్రాణములిచ్చి ఒకే ఒక్క మందని నమ్మకము. నేను "ఐసియు"లోకి వెళ్ళ మార్గాన్వేషణలో నుంటిని. నేను కాపలా వానిని ఒక్క నిముషములోనికి విడువమనగా వలదని గట్టిగా చెప్పెను. నేను "ఊది" పెట్టుటకే వెళ్ళెదననగా మరింత కోపముతో అట్టివి వ్యాధినెక్కువ చేయునని వలదుగాక వలదనెను. వానిని లక్ష్యపెట్టక "బాబా" యని బిగ్గరగా అరచుచు లోనికి దూసుకుపోయితిని. కుర్రవాని నుదుట, నాలుకపై "ఊది" నుంచితిని. అతి త్వరితముగా బయటకు వచ్చి స్థిరముగా కూర్చుని ప్రార్థింపసాగితిని.

కొలది సమయములో వైద్య బృందమొకటి వచ్చి, నా యెదుట నిల్చొని "నీ బాలుడు మా వైద్యమునకు స్పందించెను. మేము యీ యుద్ధములో ఓడెదమని పోరాడుచున్నాము. మాకు నీ నమ్మకము బాగా పని చేసి అద్భుతము సృష్టించినది". ఆ మాటలతో నాకళ్ళు యశ్రుపూరితములుకాగా, చేతులు జోడించి బాబా కరుణకు మరల కృతజ్ఞతలు చెప్పితిని. ఒక వారము తరువాత సాయిరాజ్‌ను యింటికి తీసుకొని వచ్చితిమి.

నా నమ్మకమునకు మరియొక పరీక్ష వచ్చినది. కొన్ని రోజుల తరువాత మరల సాయిరాజ్ యస్వస్థులైనాడు. తరువాత ప్రతిసారి యొకటి తరువాత మరియొక సమస్యలు ప్రతిరోజు వచ్చుచున్నవి. వైద్యుని వద్దకు రాకపోకలు తప్పనిసరియైనవి. "డెమెకోల్ కత్తివలె" మరల మెలికలు తిరుగుట, అపస్మారక స్థితివచ్చుట యనునది మా "తలపైన కత్తి"వలె నున్నది. నేను బాబా పటము ముందు నిల్చోని నిశ్చయముగా "బాబా నీ ఊది" ఆతనికి క్రొత్త జీవితమిచ్చినది. ఇప్పుడతనిని యీ క్లిష్ఠ పరిస్థితి నుండి రక్షించి, ఛండాలపు అస్వస్థతనుండి

అతనికి సంపూర్ణ ఆరోగ్యము యిమ్మని" ప్రార్థించెను.

ఒక రోజు బాబా కలలో కన్పించి సాయిరాజ్ తలవద్ద నిలుచుండెను. సాయిరాజ్ దంపతులిరువురి మధ్య నిద్రించుచుండెను. అప్పుడు బాబా దిండు ప్రక్కన కూర్చుండి, సాయిరాజ్‌ని తీసుకొని వారితో కలసి ప్రార్థింపసాగెను. సాయిరాజ్‌తో ఆటలాడసాగెను. ఆటల తరువాత "దిగులు చెందెదరెందులకు మీరు? నాపై నమ్మకములేదా? నా ఊదిపై నమ్మకములేదా? దిగులు చెందవలదు. నీ కుమారునికేమికాదు. అతను త్వరలో స్వస్థత పొందు"ననెను. తరువాత జోలిలో తన చేయిపెట్టి "ఊది"ని తీసి సాయిరాజ్ నుదుట ఉంచెను. ఆయన జోలి ఊదితో నిండినది కనుక బాబా చేయి అంతయు ఊదితో ఉన్నది. ఆ సమయములో నేను మేల్కొంటిని. సాయిరాజ్ ఆసుపత్రి నుండి వచ్చిన దగ్గరనుండి మేము నిద్రించునప్పుడు దీపము వ్రేసి యుంచితిమి. నేను గడియారము చూడగా 4.30 గం॥లైనది. సాయిరాజ్ వైపు చూడగా ప్రశాంతముగా నిద్రించుచుండెను.

తరువాత చూడగా నేను ఆనందముతో మాటకోల్పోయితిని. సాయిరాజ్ నుదురంతయు "ఊది"తోనున్నది. బాబా వేలిముద్రలు నుదుటపై కన్పడుచున్నవి వెంటనే నా భార్యను లేపి ఆ వృత్తాంతమును విశదీకరించితిని. ఆమె కూడ స్పష్టమైన బాబా హస్తముద్రిక, అరచేతి ఆనవాళ్ళు సాయిరాజ్ నుదుట చూచెను. తరువాత సాయిరాజ్ మరెన్నడు అస్వస్థుడుకాలేదు. ఇప్పుడు వాడు ఆనందాతిశయములో కూడిన యొక కొంటెకోనంగి. 3 సం॥ బాలుడు అంతేకాదు వానికి బాబాయనిన మెండైన ప్రేమ.

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక: సంపుటి 7, సంచిక 3, జూలై– సెప్టెంబర్ 2009

# 86

# అజిత్ మైరల్‌గ్వలికి బాబావారి సాక్షాత్కారం

పూణెవాసి, యత్యంత భక్తుడుయైన అజిత్ మైరల్ గ్వలీ, ఎప్పుడవకాశము దొరకిన షిర్డీ వెళ్ళిడివాడు. అనేక మార్లు అనేకమంది భక్తులకు ద్వారకామయిలో బాబావారిని చూచితిమని, లేదా బాబావారు పిట్ట గోడవద్ద నడచుచు కనిపించిరనని చెప్పగా అజిత్ వినియుండెను. అజిత్ తనకు కూడ బాబావారు యటువంటి యనుభవము నిత్తురని ప్రార్థించెను, యాశించెను. కాని యతనికి యొక విచిత్ర అనుభవము నోటరాకుండ చేసినది.

అజిత్ పైఅధికారి బసవరాజ్ 2 ఏప్రిల్ 2004 ముందు షిర్డీ దర్శింపలేదు, అక్కడి పవిత్ర ప్రదేశములను గూర్చి తెలియదు. అందుచే బసవరాజ్ అతనిని తనతో కూడ రమ్మనెను. ఇది యొక సువర్ణావకాశముగా వెంటనే వచ్చుటకు సమ్మతించెను. మరుసటిదినము బసవరాజ్, భార్య తన యిద్దరు కొడుకులతో ఉదయముననే కారులో అజిత్ యింటికి వచ్చిరి. వారు షిర్డీ వెళ్ళగనే, బసవరాజ్ భార్య బాబాకు సమర్పించుటకు యొకదండ, పళ్ళెములో యితర దినుసులు కొనెను. బాబా సమాధి వద్ద ప్రార్థనలు జరిపి, ఇతర ముఖ్య ప్రదేశములు చూచుటకు వెళ్ళిరి. ఆఖరున బసవరాజ్ కుటుంబము అజిత్‌తో పాటు ద్వారకామయికి వెళ్ళిరి. చాల జనముండుటచే భక్తులందరు తమవంతు వచ్చువరకు ఓపికగా వేచి యుండి మెట్లును యెక్కి బాబావారి మసీద్‌మాయి దర్శించిరి.

తరువాత జరిగినది అజిత్ వివరించిరి. “బాబాపై అనన్యమైన గౌరవ భక్తులతో నేననుకున్నాను: ఇది బాబా వారి అత్యంత ప్రియమైన ద్వారకామయి ఇక్కడే ఆయన బడుగు వారికి, దుఃఖితులకు సహాయ సౌకర్యముల నందించెను. బాబా తన చేతులతో “ఊది” నిచ్చి యనేకులకు నివారణ కల్పించెను. ఇది ప్రతి రోజు జరుగును. మహా సమాధి తరువాత బాబా యిచ్చట వేరు (భౌతిక రూపముతో) కాని నేను (మేము) తరువాత చూచినది బాబా భౌతిక రూపములో లేరనుట అసత్యము మేము మెల్లగా కదులుచు, ఆగుచు ద్వారకామాయి చేరి మా వంతు వచ్చినప్పుడు మెట్లెక్కి ద్వారకామయి లోపలికి పోయి బాబా యెదుట నిల్చితిమి. మేమందరము బాబాను చూచాము, బసవరాజ్, ఆయన భార్య ఆయనను చకితులై దర్శించిరి. బాబా వారు 6 అ॥ పొడవుతో చిరిగిన కఫ్నీతో, తలకు తెల్లని గుడ్డ పాగావలె కట్టి

యున్న ఆకారముతో దర్శనమిచ్చిరి. ఆయన చాలా చిన్నగా యువకుని వలెనుండిరి. ఆయన యాజానుబాహువు. పొడవైన వేళ్ళతో ద్వారకామయి లోనికి యాహ్వానించిరి. "రోబోట్" వలె ఆయన యాజ్ఞ పాలించితిమి. ఆయన యింకను మెట్లపై నుంటిరి. ద్వారకామయిలో ప్రవేశింపగనే మేము వెనకకు తిరిగి చూచితిమి. కాని వారు అదృశ్యులైరి. ఆక్షణికమైన ముహుర్త కాలములో, మాకు బాబా యగుపించెను. కాని మాయమయ్యెను. మేమందరము నిర్ఘాంతపోయి యొకరి నొకరు చూచుకొంటిమి. నిజముగా బాబా మాముందు ప్రత్యక్షమయ్యెనా? ప్రకంపనలతో కూడిన, సందేహాస్పదమైన మనస్సుతో అక్కడి పుజారిని యితర సహాయకులను, వారెవరినైనా, నిలుచున్న వ్యక్తిని, కఫ్నీ, తెల్లని గుడ్డ పాగా ధరించిన వానిని కొద్దిక్షణముల క్రితము చూచితిరా అని అడిగితిమి. వారందరు తల అడ్డముగా ఊపి "లేదు" అనిరి. వెంటనే మేము బాబా పటమునకు, పాదుకులకు మా హృదయములు సంతృప్తి పొందు వరకు ప్రార్థించితిమి. గర్భాలయము నుండి బయటకు వచ్చే ముందు, సభా మంటపములో అన్ని దిక్కుల బాబా కొఱకు చూచితిని, కాని బాబా యెందును కానరాలేదు.

ద్వారకామయి నుండి తిరిగి వచ్చేసి, దుకాణదారునకు ఖాళి పళ్ళెము ఇచ్చితిమి. శ్రీమతి బసవరాజ్ యన్నారు. "మరల గుడికి పోవుదమా! బాబాను మరల దర్శింపవచ్చు". నేను బదులు చెప్పితిని. ఇది జీవితములో ఒక్కసారి బాబా నుండి వచ్చిన దీవెన. మన మా మాధుర్యము జీవితాంతము తియ్యటి భావనగా అనుభవించాలి." నేను బాబావారి దివ్య యభివ్యక్త లీలనుకళ్ళారా చూచితిని. బాబావారి దివ్య స్వరూపము మాటల కలవిరాని మహాద్భుతము. బాబా, తన యిష్టానుసారముగ, భౌతికరూపమున మహా నిర్యాణము తరువాత కూడ దర్శనమిచ్చును. కాని అనూహ్య అద్భుత విషయము బాబా ప్రశాంతముగా మెట్లపై నిలుచొని యహ్వానించుట. ఒక సాధారణవ్యక్తి ఇటుల నిల్చొండిన మేము వడిగా నడిచి యాతనిని తాకెడువారము. కాని మేము మెట్లెక్కుచు యాతని గుండా పోయితిమి అది ఒక శంఖాకృత కాంతి పుంజము గుండా పోవుట.

ఈ సంఘటనతో నేను ధృడముగా చెప్పుచుంటిని, ఆయన ద్వారకామయిలో భౌతికముగా నున్నారు. మనమెప్పుడు తన నిజస్వరూపము చూడగలమన్నది ఆయన యిష్టము. అవసరపడినప్పుడే భక్తులకాయన దర్శనమిచ్చును. ప్రతి భక్తునిలోను ఆయన తన కాంతి రూపమున నివసించును.

ఒక మాటలో హెచ్చరిక: భక్తులు కుహనా బాబా అవతారములవెంట

పోవద్దు. బాబా యవతారములను వారి మాట నమ్మవద్దు. షిర్డీ సాయిబాబ సత్–చిత్–ఆనంద మరియు నిత్యసత్యము. షిర్డీలో బాబా ప్రదర్శించిన యీ లీలకు నేను సర్వదా కృతజ్ఞుడను.

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక: సంపుటి12, సంచిక : దీపావళిది 2004.

# 87

# షిండేలను యనుగ్రహించుటకు బాబా సాక్షాత్కరించుట

శివాజీనగర్, పూణెలో గల శ్రీ సాయి దాస్ మందిరము భక్తుల కోరికలను తీర్చు మహా పవిత్ర స్థలము. బాబా తరచు అక్కడకు వచ్చి, తన భక్తులకు భరోసానిత్తురు.

పూణెవాసి, భక్తుడు సమీర్ నివృత్తి షిండే విషయములో యిదే జరిగినది. సమీర్‌కు పెండ్లి జరిగి యిరువురు సుఖముగా వుంటూ ముత్యముల వంటి కుమార్తెలు గలరు. ఐనా అతని భార్య పుత్రుడు కావలెనని ఆత్రపడసాగెను. బాబాను తమను అనుగ్రహించమని ప్రార్థించి, శపథము తీసుకొనగా వారి కోరిక 2006 ఆగష్టు 2 నెరవేరినది. కుమారుడు వేదాంత్ జన్మించెను. జన్మతహా కొలదిగ తక్కువ బరువున్నను క్రమేణ బరువు పెరిగి మొదటి జన్మదినమునకు మిగిలిన బాలురతో సమానమైయ్యెను. షిండేలు మొదటి పుట్టినరోజు బహువేడుకగా జరిపిరి.

2 నెలల తరువాత వేదాంత్‌కు జ్వరము సోకగా, తమ కుటుంబ వైద్యులు చికిత్స చేసిరి. కాని చికిత్స వలన ఫలితము కానరాలేదు. రక్త పరీక్షలు జరిపిరి. రక్తపరీక్షలో అతనికి తక్కువ “హెమోగ్లోబిన్” ఉన్నదని తేలగా వైద్యశాలలో జేర్చి, రక్తమార్పిడి చేయసాగిరి. కొంతమేర గలిగిన ఉపశమనముతో, రక్త మార్పిడి పూర్తియైనందున వేదాంత్‌ను యింటికి తీసుకువచ్చిరి.

వేదాంత్‌ను రక్త పరీక్ష మార్పిడి అనంతరము యింటికి మరలినను, ఆతని “హెమోగ్లోబిన్” హెచ్చుకాలేదు. వెంటనే రక్త సంబంధిత నిపుణుని కలసి క్షుణ్ణముగా పరిశీలించగా, షిండేలతో వేదాంత్‌కు రక్తములో ఎఱ్ఱకణములు తొందరగా, వచ్చు వాని కన్న నశించునవి యెక్కువగ నుండేనని, కనుక రక్తమార్పిడి తరచు చేయవలయునని సూచించిరి. కనుక ప్రతినెల వేదాంత్‌ను యాసుపత్రిలో చేర్చి, రక్త మార్పిడి చేయమొదలిడిరి. అతని తల్లిదండ్రులకు పిల్లవాని స్థితి చూచి భరింపరాని ఆవేదనకు లోనైరి. ఆఖరుగా రక్త నిపుణులు శస్త్ర చికిత్సచేయవలెననిరి. కాని షిండేలు బాబాను శరణు కోరిరి. “బాబా వేదాంత్ చిన్న బాలుడు. మేము శస్త్ర చికిత్స కంగీకరము తెల్పితిమి. కాని

బాబా, శస్త్ర చికిత్సలో యాబాలుని వెంట యుండుము. ఆ చికిత్స విజయవంతము చేయు" మని ప్రార్థించిరి.

శస్త్ర చికిత్స రోజు నిర్ణయమైనది. దానికి ముందుగ సమీర్ తల్లి బాలుని శ్రీదాస్ సాయి మందిరమునకు తీసుకువెళ్ళమని చెప్పిరి. ఉదయమే యామందిరమునకు పోయిరి. వారు గుడిలోనికి ప్రవేశించుటకు ముందు బాబాను పోలు యొక వ్యక్తి వారి ముందగుపడి "దిగులు చెందవద్దు అంతయు సవ్యముగా జరుగు"ననెను. అతను చేతుల నెత్తి వేదాంత్‌ను దీవించెను. వారు మానసికముగా గ్రహించు లోపలనే బాబా యదృశ్యమయ్యెను. షిండేలు వేదాంత్‌ను మందిరము లోనికి తీసుకువెళ్ళి బాబాయనుగ్రహము పొందిరి. ఆరోజు శస్త్ర చికిత్స విజయవంతమైనది వేదాంత్ సోదరి తన రక్త కణాలు (ప్లేట్‌లెట్స్) దానమిచ్చెను. అతను యొక నెల విడిగా, యొక్కని ఉంచిరి కారణం యితర వ్యాధులు సోకకుండ. వేదాంత్ వైద్యులు ఆతనికి "హిక్‌మన్ అంతర్వాహిక సంతాన పోషణ ప్రక్రియ"ను యుంచిరి. ఆ ప్రక్రియ గొట్టము తన వాయునాళము గుండా పోవుచున్నది. షిండేలకు యాగొట్టము వేదాంత్ పూర్తిగ కోలుకొను వరకు యుండుననిరి.

బాబా దయ వలన, శస్త్ర చికిత్స తరువాత, వేదాంత్ చాలా ఎఱ్ఱరక్త కణములను పొందసాగెను. అతని రక్త పరిస్థితి స్థిరమైనది. 8 నెలల యనంతరము యాతడు పూర్తిగా కోలుకొనెను. "హాక్‌మెన్ గొట్టము" తీయుటకు శస్త్రచికిత్స నిర్ణయించబడినది. ఆ సమయములో శస్త్ర చికిత్సకు ముందు, షిండేలు బాబాను నిరంతరము ప్రార్థించు చుండిరి. నర్సు శ్రీమతి షిండేను వేదాంత్ బట్టలు తీసివేసి, ఆసుపత్రి బట్టలను వేయమన్నది.

శ్రీమతి షిండే యనిరి. "బాబా నామము సర్వత్రా జపించుచు, బాలునికి చొక్కా తొలగించితిని. ఎంత జాగ్రత్తగా తొలగించినను, 'హాక్‌మనే గొట్టము తొలగి క్రింద పడినది. నా గుండె జారినది. నేను నర్సు కొఱకు అరచితిని. నా భయంకర అరపు విని నర్సు పరుగున వచ్చినది. ఇరువురము వేదాంత్ ఛాతీ వైపు చూచితిమి కారణము హిక్‌మన్ గొట్టము అంతయు సరిగా బయటకు వచ్చినది. అంతేకాదు రక్త స్రావము లేదు. ఏదో అభూత శక్తి రక్తనాళమును కట్టివేసినది. వెంటనే వైద్యుడు వచ్చి పరిశీలించి వైద్యులు విస్తుపోయిరి. నేను శస్త్రచికిత్స చేయకయే హిక్‌మన్ గొట్టము బయటకు వచ్చుట నమ్మలేకున్నాను. అంతేకాదు రక్తపు చుక్క కూడ పడుటలేదు. ఇదెట్లు సంభవము? ఇక వేదాంత్‌కు శస్త్రచికిత్స అవసరములేదు. అతనిని యింటికి తీసుకొని వెళ్ళుడు వైద్యునికి

యావిషయమవగాహన కాలేదు. కాని యిది బాబా లీల యని నాకు తెలియును.

4 సంవత్సరములు గడచినవి. ఇప్పుడు వేదాంత్ కొంటె కోణంగి. బాబా దయ వలన అతని రక్త కణములు మెరుగైనవి. అతనికి మందుల వలన కొన్ని దుష్ప్రభావములున్నవి. అతనికి, కళ్ళు, నోరు పొడిగానగుట మున్నగునవి. కాని తల్లికి తెలుసు బాబా పెద్ద భయంకర వ్యాధినే నయము చేసెను. అందుచే ఆ చిన్న చిన్న చెడు ప్రభావములు నయమగును. వేదాంత్‌కు బాబాపై చాల భక్తి, అంతేకాదు, తనకు రక్షయిచ్చిన దైవము బాబా, శివాజీ నగర్ బాబా మందిరము నెప్పుడు దర్శించును.

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక: సంపుటి 2, సంచిక 4, జనవరి – మార్చి 2012

# 88

# పచ్చ మామిడి పండ్లతో బాబా లీలలు:

1990 ఏప్రిల్ 3న సురేంద్ర.జి.దాల్వే బుద్ధి పరవళ్ళు త్రొక్కినది. బంగారు మయమైనది. బాబా యాతనికి జీవితములో బహు నిర్దుష్ట సమయములో సహాయము చేసి గట్టెక్కించెను. ఆ అద్భుత సంఘటన యీ క్రింద వ్రాయబడినది.

అప్పుడు సురేంద్ర డోంబివిల్లీలో నుండెడివాడు, సొంత యింటికై కలలుకనెను. కాని ఆర్థిక పరిస్థితి కడుదీనము. పోషించుటకు చాల పెద్ద కుటుంబము. రెండుపూట్ల తినుటకు చాలదు. కాని బాబా యందు యమితమైన గురి. శ్రద్ధ, సబూరిలను చేతులలో బంధించి జీవితము గడపసాగెను. నిరంతరము బాబాను కొలుచుచు, తనకు సొంత యిల్లు ప్రసాదించమని వేడెను. అతని స్నేహితుడు యొక భవన నిర్మాత, బహుళ అంతస్థుల కట్టడపు యింజనీరుకు పరిచయము చేసెను. సురేంద్ర యొక "అపార్టుమెంటు"కు దాఖలు చేసుకొనెను. ఇప్పుడు ధనమిచ్చుట పెద్ద ప్రశ్న. రు.70,000 పోగుచేసి యతనికి యిచ్చెను. కాని యింకను రు.5,000 యివ్వవలెను. ఏమైనను సురేంద్ర స్వల్ప మొత్తము సమకూర్చ లేక పోయేను. ఆ మొత్తము జమ చేయకున్న యతని పేరు తొలగింతుమని ఇంజనీరు తెల్పెను. సురేంద్రకు బాబా తప్ప దిక్కు తోచలేదు.

ఆ సమయములో సోదరుని మరణమొక పెద్ద ఆ ఘాతము. సురేంద్ర సోదరుని మరణ మొక తీవ్ర బాధకర విషయము కాగా, బాబాను ఖిన్నుడై ప్రార్థించెను. "బాబా అపార్టుమెంటుకు రు.5,000 యివ్వవలెను. నా పరిస్థితి సూది మొన నుండి యేనుగు వెళ్ళునట్లున్నది. కాని దానితోక యాగిపోయినది. ధన సంపాదనకుయన్ని మార్గములు మూసుకొనినవి. కాని యీ విపత్తులో నీవె మార్గము చూపవలెను. నన్ను రక్షించి సహాయము చేయి.

తరువాత దినము ఏప్రిల్ 3, గురువారము, సురేంద్ర తన పిల్లలు సంవత్సరాంత పరిక్షల కారణమున సెలవు తీసుకొనెను. ఉదయము 9 గం॥ పిల్లలకు రాబోవు పరీక్షలకు చదువు చెప్పుచుండెను. అకస్మాత్తుగా వాన సూచనగా పెద్దగాలి వచ్చినది. అతని భార్య వంటగదినుండి "అంతయు చీదరగా, యాహ్లాదముగా మారినది. పెరిటి నుండి కొన్ని పచ్చి మామిడి కాయలు తెండి" యనెను. పెరటిలోనికి పోయి నేలపై రాలిన పచ్చి కాయలను, చెట్టు నుండి రాలిన వాటిని చూచెను. లుంగీ ధరించిన కారణమున, అతడు

తొందరగా కాయలు యేరి, తనలుంగీలో వేసుకొనెను ఉరుములతో ఆకాశము చీకటై, నల్ల మేఘములు కమ్ముకొనగా, యింటిలోపలికి పోసాగెను. ఎక్కడినుండో ఒక పొడవైన మనిషి, తెల్లని కఫ్నీ ధరించి, తనముందు నిలచెను. సురేంద్ర ఆతని ముఖము పరిశీలనగ చూచెను. కాని అతని ముఖమును కంటి మేరుపుకాంతిలో చూడలేక పోయెను. ఆ కాంతి తీక్ష్ణత వలన కళ్ళు మూసుకొనెను. ఆవిచిత్రవ్యక్తి "నాయనా! కొన్ని ఆ పచ్చి మామిడి కాయలనిమ్ము, ఏలనో యాతని కంఠస్వరము యాతని మాటవిను నట్లు చేయగా, యొక 'రోబోట్' వలె యతని యాజ్ఞననుసరించెను.

సురేంద్ర అంటారు: "నాలుంగీ మడత నుండి కొన్ని కాయలు అతని జోలిలోకి వేసితిని. ఆ కాయలు యెకదాని వెనుక యొకటి క్రమముగ అతని జోలిలోకి పోయినవి. నన్ను కలవర పడునట్లు చేసెను. అతని జోలినిండగనే "నాయనా! కొన్ని యడుగులు ముందుకుపోయి చూడనెను.

మరల అతని మాట పోటించి కొన్ని అడుగులు వేసి తల త్రిప్పగా అక్కడ వడగళ్ళ వాన కారణమున చిన్న గుట్ట యేర్పడినది. అందు రుపాయికాగితములు తేలియాడుచున్నవి. అవి యన్నియు రు. 50,100 నోట్లు నేను యాశ్చర్యముతో చూడగా యానోట్లు పచ్చి పచ్చటి మామిడి కాయలుగా మరల రూకల నోట్లుగా మారసాగినవి. నాకు పరమగందరగోళముగా తోచినది. అవి మూడు మార్లు మారుచు కనిపించినది. నాపై నాకు నియంత్రణ తప్పినది. యాంత్రికముగా మామిడి కాయలనేరి, యింటిలోనికి నడచి, వంటగదిలో మామిడి కాయలను విసరితిని కాని యవి రూకల కట్టలు. నాకు తల తిరుగుడు రాగాక్రింద కూలబడితిని నా భార్య యాందోళనతో "మీకేమైనది. వంటిలోబాగులేదా" అనెను.

వెంటనే నా భార్య, నా సోదరి అరచిరి. "నీవేమితెచ్చినావు? దానికి నేను కొన్ని పచ్చి మామిడి కాయలు, నీవడిగినవి, తెచ్చినా నంటివి. అప్పటికి నన్నావరించిన మైకము తగ్గగా, వంటగదిలోని పోయి చూడగా, మూలలవైపు ఎందుకో చూచితిని. అక్కడ తడిసిన రూపాయల కట్టలున్నవి. అప్పుడు నాకు జరిగిన సంఘటన వివరించితిని. తుదకు నేను భార్య కలిసి నాకు రూపాయలకట్ట లగుపడిన చోటికి వెళ్ళితిమి. ఎవరైనా ధనము పోగోట్టుకొనిన వారు వెతుకుచుందురు. ఆఖరుగా నా భార్య మామిడి చెట్టు వద్దకు పోయినది. అక్కడ ఎవరు లేరు. 2 గం॥ గడచినను యే మనిషి రాలేదు. మేమా రూపాయల కట్టలను పొడిగా చేసి లెక్కించగా యవి రు. 5,000/–, సరిగా అయిదు వేల రూపాయలున్నవి. మా యింటి వద్ద యెవరైనా డబ్బు పోగొట్టుకొనిరేమోనని

వాకబు చేసితిమి. తరువాత తెలిసినది బాబాయే యావ్యక్తి రూపమునవచ్చెనని. అందుచే ఇంజనీరుకు యాపైకమును జమ కట్టదలచితిని.

తరువాత రోజు నేను ఇంజనీరు కార్యాలయమునకేగి, పైకమిచ్చితిని. ఇంజనీరు "నీ సోదరుడు చనిపోయెననివింటిని". నేను మిగిలిన సొమ్మును తొందరగా వసూలు చేయదలుచకోలేదు. నా పేరును పట్టి నుండి తొలగించుట లేదనెను. నేను నా సోదరుని మరణమెట్లు తెలిసినదంటిని అతను నా కార్యలయము నుండి తెలిసినదనెను.

నాకు నమ్మశక్యము కానిది, బాబాను ఆరోజు మామిడి చెట్టు క్రింద కలసిన తరువాత, నాకన్నియు అనుకూలముగా జరుగుచున్నవి. బాబా తన దైన శైలిలో నా వద్ద తగ్గిన ధనము సమకూర్చెను. ఇంజనీరు నడవడి శైలిలో మార్పు వచ్చినది. ఇప్పుడు నాపై అనుకూలముగా వ్యవహరించుచుండెను. నాకు మధ్య ముంబయిలో మంచి "అపార్టుమెంటు" లభించినది. నాకు జ్యోతిష్కము, హస్త సాముద్రికముపై పరిచయమున్నది అందుచే దానిని శ్రద్ధగా, క్షుణ్ణముగా అభ్యసింతిని. బాబా దయవలన నా భవిష్యత్ సూచనలు నిజములే కాజొచ్చినవి. వా వద్దకు కొలది కాలములోనే యనేకులు రాసాగిరి. క్రమముగా నా ఆర్థిక పరిస్థితి మెరుగైనది. ఇదంతయు బాబా వారు దర్శనమిచ్చిన సువర్ణావకాశమున, యా బంగారు దినముండి జరిగినది. కాని నా మూఢత్వమున యజ్ఞానము వలన వారిని గుర్తింపలేదు. ఆవ్యథ నా వద్ద యింకనూ యున్నది, యెప్పుడు యుండును. నేనే విధముగా వారికి శిరోవందనము చేయుచు తలను పాదములపై నుంచగలను? ఇప్పుడు నేను యాశించునది, బాబా నా వద్దకు మరల వచ్చి నా జ్ఞాన నేత్రముతో వారిని గుర్తించెదనని.

సూచన: శ్రీ ప్రసాద్ పత్రిక: దీపావళి సంచిక 1995

# 89

# వసంతరావ్‌కు బాబా శివరూపంలో దర్శనము ఇచ్చుట

దుర్గామాత వసంతరావుకు యిష్టదేవత. అప్పుడు తనకి షిర్డీ గురించి, బాబా గూర్చి తెలియదు. అప్పుడు యతని యత్యంత ప్రియ స్నేహితుడు మామూలుగా షిర్డీబాబాను గూర్చి చెపుతూ, జీవితంలో యొకసారి యైన షిర్డీ యాత్ర చేయవలెననెను. షిర్డీబాబా శివుని యవతారమనె చెప్పెను. వసంత రావు తన స్నేహితుడు కూడ దుర్గాభక్తుడగుటచే యాశ్చర్యము చెందెను. వసంతరావుకు స్నేహితునిపై నమ్మక మెక్కువ. త్వరలో షిర్డీ యాత్ర చేయదలచెను.

1947లో వసంతరావు ముంబయి పోవు రైలెక్కి కోపర్‌గాం యర్ధరాత్రికి చేరెను. ఆస్టేషను చిన్నది, సౌకర్యములేమి లేవు. 3 నిమిషముల నడకలో రాష్ట్ర రవాణా సంస్థవారి బస్సు స్టేషను చేరెను. కాని వీధి నిర్మాణుష్యమై, అంతట గడ్డి, కలుపు మొక్కలతో నిండి యున్నది. బస్సు స్టేషను చేరగనే ఆఖరి బస్సు 9 గం॥ రాత్రి సమయమున వెళ్ళినదనిరి. ఆ బస్సు స్టేషను చీకటిగా నిర్మానుష్యముగా నున్నది. ఏదైన బస్సుగాని, యితర వాహనముగాని వచ్చునను నమ్మకముతో వేచియుండెను. చుట్టువైపుల చూడగా నాలుగు సందులు బస్సు నిలుచుచోటుకు పోవుచున్నవి. ఆ సందులలోకిపోయి యేదైన ఎడ్లబండి వచ్చునని చూచెను. సందులన్నియు తిరిగి నిరాశతో బస్సు ప్రదేశమునకు చేరెను.

కొంత దూరములో దీపము మినుకు,మినుకు మనుచుండ అక్కడికి వెళ్ళాడు. అక్కడ యొక పల్లెవాడు ఆకులపై శయనించి నిద్రించుచుండెను. అతనిని లేపియడుగగా వసంతరావును యెక్కడకు పోవలెననెను. షిర్డీకి అనగా జాగ్రత్తని చెప్పి, బస్సు స్టేషను తిరిగి వెళ్ళమనెను. అతను నీవు బస్సు స్టేషనుకు పోయి యక్కడ నిద్రించుము. ఉదయము కాకడి హారతి సమయమున తరువాతి బస్సువచ్చును. నీవు సమయమునకు వెళ్ళవచ్చును. రేపు ఉదయము వరకు యే బండిరాదు . ఇక్కడ వేచియుండుట కాని, తిరుగుట కాని వద్దు. దొంగలు దోపిడిగాళ్ళు నిన్ను దోచుకుందురు. నావిధి గావున నీకు చెప్పితిని ఆలోచించి నీయంతట నీవు నిర్ణయించుకో". యని చెప్పెను వసంతరావు షిర్డీదిశగా తిరిగి, కళ్ళు మూసుకొని, "బాబా, నీదర్బారుకు వచ్చుటకు దొంగల, దోపిడిదారులకు యెవరైన భయపడవలెను. నీ సామ్రాజ్యము దొంగల రాజ్యము,

ఇకపై నేను షిర్డీరాను." అనెను. అతను వెనుదిరుగగనే మువ్వల ధ్వనితో యాతని ముందు 12 బళ్ళు 24 ఎద్దులతో నిల్చుండెను. బండివాడు: "షిర్డీ పోవుటకు ఒక అణా, సాహబ్ మీరు యెక్కడికి వెళ్ళవలె"ననెను.

వసంతరావు షిర్డీకి వెళ్ళుచుండెను. బండివానితో తాను "దాస్‌గణు" గారి యింటికి పోవలెననెను. బండివాని కా ప్రదేశము తెలుసు, వసంతరావును ఆ యింటి ముందు దింపెను. వసంతరావు ఆనందముగా యొక పావులా (4 అణాల నాణెలు) యిచ్చెను. కాని బండివాడు. "బాబా బాడుగ ఒక అణాగా నిర్ణయించెను." నేను ఎక్కువ తీసుకొనిన బాబా సమ్మతింపరు. వసంతరావు తిరిగి చిల్లర తీసుకొనెను.

వసంతరావు తలుపు తట్టగనే దాసుగణు తలుపు తీసెను. ఆశ్చర్యముగా షిర్డీ యెటుల వచ్చితివనెను, రాత్రి చాలా గడిచినది కావున. తన కథయంతయు చెప్పగా దాసుగణు ఉద్రేక పూర్వముగా "నీవు అదృష్టవంతుడవు. బాబాయే ఆ బండివాడు. నిన్నిక్కడకు తీసుకువచ్చెను. నిన్ను తన ముద్దులబిడ్డగా స్వీకరించెను. నాకు తెలుసు ఆయనను గుర్తింపలేదు. సరేనా? వసంతరావు దాసుగణు చెప్పినది విని సంభ్రమాశ్చర్యములకు లోనయ్యేను. అది బాబాదయ యని నమ్మాడు. దాసుగణు తల్లిని మంచి భోజనము సిద్ధము చేయమనెను. భోజనము చేసి రాత్రి కాతడు విశ్రాంతి తీసుకొనెను.

తరువాత రోజు ఉదయము దాసుగణుతో కలిసి కాకడి హారతికి వెళ్ళెను. 25 మంది భక్తులే సమాధి మందిరములో నుండిరి. "హారతి" మొదలైనది. కొద్ది సేపటికి వసంతరావు వినెను: "ఐసాయే బాబా...! సాయి దిగంబర....." ఈ హారతి పాట మధ్యాహ్నం, సాయంత్రము పాడుదురు. కాని కాకడ సమయమున స్పష్టముగా వినెను. అప్పుడు ఒక దివ్య శక్తి ఆవరించెను. అందులోనికి తానులాగబడెను. దానిపై అతనికి నియంత్రణలేదు. అతనియాలోచన "బాబా శివుని అవతారమా లేక దత్తాత్రేయుని అవతారమా?" కాని స్నేహితుడు శివుని అవతారమనెను. వసంతరావు బాబా స్థానములో శివుని చూచెను. అతనిముందు దివ్యకాంతి నిలచెను. ఆ కాంతి ఉద్ధృతి చాలా విపరీతము. అతను నేలపై పడెను. కొందరు పడుటచూచి అరిచారు. హారతి యొక ఒక సెకన ఆగెను. కాని దాసుగణు సాగించమనెను. వసంతరావ్ అపస్మారక స్థితి యందుండెను.

"కాని ఆ స్థితిలో హారతిని వింటిని. నాకు భగవాన్ శివదర్శనమునకు దీవించబడితిని. పరమ యాశ్చర్యముతో చూచితిని. పెద్దధ్వనితో సమాధి తెరుచుకున్నది. తరువాత మట్టిగుడిసె, దాసుగణు గుడిసెవలె నున్నది

కనపడినది. కాని యది దాసుగణు గుడిసె ప్రక్క నున్నది. అక్కడ జరుచున్నదానికి నా నియంత్రణ లేదు. నేరుగానేమియు తెలియుటలేదు. నేను పరుండి యే అంతయు పడుకొనే చూచూచుంటిని, నేను స్పృహలోనికి వచ్చు సరికి బాబా సమాధికి దగ్గరగా నుంటిని. నాతల దాసుగణు ఒడిలో నున్నది. అతను నానోటిలో తీర్థము పోసెను. తరువాత సహజ స్థితి పొందితిని.

ఆ విధముగ దాసుగణుకు తన యద్భుత అనుభవము వివరించెను. దాసుగణు ఎంతగానో పులకించి ఆనందించెను. చేయి పట్టుకొని నడపించుచు ద్వారకామయికి తీసుకుపోయెను. ధుని నుండి కొంత ఊది తీసి వసంతరావు యావత్తు శరీరమునకు పూసెను.

సూచన: శ్రీ ప్రసాద్ పత్రిక: దీపావళి సంచిక 1999

# 90

# వసంతరావ్ యొక్క గురువులు

సీతారాం బాబా వసంతరావుసామెల్‌కి ప్రియమైన గురువు. 1934లోనె తన గురువు ధ్యానేశ్వరిని గూర్చి ప్రవచనములు చెప్పమనెను. అప్పుడు వసంతరావు "నేను అద్భుత దైవమును గూర్చి యేమి చెప్ప" గలననెను. గురువు మౌనము వహించి మరల 1936లో, ఒక శుభదినమున వసంతరావును పిలచి, భుజము తట్టి "నీవు ధ్యానేశ్వరిని" గూర్చి ప్రవచనములిమ్ము. నేను నీ ద్వారా మాట్లడెదను".

ద్వారకామయిలో ధునియెదుట కూర్చుని బిగ్గరరా ధ్యానేశ్వరి 11వ యధ్యాయము చదువసాగెను. ఆ యధ్యాయములో భగవాన్ శ్రీ కృష్ణుని విరాట్ రూపము (విశ్వరూపము) విశదీకరించబడినది. (ధ్యానేశ్వరి యనగా భగవద్గీత, 11వ యధ్యాయము– విశ్వరూప సందర్శనము) అప్పుడననుకొనెను: బాలకృష్ణుడే సాయి కృష్ణుడు. నేను యాభగవానుని దివ్యరూపము యీ పవిత్ర స్థలములో చూడగలనా? అంతే! ధునిపైన 5 సం॥ బాలుడు ఆటలాడుచు కనిపించెను వెంటనే యతడు భగవాన్ కృష్ణుని విశ్వరూపమును వర్ణించు "ఓవి" చదువసాగెను. ఈ యద్భుత దృశ్యము చూచి వసంతరావు ప్రేమ,భక్తి, తన్మయత్వముతో నిండిపోయెను. ఆ బాలుడు " చదువుతూ యుండుము. నేను వినుచున్నానని" సంకేత మొసగెను. అప్పుడు వసంతరావు "గీత" చదువు చుండెను. దాసుగణు ద్వారకామయికి రెండు మార్లు వచ్చి వసంతరావు కొఅకు చూచెను. కాని వసంతరావును చూడలేకపోయెను. కాని వసంతరావు దాసుగణును చూచెను.

ఆ మధ్యాహ్నము వసంతరావును కలసిన దాసుగణు, యాతనెక్కిడకి వెళ్ళిననెను. దానికి వసంతరావు జరిగిన విషయములు విశదీకరించెను. తరువాత దాసుగణు పాదములపై పడెను. దాసుగణు లేవనెత్తి, వీపు తట్టి "నేను నీవు గీతా ప్రసంగములుచేయ వినగోరుచున్నాను నీకు సమాధి మందిరములో జాగా చూపెదను నీవు యిక్కడ కూర్చుండి గీత చదువుము. బాబాకూడ గీత విందురు. వసంతరావు మిగులయానందించెను. దాసుగణు తనంతట తానుగా గీత ప్రవచనము చెప్పుమననెను. అది బాబా యాజ్ఞ, దాసుగణు నోటవచ్చినది.

వసంతరావు గీత ప్రవచనము, యాసాయంత్రము బాబా దర్బారు

మంటపములో చాల పెద్ద జన సమూహము ముందు ప్రసంగించెను. ప్రవచనము జరుగుచుండగా శ్రోతలనుండి "యనేక మంది బాబాల గీత ప్రసంగములు వింటిమి. కాని సాయి బాబా ఒక్కరే యధికులు" దానిని కించపరచు విధముగా అనగా, వసంతరావు అతనిపై కోపముగా చూచెను. దాసుగణు అతని చూచి, యీ విధముగా అట్టి వాక్యములు వచింపరాదని మందలించెను. ప్రసంగము తరువాత వసంతరావు దాసుగణు గృహమున కేగిరి.

ఆ రాత్రి ఆ వ్యక్తియే వసంతరావును వెదకుచువచ్చి ''నేను క్షమింపగోరుచున్నాను. బాబావారు నన్ను తన కఱ్ఱతో (సట్కా) రెండుమార్లు కొట్టిరి అని, తన వీపుపైగల రెండు దెబ్బల చారికలు చూపెను. కాని వసంతరావు "నన్ను కించపరచవద్దు. అది బాబాకు పెద్ద తప్పుగ తోచినది. కనుకనే నీకు దెబ్బలు. నన్నెందుకు క్షమాబిక్ష కోరెదవని" మందలించెను.

తరువాత దినము వసంతరావు తన గృహమునకేగగోరి దాసుగణు అనుమతి అర్థించెను. దాసుగణు బాబా సమాధి వద్దకు పోయి యనుమతి గోరమనెను. వసంతరావు అచటికేగి, కొబ్బరికాయ, రెండు రూపాయలు దక్షిణయుంచి సమాధి ప్రదేశము నుండి తరలెను అతను వెళ్ళుటకు తిరుగగనే బాబా మాటలు వినపడెను. "ఎందుకు వచ్చితివి. ఇప్పుడీ ప్రదేశము వదిలిపొమ్ము. వసంతరావు మిక్కిలి భయపడి, దాసుగణు పాదములపై వ్రాలియంతయు చెప్పెను. దాసుగణు అతనిని సముదాయించి, బాబా నిన్నునుగ్రహించెను. నీవు బయలు దేరుటకు అనుమతి యివ్వబడినది.

తన యిల్లు చేరగనే తనగురువు, సీతారాం బాబా, ఆయన సోదరి యింట నుండెనని తెలుసుకొనెను. వసంతరావు తన స్నేహితుని ద్వారా తాను షిర్డీ నుండి వచ్చినట్లు తెలియజేసెను. వసంతరావుని కలియుటకు ముందుగా ఆతని తల్లిని కలిసి యొక తెల్లని వస్త్రము తీసుకొనెను. ఆ వస్త్రము తలపై పాగాలా ధరించి వసంతరావు కూర్చును కుర్చిపై ఆశీనుడయ్యేను. కాని వసంతరావు ప్రక్క గది నుండి కుర్చీలో కూర్చున్న గురువును పోల్చజాల కుండెను. వెంటనే తల్లి యెవరూ చూడగోరి వచ్చిరన, తల్లి యెవ్వరు లేరనెను. వసంతరావు గదిలోనికి రాగానే గురువు "నీవు నన్నే గుర్తుపట్టలేదా! నీ గురువు" నని అరచెను.

వెంటనే అక్కడ సాయిబాబాను చూచి "సాయిబాబా వచ్చిరి. సాయి యిక్కడే చూచుడు. తెల్లని వస్త్రము తలపై నున్నది. వసంతరావు దిగ్గున పోయి కాళ్ళు పట్టుకొనగా, గురువు వెనుక తట్టి, పైకి లేవదీసెను. సీతారాం

బాబా అనెను. "ఎందుకు వచ్చితివి. ఇక్కడ నుండి కదులు. అక్కడకేవెళ్ళు" అనెను. ఇవి బాబా సమాధి వద్ద అరచచు అన్నమాటలు. వెంటనే గురువు అన్నారు. మేమిద్దరము మొక్కటియే అదే వసంతరావుకు జీవితములో మలుపు. అప్పటి నుండి అతని నవరంధ్రములలోను బాబాయే నిండియుండెను. ప్రతి ఊపిరి బాబాపై ప్రేమ, భక్తితో నిండెను. అతను బాబాకు పూర్తిగా దాసుడయ్యెను. ఇప్పుడు 50 సం॥యైనది, యతను బాబాకు అత్యంత భక్తుడు

సూచన: శ్రీ సాయి పత్రిక: దీపావళి సంచిక 1999.

# 91

## మాలతి భయములను బాబా తొలగించుట

ఒకప్పుడు నిత్యసందేహి, ఒక సాధువుని కలిసి గొప్ప స్థిరమైన భక్తునిగా మారుట యనునది సుధీర్ కులకర్ణి విషయములో జరిగినది. అతను సదానంద్ మహారాజ్‌ను చునాబట్టీ ఆశ్రమంలో కలసి ఆయన వినయపూర్వక సమతాభావములకు ముగ్ధుడైయ్యేను. క్రమముగా అతను ఆధ్యాత్మికతను అనుభవములోనికి తెచ్చుకొని సాధువుల యెడల భక్తి గౌరవములను, నమ్మకమును పెంపొందిచుకొనెను. కాని సుధీర్ సహధర్మచారిణి మాలతి సాయిబాబాకు గొప్ప భక్తురాలు. తరువాత కొద్ది సంవత్సరములకు సుధీర్ కూడ బాబాను తన సద్గురువుగాను, దైవముగాను యంగీకరించెను.

వివాహానంతరము కుల్కర్ణిలు  థానెలో యొక బహుళయంతస్థుల భవనములో నివసింపసాగిరి. ఆ భవనము చాలా పెద్దది, వారి వసతి కూడ విశాలమైనది. ప్రతి దినము ఉదయము సుధీర్ పనికిపోగానే మాలతి తన "అపార్టుమెంటు"లో యొంటరి యయ్యెను. పిరికి మనిషిగావున, మాలతి యెంటరిగా నుండుటకు భయపడి బాబా పటము యెదుట కూర్చొని "బాబా నా పిరికితనము పోగొట్టు'' యుని ప్రార్థింప సాగెను. ఒకసారి ఋతుపవనములప్పుడు, వర్షాకాలమున, నల్లని మేఘములతో ఆకాశము అంతయు మబ్బులు కమ్ముకొనగా చీకట్లు కమ్మెను. అంత మాలతి హఠత్తుగా తన వెనుక నెవరో యున్నట్లు భయపడెను. కాని బాబా పటము యెదుట నున్నందు వలన స్థిమితముగా "నీవా బాబా నా వెనుక" యెనెను.

మాలతి జ్ఞాప్తికి తెచ్చుకొన్నది: "ఆశ్చర్యకరముగా నేను నెమ్మదిగా స్థిరపడితిని. నావెనుక నిల్చొనిన వ్యక్తి బాబాయే యని నా విశ్వాసము. ఆయన నీడ చాలా పెద్దది. ఆకాశము వరకు వ్యాపించినది. నన్ను కూడ నెమ్మదిగా కప్పినది. అంతలో అది నన్ను అత్యంత శాంతితోను, యానందముతోను ముంచినది. వెనుదిరిగి చూడగా మెండగు కాంతి ఉన్నది. ఆ వెలుగు అత్యంత ప్రకాశవంతముగా, చిన్న చిన్న రంగులతో ప్రకాశవంతముగా నైనది. దానిలోని సుడులు నీలముగా, ఎఱ్ఱగా బంగారు ఛాయగా, యింద్రధనుస్సు మాదిరిగానున్నవి. ఆ కాంతి తీవ్రత మూలమున చూడలేక కనులు మూసుకొంటిని. అనిర్వచనముగా నేనది యొక దివ్యానుభూతిగా, విశ్వరూపముగా నెరిగి, నన్ను బాబా అనుగ్రహించిరని గ్రహించితిని. వెంటనే మోకరిల్లితిని. నాకు గల భయాందోలనలు మొత్తము

పటాపంచలైనవి. నేను భయముచే పాక్షికముగా నిర్వీర్యము కాలేదు. కారణం బాబా నా వెంటనే యున్నారని.

పుణ్యకాలము మార్గశిర మాసమున, మాలతి, మహాలక్ష్మీ యమ్మవారికి విస్తృత పూజలను చేసినది. పగటి కాలమున యుపవాసము చేసి, మంత్రములు చదువును, ఆఖరి రోజున సుధీర్‌ను తమ కాపలావానిని యొక మామిడి కొమ్మ తెమ్మని చెప్పమనెను. ఆమె "మీరు వెళ్ళునప్పుడు మన అపార్టుమెంటు కాపలా వ్యక్తిని యొక మామిడి కొమ్మ తెమ్మని చెప్పవలయును. నేను నాయుపవాసము పూర్తిచేయుదును. మన యింటి ద్వారమునకు మామిడి యాకులతోరణము కట్టెదను. కాని యాకాపలా మనిషి మామిడి కొమ్మలు తేలేదు. అందులకామేయే క్రింది వెళ్ళినది. కాపలా మనిషి యొక లావుపాటి మామిడి కొమ్మనిచ్చెను. దానికి మాలతి "నాకింతలావు కొమ్మ వద్దు. ఈ మామిడి కొమ్మ, యాకులనేమి చేయుదు"ననెను. అందులకు యా మనిషి యిల్లంతయు తోరణములు కట్టుమనెను.

ఎప్పటి మాదిరిగా ఉదయము సుధీర్‌తో మామిడి యాకుల విషయము మరచి పోనందులకు కృతజ్ఞత తెల్పెను. కాని సుధీర్ కాపలా వానిని కలుసుకొలేకపోయితిననెను. కనుక మామిడియాకుల సంగతి చెప్పలేదు. కొంత సమయము తరువాత కాపలా దారు యేవరి కొఱకో తెచ్చినవి తనకిచ్చెననుకొని చెప్పగా యతడు "ఉదయము వేరొక పొడవాటి వ్యక్తి. చాలా యాకర్షణమైన రూపము కలవాడు వచ్చి, యొదురుగ నిలబడెను. అతను పొడవాటి యంగీ యొక తెల్లని పంచెతో నుండెను. తలపై తెల్లని పాగా కలదు. తనకు యొక పెద్ద మామిడి కొమ్మనిచ్చి, "దీనిని 4వ యంతస్తులో గల యామెకు పూజనిమిత్తమియ్యవలెను. నీవామెకిచ్చి మామిడి యాకుల తోరణములు యిల్లంతయు కట్టమని చెప్పు". అంతయు విని పరుగున పోయి బాబా పటముకెదురుగ నిలచి "బాబా! నీవు నా భవన ప్రాంగణమునకు విచ్చేసితివి. మా కాపలావానికి మామిడి కొమ్మనిచ్చితివి. నేను నా వ్రతమంతయు, పరిపూర్ణముగజేసితిని. కాని నీవు మా ప్రాంగణమునకు వచ్చినచో యెంత యానందము పొందెదను. నీవె నిజముగ వచ్చిన ఋజువు చూపుము. నీ పటమునకు వేసిన దండ క్రింద పడిచో, నాకు నీవు నిజయుగ వచ్చితివియని ఋజువు" యనెను. ఆమె యట్లను చుండగనే బాబా పటము పైగల దండ క్రిందపడెను. కన్నిటితో యానంద భాష్పములు కార్చుచు. "బాబా నీవె యందరి దేముళ్ళకు ప్రతిరూపము. నీ భక్తుల పై యనురక్తితో నీవు వారికి సహాయము చేయవచ్చెదవు" ఆమె యీ విధముగ తన వ్రతములు, పూజలు ముగింపగనే, యొక పండంటి బాలునితో యామె దీవింపబడినది.

సుధీర్‌కు కూడ కొన్ని రోజుల తరువాత యొక యద్భుత సంఘటన జరిగెను. ఒక ప్రాతఃకాలమున సదానంద్ మహారాజ్, తనకు మంత్రోపదేశము చేసిన గురువు కలో కొచ్చెను అప్పుడే బాబా మాలతి కలలోనికి వచ్చెను. ఆమెకు యామంత్రముపదేశించెను. ఇప్పుడు దంపతులిరువురు మంత్రోచ్చారణ చేయుచు అనంత శాంతిని సుఖము పొందుచున్నారు. సుధీరు చెపుతారు. "ఇప్పుడు నాకేమియు సందేహస్పద ప్రకృతిలేదు. నేను సదానంద మహారాజ్, సాయిబాబా యొక్కరే యని నమ్మెదను. ఇద్దరు కూడ చాలా కాలము క్రితము సమాధి పొందిరి. కాని తమ భక్తులకు సహాయము చేయుటకు పరుగు పరుగున వచ్చెదరు. వారు భౌతికముగను యాధ్యాతిమకముగను యెల్లప్పుడు భక్తుల వెంటనుందురు. అట్టి సద్గురువులను పొందుట చాల అదృష్టము".

సూచన: సాయి ప్రసాద్ : రామనవమి సంచిక 4, 1997.

# 92

## బాబా వైజయంతిమాలను దర్శించుట

వసైలో నుండు వైజయంతిమాలకు జీవితములో కష్టకాలము వచ్చినది. కాని తన జీవితమును బాబా పై గల గురితో ధైర్యముగా యెదుర్కొన్నది. ఆమె తన పిల్లలకు తిండి బట్టనిచ్చి చదివించుటకు ప్రక్కనగల బడిలో పని చేయసాగినది. తరువాత మధ్యాహ్న సాయంత్ర సమయములలో పిల్లలకు భోధింపసాగెను, అదనపు ఆదాయము కొఱకై వైజయంతిమాలకు తన కష్ట కాలములో గురు చరిత్ర చదువు చదువలెనని కోరిక. ఆమెకు తెలుసు బాబా తన భక్తులను రోజువారిగా ఆ చరిత్ర చదువుటయు మరికొందరిని అది చదువునప్పుడు శ్రద్ధగా వినుడని యడిగెను. వైజయంతి మాల తన స్నేహితులకు తన కోరిక చెప్పగా వారు గురు చరిత్ర స్త్రీలు చదవరాదనిరి. ఆమెకు వారు చెప్పినది సబబుగా తోచలేదు కనుక బాగా తెలిసిన ఆధ్యాత్మిక జ్ఞానము కలవారిని సంప్రదించి సలహా తీసుకొనకోరినది. వారు ఆమె పారాయణ చేయవచ్చునిరి.

ఆమె దినచర్య తనయింటి పనులు ముగించి బడికి 7 గం॥కు పోవుట తిరిగి మధ్యాహ్నం 12 గం॥ వచ్చుట. ఆ సమయములో పిల్లలు పాఠశాలలో నుందురు. కనుక స్నానమాచరించి దగ్గర గల వీధిలోనున్న మారుతీ మందిర్‌కు వెళ్ళుట. అక్కడ హనుమాన్ పాదములపై శిరస్సు నుంచి తన కష్టములు చెప్పి అతని సలహా మార్గదర్శకత్వము కోరుట. గంట తరువాత యింటి వద్ద విద్యార్ధులకు బోధన. ఆపైన ఆమె తనకు యిచ్చిన గురు చరిత్రలోని అధ్యాయములు చదువుట.

3వ రోజు పారయణ తరువాత మామూలుగా మారుతీ మందిరమునకు వెళ్ళి, యక్కడ పాదములపై శిరస్సునుంచినది. క్రమముగ కళ్ళు తెరవగనే 2 అడుగుల దూరములో యొక పెద్ద రాబందుండెను. వైజయంతి దాని చూచూచు చాల భయపడెను. క్రమేపి తనను సంచాళించుకొని, భగవంతుడే రూపముననైన దర్శనమిచ్చుననుకొనెను. ధైర్యము తెచ్చుకొని ప్రదక్షిణలు చేయసాగెను. ఆ రాబందుకూడా యామెననుసరించెను. ఆ పక్షి కాలిచప్పుళ్ళు స్పష్టముగా విన సాగెను. ఆమె ప్రదక్షణలు ముగించు సమయమునకామే విద్యార్ధులు వచ్చిరి. ఆ రాబందును చూచి అరవసాగిరి. “రండి, చూడండి రాబందు మన యుపాధ్యాయుని వెనుక పోవుచున్నది” వెంటనే పెద్ద గుంపుగా కఱ్ఱలతో వచ్చిరి. నెమ్మదిగా వారితో యా పక్షిని చంపవలదనెను. “అది పెద్ద పాపము.

మీరు గుమ్మము వద్ద గుంపుగా చేరవద్దు. దానిని బంధించుచున్నారు ఆ పక్షి వచ్చిన దారినే పోవును. మీరు హాని చేయమనిచో అదియు ఎవరికీ హాని చేయదు. అనుకోకుండా వారందరు దూరమునకు పోయిరి. పక్షి యెగిరి పోయినది.

వైజయంతిమాల, విద్యార్థులు యింటికి వచ్చిరి. ఆమె బోధన చేయసాగెను. ఆమె తన పాఠములు పూర్తి చేయగనే 75 సం॥ వృద్ధుడు యా ప్రదేశములో ప్రవేశించెను. అతను తెల్లని పంచెతో పెద్ద చొక్కాతో భుజమునకు జోలితో నుండెను. ఒక చేతిలో కఱ్ఱతో చేసిన బిక్షా పాత్ర, మరియొక చేతిలో వేపకొమ్మ యుండెను. వైజయంతిమాల కాశ్చర్యము కలిగెను. వారి నడవలోనికి బిక్షగాళ్ళు, సాధువులు, సన్యాసులు మొదలగు వారు రారు. కాని బాబా యామెరోజు పఠించు మంత్రము చదువుచు వచ్చెను. ఆమె లేచి శిరోవందన మాచరించెను. పైకి చూడగనే ఆతని ముఖము దివ్యతేజస్సుతో వెలుగసాగెను. వైజయంతి మాల నాలుగణాల నాణెమివ్వగా అతను ఒక రూపాయి నాణెముకోరెను. వెంటనే యింటి లోపలికి పోయి యొకరూపాయి నాణెము వెతకి తెచ్చియిచ్చెను.

బాబా తీసుకొని “నీవు చాల కష్టములలో నున్నావు. కాని నమ్మకము పోగొట్టుకొనకుము. ఓర్పుతో, సహనముతో యుండుము. నేను నిన్ను రక్షించుటకు యున్నాను. అంతయు సవ్యమగు”ననెను. అనుచు గంధమామె నుదుటపూసెను. వెంటనే తన విద్యార్థులనతని వెనుక వెళ్ళమనెను. తిరిగివచ్చివారు “అమ్మా! యతడు కొన్ని అడుగులు నడిచి గాలిలోకి మాయమయ్యె”ననిరి. వైజయంతి మాలకు సందేహము కలగలేదు. ఆ వచ్చినది బాబాయే! తనయింటికి వచ్చి, దీవించి, తన విధానముగా యామెను సంరక్షించును. సంవత్సరములు గడిచినకొద్దీ యామె యార్థిక పరిస్తితి మెరుగయ్యెను. ఆమె పిల్లలు చదువుకొని, పెండ్లి చేసుకొని సుఖజీవనము గడిపిరి.

తరువాత గణేశ్ పండుగ వచ్చెను. అందరు కలసిరి. ఆమె యింట పండుగ తరువాత విందు జరిగినది. వైజయంతిమాల వంటగదిలో కుమర్తెకు భోజనము చేయటలో సహాయము చేయుచుండెను. అంతయు తృప్తిగా జరిగిన తరువాత, భోజనమునకు కూర్చుండిరి కాని యాశ్చర్యకరముగ మరియొక పళ్ళెమున్నది. ఆమె, ఎక్కువగా గల పళ్ళెముతో సహా యందరికి వడ్డన చేసెను. దానిని తీసుకొని గణేసునకు నైవేద్యముగా నుంచెను. వారు తినుటకారంభించగా, తలుపు వద్దకు యెవరో వచ్చి ‘మా!’ యాకలిగా నున్నది, నాకు కూడా యిచ్చెదవా” యని యడిగెను.

వైజయంతి తలుపు వద్దకు పోయి యొక సాధువునిల్చుండుట చూచెను ఆమె గణేశునకు నైవేద్యముంచిన కంచము లోనిది బిక్ష వేయుటకు సిద్ధపడగా నతడు "నీవు నా కొఱకై యొక కంచముంచితివి సరియా! నీకు చెప్పితిని నేనీరోజు మీతో భోజనమునకు వచ్చెదనని, అందుచే వచ్చితిని. "ఆనంద భరితురాలై వైజయంతి వెళ్ళి ఆయన చేయి పట్టుకొని గదిలోనికి తీసుకువచ్చెను. వెంటనే వైజయంతి ఆయన బాబా అని గుర్తించినది. కాని ఆమె వారినెక్కడ కూర్చుండ బెట్టలెను? ఆమె బంధువులందరు ఆమె చేతకు గర్హింతురు. తెలివిగా ప్రార్ధనా మందిరములోనికి పోయి గణేషు బొమ్మ వద్ద కుర్చీవేసి, ఒక చిన్న మేజాపై కంచము భోజనము నుంచెను. బాబా తృప్తిగా భుజించెను. బాబాకు మోకరిల్లి దక్షిణ యిచ్చెను. బాబా దీవించి ఆమెతో "నీవు" శ్రద్ధ సబూరీలను చేతితో పట్టుకొనిన నీకు జీవితములో విజయమే." యని పలుకుచు వెడలెను. "బాబా మాట లెన్నటికి తప్పుకావు. నాకు నా ఆశయములు క్రమముగ తీరెను. నాకు తృప్తి సుఖము కలిగినది నన్ను నా పిల్లలను వదలి వెళ్ళిన నా భర్తయు తిరిగి వచ్చెను. చివరిగా మా యావత్తు కుటుంబము చివరకు బాబాను యెగతాళి చేసిన వారు కూడ ఆయనకు గాఢమైన భక్తులుగా మారిరి.

సూచన: సాయి ప్రసాద్ పత్రిక దీపావళి సంచిక 1995.

# 93

## శ్రీమతి పండిట్ సంశయము విడిపోయినది

ముంబయి వాసి, ఉషా పండిట్ 50 సం॥ పైగా నానా మహారాజ్ తార్నకర్ భక్తురాలు. ఈ సాధువు ఇందోర్‌లో నివసించును. ఉషా ఆయనచే దీవించబడినది.

ఉషా చెపుతారు "నాకు యంతరంగమున తెలుసు. బాబా దీవనలతోనే నేను "నానా"ను కలిశాను. కాని నేను సందిగ్ధతతో యున్నాను, నాకు చాల సందేహములు ప్రశ్నలుయన్నవి. నేను యా యిద్దరి సాధువులను వేరువేరుగా, రెండు వివిధ రూపములుగా చూచెదను. నా మీదనే కోపము చెంది దోషిగా యను కొంటిని. నేను చాల తప్పు చేతిసిని అనేక మార్లు బాబా మాటలను గుర్తు తెచ్చుకొనెయెదను. "మన దైవము (తండ్రియే) మనకు చివర వరకు తండ్రి ఈ "ఓవి" (సూత్రము) శ్రీ సాయి సచ్చరిత్ర 45 అధ్యాయము, ఓవి 119లో నున్నది. నాకు మనశ్శాంతి తప్పినది. కాని బాబా తన కరుణతో అందురు సాధువులు యొక్కరేనని చెప్పారు, చూపించారు కూడా. ఆయన చేసిన విధానము యిదే:

జనవరి 21, 1990లో యొక టివి ప్రసారము చూచుచుండగా, నాకు గుండెనొప్పి వచ్చినది. నన్ను వైద్యశాలకు తరలింతిరి. బాబా పటము గుండెలకు హత్తుకొని వైద్యులకు సమాధానమిచ్చితిని. క్రమముగా, నెమ్మదిగా గుండె నొప్పితగ్గినది. వైద్యము తరువాత నా యాధ్యాత్మిక కర్మలను చేయసాగితిని. నాకు శ్రీ సాయి సచ్చరిత్ర పారాయణయలతో పాటు దానిని గురు పౌర్ణమికి పూర్తి చేయుదును. కొంత కష్టముతో యాచరిత్ర చదువుట యారంభించితిని. బాబా దయ వలన గురుపౌర్ణమికి పూర్తి చేసితిని.

25 జూలైన నాకు యొక యద్భుతమైన కలవచ్చినది. నేను ద్వారకామయిలో యుంటిని. బాబా తన యాసనము పై కూర్చుండెను. నానా బాబాకు కుడివైపున ఆశినుడయ్యెను. నానా యొక 'వక్క' పరిమాణము గల ఊదిని చిన్న గోళము వలె గుండ్రముగా చేసి నా అరచేతిలో నుంచెను. ఈ యూదితో నీ నాలుకపై "ఓం" వ్రాయమనెను. అంత నాకు మెలుకువవచ్చినది. చాలా యానందముగా లేచితిని. తరువాతి గురువారము బాబా గూర్చి కలగంటిని. అందు బాబా, నానా ల ఎదురుగ యున్నాను. నేను దుఃఖించు చుంటిని. కారణము నా యాధ్యాత్మిక సాధన సరిగ సాగుటలేదు. నా యంతిమ లక్ష్యము చేరుట లేదు.

నా రెండు కలలను గూర్చి నా భర్తకు నివేదించితిని. నేను షిర్డీ వెళ్ళగోరితిని. "నీవు రాష్ట్ర రవాణావారి కుదుపుల బస్సులో షిర్డీ పోలేవు. నేను యొక

ప్రత్యేక కారు ఏర్పాటు చేస్తానా. దాని ద్వారా వెళ్ళ"మనిరి. కాని బాబా కోరినచో వారే ప్రయాణ యేర్పాట్లు చేయుదురు. కొన్ని రోజుల తరువాత నామేనల్లుడు "నేను షిర్డీ వెళ్ళుచుంటిని, నా భార్యతో నా కారులోనే. అత్తా! నీవును, మామ మా కారులో రావచ్చును. తగినంత జాగా యున్న"దనెను. వెంటనే బాబాకు, నా ప్రయాణము సులభము చేసినందుకు ధన్యవాదము లర్పించితిని.

నా మేనల్లుడు ఉజ్వల్ బాబ్రే, బాబా పటముగల "షిర్డీ సాయి యంతర్జాతీయ హెూటల్" నందు గది యేర్పాటు చేసెను. పూజారి నుండి తీర్థ ప్రసాదములు గైకొని మా గదికి పోయితిమి. తరువాత పవిత్ర ప్రదేశముల నన్నిటిని చూచితిమి. మరుసటి యుదయము, కాకడి హారతి తరువాత, ధుని పైకి వెళ్ళి, ధుని ప్రక్కన కూర్చుండి బాబా నామస్మరణ చేయుచు కనులు మూసుకొంటిమి. కొంతసేపటికి ధుని నుండి పెద్ద శబ్దము వచ్చెను. భక్తులందరు కొబ్బరి చిప్ప పేలినదనిరి. నేలపై కొబ్బరి పెంకులు పడినవి. తరువాత యొకరు నేను కూర్చున ప్రదేశము ఊడ్వసాగిరి. అంత అక్కడ చూడగా యక్కడ చెత్తలో "చిన్న గోళము, ఊదితో చేసినది, నా కలలో కన్పించినది" యున్నది. వెంటనే చిన్న కాగితము తీసుకొని యా ఊది గోళమునందుంచితిని. నాకన్నుల వెంట జలజల నీరు కారినది, నేను యా ఊది గోళము నా వక్షముపై నుంచగనే వెంటనే బాబా పటము వద్దకు పోయి శిరో వందనమాచరించి బాబాకు కృతజ్ఞత చెప్పితిని. "నీవు నా యందు అపరిమిత దయతో నాకు ఋజువు చూపితివి. నీవు నానా వేరుకాదు. నీవు నన్ను నిరాకరించలేదు. ఆ సాయంత్రము బాబా దర్శనమునకు వెళ్ళదలచితిమి. దారి మధ్యలో నాకు వెన్నెముక "స్పాండిలైటిస్" వలన నడుము నొప్పివచ్చినది. మా కుటుంబమును దర్శనమునకు వెళ్ళచుంటిరి. నేను మాగది పోదలచితిని. మరలి వచ్చుచున్న భక్తుల సహాయముతో మెల్లగా హెూటల్ చేరితిని. లాబీలోగల బాబా పటము ముందు మోకరిల్లి యేడ్వసాగితిని. అక్క ఉన్న ఆ పుజారి వచ్చి మాట్లాడసాగెను. నాకు ఆశ్చర్యకరమైన విషయము ఆ పూజారి ప్రభాకర్ దేశ్‌పాండే, శ్యామా మేనల్లుడు నేను అన్న శ్యామా చించినికర్ కుటుంబములోని దానినంటిని. ప్రభాకర్ నానాకి ప్రయ శిష్యుడు. నానా షిర్డీ వచ్చినప్పుడు అతని యింట నేయుండును. బాబా తనదైన ప్రత్యేక శైలిలో నానా భక్తులనందరిని కలుపును బాబా మా పెద్ద కుటుంబములో అందరిని యొక్కటిగా కలిపెను. ఇప్పుడు నాకు వ్యధ, చికాకులు లేవు, బాబాపై నా భక్తి యిబ్బడి ముబ్బడిగా పెరిగినది. సూచన: సాయి ప్రసాద్ ప్రతిక: దీపావళి సంచిక1991.

# 94

# ఆరతి యొక్క భక్తి శ్రద్ధలకు బాబా ఇచ్చిన ప్రతిఫలము

ముంబయి వాసి, ఆరతి కాంబ్లి, యొక సంవత్సరము ముందర, తన ఖాళీ జాగాను అమ్మజూపెను. ఆమెకు యే యొక్కరు స్థిరాస్థి విక్రేయ, వ్యాపారులు తనని సంప్రదింపకపోవుట చాల యాందోళనకు గురి చేసినది. బాబాను సహాయమునకు వేడినది. ఆరతి "బాబా! నాకు యత్యంతముగ నీ సహాయము కావలెను. నేను నీ చరిత్రలోని యొక యధ్యాయము ప్రతిరోజు చదువుదును. 53 రోజుల లోపల యొక స్థిరాస్తి విక్రేత నా స్థలము కొనవలయును"

తరువాత దినము నుండి చరిత్ర భక్తితో చదువ సాగెను, ఒకరోజు 40వ అధ్యాయము చదువు చుండగా యొక వ్యాపారి తన యింటికి వచ్చెను. చరిత్ర చదువుట చూచి యామె షరతుల కంగీకరించెను. స్థలము కొనుటకు తహతహలాడెను. వారములో బేరము కుదరగా, యతడామెకు కొంత పైకము ధరావతుగా నిచ్చెను. ఆరతి యా రోజుతో చదువట పూర్తి యగును, కనుక పరవశము చెందెను. చరిత్ర చదువుట పూర్తియగు సందర్భమున, సాయి సత్యనారాయణ పూజ తన యింటివద్ద చేయ సంకల్పించి, స్నేహితులను పొరుగువారందరిని యాహ్వానించెను.

పూజా కార్యక్రమము ముగియగానే, తన యాహ్వానితుల నందరికిని భోజనము వేర్పాటు చేసెను. తన అత్తగారు బాబాకు యొక కంచములో భోజనము ఉంచెను. ఆరతితో అన్నది. "ఆహ్వానితులందరు భోజనమునకు కూర్చుండిరి. తలుపు వేసి ఒడ్డన ప్రారంభించు. ఆవుకు తరవాత, పిల్లలకు ముందుగ పెట్టుము". ఆరతి అతిధులందరకు వడ్డించగనే, తలుపు తట్టిన శబ్దము వచ్చెను. తన గృహమునకు దగ్గరలో మురికి వాడ యున్నది. అక్కడి పిల్లలు తరచు వారిని భంగపరచి యిబ్బంది కలగింతురు. ఆరతి యా శబ్దమునకు లక్ష్యము చేయలేదు. కొలది సేపటికి మరల తలుపు చప్పుడైనది. ఈ సారి యొక తెల్లని మంచు తెలుపు గల గోవు నిరీక్షించుచున్నది. ఆ ఆవు గోధుమరంగు, కళ్ళు చాలా కరుణతో నుండుట ఆరతి గమనించెను. ఆరతి కనులు త్రిప్పలేకపోయెను. మనుష్యులవలె రెండు మార్లు తలుపు తట్టెను. అంత యతిధులు కూడ తలుపు వద్దకు వచ్చి యా చూడ ముచ్చటగానున్న

యావును గాంచిరి. ఆరతి యత్త యొక లోటాతో నీరు తెచ్చి యా యావును యిరువురు పూజించిరి. ఆ యావును యధావిధి పూజ చేయనిచ్చెను. అద్భుతముగ యారతి యొక్క క్షణము బాబా యెదుట నిల్చుండుట చూచెను. కనులు తుడుచుకొని తిరిగి చూడగా అక్కడ భగవాన్ దత్తాత్రేయుడుండెను.

వెంటనే అత్తగారు లోనికేగి కంచములోనుంచిన యాహారము తెచ్చెను. ఆవుకై యుంచిన యాహారము దాని ముందు పెట్టెను. ఆరతి యాగోవును తృప్తి గనున్నదా మరియొక మారు పెట్టవలెనా యని యడిగెను. ఆవు తలయూపగా మరియొక మారు పెట్టిరి. తదుపరి యతిథులనందరరిని దీవించునట్లు చూచెను. పిదప వెనుదిరిగి వెళ్ళి పోయెను. ఆరతి, అత్తయు కొంత వెనుక నడువగా, 30 అడుగులు దూరము పోయి యా యావు మాయమయ్యెను.

ఆరతి చెప్పినది. “బాబా యేరూపమున వచ్చి దీవించునో తెలియదు. నేను ఆ ఆవు కొరకు చుట్టు ప్రక్కలు వెతికితిని. కానరాలేదు. నేను యా ఆవు యెవరో తెలుసుకొనలేక పోయితిని. అది ఎక్కడ నుండి వచ్చినది? ఎక్కడకు వెళ్ళినది? అందరు దేవతలు, దేవేరిలు ఆవునందు యుందురని చెపుతారు. ఆ ఆవుకు తిండి పెట్టుట మహాదానందమైనది. నేను దేవతలందరికి భోజనము పెట్టినట్లే. అందరు దేవతలు మా యింటికి వచ్చి తృప్తిగా భుజించిరి”.

సూచన: సాయి ప్రసాద్ ప్రతిక: దీపావళి సంచిక1991.

# 95

# బింద్రేలను బాబా నయము చేయుట

వైద్యులైన డా॥ బింద్రేకు ముంబయు ఘట్‌కోపర్‌లో ఒక క్లినిక్ కలదు. ఒకసారి అతని తల్లికి క్లిష్టమై వ్యాధివచ్చి, చావుకు దగ్గరైనది. ఒక ఉదయము యామెకు కలవచ్చి యందు యొక పొడవైన ఫకీరు, కఫ్నీ ధరించి, తెల్లని వస్త్రము తలకు చుట్టుకొని కనిపించెను. అతిజాలి మనసుతో నాతడు "ఇప్పుడు నేను నీ వ్యాధి పోగొట్టెదను. నీవు స్వస్థత పొందెదవు. తరువాత నీవు నా దర్శనమునకుర"మ్మనెను. వెంటనే ఫకీరు దృశ్యమవగా యాతని తల్లి పూర్తిగా స్వస్థత పొందెను.

ఒక సాయంత్రము యాతని తల్లిదండ్రులు యొక స్నేహితుని యింటికి చూడగోరి వెళ్ళిరి. శ్రీమతి బింద్రే గోడకు వ్రేలాడు పటము చూచి వీరు ఎవరు అనెను. ఆ స్నేహితుడు బాబా దివ్య లీలలను గొప్పగా వర్ణించెను. వెంటనే శ్రీమతి బింద్రే ఆయనయే తన కలలో నగుపించి, చావుకు దగ్గరైన తనను పునర్జీవిగా చేసెననెను. తాను మునపటి వలె చక్కగా, సుఖముగా నుంటిననెను.

కొద్ది రోజులకు బింద్రే కుటుంబము యంతయు షిర్డీ యాత్రకు పోయిరి. అప్పుడు డాక్టరుకు 10 సం॥ వయస్సు అప్పటి నుండియే యతను బాబా భక్తుడయ్యెను. ప్రతి సంవత్సరము వారు కుటుంబ సమేతముగ షిర్డీ వెళ్ళెదరు. సం॥లు గడచిన తరువాత యతను వైద్యకళాశాల నుండి యుత్తీర్ణుడై ఘట్‌కోపర్‌లో వైద్య మారంభించెను. కాని యొక వార్కరి యోధుని వలె ప్రతి సంవత్సరము షిర్డీ యాత్ర చేయును. తను వైద్యము చేయు ప్రతి రోగికి మొదట "ఊది" నిచ్చి, తదుపరి మందులు వ్రాయును.

బింద్రే, కుమారుడు 2 సం॥ వయస్సులో యొక తువ్వాలు తలకు కట్టి తన కుడికాలు యెడమ మోకాలిపై నుంచి బాబా రాతి విగ్రహములో మాదిరిగ, కూర్చుండబెట్టిడివాడు. తన స్నేహితులతో "నేను బాబా ధనాగారమునకు రక్షకుడను. నన్ను బాబాయే యిచటికి పంపె" ననియనువాడు. చిన్న తనములో బాలునికి యారోగ్యము బాగుండక, తరుచు వ్యాధిగ్రస్తుడయ్యేడివాడు. ఆ కుమారునికి పుట్టుకలోనే గుండె కుడివైపున నుండి, హృదయ రోగముతో బాధపడేవాడు 1970లో ప్రసిద్ధ గుండె నిపుణుడు" క్రిష్‌వింకను" శస్త్రచికిత్స చేసి గుండెను సరిచేసెను. శస్త్ర చికిత్సకు ముందుగా" ఇది యొక యపూర్వమైన గుండె పరిస్థితి దీనిని భారత దేశములో మొదట నిర్వహించుచున్నాము.

ప్రపంచములోనే 4 లేక 5 రోగులు మాత్రమే కలరు. నేను భగవంతుని యీ శస్త్ర చికిత్స విజయమగునని ప్రార్ధించుచున్నాను. భగవంతుని దయవలన యీ పిల్లవానికి పూర్తిగ నయమగును."

అందుకే బాబా శస్త్ర చికిత్స సరియగునట్లు చేసెను. అది విజయవంతమైనది. బింద్రే కుమారుడు పూర్తిగా కోలుకొని వైద్యము నేర్చుటకు పోయి గొప్ప వైద్యుడయ్యెను. తండ్రి కొడుకు లిరువురు బాబా తమ జీవితములో యెల్లెడల యున్నాడని, వారిక్షేమము చూచునని భావింతురు.

సూచన: సాయి ప్రసాద్ పత్రిక : కొత్త సంవత్సర సంచిక 2000.

# 96

# బాబా తన భక్తులను మరణము నుండి దారి మళ్ళించుట

ఒకసారి, పూనావాసి, భక్తురాలు చంద్రలేఖ భోస్లే గ్వాలియర్ నందు కల తన సోదరిని చూచి పూణే రైలు మీద తిరిగి వచ్చు చున్నది. తాను యొంటరిగా ప్రయాణించు చున్నందున భయపడసాగినది. అప్పుడు రైలు చంబల్ లోయగుండా వెళ్ళుచున్నది. ఆలోయ దారిదోపిడి దారులకు ప్రసిద్ధిము. వారు బలవంతముగా రైలులోకి చొరబడి ప్రయాణీకులను కొట్టి, వారి విలువైన సరుకులను, వంటి మీద బట్టలను కూడ దోచుకొని వెళ్ళెదరు. రైలు యొక చిన్న గ్రామము వద్ద యాగగనే కొందరు రౌడిలు, విపరీతముగ జనము ఉన్న పెట్టెలోనికి చొరబడి, వారు యెవరి చోటు యనునది లెక్కచేయక, ఖాళీగానున్న జాగాలో కూర్చుండిరి. ప్రయాణ మధ్యమున వారికి ప్రయాణీకులకు మధ్య ఘర్షణ జరుగుచున్నది. చంద్రలేఖ మిక్కిలి యాందోళన చెంది రాయిలా మారి, బాబా నామజపము, యా జన సమూహమునుండి రక్షణకై, ప్రార్థింపసాగెను. గంట తరువాత యాగుంపు యొక చిన్న గ్రామమున దిగి పోయెను. చంద్రలేఖ కొంత యుపశమనము పొంది నిట్టార్చెను. అప్పుడు రాత్రి 9 గం॥ లైనది. బాబాను తనను రక్షించి నందులకు వేడుకొని నిద్రకుపక్రమించెను.

ఉదయము 6 గం॥ కాకడ హారతి వినివచ్చెను. మొదట తాను కలగనుచుండెననుకొనెను, లేదా యెవరైన "టేపురికార్డరు"లో పాడించు చున్నారనుకొనెను. కాని "హారతి" వెనుక సంగీతవాద్యముల ధ్వని లేదు. వెంటనే లేచి చుట్టూచూడసాగెను. అక్కడ యొక పై పడకలో 25 సం॥ యువకుడు మధుర స్వరముతో పాడసాగెను. చంద్రలేఖ సాయి భక్తుని చూచి నందుకానందపడెను. అతనిని క్రిందకు రమ్మనిపిలిచి యిద్దరు పాడ సాగిరి. ఆ యువకుడు సాయి భక్తునిగా యెట్లు మారెనో చెప్పమనెను.

అతనిని షిర్డీ వెళ్ళుచుంటివా యని యడిగెను. అతను "ఔన"ని బదులిచ్చెను. ఆయువకుడు పంకజ్ శర్మ, ఆ లీలను చెప్పెను. "కొలది సంవత్సరముల క్రితము నాకు వివాహమైనది. రెండు సంవత్సరముల తరువాత యొక కుమారుడు జన్మించెను. జీవితము సుఖముగ నున్నది. నాకు ప్రపంచమును

లెఖ్ఖ చేయ్యలేదు. 2 సం॥ క్రితము కారు కొంటిని. ఆ రాత్రియే, షిర్డీ పోదలచితిమి. రాత్రి ప్రయాణము చేయు ఆలోచన. మేము షిర్డీ యుదయమే చేరుదమనుకొంటిమి. తరువాత కాకడ హారతి దర్శించి, అన్ని పవిత్ర ప్రదేశములు చూచి హోషంగాబాదు ఆరోజే తిరిగి రావలెనను కొంటిమి. హోషంగాబాదు, షిర్డీకి 600 మైళ్ళు దూరము. కనుక కొత్త కారులో 10 గం॥ చేరవచ్చును నేను నా స్నేహితుని రమ్మంటిని. అతను చాలమంచి డ్రైవరు. అందుచే నిద్దరము, నడుపుటను పంచుకొనవచ్చును. కనుక నా భార్య, స్నేహితుని భార్య, కుమారుడు కలిసి హోషంగాబాదు నుండి రాత్రి 10 గం॥ బయలుదేరితిమి. దారిలో యనేక యాహ్లాదకర సంభాషణలు చేసితిమి. షిర్డి పోవుచున్నందుకెంతయో యానందముగ నున్నది, కారణం సద్గురు సాయిని, భగవంతుని దర్శించెదము. నా స్నేహితునికి, నాకు మధ్య, నడుపుట కష్టముకాదు, శ్రమ లేకయే జరిగినది.

నేను ముఖ్యరహదారి గుండా నడుపుచుండగా యొక దున్న యడ్డముగా, చావువలె, మధ్యనిల్చున్నది. మాకు చావు దగ్గరైనదను భావము కల్గినది. నేను చాలా వేగముగా నడుపుచుంటిని. కారు యదుపు చేయ ప్రయత్నించితిమి. కారు "హారన్" బిగ్గరగా మ్రోగించితిని. ఆదున్న కళ్ళలోనికి కారు ముందు దీపములు ప్రసరించినవి. అది యా ప్రదేశమున యొక రాతివలె యున్నది, దీప కాంతి మూలమున ఒక యంగుళము కదలలేదు, బహుశా హారన్ శబ్దము వినలేదు. దాని కళ్ళు నాకారు దగ్గరకు వచ్చినవి. అప్పుడే జరగరానిది జరిగెను.

నేను చాల భయపడి, కనులు మూసుకొని బాబాను స్మరించాను పెద్ద శబ్దము వచ్చెను. ఆ దున్న బాధతో పెద్దగా అరచెను. నా కారు నాలుగు సార్లు పల్టీలు వేసి తరువాత సరిగా నిలచెను. నాకు తెలియలేదు బ్రతికియుంటినా, చనిపోతినాయని, ఒక క్షణమాత్రములో నాకు యెదుట బాబా నిలచి యుండుట చూచితిని. ఆయన యొక నల్లని కఫ్నీ ధరించి యుండెను, ముఖము భయంకరముగానుండి, తరువాత నల్లగా మారెను.

నేను నా కుమారుడు పిలచుట వింటిని కారు దిగమని అరచితిని. కొన్ని చిన్న గీతలు (వంటి పైన) మినహా యేమియు దెబ్బలుకాని, ప్రమాదకర గాయములుగాని లేవు. కారు కూడ నడిచే స్థితిలోనే యున్నది. కాని భయముచే అందరు మూగపోయిరి. అందరికి త్రాగుటకు నీరిచ్చితిని. దానినుండి కొంత ప్రక్కకు నడిపి కారాపితిని. అందరిలోను మనము షిర్డీ వైపునకే వెళ్ళుచుంటిమని చెప్పితిని. అందుచే మనకు చావు గాని, ప్రమాదము గాని యెట్లు జరుగును?

తరువాత యటు వెళ్ళుచున్న వాహనమాపి, పోలీసుకు ప్రమాదము గూర్చి తెలియజేయమంటిని.

తరువాత ఆదున్న గుర్తుకు వచ్చినది నాకు గట్టినమ్మకము, దానిని శరవేగమున ఢీకొంటిని గావున మరణించినదని. దాని శరీరము బాట పైన ఉండును కనుక యొక "క్రేన్"ను యాదున్నను తరలించుటకు తెప్పించితిని. అప్పుడు తెల్లవారినది. అందరు ప్రమాదము తరువాత కలిగిన యాకస్మిక స్థితినుండి బయటపడరి. నేను కారులో కెక్కి ముందర చూడగా సాయిబాబా పటము యక్కడ తగిలించియున్నది నాకు కనపడలేదు. నిరాశగా వెతికితిని. అది తునాతునకైయుండును. తరువాత గ్రహించితిని: బాబా యిందరి మరణమును తన మీదకు తీసుకొని మాపై దయ చూపెను. అందుచే చిన్న గాయములతో తప్పించుకొంటిమి. బాబా యముని జయించెను. అతని వాహనము యాదున్నను చంపి మమ్ములను రక్షించెను.

నేను తునాతునకలైన సాయి పటము కన్నీటి చారికలతో, కృతజ్ఞతా భావముతో తీసుకొంటిని. చేతిలో గల ముక్కలను నాకన్నీటితో యభిషేకము చేసితిని. నేను బాగా దుఃఖించితిని. నాకు తెలుసు ప్రతిచిన్న ముక్కలోను బాబాయే యున్నాడు. నాలోగల ప్రతి యణువు, బాబా కరుణామృతముతో, బాబా దయతో చుట్టు ముట్టినది. నేను షిర్డీ ప్రతి యవకాశములోను పోయి దర్శింతును. ప్రస్తుతము నా జీవితము బాబాకు యంకితము. నేను ధృడముగా వక్కాణింతును: బాబా తన భక్తుల సహాయము కొఱకు యెల్లప్పుడు వచ్చును."

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక: దీపావళి సంచిక 2013.10

# 97

## దుష్ట ఆత్మల నుండి బాబా శృతిని కాపాడుట

పూనా నివాసి, న్యాయవాది శ్రీ సుధీర్. ఆర్.ఆప్టే లీలను విశదీకరించిరి:

ఆయన చెప్పారు: " మా తాతగారు (తల్లి తండ్రి) నారాయణ్ రావు వినాయక్ షక్‌దేవ్, 1915 నుండి బాబాకు పరమభక్తులు. అందుచే మా కుటుంబములో నందరు బాబాను కొలుతుము. బాబా మా కష్టసుఖములలో నెప్పుడు చెంతనుందురు. ఈవేల మా తల్లివైపు యత్తను గుర్చి. ఆమెకు బాబా పై యత్యంత భక్తి నమ్మకము గలదు"

శంకర్రావు నారాయణ్ షక్‌దేవ్ ఉద్యోగ విరమణ యనంతరము సాంగ్లీ దగ్గర కారాపూర్‌లో స్థిరపడిరి. ఆయన యాప్రాంతమంతయు తనిఖీచేసి, దాల్మేలో నొక వాడ నేర్పరచి, అక్కడ ఇల్లు నిర్మించుకొనిరి. ఆవాడ చాల పెద్దది, ధర తక్కువ, అందుచే బేరము చేసిరి. వాస్తుపూజ యనంతరము షఖ్‌దేవ్ కుటుంబమక్కడకు వెళ్ళినది. వారు గృహ ప్రవేశము, జాగరణ మొ॥ చేసి, తుల్జాభవాని మొ॥ దేవతల యాశీర్వచనములు పొందిరి. శంకర్రావు, భార్య యిందుమతి బాబా "ఆరతి" నిర్వహించి, ప్రతి రోజు చరిత్ర పారాయణ హారతి మొ॥ యన్ని విధులు సక్రమముగా నిర్వహించిరి.

1993లో కుమారుడు, యనిల్ యుద్యోగము వదలి, బెల్గాంలో యొక సంస్థ మేనేజరు పదవి పొందెను. అనిల్, భార్య శృతి, వారి కుమారులు సతీష్, తుషార్‌తో కలసి శంకర్రావు, యిందుమతులతో యుండుటకు వచ్చెను. అనతికాలములోనే శ్రుతి యస్వస్థతకు గురియైనది. ఆమెకు అతి ఉత్తమ వైద్యము చేయించిరి, కాని స్వస్థత చేకూరలేదు. దినములు గడచిన కొలది ఆరోగ్యము క్షీణించెను. వైద్యులు యామె రోగమును గుర్తించలేక పోయిరి. శృతి మాట్లాడలేక పోయేను. శరీరము చర్మము ఎముకలు కనపడునంతగా కృశించెను. మానవ ప్రయత్నములు ఫలించని సమయమున, ఇందుమతి బాబా వైపుకు సహాయము కొరకు మళ్ళెను.

ఒక రోజు రాత్రి ఇందుమతి శృతి యావత్తు శరీరమునకు ఊది వ్రాయుచుండగా యామె నిద్రించెను. అర్ధరాత్రి సమయమున ఇందుమతి శృతి యరపులతో లేచెను. శృతిగదిలోనికి పరుగెత్తెను. శృతి ముఖము భయముతో వణుకగా, ఆమె తన రెండు చేతులతోను మెడను నులుమసాగెను. ఇందుమతి ఆ చేతులను విడిపించి, శంకర్రావును సహాయము కొఱకు అరచెను.

శృతి భయముతో వణుకుచు లేచెను. అమెను శాంతి పరచిన తరువాత, యిట్లు చెప్పెను: "అయ్యో! నేను నిద్రింపగనే యొక స్త్రీ 9 గజముల చీర ధరించి నా వద్దకు వచ్చి ఆకలిగనున్నది కనుక నిన్ను తీసుకుపోయెద"ననెను. అని ఏడ్వసాగెను. నేను యూపిరాడక యుంటిని. ఆ ఆవేదనతో, బాధతో, అరచితిని. తరువాత జరిగినది తెలియదు". ఇందుమతి అంతయు చెప్పెను. దానికి శృతి "మీరు కాపాడినారు. లేనిచో నన్ను నేను చంపుకొనియుందును నేనిక్కడ యుండలేను. నన్ను వెంటనే నా తల్లిదండ్రుల వద్దకు పంపు"దనెను

ఇందుమతికి యేదో దుష్టశక్తి యా స్త్రీ వలె వచ్చెనని తెలిసినది. శృతి నోదార్చి యామె "ఇక ముందు దిగులు వద్దు. బాబా దుష్ట శక్తులను వెళ్ళగొట్టుటలో సమర్ధులు. ఆయన దయ వలన యంతయు మంచి జరుగు'ననెను.

తరువాత ఉదయము ఇందుమతి భర్తతో ఆ వాడనమ్మిన దామ్‌లే వద్దకుపోయి దాని చరిత్ర యడగమనెను. దామ్‌లే "చాలా కాలము ముందు యావాడలో కాధీ కుటుంబము నివసించిరి. వారు కష్టముల పాలైరి. భార్య రుక్మాబాయి తన 6 పిల్లలను, భర్తను పోషింపలేకపోయేను. వారికి ఆదాయములేదు. భర్త తరచు భార్యతో పోట్లాడుచు కొట్టెడివాడు. అప్పుడు రుక్మాబాయి దయనీయ స్థితిలో తాను గర్భవతినని తెలుసుకొని, తిండికి మరియొకరు వచ్చెదరనుకొనెను. ఆ రాత్రియే యామె నూతిలోకి దూకి మరణించినది. తరువాత 6 సం॥లో ఆమె భర్త, 6 గురు సంతానము మోదు కారణములచే వరుసగా మరణించిరి, ఆ తల్లి తన 7 గురు కుటుంబముతో ప్రాణత్యాగము చేసెను. తరువాత రుక్మాబాయి నా కుటుంబమును పీడించసాగెను. ఇది భరించలేక యొక సాధువు శరణు కోరితిని, ఆయన ఈ వాడను తగిన ధరకు యొక మంచి యాధ్యాత్మిక వ్యక్తికి అమ్మివేయమనెను. అతడు ప్రతిరోజు ధార్మిక కార్యములు, పూజలు చేయుచుండును. "నీవు బాబా, తుల్జాభవానిలకు భక్తుడవు. కనుక నాకు యమ్మితి" ననెను.

ఇందుమతి యీ కథనంతయు విని, వెంటనే బాబాను ప్రార్ధించినది. "బాబా! ఈ వాడను కొనక ముందు నీ యనుమతి చీటీల ద్వారా పొందితిమి. నిన్ను శ్రద్ధా భక్తులతో పార్ధించితిమి, పూజించితిమి. ఇప్పుడు నా కోడలు మాతో యుండుటకు వచ్చినది. మాపై యీ కష్టముల దొంతర యేల పెట్టితివి? నీవే మా బాధలు తీర్చవలెను"

ఆ రాత్రిలోనే బాబా కలలో ప్రత్యక్షమై ''ఓ బాయి! నీవు చాల ధైర్యవంతురాలివి. కఠినమైనదానివి. నీ కొఱకు దీనిని తీసుకోదలచితిని. ఆ

గర్భిణి స్త్రీ చాలా యాకలితో నున్నది. ఆమెకు యిద్దరు పిల్లలుగల స్త్రీ కావలెను. కాని నేనది జరుగనివ్వను. అయినా నీవు ప్రతి యమవాస్యకు యామెకు, ఆ నూతి వద్ద, యొక పళ్ళెమునిండ భోజనము నుంచి యామెకర్పించుము. కొబ్బరి కాయ కొట్టి మొక్కుకొనుము. తరువాత యంతయు బాగగును. దీనిని మరువ వద్దు".

ఈ రోజు వరకు యా కార్యక్రమము జరుగుచున్నది. శృతి యారోగ్యము మెరుగైనది. ఆమె పిల్లలిద్దరు పెరిగి పెద్దవారైరి. ఆకుటుంబమంతయు సుఖ శాంతులతో తృప్తికర జీవనము చేయుచుండెను.

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక: దీపావళి సంచిక 2013

# 98

# మహేంద్రబాయి మొక్క అద్భుత యనుభవము

బరోడా వాసి, మహేంద్రబాయి జోషి బాబాకు పరమ భక్తురాలు. ఆయన యనుకొనిరి: "బాబా యెన్నడైనా మానవరూపములో నాకు సాక్షాత్కరించినచో ఆయన కాళ్ళు పట్టుకొని శిరస్సువానిపై యుంచెదను".

1979 ఫిబ్రవరి 22న కుటుంబముతో షిర్డీ యాత్ర పోయిరి. వారు నాశిక్‌లో గల అన్ని పవిత్ర స్థలములు చూచురి. మధ్యాహ్నం 3.30 గం॥కు వారు బస్ స్టెషనుకు షిర్డీ వెళ్ళుటకు చేరిరి. మహేంద్ర భాయి బస్సు కొఱకు నిరీక్షించుచున్నప్పుడు. హఠాత్తుగా బాబా వారి ముందు ప్రత్యక్షమయ్యెను. ఆయన భక్తి శ్రద్ధలు ఫలించినవి. ఆయన శిరోవందనము చేసి కాళ్ళపై పడుదునను కొనెను. కాని యే బస్సులో పోయిన షిర్డీ వెళ్ళవచ్చునని, బస్ ష్టేషను నుండిపోవు యన్ని బస్సులు చూడసాగెను. బాబ అన్నారు. "షిర్డీ వెళు ళ్ళచున్నావా. ఎదర గల బస్సు 1 గం॥లో షిర్డీపోవును." అదే బస్సు వారిని షిర్డీ చేర్చినది.

బాబా మహేంద్రభాయిని త్రాగుటకు టీ యిమ్మని అడిగెను. మహేంద్రభాయి వెంటనే ఆయనకు, కుటుంబమునకు టీ యిప్పించెను. కాని బాబా కాళ్ళకు యింకను మ్రొక్కలేదు ఆయన కాళ్ళకు వందనము చేయుటకు ముందుకు వెళ్ళగా ఒక బస్సు యిద్దరి మధ్యకు వచ్చినది. వెంటనే బాబా మాయమయ్యెను. అతను బాబా కొరకు చూడగ యెక్కడను లేదు. తప్పిపోయిన కుర్రవాడు తల్లిని వెదుకునట్లు, బాబాను చూచుటకు యేడ్చెను. చుట్టుగల ప్రయాణీకులు మతి చెడినదా యనుకొనిరి. ఐనను ఆతని కన్నీరు కారగా అతడు తన భక్తికి సహనము కూడ యుండవలెననుకొనెను.

తరువాత షిర్డీ చేరిరి. కాని మహేంద్రభాయి నిరుత్సాహవంతుడయ్యెను. కారణం తాను బాబా కాళ్ళకు మ్రొక్కలేక పోయెను. ఆయన బాబా కొఱకు చూచి గాఢముగా కాంక్షించెను. ఆయన పనికి పశ్చాత్తాపపడెను. ఈసారి బాబా కనిపించినచో తాను కన్నులు ఆయన నుండి మరల్చననుకొనెను. మరిసటి దినము కటుంబమందరు టీ త్రాగుటకు యొక హోటలుకి చేరిరి. బాబా మరల ఆయన ముందుకనిపించి, మరల టీ యడిగెను. మహింద్ర బాబా కన్నులు మెదపకుండా టీకి బేత్తాయించెను. ఆయన బాబా టీ త్రాగు వరకు లేచియుండి, తరువాత కాళ్ళపై పడుదుననుకొనెనను. మహేంద్రభాయి అడుగు

ముందుకు వేయులోపల యొక వాహనము రాగా, కుమారుని పట్టుకొనుటకు ముందుకురికెను. వెంటనే తిరిగిచూడగా, బాబా కూర్చున్న కుర్చీఖాళీ! మహేంద్రభాయికి యర్ధమైనది భగవంతుని కలియుటకు నీవు బంధ విముక్తుడివి కావాలి.

యాత్ర ఆఖరి రోజున బాబా యీ యనుభవము కలుగజేసెను. మహేంద్రభాయి కుటుంబమును ద్వారకామయికి తీసుకుపోయెను. అతను అనెను. "బాబా 60సం॥ యిక్కడ యుండెను ఈ రోజు కూడ యున్నారు. ఆయన కొందరు యదృష్టవంతులకు తన బాహ్య యునికికి నిదర్శనమిచ్చును. ఈ రాతి పై కూర్చుని బాబా స్నానము చేసేడివారు. ప్రతిరోజు బిక్షాటకు వెళ్ళెడివారు ఆయన తెచ్చిన బిక్ష యనగా యహారము "కోలంబా"లో యుంచెడివారు. తరువాత యంతయు కలిపి (కాలా), షిర్డీలో గల యూరకుక్కలకు, పిల్లులకు తినుటకు వేయుదురు. తరువాత కొన్ని ముద్దలు తినెడివారు. ఆ ప్రాసాదము తినుటకు మనకీనాడు అదృష్టములేదు. కాని తప్పక "కొలంబా"ను పూజించి దానికి శిరస్సు తాకించేదము. అతి భక్తితో మహేంద్రభాయి ఆ కొలంబా ముట్టుకొని పూజించి శిరిస్సుకు తాకించెను. కాని యా పాత్ర కొన్ని క్షణముల తరువాత వేడి వేడి వెన్నరాసిన చపాతీలతో, పొడికూరతో నిండియున్నది. భక్తి పూర్వకముగా మహేంద్రభాయి ఆ ప్రసాదము గైకొని కుటుంబమునకు పంచెను. కన్నిటితో ఆయన బాబాను దివ్య ప్రసాదమిచ్చినందులకు కృతజ్ఞచ తెలిపెను.

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక: దీపావళి సంచిక 2012

# 99

# సర్వరోగ నివారిణి ఊది

ఎప్పుడు యేదైనా కష్టములే బాబా చెంతకు మనిషిని చేరుస్తాయి. ఆవిధముగనే దవళే బాబాను కొలుచుట మొదలిడిరి.

సుహాసిని చంద్రశేఖర్ చౌదరి, పూనావాసి, బాబా భక్తురాలు చెపుతారు: "నా అన్న సుధీర్ 1954 పుట్టిరి. ఆయన పుట్టుట సుఖప్రసవము. వైద్యులు "అతని ముందు కపాలము కప్పబడిన మెత్తటి భాగము" చాల పెద్దదిగానున్నది. "అతి పల్చటి పొరచే కప్పబడినది" అనిరి. ఆ వైద్యులు నా తల్లిదండ్రులు మిగుల యాందోళన చెందిరి. వైద్యుడు మా తల్లిదండ్రులను. అతి జాగ్రత్తగా, అప్రమత్తముగా యుండవలెననిరి. ఆ భాగమును గడ్డల నుండి కుదుపులనుండి కాపాడమని, కొన్ని మందులు, యొక పూత మందు యిచ్చిరి. వాటితో పాటు యొక ఉక్కు శిరస్త్రాణము కూడనిచ్చిరి, యాస్థలము కాపాడుటకు. అది మూసుకుపోవుటకు అవకాశము లేమిలేకపోవుటచే, నా తల్లిదండ్రులు బహు ఆందళనకు గురియయ్యిరి.

ఒక దినము నా తండ్రి స్నేహితుడు చూడవచ్చెను. సుధీర్ సమస్య వినినంతనే కొంత "ఊది"నిచ్చెను. "అంత వరకు బాబాను గూర్చి వినలేదు. బాబా ఊది మహత్యము మీకు తెలియ"దనెను. ఆయన బాబా లీలలు వివరించి బాబా ఊది సర్వరోగ నివారిణి యనెను. నా తల్లిని ఊదిని ముద్దగా చేసి, సుధీర్ యొక్క యా మెత్తని ప్రదేశమున వ్రాయమనిరి మా తల్లిదండ్రులకు యన్ని మందులు, ప్రయత్నములు వృధాయైనందున, ఈ సాధువు "ఊదిని" యుపయోగింతుమనిరి. నా తల్లి ఆ ఊదిని ముద్దగా జేసి సుధీర్ కపాలముపై వ్రాసినది. ఇక చూడుడు: 5వ రోజునకు యాభాగము పూర్తిగా మూసుకుపోయి, అతని నడినెత్తి సవ్యముగనైనది. అప్పటి నుండి మా కుటుంబమంతయు బాబా భక్తులమైతిమి. మేము వారికి జీవితాంతము ఋణ గ్రస్తులము. ఈ సంఘటన యతి యసాధారణ విషయము, మరి వైద్యమును, శాస్త్రమును సవాలు చేసినది. వైద్యులను మూగపోవునట్లు చేసినది.

అప్పటి నుండి "ఊది" వైద్యములో మొదటి మెట్టు. అన్ని రోగములకు జీవితములోని ఘటనలకు మొదటి వైద్యము. ప్రతివారు ఊదిని తీసుకొని వారి నుదుటిపై రెండు మార్లు వ్రాసుకొనసాగిరి. ఊది లేకుండా యింటి గుమ్మము దాటరు: ఇంటర్వ్యుకు వెళ్ళినా పరీక్షలు వ్రాయనేగినా! పిల్లలు

భయపడిన, ఊదియే రక్ష. పీడకలలకు ఊది, నిద్రలేమికి ఊది. మరియొక ముఖ్య మైన విషయము. ప్రతివారు తమతో ఒక ఊది పొట్లము యుంచుకొని సర్వావస్థలలోను యుందురు. బాబా తమతో నుండునని, ఊది తమకు సర్వము సమకూర్చునని.

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక: సంపుటి 3, సంచిక 3, మే– జూన్ 2012

# 100

# సుష్మ మనుమడు

అది జయశ్రీ గోఖ్‌లేకు కష్ట సమయము, ఆమె తన ప్రధమ సంతానమును గర్భమున ధరించినది. అదియు గర్భాశయము బయట గల బిడ్డ మరియు ముందుకాళ్లతో వచ్చిన ప్రసవము.

ప్రశస్తమైన వైద్యము పొందినను, స్త్రీ వ్యాధులని నిపుణులు పిండమును సరియైన చోటుకు తేలేకపోయిరి. అంతేకాదు పిండము అడ్డు పడుచున్నది. వైద్యులు యామెకు "సిజేరియన్" చేయుదుమనిరి. కనుక వైద్యశాలలో చేర్చిరి. పశ్చాత్తపపడుచు ఆమె అత్తతో "మీరు బాబా చరిత్ర నిత్యము చదువుదురు. తప్పక ప్రతిరోజు "హారతి" చేయుదురు. కాని నేను గుడికి వెళ్ళను. బాబాకు మోకరిల్లను. ఈ కష్టములు నా తప్పిదమైన చేతల వలననా?"

సుష్మ (అత్తగారు) సమాధానపరచుచు ""బాబా అనంత దయాసముద్రుడు– క్షమించును. ఇప్పుడు నీ తప్పిదము తెలుసుకొని నావు కావున ఆయనను శరణు వేడు. నిన్నెన్నడు విడువడ" నెను. సుష్మ ఊదిని నుదుట వ్రాసెను. ఆసుపత్రి బయటకు పోయి బాబా నామస్మరణ చేసెను. ఆమె వెద్యురాలు నర్సులతో జయశ్రీని శస్త్ర చికిత్సకు సిద్ధపరచమనెను మరిద్దరు శస్త్రవైద్య నిపుణులను రప్పించెను. సుష్మ యొక బల్ల పై కూర్చుండి శ్రీ సాయి చరిత్ర 11వ యధ్యాయము చదువసాగెను. 6.36 ని॥ సాయంత్రము సుష్మయింటి వద్ద బాబా "హారతి" జరుగును. అప్పుడు వైద్యశాల అంతయు ధూపము వాసనలతో నిండెను మరికొన్ని ఘడియలలో వైద్యులు బయటకు వచ్చి సరిగా 6.38 ని॥ జయశ్రీకి మగ శిశువు కలెగెననిరి. "అద్భుతము, నా మనువడు, తన పెరుగుదలకే పిండస్థితిలో నడ్డుపడెను. కాని చిత్రము సహజముగా ప్రసవించెను."

సుష్మ కానందమున కవధులులేవు. కృతజ్ఞతలతో కన్నీళ్ళు వచ్చినవి. ఒక్క మాటకూడ చెప్పలేక పోయెను. ప్రసవయనంతరము 11వ రోజున సుష్మ షిర్డీ వెళ్ళినది. సమాధి మందిరములో బాబా విగ్రహము ముందుకూర్చొని, కనులు మూసుకొని యన్నది "ఒక తడవ ముందు బాబా విగ్రహము వైపు చూచితిని. ఆయన ఎడమకాలికి బదులు చిన్నబాలుని కాలున్నది, "నాకు గుర్తు. నామనుమడు మొదట ఎడమ కాలుతో బయటకు వచ్చెను. బాబా జ్ఞప్తికి తెచ్చెను. ఆ శిశువు బాబా కానుక. చేతులు జోడించి ఆయనకు దాసోహమంటిని"

సుష్మ షిర్డి నుండి వచ్చిన తరువాత నామకరణోత్సవము చేసి "అక్షయ్" యని పేరిడిరి. ఆమె యానందమునకు గుర్తుగా బాలుని ఎడమ వైపు తుంటిపై పుట్టుమచ్చ యున్నది. అది వేపాకు మాదిరున్నది. చిన్నప్పటి నుండి అక్షయ్ బాబాను యిష్టపడెను. వాడు పరెగెత్తి బాబా ముందు నిలుచును. ఆరతి సమయమున చిన్న చిరతలు వాయించును. రెండు సం॥ వయస్సులో బాబా వలె కూర్చొండెను. అది బాబా రాతి పై కూర్చున మాదిరి. బాబా తన బొమ్మ బాబా ఆరతి పాటలు పాడు వరకు నిద్రింపడు.

అక్షయ్ పుట్టిన తరువాత, శ్రీరామ నవమి రోజున, భక్తులందరు గోదావరికేగి నీరు తెచ్చుట (బాబాను కాకడి హారతి తరువాత స్నానము చేయించుటకు) సుష్మ గురు తెచ్చుకొనినది: "బాబా పటము ముందు చేతులు జోడించి నిద్రకు శయ్యచేరెను. ఆరాత్రి యామెకు కలలో యేడు పడగల శేషనాగు వచ్చి అక్షయ్‌తో యాడుట గమనించెను. తరువాతి రోజు చిన్న పాము వారియింట కనపడినది. సుష్మ వెంటనే దానిని పూజించినది. తన భర్తను దానికే మాత్రము హాని కలుగజేయవద్దనినది. మెల్లగా పాము ప్రాకి వెడలిపోయినది.

అక్షయ్ చక్కని యాకర్షనీయమైన బాలునిగా పెరిగెను. అతనిని బాబా భక్తునిగా స్వీకరించెను. సుష్మ పదేపదే చెప్పును. "బాబాకు యెంతయో కృతజ్ఞతలు: మాకు యక్షయ్ వంటి బాలునిచ్చి యాశీర్వదించినందులకు."

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక: దీపావళి సంచిక 1992.

# 101

## దఫ్తదారును బాబా కాపాడిన విధము

నమ్మకమనే బీజము, మొదట ఎంత చిన్న దైనను, భవిష్యత్తులో పెద్ద తియ్యని ఫలవృక్షమగును, సరోజ్ దఫ్తాదార్ తన యనుభవముతో చిన్ననాటి నుండే నేర్చిరి. అది యేవిధముగా వచ్చినదంటే:

9 సం॥ వయస్సులో ఆమె దాదర్‌లో 1940 ప్రాంతమున యొక భవనములో నిండిరి ఉదయము 6 గం॥ లేచి మాహిమ్‌లోగల బడికి పోయిరి. సరోజ్ యన్నది: "సందులలో యొక్కర్తిని నడచిపోవునప్పుడు నాపై ఊరకుక్కలు మొరిగేవి. తరువాత యొక గుంపుగా కుక్కలు ముఖ్యరహదారి వచ్చువరకు వెంటాడేవి. ఆ వయసులో సింహాలు వెంటాడుచున్నవని గర్వించే దానను. నిరాశగా భయంతో "సాయినాధ్, సాయినాథ్" యని యనేదానిని. అప్పుడు నేను బాధతో యున్నప్పుడు సాయి బాబా పేరు స్మరించిన బాధలన్ని పోవునని గ్రహించితిని. "నాధ్" యనగనే రక్షించువాడని యర్థము. "నా జీవితములో యనేక కష్టములు, చాలారకముల కష్టములు నెదోర్కనవలసి వచ్చినది. కాని సాయినాధ్‌ని పిలువగనే, యాయన నాకు సహాయమునకు వచ్చువాడు." నాకు సంభవించిన యతి విషాద యనుభవము చెప్పెదను.:

1962 నేను గోరెగాంలో యొక వీధిలోనుంటిని. నా భర్త ప్రభుత్వ కార్యాలయంలో గుమస్తాగా పని చేయుచుండెను. నాకు ముగ్గురు పిల్లలు. అందరూ 11 సం॥ లోపు వారే. నాకు గృహము గడుపుట కష్టమైనది. కాని యెంతో తృప్తిగా జీవించితిని. ఒకసారి రాత్రి 2 గం॥కు నా భర్త ఛాతీ నొప్పితో బాధపడుచు చెమటతో మెడలు తడిసియునట్లయ్యెను. నా ప్రక్కయింటివారిని వైద్యున పిలువమని వేడితిని. కాని వైద్యులు రాలేదు. ఆయనకు కడుపులో వాయు ప్రకంపమువలన నొప్పి యనుకొంటిని. కొంత వంట సోడా కలిపి నీరు త్రాగించితిని. ఛాతీకే "బామ్" పూసితిని. తరువాత కొంత ఊదిని నీట కలిపి త్రాగించితిని. ఆసమయమంతటను బాబా నామము స్మరించుచుంటిని. 5 గం॥ ప్రాంతమున నొప్పి కొంత యపశమించినది. తదకు ఆయన నిద్రించెను. తరువాత రోజు పనికి పోవుచున్న పొరుగువానిని యాపి, సహాయమడిగెను. అతడు యేదో అవాంతరము గుర్తించి, నన్ను నా భర్తను వైద్యశాలకు తీసుకొనిపోయెను. అక్కడ జిటి వైద్యశాలలో నా భర్తకు గుండె పోటని నిర్ధారించి, చేర్చుకొనిరి. ఆయన వైద్యాలయమున 2 నెలలు యుండెను. తదకు యింటికి పంపిరి. నా సోదరి యామె భర్తతో బావగారితో

వారిని యింటికి తెచ్చితిమి. వార్డు బాయ్ వారిని కుర్చీలో కారువద్దకు తీసుకొని వచ్చునప్పుడు, యొక దంపతులు యాపి, షిర్డీ ప్రసాదము నిచ్చిరి. నేను దీనిని శుభసూచికముగా భావించితిని. వైద్యశాలకు వచ్చుటకు ముందు. నాయిల్లు తాళము వేసి, యా తాళము చెవి ప్రక్కవారింట యిచ్చితిని. మరొక యాశ్చర్యము, తలుపు తెరవగనే బాబా విగ్రహము మాయింటి మేజాపై యుండుట ఆయన మాకై వేచియునట్లున్నది. కాని ఈ విగ్రహము, ఇక్కడకేల వచ్చెను? ఎవరు మాయింట బెట్టిరి? కొంత విచారించిన తరువాత తెలిసినది మా భవనములో నౌకడు బాబా బొమ్మలను చేసియమ్మును. ఏదో కారణముగ యతడు మా యింటికి వచ్చి బాబా విగ్రహమును వదలివెళ్ళెను. కిటికిలో యుండుటచూచి మా పొరుగువారు దానిని మా మీజాపై నుంచిరి.

నా భర్తకు మంచముపై విశ్రాంతి తీసుకొనమనిరి. ఆయన ప్రక్కపై పరుండి జవహర్ లాల్ నెహ్రూ యుపన్యాసములు వినసాగిరి. ఉదయము 4 గం॥కే ఆయన తన నిద్రలో అరవసాగిరి. ఆయన చేతులు త్రిప్పుచు వెఱ్ఱివానివలె, దైయ్యము పట్టినవానివవలె అరవ సాగిరి. ఆయనను కదిపి యేమైనదని యడిగితిని. తనకు పీడకల వచ్చినదని యాందోళన వలదనిరి. కొంత సేపటికి నిదురపోయిరి.

తరువాత ఉదయము ఆయన నేమైనదని యడిగితిని. వివరముగా కల చెప్పిరి. "నిన్న యిద్దరు వికారులు, భారి వ్యక్తులు, నల్లగా నుండి రక్తవర్ణనేత్రములతో నన్ను పట్టుకొనిరి. ఇది గురుగాం స్మశానము ద్వారము వద్ద జరిగినది. వారు నన్ను తన్నుచు బాదిరి. వారిని నేనేమి చేసితినని యడిగితిని. అప్పుడు యొకవ్యక్తి నెహ్రూ వలె తెల్లని వస్త్రములతో, ప్యాంటుతో వచ్చి నన్ను రక్షించెను. ఆయన "అరె ఈ అమాయకుని యెందులకు కొట్టుచున్నారు ఆయన కుటుంబీకులకు తెలిసిన మిమ్ము తీవ్రముగ శిక్షింతురు. ఇది వినిన వెంటనే వారు పరుగిడిడుచు పోయిరి. అప్పుడే నన్ను కుదిపి లేపితివి". నేను వారిని సంబాళించి, నిన్న మీరు నెహ్రూ యపన్యాసములు వింటిరి యందుచే యీ కలవచ్చిన" దంటిని.

సాయం కాలము 4 గం॥కు నా పెద్దక్క విమలతాయి నా భర్తను కలువ వచ్చెను. నా భర్త యారోగ్యమును ప్రశ్నించెను. మేము టీ త్రాగుచు బాతాఖానీతో గడిపి, నా భర్త కల గూర్చి చెప్పితిని. విమలతాయి కూడ బాబా భక్తురాలు. అందుచే యామె "సరోజ్, దిగులు పడకు బాబా తన ప్రసాదము యా దంపతుల ద్వారా పంపెను. అప్పుడే నా భర్త కార్యలయము నుండి జోషీయనువ్యక్తి వచ్చెను. ఆయన దత్తాత్రేయులకు గొప్ప భక్తుడు. ఆయన

గిర్నార్‌కొండలపైగల దత్త దేవాలయమునకు ప్రతి సంవత్సరము తప్పకపోవును. ఆయన ప్రసిద్ధ జ్యోతిష్కుడు. కాని బహు తిక్క మనిషి. ప్రతివారితో కటువుగ మాట్లాడును. అందుచే అతను ముమ్ములను చూచుట కెందులకు వచ్చెనని సందేహపడితిని. కూర్చుండగనే నా భర్తతో "అరె దఫ్తాదార్! మాట్లాడకుండ మొదట చెప్పు నీయింట భగవాన్ తత్తాత్రేయుల వారి భక్తులెవరు?" వెంటనే నా భర్త "భగవాన్ దత్తాత్రేయులా! నా భార్య షిర్డీ సాయి భక్తురాలు" అందుకు జోషీ "అందు వలననే నీ హఠాన్మరణము ఆపినది క్రితము రాత్రి అందులకే నీ యిల్లు వెదకుచు నీకు ఇది చెప్పుటకు వచ్చితిని." నేనాతనిని దానిని గూర్చి వివరించమంటిని.దానికి బదులుగా జోషీ "క్రితం రాత్రి 4 గం॥కు నేను గిర్నార్ పర్వతము, నా కుమారులిరువురితో నెక్కుచున్నట్లు కలగంటిని. అక్కడ ముఖ ద్వారము వద్ద యిద్దరు మనుష్యులొక వ్యక్తిని కొట్టుచున్నట్లుగ కనపడినది నా కుమారులను వదిలి అదియేమిటో చూడ వెళ్ళితిని. అంతలోనే యొక బ్రాహ్మణుడు వచ్చి వారితో "అరె యా బీదవ్యక్తిని యేల కొట్టుచున్నారు? భగవాన్ దత్తాత్రేయ కనుగొనిన మీకు తీవ్ర శిక్షతప్పదు. దానికి మీరు జీవితాంతము భాధపడెదరని అనెను అది విని వారు పారిపోయిరి. నేను రాత్రంతయు దిగ్భ్రాంతి చెందితిని. నాకు యదేరాత్రి, యదే సమయమున కలవచ్చుట యాశ్చర్యము. ఇద్దరు వ్యక్తులు రెండు వేర్వేరు స్థలములలో యొకేవిధముగ కలగనుటయా? ఏమైనను నా భర్తను బాబా రక్షించుట, ఆయనకు మరల జీవితమును ప్రసాదించుటను గూర్చి బాబావారిని కృతజ్ఞతలు తెలిపితిని. నా భర్త మరి 13 సం॥ జీవించి, నిద్రనందే చనిపోయెను. బాబా దయ వలన నా పిల్లలిరువురు మంచిగా పెరిగి జీవితములో సుఖముగ స్థిరపడిరి. నేను సుఖతరమైన జీవితము గడుపుచు, నాయావత్తు సమయము బాబా ధ్యానముననే గడుపుచున్నాను. ఆయన యొక విగ్రహము (బొమ్మ) రూపమున మా గృహమునకు విచ్చేసినారు.

సూచన: శ్రీ సాయి పత్రిక: రామనవమి సంచిక 1994

# 102

## బాబాయే దత్త ప్రభువు

ముంబాయి వాసి శంకర్రావు బైవల్లి శాంతా కృజ్‌లో యుండును. ఆయన దత్తాత్రేయునికి అమిత భక్తుడు. ఆయనకు బాబా యెవరో తెలియదు. తెలుసుకొనుయాసక్తి లేదు. కాని 1936లో అంతయు మారెను. శంకర్రావు సోదరి షిర్డీకి తనతో రమ్మనెను. కాని యాతడా యహ్వానము తిరిస్కరించెను. ఒక సారి భగవాన్ దత్తాత్రేయుని కొలుచునపుడు యాభిమానముగా పటము వైపు చూడగా యది మెల్లగా కఫ్నీ ధరించి తెల్లని పాగా కట్టుకొనిన ఫకీరు పటముగా మారెను.

శంకర్రావు లేచి పటమును తుడవగా మరల యట్లే జరిగెను. ఆయన 3 సార్లు యట్లు తుడువగా మరల యదే ఫలితము. ప్రతిసారి తన యిష్టదైవము ఫకీరుగా మారజొచ్చెను. శంకర్రావు బాబా చిత్రపటమెన్నడు చూడలేదు. కనుక బాబా యెవరో తెలియదు.

ఆసాయంత్రము డా॥ టక్కర్ గృహమునకు వెళ్ళగా యక్కడ బాబా ఫోటోయున్నది. అది తాను ఫకీరుగా చూచిన మారిన దత్తుని పటము. వెంటనే యా ఫకీరు యెవరని యుడుగగా, ధక్కర్ బాబాను గూర్చి వివరించెను. వెంటనే శంకర్రావు తన సోదరితో షిర్డీ వచ్చెదననెను. వారు షిర్డీ వెళ్ళగా యక్కడ వారికి శాంతి, ప్రశాంతత యది వరకెన్నడు లభించని విధముగా లభించినది.

మరల, మరల శంకర్రావు షిర్డీ దర్శించెను. ఆతనిపై బాబా దివ్యత్వముమెంత యెక్కువగా వచ్చినదన యాతడు 6 నెలల కాలములో 9 మార్లు వెళ్ళెను. ఒక సారి యాత్రలో గురు చరిత్ర 7 రోజులు పఠించెను. ఒక సారి శంకర్రావు సమాధి మందిరము ముందుగల ఖాళీ స్థలములో నిద్రించెను. మధ్యరాత్రి పాదముల చప్పుడు వినపడగా మేల్కొని, బాబా తనను పరిశీలించుట చూచి, ఆతడు భక్తితో కరుణతో కన్నీరు కార్చెను. బాబా ద్వారకామయి నుండి సమాధి మందిరమునకు నడచెను. శంకర్రావు బాబా కన్నులలో కరుణ, అర్ధత చూచి తాను భగవాన్ దత్తత్రేయుని నిజముగ పొందితిననుకొనెను.

సూచన: శ్రీ సాయి సుధ సాగర్ పత్రిక: సంపుటి 5, సంచిక 8, జూన్ 1945.

# 103

## దాస్‌కిసన్ బాబాకు శ్రీసాయిబాబా దీవెనలు

అనేక మంది సాధువులకు జన్మస్థానము మహారాష్ట్ర. వారు తమ వెనుక యొక వారసత్వ సంపద వదలిరి. అటువంటి సాధువే దాస్‌కిసన్‌బాబా దక్షిణ్‌బాబా. అతను పూణె, ముంబయి వాసులలో చాలా ప్రతిష్ఠ, పలుకుబడి కలిగిన వాడు. ఆయన శ్రావణ శుద్ధ అష్టమి నాడు భారతకాలమానము ప్రకారము శాలివాహన శకము 1829, యర్ధరాత్రి జన్మించెను. అది 1904, సెప్టెంబరు నెలలో వచ్చును. అతని తల్లిదండ్రులు లక్ష్మణరావు నాయక్, జమునాబాయిలు, పూణె వాస్తవ్యులు. వారు పరమదరిద్రముతో, పేదరికముతో నుంటిరి. దాస్‌కిసన్‌బాబా కొన్ని నెలల శిశువుగనుండగనే తండ్రి మరణించెను. తల్లి యనేక కష్టములు, బాధలు యనుభవించినది. ఒక రోజు తల్లి పరమ నిరాశతో యతనిని మురికి, చెత్తకుండులోనికి పారవైసినది. ఒక మహమ్మదీయ యువతి, చాందిని యతనిని కాపాడి తల్లికిచ్చినది. 18 సం॥ వయస్సులో దాస్‌కిసన్‌బాబా యిల్లు వదలిపోయెను. ఎక్కడెక్కడో తిరిగి ఔరంగాబాదు చేరెను. అక్కడ యొక దర్గాలో యనేక ఫకీరుల మధ్య తలదాచుకొనెను. దర్గా చేరగనే సాయిబాబా కనుపించి, ఆతనిని దీవించెను. "కుమారా! ఆ సర్వాంతర్యామి నీ సంరక్షణను చూచి, నీ పొట్ట పోషించును నీవు యాపదలో నున్న వారికి సహాయము చేయి."

అప్పుడు దాస్‌కిసన్‌కి వంటిని కప్పుకొనుటకొక బట్టైనను లేదు. బాబా యతనికి యొక కఫ్నీ యిచ్చెను. 22 సం॥ వయస్సులో శుద్ధమైన, యంకితభావము కలిగిన రాధాభాయి యను యువతిని పెండ్లి యాడెను. దురదృష్టవశమున యామె పెండ్లియైన కొద్ది నెలలకే దివంగతురాలైనది. దాస్‌కిసన్ వేదనభరితుడై, నిరాశ్రయుడై జీవితము వ్యర్థమని భావించెను. ఒకరోజున తను మరణింపగోరి మూలముథ నదిలోనికి దూకదలచెను. అతను లక్‌డీపూల్ (వంతెనపేరు) యను వంతెన వద్దకు పోయి యక్కడ నుండి నదిలోకి దూకగా, అలీషాబాబా యను సూఫీ సన్యాసి ఆపి యెందులకు దూకెదవనెను. అలిషాబాబా దయతో సంభాషించి ఉద్వేగము చెందిన యాతని మనస్సును స్థిమిత పరచెను.

ఒక సంవత్సరము తరువాత లక్ష్మీబాయి యను యొక భక్తురాలు దాస్‌కిసన్‌ని సద్గురు క్రిష్ణనాథ్ యను ఖుషబాహు మిరజ్‌కర్‌కు పరిచయము చేసేను. మొదటి సమావేశము నుండి వారిరువురకు గాఢ స్నేహము కుదిరెను. అనంతరము ఖుషబాహు ప్రొఫెసర్ నా ద్వారా గురుమంత్ర ఉపదేశము పొంది గురు

భక్తిని పెంపొందించెను. అప్పుడే భగవాన్ దత్తాత్రేయులు ఆతనికి ప్రత్యక్షమై దీవించిరి. ఖుషబాహు సాయిబాబాకు యత్యంత భక్తులు, కనుక దాస్‌కిసన్‌ని బాబా భక్తునిగజేసెను. ఒకసారి ఖుషబాహు బాబా పటము ముందు కూర్చుండబెట్టి యాతనిని శ్రద్దగా తీవ్రముగా కొలుచునట్లు చేసెను. అంతే! బాబా యాతని ముందు సాక్షాత్కరించి, దీవించెను. తదుపరి దాస్‌కిసన్ బాబా సాయి బాబా భక్తుడై, తనజీవితములో బాబా బోధనలను యిముడ్చుకొనెను. ఖుషబాహు 19 ఫిబ్రవరి 1944 మరణించగా, దాస్‌కిసన్ బాబా హారతి, బాబా దైవత్వముపై బోధనలు చేయసాగెను.

తుదకు దాస్‌కిసన్ ముంబయి గిర్‌గాంలో స్థిరపడి, అక్కడ యందమైన బాబా గుడికట్టించి యందు బాబా పాలరాతి విగ్రహము స్థాపించెను. దీనిని మంగల్ సాయి ధాం యని వ్యవహరింతురు. ఇక్కడ షిర్డిలో చేయు యన్ని విధులను నిర్వహింతురు. అన్ని పండుగల, యుత్సవములు పెద్ద యెత్తున జరిపి. షిర్డీలో వలె "హారతి" నిర్వహింతురు. ఇక్కడ నిత్యము బాబాను గురించి యుపన్యాసములు, బాబా ప్రవచనములపై చర్చలు, బాబాపై కీర్తనలు, పాటలు జరుగును. ఇక్కడ ముఖ్య విషయము, ఈ గుడి బాబా బోధనలకు యొక కేంద్రముగా, వాటిని దైనందిక జీవనములో భాగముగా జేయుటయే యుద్దేశము. ఈ కేంద్రము యొక పూజా నిర్వహణ గుడిగాకాక, సాయి సేవలను విస్తరించుటయే వారి లక్ష్యము. ప్రతిరోజు పేదలకు యన్నదానము చేయుట, సహాయము కావలసిన పేదలకు చిన్న పిల్లలకు సేవలనందించుట వంటివి వారు చేయుదురు. ఒక ఆసుపత్రి కలదు. అది పేదవారికి, కావలసిన ప్రజలకు సేవలందించును. ఒక అనాధ శరణాలయము కలదు అందు శరణార్దులకు, భోజనము, దుస్తులు, విద్య మొదలగునవిలభించును. అక్కడయనేక వసతులు, లెక్కలేనన్ని సమాజ సేవలు లభించును. ఈ దేవాలయము మొక ప్రత్యేక తరగతికి చెందినది.

1951 డిసెంబరు 14న దాస్‌కిసన్ బాబా స్వర్గస్తులైనారు. కాని యీ యద్భుతవారసత్వము, యాయన స్థాపించినది, చిరకాలము సాగుచుండును.

సూచన: శ్రీ సాయి లీల పత్రిక: సంపుటి 66, సంచిక 10, జనవరి 1988

# 104

## మాధవికి "రక్షాబంధన" కానుక

కొందరు శ్రీ బాబాను తన ప్రియ స్నేహితునిగా తలతురు. మరికొందరు. తండ్రిని, తల్లి, గురువు, సద్గురువు గా నైతే, కొద్ది మంది భక్తులు వారిని ప్రియమైన యన్నగా భావింతురు. అందుకు బాబా యాభక్తుల ప్రేమ యనురాగముల నదే యుద్ధృతతో, భావనలతో తిరిగి యందించును.

బరోడా, గుజరాత్ నివాసి మాదవి రాజశ్రీ నానల్, తన హృదయాంత రాళముల నుండి బాబాను యొక పెద్దన్నగా గౌరవించును. కనుక ప్రతి సంవత్సరము రక్షాబంధన్ రోజున యొక వెండి రాఖీని బాబాకు సమర్పించును. రక్షాబంధన్ పండుగ, సోదరి మణి కట్టుకు రక్షకట్టి, సోదరుని నుండి జీవితకాలము తనకు రక్షణ కలుగునని కోరుట.

2011 రక్షాబంధన్ ముందు రోజు, బాబా కొరకామె వెండి రాఖీ తెచ్చినది. మధ్యాహ్నము యొక ఫకీరు వచ్చి, తలుపు తట్టి "అమ్మా! నాకు చాల దాహముగా నున్నది. త్రాగుటకు కొంచము నీరి"మ్మనెను. మాధవి యింటిలోనికి పోయి ఒక గ్లాసు మంచినీరు తెచ్చెను. ఆ ఫకీరు నీరు త్రాగి యామెకు ఒక వెండి నాణెమునిచ్చెను. ఆ నాణెము యొక వైపు బాబా బొమ్మ, వెనుక బాబా పాదుకలు, సట్కా యున్నది. ఫకీరు. "ప్రతి గురువారము యీ నాణెమునకు పసుపు కుంకుమ యద్దుము. అది మంచి యారోగ్యము, నీ భర్తకు దీర్ఘ కాలజీవిత"మిచ్చుననెను. మాధవిని బాబా 5 కొబ్బరికాయలు, కొంత అగరొత్తుల ధూపము యమ్మనెను. తరువాత యామె భర్తకు రెండు రూపాయల నాణెమునిచ్చి, యొక బాబా ఫోటో నిచ్చెను. అంతట ఫకీరు నిష్క్రమించెను.

మాధవి యనుచున్నది:బాబా మాయింటికి అదియు రక్షాబంధన్ ముందు రోజున వచ్చుట నాకు అమిత యానందము, రోమాంచిత పులకరింత, కలుగుజేసినది. ఆ ఫకీరు శ్రీ సాయిబాబా అని నాకర్థమైనది. కారణం ఆ ఫకీరు నెప్పుడు మరి చూడలేదు.

బాబా మన ప్రేమ, భక్తి యేవిధముగా నిచ్చినను స్వీకరించును. దానిని తిరిగి యదే యుద్ధృతితో నిచ్చును. ఒక ప్రియసోదరుని వలె మాధవికి మంచి యారోగ్యము, దీర్ఘకాల జీవితము (యామె భర్తకు) కానుకగా నిచ్చెను. అంత కన్న మంచి బహుమతి యే సోదరుడివ్వగలడు?

సూచన: శ్రీ సాయి సాగర్ : సంపుటి 1, జనవరి – మార్చి 2011.

# 105

## విశ్వాసము నమ్మకము దాని ప్రాముఖ్యత:

1960లో కళావతి భాజీరావ్ ధూలె క్షయవ్యాధితో బాధపడుచున్నది. ఆమెకు సాధ్యమైనంత వరకు యుత్తమమైన వైద్యము లభించిన, పెద్ద చూడదగిన మార్పు కనిపించలెదు. తుదకు శస్త్ర చికిత్స ప్రతిపాదించిరి.

కళావతి కుమార్తె కుసుమ బాబా భక్తురాలు. కనుక యామె బాబాను శరణు కోరి, బాబాను ప్రార్థించి శ్రీసాయి సచ్చరిత్ర 7 రోజులలో చదువుట పూర్తి చేసెను. తరువాత యొక రోజు ప్రాతఃకాలమున కుసుమకు బాబా గూర్చి పెద్దకల వచ్చినది. అందు బాబా "నీ తల్లికి శస్త్ర చికిత్స వద్దు. అది చేయించిన నా వద్ధకు రాకని" గట్టిగా వక్కాణించెను కుసుమకు బాబా చెప్పినది యర్ధము కాలేదు. కాని బాబాన ప్రార్థించెను. "నీవు నా తల్లి ఘోర వ్యాధిని నివారించినచో షిర్డీ వచ్చెదను. అక్కడ రెండు రోజులుండి "హారతి" దర్శించెదనని" మ్రొక్కెను. వెంటనే కుసుమ తల్లికి మెల్లగ నయము కాసాగెను. ఆమె తల్లి కళావతి యింట తిరుగసాగెను, పెద్దగ ఆయసము, భారమైన శ్వాస లేకుండా, క్రమేణా మేడమెట్లు నెక్కసాగెను. కుసుమ తన మ్రొక్కు నెరవేర్చి, తల్లితో పాటు షిర్డీ వెళ్ళెను. అక్కడ యిన్ని ప్రదేశములు సునాయాసముగా చూచెను. ఆమె యారోగ్యము యనుకున్నాదానికన్న మెరుగయ్యెను.

కాని కళావతి భర్త యాలోచనలలో శంకలు బయలుదేరెను. ఆయన తన భార్య చెపుతున్నట్లు నిజముగా నయమయ్యెనా? అతను మరల వైద్యుని వద్దకు పొమ్మని చెప్పను. వైద్యులు మరల పరిశీలించి శస్త్ర చికిత్స యవసరమనిరి. తరువాత 2 రోజులకు, చేరగా,వెంటనే కుసుమ వైద్యశాలకు పోయి శస్త్ర చికిత్సను గట్టిగా అడ్డుకొనెను. కాని యామె తండ్రి వినలేదు. కుసుమ తన కల వివరించి, బాబా చెప్పిన మాటలు బాబా వివరముగా విశదీకరించెను. కాని వినలేదు. కళావతి శస్త్రము జరిగిన రెండు రోజులకు చనిపోయెను.

కలలో బాబా జరుగ బోవు విపత్తును సూచించెను. ఆయన "నీ తల్లికి శస్త్ర చికిత్స వలదు. కానిచో శస్త్రము జరిగిన నా వద్దకురావద్ద"నివారించెను. ఆమె తండ్రికి బాబా మాటలలో నమ్మకమున్నచో కుసుమ, ఆమె భర్తవలె, ఆమె తల్లి ఖచ్చితముగా యిప్పుడు జీవించి యుండేది.

సూచన: ప్రసాద్: సంపుటి 33, సంచిక 9 ఆగష్టు 1979.

# 106

## తప్పతాగిన మనిషిపై బాబా లీల

ముంబయి భక్తుడు వివేక్ మగగోంకర్ చాల సంవత్సరములుగా, షిర్డీలో జరుగు అన్ని పండుగలకు తప్పక హాజరగును. ముఖ్యకారణము పండుగ మొదటి రోజున శ్రీ సాయి సచ్చరిత్ర పారాయణ జరుగును. దాని చేయువారి పేర్లు (భక్తుల) లాటరీ పద్ధతిలో యెంపిక చేయుదురు. ఆ అదృష్ట భక్తుడు చరిత్రలో యొక యధ్యాయము పారాయణ చేయును. అన్ని సంవత్సరములు వివేక్ తన పేరు నిచ్చినను, ఆతని పేరు లాటరీలో రాలేదు. అయినను నిరుత్సాహము పొందక, బాబా యిచ్ఛను గౌరవించి, యానందముగ యన్ని పండుగలలోను పాల్గొనును.

సంజయ్ వివేక్ స్నేహితుడు ఒకసారి తల్లియన్నది. "నీవు ప్రతి తడవ షిర్డీ వెళ్ళెదవు. నీ వెంట సంజయ్‌ని యేల తీసుకొనిపోవు? నీవతనిని బాబా భక్తునిగా మార్చవచ్చును. వివేక్ సమాధానముగా "అమ్మా! అది నా చేతులలో లేదు. భక్తునిగా చేయుట బాబా యెవరిని తన వద్దకు లాగుదురో వారే! నేను తనని యెట్లు భక్తునిగా చేయుదును?" అనెను

గురు పౌర్ణమి పండుగకు సంజయ్ తల్లి వివేక్‌ను తీసుకొని పొమ్మని బలవంత పెట్టినది. అతడు బాబా పైన కొంచము భక్తిలేదు. అతనికి బాబాను గూర్చి తెలుసుకొనుటకు యిష్టములేదు. వివేక్‌కు తన నమ్మకము యితరులపై రుద్దుట యలవాటు లేదు. సంజయ్ మందు త్రాగును, అతనికి మందుపై గల గురి, భగవంతునిపైలేదు. అందుచే వివేక్ సంజయ్‌కు బాబా లీలలు, భగవత్ తత్వమును గూర్చి చెప్ప నిరాకరించెను. తల్లి సంజయ్ ప్రవర్తన షిర్డీ వెళ్లిన మారునని యాశించినది. వివేక్ సంజయ్ తల్లిని గౌరవించి ఆతనిని షిర్డీ తీసుకుపోయెను. షిర్డీ చేరగనే, కార్యాలయములో తనపేరు పారాయణకు నమోదు చేసుకొనెను. సంజయ్ కూడ తన పేరిచ్చెను. ఆశ్చర్యకరముగ సంజయ్ పేరు, తన మొదటి సందర్శనలోనే వచ్చినది. మరల వివేక్ పేరు రాలేదు. బాబాకి తనపై నమ్మకములేనివారినే మొదట చూచి, తరువాత తన భక్తులపై దయచూపును. ఇది బాబా పద్ధతి. సంజయ్ పారాయణ చేయుటకు రాత్రి 1 గం॥ కూర్చుండెను. పారాయణ చేయు స్థలము బాబా తనచేయినాన్చి యుండు పిట్టగోడవద్ద వరండాలో. అందు వలన భక్తులు పారాయణ వద్ద పెట్టిన బాబా విగ్రహమును దర్శించి పాదుకలను చూచుటకు ద్వారకామయి

వెళ్ళుదురు. సంజయ్ తనకివ్వబడిన అధ్యాయము చదువ ప్రారంభించెను. ఆ సమయమున కొలది మంది భక్తులే యుండిరి. వారు ద్వారకామయి వెళ్ళి, పాదుకలపై శిరస్సుంచెదరు. అది సంజయ్‌కి కనపడును. తరువాత ద్వారకామయి ఖాళీయగును.

ఆ సమయములో యొక వృద్ధుడు ద్వారకామయి మెట్లు యతి కష్టముతో నెక్కెను. అతను తెల్లని పంచె, చొక్కతో యుండెను. ఆయన ద్వారకామయిలోనికి ప్రవేశించి యస్థిరముగా, కొట్టుమిట్టాడుచుండెను. సంజయ్ యాతనికి నరముల జబ్బునుకొనెను. కాని యాతడు త్రాగుడువలన యట్లుండి బాబా విగ్రహము వద్ద నిల్చోండెను. కోపముతో: నీవు నాకెమైనా మంచి చేయలేదు. కాని నేను నీ దర్శనమునకు వచ్చితిని. జవాబియ్యి. నాకు మంచి జరుగవలెనని యెందులకు దీవింపవు? జవాబియ్యి" యని హుంకరించెను. ఇది విని సంజయ్ స్థిమితముగా యుండలేకపోయెను. ఆవృద్ధుడు కోపముతో నుండెను. సంజయ్ తరువాత జరిగిన సంఘటనకు దిగ్భ్రాంతి చెందెను. ఆ వృద్ధుడు తనపై విరుచుకుపడునను కొనెను. ఆ సమయములో ద్వారకామయి నిర్మానుష్యముగ నుండెను.

తుదకావృద్ధుడు పాదుకలపై మోకరిల్లెను. తన తల వానిపై పెట్టెను. తరువాత "ధడ్..... ధంమ్" యని శబ్దములు రాగా యతడు యెగిరి ద్వారకామయి తలుపులపై బడెను. బాబా యాతనిని కాలిబంతి వలె తన్నెను. ఆ త్రాగుబోతు "నన్ను తన్ను. మరల మరల తన్ను. ఇది నా తప్పు నాకు తెలుసు నీవు నా త్రాగుడు సహింపవని. కాని నేను త్రాగిన స్థితిలోనే వచ్చాను. కాని నీ పాదములను వదలను. నీవు నన్నెల్లప్పుడు తన్న వచ్చును. కాని నేను మరల మరల వచ్చెదను. తన్నితివని నేను నిన్ను వదలను" యనుచు ద్వారకామయి నుండి మెల్లగా వెడలెను.

ఇప్పుడు సంజయ్ చెమటతో తడిసిపోయెను. అతనికి బాబా అటు వంటి సంభావననే యిచ్చునా యని భావించెను. ఆక్షణము నుండి సంజయ్ త్రాగుట మాని వేసెను. మళ్ళీ మందు ముట్టలేదు. ద్వారకామయి యెల్లప్పుడు బాబా యునికితో జీవించియే యుండును. అది బాబా చిత్రపటము, పాదుకలు గల మందిరము కాదు. ఈ నిజము సంజయ్‌కు అనుభవ పూర్వకముగా తెలిసినది.

సూచన: శ్రీ సాయి సాగర్ పత్రిక: సంపుటి 8, సంచిక 3, జూలై – సెప్టెంబరు 2013

# 107

# మురంజన్‌కు బాబాపై విశ్వాసము గురి యేర్పడిన విధము

ప్రార్ధనల శక్తి ఒక దిమ్మదిరిగే శక్తి. 1963 ఆగస్టులో శ్రీ బి. హెచ్. మురంజన్ యనే ముంబయి నివాసి షిర్డీ వెళ్ళెను. నిజానికి ఆయనకు బాబాపై అంత నమ్మకములేదు. ఆయనకు బాబా యొక ఆపురూప దైవమని తెలియదు. మురంజన్ షిర్డీకి సరదాగా సంబరాలకై తన స్నేహితుల కారణముగ, వారితో కలసి వెళ్ళెను.

షిర్డీ చేరగనే సమాధి మందిరము దర్శించిరి. ఆరోజు జన సమ్మర్ధము లేదు. మురంజన్ సమాధి ముందు చేతులు జోడించి ప్రార్ధించెను. "బాబా! నీ గూర్చి నాకేమి తెలియదు. నాకు నీయందుండవలసిన నమ్మకములేదు. స్నేహితులతో కలిసి కాలక్షేపమునకు వచ్చితిని. నాకదంతయు తెలుసు. నీవు భగవంతుని కనుక నా తండ్రి గత 10 సంగాగా ఉబ్బసవ్యాధిగ్రస్తులు. ఆయనకు నయమగునని ప్రార్ధించుచున్నాను. ఆయనకు తరచు యీ వ్యాధి సోకుచున్నది. ఆయన యస్తవ్యస్తులుగా, పనిచేయలేని వారుగారనున్నారు. రాత్రంతయు దగ్గుచు నిద్రించుట లేదు. తాను పూర్తి భోజనము చేయలేదు. తరచు శ్వాస యాడదు కనుక శ్వాసయాడని కారణమున తన స్నేహితులతో యెక్కువగా సంభాషింపలేరు. కొంచము దూరము నడచినను శ్వాస సరిగనుండదు. అందేచే మంచమునకే పరిమితమగుదురు. నా కోరిక యొక్కటే. వారు పూర్తిగా వ్యాధి నుండి బయటపడి, కనీసము యింటి వరండాలోనైనా తిరిగిన చాలు. కాని నాకు తెలుసు యిదొక ప్రార్ధనా పూర్వకమైన కోరికయని, యది నెరవేరదని."

ఈ మాటలు చెప్పిన తరువాత, ఆయన యక్కడి పవిత్రస్థలములను చూచెను. ఆ రోజంతయు తండ్రి యస్వస్థత తప్ప మరే యాలోచన లేదు. మురంజన్ తండ్రి యనేక శ్వాసకోశ నిపుణుల వైద్యము పొందిరి. ఆయన ఆయుర్వేద, హెూమియో మందులన్నిటిని యనేక సంవత్సరములు సేవించిరి. కాని ఫలితము లేదు.

రెండురోజుల తరువాత యింటికి చేరెను. కాని యింటి పరిస్థితి అతనిని విభ్రాంతి పరచినది. తండ్రి యింటి వరండాలో తిరుగు చుండెను. తనకళ్ళను

నమ్మలేకపోయెను. వెంటనే బాబా ముంధు నిల్చుని యన్న మాటలు, తన అనాలోచనతో కూడిన కోరిక గుర్తుకొచ్చినవి. అతనికి యాశ్చర్యము తన కోరిక ఫలించినది. అతి తొందరలోనే మురంజన్ చేతులు జోడించి "బాబా! నీపై నాకు గురిలేకున్నను, నీవు నా కపురూపమైన యద్భుతము చేసితివి. నీవు యసాధ్యమును సుసాధ్యముగా చేసితివి. నీ దయ, మహత్యములను చూపితివి. నేను యనేక జన్మలు ఋణపడియున్నాను. భగవాన్! నాకు నీపై జీవితాంతము భక్తి, శ్రద్ధలుండునట్లు మంచి బుద్ధిని ప్రసాదించు. నీ పాదములను విడవకుండునట్లు చేయుము. ఇదే నీవు నాకు ప్రసాదించు బిక్ష". యనెను

సూచన: శ్రీ సాయి లీల పత్రిక: సంపుటి 63, సంచిక 8–9, నవంబరు–డిసెంబరు 1984

# 108

# బాబావారి "ఊది-తీర్థము"లకు గల మహత్యమైన నివారణ శక్తి

ఔరంగాబాదు వాసి, అనురాధ అధికారి. తన బాల్యము నుండియు బాబా భక్తురాలు, బాబా యొక్కరే యామె కొలిచిన దైవము. అనురాధయంటారు. "అదృష్టవశమున, నేను వివాహ వయస్సు కొచ్చినప్పుడు యొక సాయి భక్తునితో వివాహమైనది. అప్పుడు తెలియదు నా భర్త, వారి కుటుంబము సాయి భక్తులని. నేను అత్తవారింటిలో కాలుపెట్టగనే, యొక పెద్ద సాయి పటము నన్ను యాహ్వానించినది. అది బాబావారు ద్వారకామయిలో యాయన కూర్చుని యుండిన చిత్రము. నేను నా భావోద్వేగములను యదుపు చేయలేక యానంద భాష్పములు రాల్చితిని. నాయత్త గారు నాతో పాటు యింటిలోనికి వచ్చి బాబా పటము ముందు మోకరిల్లమనిరి. అప్పుడే యనుకొంటిని, యిక్కడ యంతయు మంచి యేయని, బాబా నా రక్షణ చూచుకొందురని.

ఆ తరువాత 1 సం॥లో యామె భర్త కొల్హాపూర్ బదిలి యయ్యెను. అనురాధ కూడ వెళ్ళినది. మరుసటి సంవత్సరమామెకు ఆడ పిల్ల జన్మించెను. నామకరణ మహెూత్సవము జరుగక వాయిదా పడెను. నా కుమార్తెకు ఒక మాసము వయస్సులో ఆమెకు చెవికి వ్యాది సంక్రమించెను. చెడువాసనతో పాటు యెఱని ద్రవము కారసాగెను. ఒక చెవి నిపుణునకు చూపగా యతను చుక్కల మందు నిచ్చెను. ఖచ్చితముగ మందు వాడుచు చెవులను నింపాదిగ శుభ్రము చేయసాగితిని. కాని యా తీవ్రమగు యుత్పాతము తగ్గలేదు.

ఒక రోజు అనురాధ మామగారు వారిని చూడవచ్చిరి. తన స్నేహితుడైన వైద్యుని సంప్రదించమని సలహా యిచ్చిరి. సంధ్యను ఆయన స్నేహితుడు డా॥దేశ్‌పాండేని కలువగా ఆయన యస్పష్టమైన రోగ నిర్ధారణచేసి, యాశిశు వు రెండు చెవులలోను కర్ణభేరులకు చిన్న రంధ్రము లేర్పడినవి, యామెకు వినికిడి పోయి చెముడు వచ్చుట జరుగ వచ్చుననిరి. అనురాధకు పిల్ల భవిష్యత్తుపై దిగులు కలిగెను. ఇంటికి రాగానే, చెవి మందు చుక్కలు బాబా ముందుంచి, దీనముగా ప్రార్ధింపసాగెను. "బాబా నా పుత్రిక చెమిటిదైన యామె జీవితమే నాశనమగును. ఆ మొగ్గను మొదలంట తృంచి వేయవద్దు. ఈ రోజు నుండి నేను చెవి మందువేయను. నీ తీర్థమే పోయుదును. ఆమె

చెవులు బాగుచేయుము. ఆమెకు నామకరణజరుగ లేదు. నీ తీర్ధము వలన ఆమెకు నయమైనచో యామెకు నీ నామము మొదటి అక్షరముగా పెట్టెదము, జీవితములో నీదయ మరువకుండా" తరువాత యామె కొంత "ఊదిని" తీర్ధమున కలిపి, గట్టిగా దీనిని కుదిపి రెండు చెవులలోను రెండు చుక్కలు వేయసాగెను. అనురాధ 3 రోజులు యుపవాసముండెను బాబాను స్మరిస్తూ ప్రార్ధిస్తూ.

మరుసటిరోజు యింటివసారాలో నిలుచుండి, వీధి వైపుకు చూచుచుండగా ఒక ఫకీరు యింటి ముందు నిల్చోని "అమ్మా! క్రిందకు దిగిరా" యని పిల్చెను. అనురాధ కొంత బియ్యముతో వెళ్ళ, దానిని జోలిలో పోసెను ఫకీరు దానిని తీసుకొని "అమ్మా! నీవు దిగులుగా నుంటివి. కంగారు వద్దు. సాయిబాబా నాతోనే యున్నాడు. అంతయు సవ్యమగు"ననెను. అనురాధ కలవరము చెందెను. హిందీ మాట్లాడు ఫకీరు కొల్హాపురులో కనిపించడు. కాని ఫకీరు "అమ్మా నేను యిప్పుడే రామేశ్వరం నుండి వచ్చితిని. షిర్డీ పోవుచుంటి"ననెను. "నాకు దక్షిణయివ్వవా" యని యడిగెను. అనురాధ యతని చుట్టూగల యొక దివ్య సౌరభంతో యాకర్షితురాలై యింటి లోనికి పోయి యొక రూపాయి, 25 అణాలు తెచ్చి యాతనికిచ్చెను.

చెవిలో మందును వేయ నాపుట అంతయు అనురాధ నిర్ణయము. ఆమె ఎవ్వరికిని చెప్పలేదు. ప్రతిరోజు "ఊది" కలిపిన తీర్ధము 3 చుక్కలు రెండు చెవులలో వేయును. కొన్ని రోజుల తరువాత రెండు చెవులలోని రంధ్రములు పోయేను. సంధ్యని వైద్యుని వద్దకు పరిశీలనకు తీసుకొనిపోగా, ఆయన యాశ్చర్యముతో రెండు చెవుల కర్ణభేరులు పూర్తిగా నయమగుట గమనించెను. చిన్న మచ్చకూడ లేదు. తరువాత కుటుంబమునకు తాను చేసిన పని చెప్పినది. ఆమె యన్నది: "బాబా ధన్వంతరి తండ్రి. ఇదియే ఋజువు. ఊది– తీర్ధములు ఏ రోగమునకైన ఔషధములు. కాని కావలసినది ఆ బాబా పైన నమ్మకము అట్లే ఊది– తీర్ధములపైన.

తదకు బాబాకు వాగ్దానము చేసినట్లు తన కుమార్తెకు "సంధ్య"యని పేరిడెను.

సూచన: ప్రసాద్: సంపుటి 33, సంచిక 9, ఆగష్టు 1979.

# ఉపసంహారము: ముగింపు

బాబావారు మహా సమాధి యనగా భౌతిక కాయము విడచి నూరు సంవత్సరముల పైన పడినది. ఐనా వారు తమ భక్తుల సహాయము కొరకు యెల్లప్పుడు పరుగు పరుగున వచ్చెదరు. వారికి రక్షణ, సుఖ సౌఖ్యములు యందజేతురు. ఆయన తన వాగ్దానము యెల్లప్పుడు నెరవేర్చుదురు.

అది: **"జారిహెషరియా గెలొమి తకునా**

**తారిమె ధవేనా భక్తతన్ సాధీ"** అనగా:

"నేను భౌతిక దేహము విడచినా, నా భక్తుల సహాయము కొఱకు యెప్పుడూ వచ్చెదను"

ఈ మాట ప్రకారము వారు "ఈ భౌతిక శరీరము" యనుటలో తన శరీరము యేదో యొక రోజు నశించునని. అంతరంగమున, లోతుగ నాలోచించిన తదను తన యిచ్ఛ ప్రకారము భౌతిక కాయము విడుతునని. కాని యెప్పుడు యెక్కడ యవసరమున్న తనదైన శరీరముతో మరల మరల కనిపింతునని. బాబా యంటారు "నేను సుగుణాత్మకముగ (ఈరూపముతో) లేక నిర్గుణాత్మకముగా (రూపము లేకుండా) నా భక్తుల ముందు దర్శనమిత్తును. వారి యాధ్యాత్మిక కోరికలను తీర్చెదను. నేను కాలాతీతుడను. నాకు కాలము, స్థలము లేక భౌతిక పరిమితి లేదు. ఎక్కడ యపరిమిత భక్తి భావము కలదో, నేనెక్కడ యవసరమో యక్కడే భౌతికముగ యుందును.

1918 ముందు వారు తన రూపముతో భక్తులకు యెల్లప్పుడు కనిపించిరి. నిర్యాణము పొందిన తరువాత, తనకు రూపము లేదు. అనగా బాబా లేరనా? బాబా యున్నారు, యిప్పుడు, రేపు యెల్లప్పుడు.

శ్రీ సాయి సచ్చరిత్ర 15వ అధ్యాయములో బాబా యంటారు "ఎక్కడ నైనా సరే, నీవు చేయిచాపినచో, భక్తి నమ్మకముతో, పగలు, రాత్రి యెల్లప్పుడు నేను నీవెనుక యుందును. నేనిక్కడ భౌతికముగా నుందును, కాని నీవు సప్త సముద్రముల తరువాత యున్నాను, నీవక్కడ చేయునది నాకు వెంటనే తెలియును.

ఇది బాబావారు చోల్కర్‌కి చేసిన వాగ్దానము. ఇది సాయి భక్తులందరికి వర్తించును. మరొక యిచ్చిన మాట, యీరోజుకు నిజమగునది

**"నిత్యమ్ జీవంత జానా హైచి సత్య**
**నిత్యఘ్య ప్రచీత అనుభవే"** అంటే

నేను శాశ్వతమైన వాడను. "ఈ సత్యం తెలుసుకో. నా శాశ్వతత్వం అనుభవం లోనికి తెచ్చుకో".

## ఈ పుస్తకము ముగింపుపై మరి రెండు మాటలు

బాబా వంటి యనేకులు మానవుల భౌతిక వాంఛలను కష్ట సుఖములను తీర్చి వారి నాదుకొంటిరి. కాని మానవులు కోర తగినది యదికాదు: పరమాత్మునిలో నైక్యమగుట: జన్మరాహిత్యము యనగా మోక్షము పొందుట జీవునకు పరమావధి. జన్మలెత్తుచు కర్మలు చేయుచు జీవన చక్రములో నుండుట కన్న మోక్షము కోరుట మంచిది. అనంతము, శాశ్వతమైన, జన్మరాహిత్య ఫలమే మానవ జన్మ యంతిమ లక్ష్యము. కర్మ మార్గమున గాని, భక్తి మార్గమున గాని లేక జ్ఞాన మార్గమున గాని యది పొందవలయును.

ఏ దేముని కొలిచినను, ఏ మతమలంబించినను. భౌతిక వాంఛలను కోరవద్దు. శాశ్వతానందమును కోరవలెను. తాత్కాలిక సుఖములను కొంత విడచి శాశ్వతానందమును కోర వలయును, పొందవలయును.

నేను ఆది మధ్యాంతరహితుడను అని బాబాగారు చాలా కాలము క్రితము చేప్పారు. ఇప్పటికి బాబాగారు భౌతిక రూపంలో అందరికి దర్శనమిస్తున్నారు అందరి కోరికలు తీరుస్తున్నారు. ఇది వివిధ భక్తుల యొక్క అనుభవాలు. బాబా వీరికి కలలు మరియు భౌతికంగాను వీరికి దర్శనమిచ్చి వారి కోరికలు తీర్చారు.

బాబాగారితో ప్రత్యక్ష సంబంధము కలిగిన భక్తుల యొక్క అనుభవాలు ఇందులో పొందు పరచబడినవి నేను ఈ భౌతిక శరీరాన్ని వదిలినా మీ యొక్క కోరికలను తీరుస్తాను అన్న వాక్యము ఇందులో నిరూపితమైనది.